# అధికరణసారావళి



Sri Vedanta Desika

By Srimaan S K V Ramacharyulu, Bengaluru

## Contents

తృతీయాధ్యాయము ........ 7
ఉపోద్ఘాతము- ........ 7
ప్రథమపాదము- ........ 7
ద్వితీయపాదము- ........ 8
తృతీయ పాదము- ........ 9

చతుర్థపాదము- .......... 13
269. సాధ్యాముక్తిః నచేత్ స్యాత్ ప్రసజతి విఫలా సాధనాధ్యాయ క్లృప్తిః .......... 15
270. పాదాభ్యామత్రపూర్వం జనయతి భవినాం బ్రహ్మవిద్యాధికారమ్ .......... 17
271. సంసారోద్విగ్న చేతాస్తనుభృదధికరోత్యత్ర శారీరకాంశే .......... 18
తృతీయాధ్యాయము- ప్రథమపాదము .......... 19
।।తదంతరప్రతిపత్త్యధికరణము।।3-1-1।। .......... 19
।।సూ.।। తదంతరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః ప్రశ్ననిరూపణాభ్యామ్।।3-1-1।। .......... 20
।।సూ.।।త్ర్యాత్మకత్వాత్తు భూయస్త్వాత్।।3-1-2।। .......... 20
।।సూ.।।ప్రాణగతేశ్చ।।3-1-3।। .......... 20
।।సూ.।।అగ్న్యాదిగతిశ్రుతేరితి చేన్న, భాక్తత్వాత్।।3-1-4।। .......... 20
।।సూ.।।ప్రథమే శ్రవణాదితి చేన్న, తా ఏవ హ్యుపపత్తేః।।3-1-5।। .......... 21
।।సూ.।।అశ్రుతత్త్వాదితి చేన్న ఇష్టాదికారిణాం ప్రతీతేః।।3-1-6।। .......... 21
।।సూ.।।భాక్తం వానాత్మవిత్త్వాత్తథా హి దర్శయతి।।3-1-7।। .......... 22
272. దేహాద్యం భోగ్యనీత్యా దివి భువి చ గతౌ తత్ర తత్రైవ లభ్యమ్ .......... 23
273. నానా జాతీయరాశిం వ్యపదిశతి జనో భూయసోఽంశస్య నామ్నా .......... 25
274. ద్యౌః పర్జన్యోఽథ పృథ్వీ తదను చ పురుషో యోషిదిత్యేవ మేతాన్ .......... 26
।।కృతాత్యయాధికరణము।।3-1-2।। .......... 28
।।సూ.।।కృతాత్యయేఽనుశయవాన్ దృష్టస్మృతిభ్యామ్ యథేతమనేవమ్ చ।।3-1-8।। .......... 28
।।సూ.।।చరణాదితి చేన్న తదుపలక్షణార్థేతి కార్ష్ణాజినిః।।3-1-9।। .......... 28
।।సూ.।।అనర్థక్యమితి చేన్న తదపేక్షత్వాత్।।3-1-10।। .......... 29
।।సూ.।।సుకృత దుష్కృతే ఏవేతి బాదరిః।।3-1-11।। .......... 29
275. ఇష్టాపూర్తాదిరూపం తనుభృదిహ శుభం కర్మ యత్కించ కుర్యాత్ .......... 31
276. ధూమం రాత్రిం చ పక్షం తిమిరకలుషితం దక్షిణావృత్తి మాసాన్ .......... 32
277. ఆచారాంశస్య సాధ్యం చరణవచనతో జాతిభోగాదికం స్యాత్ .......... 33
278. ప్రాప్తాచారాతి వృత్తౌ ప్రతిపదమృషయః సస్మరుః ప్రత్యవాయాన్ .......... 34
।।అనిష్టాది కార్యధికరణము।।3-1-3।। .......... 36
।।సూ.।।అనిష్టాదికారిణామపి చ శ్రుతమ్।।3-1-12।। .......... 36
।।సూ.।।సంయమనేతు అనుభూయేతరేషామ్ ఆరోహావరోహౌ తద్గతి దర్శనాత్।।3-1-13।। .......... 36
।।సూ.।।స్మరన్తి చ।।3-1-14।। .......... 36

||సూ.||అపి చ సప్త||3-1-15|| ........ 36
||సూ.||తత్రాపి తద్వ్యాపారాదవిరోధః||3-1-16|| ........ 37
||సూ.||విద్యాకర్మణోరితి తు ప్రకృతత్వాత్||3-1-17|| ........ 37
||సూ.||న తృతీయే తథోపలబ్ధేః||3-1-18|| ........ 37
||సూ.||స్మర్యతేఽపి చ లోకే||3-1-19|| ........ 37
||సూ.||దర్శనాచ్చ||3-1-20|| ........ 38
||సూ.||తృతీయశబ్దావరోధస్సంశోకజస్య||3-1-21|| ........ 38
279. సర్వేషాం దేహపాతే సతి నియమవతీ చంద్రమః ప్రాప్తిరుక్తా ........ 39
||అనిష్టాది కార్యధికరణము||3-1-3|| ........ 41
||సూ.||అనిష్టాదికారిణామపి చ శ్రుతమ్||3-1-12|| ........ 41
||సూ.||సంయమనేతు అనుభూయేతరేషామ్ ఆరోహావరోహౌ తద్గతి దర్శనాత్||3-1-13|| ........ 41
280. జన్మప్రాప్తిః జరాయుప్రభృతిషు భవినాం కర్మపాకైః విచిత్రా ........ 41
||తత్స్వాభావ్యాపత్త్యధికరణము||3-1-4|| ........ 43
||సూ.||తత్స్వాభావ్యాపత్తిరుపపత్తేః||3-1-22|| ........ 43
281. ఆహుత్యోర్దేహవత్వం ప్రథమచరమయోః నిర్వివాదం తథాస్యాత్ ........ 44
||నాతిచిరాధికరణము||3-1-5|| ........ 45
||సూ.||నాతిచిరేణ విశేషాత్||3-1-23|| ........ 45
282. వ్యోమాది స్థిత్యవస్థా చిరమచిరమితి వ్యక్త నిర్దేశహానేః ........ 46
||అన్యాధిష్ఠితాధికరణము||3-1-6|| ........ 47
||సూ.||అన్యాధిష్ఠితే పూర్వవదభిలాపాత్||3-1-24|| ........ 47
||సూ.||అశుద్ధమితి చేన్న శబ్దాత్||3-1-25|| ........ 47
||సూ.||రేతస్సిగ్యోగోఽథ||3-1-26|| ........ 47
283. జన్మ వ్రీహ్యాదినామ్నా శ్రుతమిహ తదిదం దేవమర్త్యత్వవత్ స్యాత్ ........ 49
284. హింసాయోగాదశుద్ధం శ్రుతివిహితమపి న్యాయ్యమిష్టాదికం తత్ ........ 50
285. కర్తుర్దోషం దిశేత్ సంజ్ఞపనమిహ పశోస్తత్ క్రతోశ్చోపకుర్యాత్ ........ 51
286. కించోత్సర్గాపవాద క్రమమిహ జహతః కీదృశీ నిత్యహింసా ........ 53
287. అశ్లిష్టం విగ్రహాద్యైః నభ ఇవ ముసలైః క్షేత్రిణం కేచిదాహుః ........ 54
288. పాదేత్వర్థాః షడస్మిన్ వపురిహ విజహద్భూత సూక్ష్మైః సహేయాత్ ........ 55
||తృతీయాధ్యాయము- ద్వితీయపాదము|| ........ 57

।।ఉభయలింగ పాదము।।......57

289. బ్రహ్మైవ స్వైః స్వభావైః బహుముఖమవదత్ ప్రాక్తనాధ్యాయ యుగ్మే......57

290. నైర్గుణ్యమ్ బ్రహ్మణశ్చేత్ వితథ ఇహ గుణైః బ్రహ్మ విద్యావిభాగః......59

291. కిం చాదౌ చింత్యభావః ప్రమితి విషయతా స్వప్రభత్వమ్ సుఖత్వమ్......60

292. త్యక్తం దోషైర్గుణాఢ్యం యది పునరిహ తద్బ్రహ్మ చింత్యేత పాదే......62

293. పాదస్యాస్యాఽద్యమర్థం కతిచదధిజగుః పూర్వపాదస్య శేషమ్......63

।।సంధ్యాధికరణము।।3-2-1।।......64

।।సూ.।।సంధ్యే సృష్టిరాహ హి।।3-2-1।।......64

।।సూ.।। నిర్మాతారం చైకే పుత్రాదయశ్చ।।3-2-2।।......64

।।సూ.।।మాయామాత్రం తు కార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాత్।।3-2-3।।......65

।।సూ.।।పరాభిధ్యానాత్తు తిరోహితం తతోహ్యస్య బన్ధవిపర్యయౌ।।3-2-4।।......65

।।సూ.।।దేహయోగాద్వా సోఽపి।।3-2-5।।......65

।।సూ.।।సూచకశ్చ హి శ్రుతేరాచక్షతే చ తద్విదః।।3-2-6।।......66

294. స్వప్నేఽర్థాః సంతు సృష్టాస్తదపి బహువిధాదుస్త్వజా భ్రాంతిరత్ర......67

295. కశ్చిద్యోగప్రభావాన్నిజపరభవన స్వైరసంచారనీత్యా......69

296. ఉక్తం పత్యాప్రజానాం భవిని దహరవత్ సత్యసంకల్పతాద్యమ్......70

297. కామం కామం విధాతేత్యపి ఋములుచితోఽనోద్యతే చేత ఇత్థమ్......71

298. మాయామాత్రోక్తి లాభాత్ శ్రుతిముఖ సుగతా విశ్వమిథ్యాత్వమాహుః......73

।।తదభావాధికరణము।।3-2-2।।......75

।।సూ.।।తదభావో నాడీషు తచ్ఛ్రుతేరాత్మని చ।।3-2-7।।......75

।।సూ.।।అతః ప్రబోధోఽస్మాత్।।3-2-8।।......75

299. స్థానం జంతోః సుషుప్తౌ శ్రుతిరనియమతో వక్తి నాడ్యః పురీతత్......76

||కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణము||3-2-3||......78

||సూ.|| స ఏవ తు కర్మానుస్మృతిశబ్దవిధిభ్యః||3-2-9||......78

300. ముక్తి బ్రహ్మణ్యపీతిర్ఘహదసుఖగణా తాదృశీయం సుషుప్తిః......79

301.జీవానాదిత్యమూచే దృపదనుకరణం క్షేప్స్యతే చాపవర్గే......80

||ముగ్ధాధికరణము||3-2-4||......81

||సూ.|| ముగ్ధేऽర్ధసంపత్తిః పరిశేషాత్||3-2-10||......81

302. జాగ్రత్ స్వప్నౌ న బాహ్యావగమ విరహితౌ శ్వాసపూర్ణాసుషుప్తిః......82

303. జంతూనామ్ జాగరాదిస్థితిషు భవతి యద్వైశసం దర్శితం తత్........ 84
||ఉభయలింగాధికరణము||2-3-5|| ........ 85
||న స్థానతోऽపి పరస్యోపలింగం సర్వత్ర హి||3-2-11||........ 85
||సూ.|| భేదాదితి చేన్న ప్రత్యేకమతద్వచనాత్||3-2-12|| ........ 85
||సూ.||అపి చైవమేకే||3-2-13|| ........ 86
||సూ.|| అరూపవదేవ హి తత్ప్రధానత్వాత్||3-2-14||........ 86
||సూ.|| ప్రకాశవచ్చావైయర్థ్యాత్||3-2-15||........ 86
||సూ.|| అహ చ తన్మాత్రమ్||3-2-16||........ 87
||సూ.|| దర్శయతి చాథో అపి స్మర్యతే||........ 87
||సూ.|| అత ఏవ చోపమా సూర్యకాదివత్||3-2-18|| ........ 87
||సూ.|| అంబువదగ్రహణాత్తు న తథాత్వమ్|| 3-2-19||........ 87
||సూ.|| వృద్ధిహ్రాసభాక్త్వమంతర్భావాదుభయసామంజస్యాదేవందర్శనాచ్చ||2-2-20||........ 88
||సూ.||ప్రకృతైతావత్త్వం హి ప్రతిషేధతి తతో బ్రవీతి చ భూయః||3-2-21||........ 88
||సూ.||తదవ్యక్తమాహ హి|| 3-2-22||........ 88
||సూ.|| అపి సంరాధనే ప్రత్యక్షానుమానాభ్యామ్||3-2-23||........ 89
||సూ. || ప్రకాశాదివచ్చావైశేష్యం ప్రకాశశ్చ కర్మణాభ్యాసాత్||3-2-24|| ........ 89
||సూ.|| అతోऽనంతేన తథా హి లింగమ్||3-2-25|| ........ 89
304. నైర్గుణ్యమ్ నిర్గుణోక్తేర్గుణ వచనమిహ విద్యధర్మార్థవాదో........ 93
305. హేయమ్ వస్తు స్వతో యత్ స్థితిరిహ హిభవేద్దుఖకృత్ స్వేచ్ఛయాऽపి........ 94
306. బ్రహ్మక్షత్రాది దేహేష్వణురివ విభురప్యాత్మభావేన తిష్ఠన్ ........ 96
307. ఉత్సర్గేణాపవాదం నఖలు నయవిదః క్షోభణీయం క్షమంతే ........ 98
308. సత్వం కార్యస్య గోపాయతి కథమసతః సద్భవేదిత్యధీతిః........ 100
309. తత్తద్వస్తు ప్రదేశే సకలగుణతయా పూర్ణ దృశ్యః పరాత్మా ........ 103
||అహికుండలాధికరణము||3-2-6||........ 105
||సూ.||ఉభయవ్యపదేశాత్త్వహికుండలవత్||3-2-26|| ........ 105
||సూ.||ప్రకాశాశ్రయవద్వా తేజస్త్వాత్||3-2-27|| ........ 105
||సూ.|| పూర్వవద్వా|| 3-2-28|| ........ 105
||సూ.|| ప్రతిషేధాచ్చ||3-2-29|| ........ 105
310. విశ్వస్రష్టుః స్వదుఃఖ ప్రజననమిహ న స్వాంశతోచిత్వక్లృప్తౌ........ 107

311. కశ్చిన్నిత్యోచిదంశో వివిధ వికృతిమాన్ బ్రహ్మణీత్యాహురేశే.......108
||పరాధికరణము||3-2-7||.......110
||సూ.|| పరమతస్సేతూన్మానసంబంధభేదవ్యపదేశేభ్యః||3-2-7||.......110
||సూ.|| సామాన్యాత్తు||3-2-31||.......110
||సూ.||బుద్ధ్యర్థః పాదవత్||3-2-32||.......110
||స్థానవిశేషాత్ప్రకాశాదివత్||3-2-33||.......111
||సూ.|| ఉపపత్తేశ్చ||3-2-34||.......111
||సూ.|| తథాన్యప్రతిషేధాత్||3-2-35||.......111
||సూ.|| అనేన సర్వగతత్వమాయామశబ్దాదిభ్యః||3-2-36||.......111
312. సేతుం తీర్త్వత్యధీతేః పరిమితివచనాత్ ప్రాప్య సంబంధితోక్తేః.......113
313. సేతుత్వం సేతుతుల్యాత్ విధరణనియమాత్ బంధనాత్ వాత్రయుక్తమ్.......115
314. అన్యస్యాధిక్యవాదే పరమవధితయా కారణం యత్ర దృష్టమ్.......116
||ఫలాధికరణము||3-2-8||.......118
||సూ.|| ఫలమత ఉపపత్తేః||3-2-37||.......118
||సూ.||శ్రుతత్వాచ్చ||3-2-38||.......119
||సూ.||ధర్మం జైమినిరత ఏవ||3-2-29||.......119
||సూ.|| పూర్వం తు బాదరాయణో హేతువ్యపదేశాత్|| 3-2-40||.......119
315. ఆరాధ్యః కర్మకాండస్థితనయనివహస్థాపితానాం క్రియాణామ్.......120
316. కృష్యాదేర్మర్దనాదేరపి భవతి ఫలం ద్వారతో వాన్యథా వా.......121
317. యద్యప్యారాధ్యమూలం ఫలమపి ఫలితం దేవతాధిక్రియాయామ్.......123
318. సమ్రాజస్సానుకంపాత్ పితురుచితవిదః సామ్యభాజోపదాన్యాత్.......124
319. శుద్ధానందే తదిత్థం శుభగుణ జలధౌ సత్యనిత్య స్వదేహే.......125
320. పాదే స్వాప్నార్థహేతుః తదయమిహ సుషుప్త్యాధృతిః సుప్తగోప్తా.......127

# అధికరణ సారావళిః

# తృతీయాధ్యాయము

## ఉపోద్ఘాతము-

బ్రహ్మసూత్రముల యందు మొదటి రెండు అధ్యాయములను విషయిద్వికమని యందురు. ఇందు సమస్త చేతనాచేతన విలక్షణము, సర్వజగదేకకారణము పరబ్రహ్మమేనని నిస్సంశయముగా స్థాపించబడినది. తరువాత రెండు అధ్యాయములకు విషయద్వికమని పేరు. ఇందు పరబ్రహ్మ ప్రాప్త్యుపాయములను, పరబ్రహ్మ ప్రాప్తి ప్రకారమును విచారించబడును. అందు మూడవదైన ఉపాసనాధ్యాయమున, బ్రహ్మప్రాప్తికి ఉపాయమైన ఉపాసనా పద్ధతులు విచారించబడుచున్నవి. దీనికే సాధానాధ్యాయమని కూడ పేరు. ఇందు ప్రథమ పాదమును జీవ దోషపాదమని వ్యవహరించెదరు. దీనినే వైరాగ్యపాదమని కూడ చెప్పెదరు. ఇందు జాగ్రదాది అవస్థలలో జీవునకున్న దోషములు ప్రతిపాదింప బడుచున్నవి. అట్లే, ఇతర విషయముల యందు వైరాగ్యము పరబ్రహ్మమును పొందుటకు సాధనమని చెప్పబడుచున్నది.

ఇక రెండవదైన ఉభయలింగ పాదమున పరమాత్మ యొక్క నిర్దోషత్వము, కళ్యాణ గుణాకరత్వము ప్రతిపాదింపబడును. ఉపాసించుటకు వలయు ఉపాస్యవస్తువు కన్న వ్యతిరిక్తమైన దానియందు వైతృష్ణ్యము అనగా వైరాగ్యము కలుగుటకు ప్రాప్యమైన పరమాత్మ యందు రాగము, ప్రేమ, భక్తుల ఆవశ్యకతయును ప్రతిపాదించబడును.

గుణోపసంహారమను మూడవ పాదమున పరబ్రహ్మమును పొందుటకు సాధనమైన బ్రహ్మవిద్యలలో బ్రహ్మోపాసనముగా ఒక్కొక్క శాఖలో చెప్పబడు విద్యలు అన్నియును ఒక్కటియేనా, లేక భిన్నభిన్నములా యని పరిశీలించబడి, ఆయా విద్యలలో చెప్పబడిన పరబ్రహ్మ గుణములు ఇతర శాఖలలో చెప్పబడిన విద్యలలో చేరునా, లేదా యను నిర్ణయము చేయబడి, ఒక్కటే కనుక, ఒక శాఖలో చెప్పబడిన గుణములు వేఱొక దానిలో కూడ చేర్చుకొనవలెననియూ, భిన్నములైనచో ఆయా విద్యలలో చెప్పబడు గుణములను వాటిలో అనుసంధించుకొనవలెననియూ తెలుపబడినది. ఇట్లు ఈ పాదమున పరబ్రహ్మమును పొందుటకు సాధనముగా ఉపాసనము, ధ్యానము, భక్తి మొదలైన పదముల వలన, శాస్త్రముల చెప్పబడిన బ్రహ్మవిద్యల పరిశీలనము చేయబడుచున్నది.

నాల్గవ పాదమైన అంగపాదమున బ్రహ్మవిద్యకు అంగములను అనుష్ఠించుటకు తెలియ వలసిన వాటిని నిరూపించుచున్నది. ఇందు వర్ణాశ్రమధర్మములకు తగిన కర్మలు విద్యలకు అంగములుగా స్వీకరింపదగినవియేనని నిరూపించబడుచున్నది.

ఈ అధ్యాయమున మొదటి పాదమున 6 అధికరణములును, రెండవ పాదమున 8 అధికరణములును, మూడవ పాదమున 26 అధికరణములును, నాల్గవ పాదమున 15 అధికరణములును, అనగా మొత్తము 55 అధికరణములు గలవు.

ఇక ఈ అధికరణములలో చర్చించబడిన విషయములను సంగ్రహముగా తెలిసికొను ప్రయత్నము చేయుదము.

## ప్రథమపాదము-

1. తదన్తరప్రతిపత్త్యధికరణము-

ఇందు, ఒక దేహము నుండి వేఱొక దేహమునకు వెళ్ళుచున్న జీవుడు భూతసూక్ష్మములతోనే వెళ్ళునని ఛాందోగ్యోపనిషత్ వాక్యములు చెప్పుచున్నట్లు నిరూపించబడినది.

2. కృతాత్యయాధికరణము-

ఇందు, స్వర్గగతి నుండి జీవుడు క్రిందకు వచ్చు జీవుడు ఇంకనూ అనుభవించవలసిన కర్మశేషముతోడనే వచ్చునని ఛాందోగ్యోపనిషత్ వాక్యములు చెప్పుచున్నట్లు నిరూపించబడినది.

3.అనిష్టాధికార్యాధికరణము-

పాపమును చేసినవారు చంద్రుని లోకమునకు వెళ్ళరు అని కౌషీతకీ/ ఛాందోగ్యోపనిషత్ వాక్యముల ద్వారా తెలియుచున్నదని నిర్ణయించబడినది.

4. తత్స్వాభావ్యాపత్త్యధికరణము-

ఇందు, జీవుడు ఆకాశము మొదలైన వాటితో సాదృశ్యాన్ని పొందుతాడని ఛాందోపనిషత్ వాక్యముల ద్వారా నిర్ణయించబడినది.

5. నాతిచిరాధికరణము-

ఇందు, ఆకాశము మొదలైన వాటిలో జీవుడు కొలది కాలమే యుండి వాటి నుండి బయలుదేరునని ఛాందోగ్యోపనిషత్ వాక్యములననుసరించి నిర్ణయించబడినది.

6. అన్యాధిష్ఠితాధికరణము-

భిన్న జీవుల చేత అధిష్ఠింపబడి వాటికి శరీరమై యుండెడు వ్రీహ్యాదులలో, భూమిమీద నుండు జీవునికి సంశ్లేషమాత్రమేనని ఛాందోగ్యోపనిషత్ వాక్యముల ద్వారా నిరూపించబడినది.

## ద్వితీయపాదము-

1. సంధ్యాధికరణము-

ఇందు, జీవుడు స్వప్నమున చూచెడు వస్తువులు కూడ పరమాత్మయే సృష్టించుచున్నాడని, బృహదారణ్యక, కఠోపనిషత్ వాక్యములననుసరించి నిరూపించబడినది.

2. తదభావాధికరణము-

ఇందు, హితా, పురీతత్, పరమాత్మ అను మూడును చేరియే జీవుడు నిద్రించుట జరుగుననని బృహదారణ్యక, ఛాందోగ్యోపనిషత్ వాక్యముల ననుసరించి తెలుపబడినది.

3. కర్మానుస్మృతిశబ్ద విద్యధికరణము-

ఇందు, నిద్రించుచున్న జీవుడే నిద్రనుండి లేచి చూచును తప్ప వేఱొకడు కాదు అని ఛాందోగ్యోపనిషత్ వాక్యములననుసరించి సాధించబడినది.

4. ముగ్ధాధికరణము-

ఇందు, మూర్ఛావస్థ అనునది జాగ్రదావస్థ, స్వప్నావస్థ, నిద్రావస్థ, మరణావస్థ అను నాల్గింటి కన్న భిన్నమైనది అని నిరూపించబడినది.

5. ఉభయలింగాధికరణము-

ఇందు, పరమాత్మ కళ్యాణ గుణాకరత్వము, దోషరహితత్వము కల్గి యుండుననియు, ఆయా దేహములందు అంతర్యామిగా నున్ననూ, పరమాత్మకు దోషస్పర్శ కలుగదనియూ ఛాందోగ్యోపనిషత్ వాక్యముల ననుసరించి నిరూపించబడినది.

6. అహికుండలాధికరణము-

ఇందు, అచిద్వస్తువునకు బ్రహ్మ రూపత్వము అహి కుండలములవలె అవస్థాభేదములోనా లేక ప్రభాప్రభావత్తుల వలె ఏకజాతియోగము తోనా అని చర్చించబడి, ఈ రెండు పక్షములును కాక, జీవునితో వలె అంశాంశి భావముననే అని నిరూపించబడినది.

7. పరాధికరణము-

ఇందు, పరబ్రహ్మము కన్న ఉత్కృష్టమైనదియూ, పొందవలసినదియూ వేఱొకటి లేదని ఛాందోగ్యోపనిషత్ వాక్యముల ననుసరించి నిరూపించబడినది.

8. ఫలాధికరణము-

ఇందు, పరమాత్మయే సమస్తకర్మలకూ ఫలప్రదాత అని స్థాపించబడినది.

## తృతీయ పాదము-

1. సర్వవేదాంతప్రత్యయాధికరణము-

ఇందు, యజుశ్శాఖ, సామశాఖ మొదలైన వేఱ్వేఱు శాఖలలో కాన్పడు వైశ్వానర విద్య, దహర విద్య మొదలైనవి ఒక్కటే అని వివిధ కారణములచే నిరూపింపబడుచున్నది. ఈ కారణములు సంగ్రహముగా 1. ఆ ఉపాసనలను విధించెడు చోదక వాక్యములు ఒక్క రీతిలో నుండుట 2. ధ్యానింపబడు పరబ్రహ్మ గుణములు ఒక్కటిగా నుండుట 3. విద్యపేరు గాని, దానికి విధించబడిన ఫలము గాని ఒక్క విధముగా నుండుట. ఇట్లు ఒక్కటిగా నున్నప్పుడు, ఒక శాఖలో చెప్పబడినది అనగా, ఆయా శాఖలలో ఈ విద్యలను అనుష్ఠించు అధికారులు వేఱ్వేఱగుట వలన మరల, మరల చెప్పుట కూడ ప్రయోజనకరమే యగును. ఈ విషయములన్నియూ ఈ అధికరణమున నిరూపింపబడినవి.

2. అన్యథాభాత్వాధికరణము-

బృహదారణ్యక, ఛాందోగ్యోపనిషత్ లలో చెప్పబడిన ఉద్గీథ విద్యల యందు రూపభేదముండుట వలన ఈ విద్యలు వేఱైనవి అని నిరూపించబడినది.

3. సర్వాభేదాధికరణము-

కౌషీతకీ, ఛాందోగ్యోపనిషత్ లలో చెప్పబడిన ప్రాణవిద్యలలో రూపభేదము లేనందున ఈ విద్యలు ఒక్కటే అని స్థాపించబడినది.

4. ఆనందాద్యధికరణము-

ఒక ప్రకరణమున వినిన వాటిని, ఇంకొక ప్రకరణమున స్వీకరించుటకు ప్రమాణము లేదు. కావున, ఆనందాదులు సర్వవిద్యానుయాయులు కావని శంకించి, తై. ఆనందవల్లిలో ఆనందము, సత్యము, జ్ఞానము, అనంతత్వము, దోషరహితత్వము అనునవి పరబ్రహ్మ స్వరూప నిరూపక గుణములు కనుక అవి అన్నియూ సర్వ విద్యానుయాయులేనని ఈ అధికరణమున నిరూపించబడినది.

5. కార్యాఖ్యానాధికరణము-

ఇందు, 5-1-14 బృహదారణ్యక విషయవాక్యమున, ఆచమనము చేయు జలము ప్రాణమునకు వస్త్రముగా అనుసంధించబడవలెనని నిరూపించబడినది.

6. సమానాధికరణము-

ఇందు, బృహదారణ్యకమున 7-6-1 విషయవాక్యమున శుక్ల యజుర్వేదమునకు చెందిన అగ్నిరహస్యముననను, బృహదారణ్యకమున విధించబడిన రెండు శాండిల్యవిద్యల యందును రూపభేదము లేదు కనుక, విద్యాభేదము కూడ లేదని నిరూపించబడినది.

7. సంబంధాధికరణము-

బృహదారణ్యకమున 7-5-10, 7-4-2 విషయవాక్యముల యందు ఒక దానిలో బ్రహ్మము ఆదిత్యమండలమును వాసస్థానముగా కలవాడుగను, మఱియొక దానిలో అక్షి వాసస్థానముగా కలవాడుగను ఉపాసించవలెనని చెప్పబడుట వలన రూపభేదము స్పష్టమగుచున్న కారణమున, ఆదిత్య మండలాంతర్వర్తిగా చెప్పు ఉపాసనమును అంతరాదిత్యవిద్య యనియూ, అక్షి వాసస్థానముగా చెప్పు ఉపాసనమును అక్షివిద్య యనియూ అనుసంధించవలెనని ఈ అధికరణమున స్థాపించబడినది.

8. సంభృత్యధికరణము-

హృదయాది అల్పస్థానవిద్యలలో ద్యువ్యాప్తిని (ఆకాశమున వ్యాపించుట) ఉపసంహరింజాలము కనుక, తత్సాహచర్యమున సంభృతి(ధరించుట) కూడ ఉపసంహరించజాలము. అనగా ద్యువ్యాప్తి, సంభృతి మొదలైన గుణములు అన్ని విద్యలలోను ఉపాసనీయములు కావు అని ఈ అధికరణమున నిరూపించబడినది.

9. పురుషవిద్యాధికరణము-

ఇందు, ఛాందోగ్యోపనిషత్ లోను, తైత్తిరీయ నారాయణవల్లి లోను చెప్పబడు పురుష విద్యలలో రూపము వేఋగా ఉండుట వలన ఆ రెండు విద్యలును భిన్నములు అని నిరూపించబడినది.

10. వేధాధ్యధికరణము-

ఇందు, "శుక్రమ్ ప్రవిధ్య", "తేజస్వినావధీతమస్తు" మొదలైన మంత్రములు అభిచారము, వేదాధ్యయనము మొదలైన కర్మలలో వినియోగపడుట వలన, అవి బ్రహ్మవిద్యకు అంగీకారము కావు అని నిరూపించబడినది.

11. హాన్యధికరణము-

ఇందు, ఛాందోగ్యోపనిషత్, శాట్యాయనము, కౌషీతకీ ఉపనిషత్తుల వాక్యముల ననుసరించి, పుణ్యపాపములు ముక్తిని పొందు ఉపాసకుని వదలి వేఱొకరి వద్దకు చేరునని అన్ని పరవిద్యల యందును భావించవలెనని స్థాపించబడినది.

12. సాంపరాయాధికరణము-

ఇందు, ఛాందోగ్యోపనిషత్ వాక్యముల ననుసరించి, ఉపాసకుని కర్మ పూర్తిగా ఆతడు శరీరమును విడచి వెళ్ళునప్పుడే నశించునని స్థాపించబడినది.

13. అనియమాధికరణము-

ఇందు, బృహదారణ్యక, ఛాందోగ్యోపనిషత్ వాక్యముల ననుసరించి, అర్చిరాదిగతి అన్ని బ్రహ్మవిద్యలకునూ సామాన్యమైనదని నిరూపించబడినది.

14. అక్షరధ్యధికరణము-

ఇందు, బృహదారణ్యక, ముండకోపనిషద్వాక్యములననుసరించి, అల్పత్వములన్నిటికీ ప్రత్యనీకమైన బ్రహ్మము గొప్పదనము సమస్త బ్రహ్మవిద్యల యందునూ అనుసంధేయమని సాధించబడినది.

15. అంతరత్వాధికరణము-

ఇందు, బృహదారణ్యకోపనిషత్తున ఉషస్తి, హెూళ ప్రతివచన శ్రుతులకు విద్యాభేదమున్నదియా అని శంకించి, ప్రశ్నల సారూప్యము వలనను, విధ్యవదైక్యము వలనను కూడ విద్యలు ఒక్కటే అని స్థాపించబడినది.

16. కామాద్యధికరణము-

ఇందు, ఛాందోగ్య, బృహదారణ్యకోపనిషత్తుల యందు చెప్పబడిన దహరవిద్య రూపము ఒక్కటే కనుక అందు చెప్పబడినవి భిన్నములు కావు అని సాధించబడినది.

17. తన్నిర్ధారణానియమాధికరణము-

ఇందు, ఛాందోగ్యోపనిషత్ వాక్యముల ననుసరించి ఉద్గీథము మొదలైన ఉపాసనలు బ్రహ్మవిద్యకు అంగమైన యాగములతో కలసి యుండవచ్చును, లేదా యుండకపోవచ్చును అని నిరూపించబడినది. అనగా, ఉద్గీథాది ఆశ్రయములైన ఉపాసనలు అనియమముగనే అనుష్ఠించవలసినవి యని ఇందు నిరూపించబడినది.

18. ప్రదానాధికరణము-

ఇందు, ఛాందోగ్యోపనిషత్ ను అనుసరించి అపహతపాప్మత్వాది గుణములను ఒక్కొక్క దానినీ ఉపాసించునపుడు, దహరాకాశమను పరమాత్మ స్వరూపోపాసనము కూడ అవశ్యముగా చేయవలసినదేనని స్థాపించబడినది.

19. లింగభూయస్త్వాధికరణము-

ఇందు, తైత్తిరీయ నారాయణవల్లి లోని 11 వ అనువాకమైన నారాయణానువాకము సమస్త బ్రహ్మవిద్యల యందును ఉపాసింపబడు విశేషనిర్ధారణత్వమును శంకించబడి, అధికవిద్యలలో వినబడిన, అక్షరాదులు అనువదించి నారాయణత్వవిధానము వలన సర్వవిద్యోపపాద్య ప్రాప్యవిశేష నిర్ధారణత్వమని చెప్పబడినది.

20. పూర్వ వికల్పాధికరణము-

ఇందు, బృహదారణ్యకమున “మనశ్చిత్” మొదలైన అగ్నులు క్రియామయమైన యాగమునకు అంగముగా నున్నవియేనని నిరూపించబడినది.

21. శరీరేభావాధికరణము-

ఇందు, అన్ని పరవిద్యల యందును జీవాత్మ ముక్త స్థితిలో నున్నప్పుడు అపహతపాప్మత్వాద్యాకారమే ప్రాప్యము కనుక, అపహతపాప్మత్వాద్యాకారము తోడనే అనుసంధానము చేయవలయునని నిరూపించబడినది. అనగా, ప్రాప్తి కూడ ఉపాసనానుగుణముగనే సిద్ధించునని ఇందు చెప్పబడినది.

22. అంగావబద్ధాధికరణము-

ఇందు, ఛాందోగ్యోపనిషత్ వాక్యముననుసరించి, ఉద్గీథాద్యుపాసనలున్న శాఖలలోనే ఆ విద్యలను ఉపాసన చేయవలయునా యని శంకించి, సామాన్యముగా ఉద్గీథ్యాదిసంబంధిగా విధించబడినందున, అంతటను ఉద్గాథాదులు సన్నిహితములే కావున, సకల శాఖల యందును ఉద్గాథాది ఉపాసనలు సంబంధించునని చెప్పబడినది.

23. భూమజ్యాయస్త్వాధికరణము-

ఇందు, ఛాందోగ్యోపనిషద్వాక్యముననుసరించి, పూర్ణవైశ్వానరోపాసనమే సరియైనది అని చెప్పబడినది.

24. శబ్దాదిభేదాధికరణము-

ఇందు, సద్విద్యయు, దహర విద్యయు భిన్నములని నిరూపించబడినది.

25. వికల్పాధికరణము- ఇందు, మోక్షసాధనమైన బ్రహ్మవిద్యలలో ఏదో ఒక దానిని అనుష్ఠించుటయే ఫలమును పొందుటకు సామాన్యమని చెప్పబడినది.

26. యథాశ్రయభావాధికరణము-

ఇందు, ఛాందోగ్యోపనిషద్వాక్యముల ననుసరించి, ఉద్గీథోపాసనము యాగమున ఎల్లప్పుడూ అంగముగా అన్వయించదు అని పూర్వప్రకృతమైన దానినే మఱి కొన్ని కారణములతో ఆక్షేపించి, తత్సమాధానము చెప్పబడినది.

## చతుర్థపాదము-

1. పురుషార్థాధికరణము-

ఇందు, ఛాందోగ్యోపనిషత్ వాక్యములననుసరించి, కర్మ అంగముగా కలిగిన బ్రహ్మోపాసనము వలన ఉత్తమమైన మోక్షపురుషార్థము సిద్ధించునని చెప్పబడినది.

2. స్తుతిమాత్రాధికరణము-

ఇందు, ఛాందోగ్యోపనిషద్విషయవాక్యముననుసరించి, రసతమత్వాదులు ప్రమాణాంతరముల ప్రాప్యములు కావు కనుక ఉద్గీథాదులలో రసతమత్వాది దృష్టులు ఉపాసించవలెనని విధించుటకే ఏర్పడినట్లు నిర్ణయించబడినది.

3. పారిప్లవాధికరణము-

ఇందు, బృహదారణ్యక, కఠోపనిషద్వాక్యముల చెప్పబడిన ఉపాఖ్యానములు అచ్చట విధించబడిన విద్యల గొప్పదనమును చెప్పుటకేనని నిర్ణయించబడినది.

4. అగ్నీంధనాద్యధికరణము-

బృహదారణ్యక, కఠోపనిషద్వాక్యముల ననుసరించి సన్న్యాసాది ఆశ్రమములలో నున్నవారికి, బ్రహ్మోపాసనము అగ్నీంధనాదులను అపేక్షించదని చెప్పబడినది.

5. సర్వాపేక్షాధికరణము-

బృహదారణ్యకోపనిషద్విషయవాక్యముననుసరించి, గృహస్థులకు యజ్ఞాది విహిత కర్మలను బ్రహ్మోపాసన అంగములుగా నపేక్షించునని చెప్పబడినది.

6. శమదమాద్యధికరణము-

ఇందు, బృహదారణ్యక విషయవాక్యముననుసరించి, గృహస్థులైన బ్రహ్మవిద్యోపాసకులకు శమదమాది ఆత్మగుణములు అనుష్ఠేయములేనని స్థాపించబడినది.

7. సర్వాన్నానుమత్యధికరణము-

ఇందు, ఛాందోగ్యోపనిషద్విషయవాక్యముల ననుసరించి, బ్రహ్మవిద్యానిష్ఠులకు కూడ ప్రాణాపాయస్థితి లోనే శాస్త్రనిషిద్ధమైన అన్నాదులు అనుమతించబడునని స్థాపించబడినది.

8. విహిత్వాధికరణము-

ఇందు, తైత్తిరీయ నారాయణ వల్లి, బృహదారణ్యకోపనిషద్విషయవాక్యముననుసరించి, యజ్ఞాదులు గృహస్థాశ్రమమునకు అంగములుగను బ్రహ్మవిద్యలకు అంగములుగను విధింపబడుట వలన గృహస్థులును, ముముక్షువులును అయిన బ్రహ్మవిద్యా నిష్ఠులకు ఆ కర్మలు అనుష్ఠేయములేనని స్థాపించబడినది.

9. విధురాధికరణము-

ఇందు, బృహదారణ్యక, ప్రశ్నోపనిషద్విషయవాక్యముల ననుసరించి, ఏ ఆశ్రమమునకు చెందని విధురాదులకు కూడ బ్రహ్మవిద్యాధికారము కలదని నిరూపింపబడినది.

10. తద్భూతాధికరణము-

ఇందు, ఛాందోగ్యోపనిషద్విషయ వాక్యముల ననుసరించి, నైష్ఠిక బ్రహ్మచారి, వానప్రస్థుడు, సన్న్యాసులు ఇత్యాది తమ తమ ఆశ్రమములనుండి భ్రష్టులైన వారికి బ్రహ్మవిద్యోపాసనాధికారము లేదని స్థాపించబడినది.

11. స్వామ్యధికరణము-

ఇందు, ఉద్గీథోపాసనము ఋత్విక్కుల చేతనే అనుష్ఠేయములని స్థాపించబడినది.

12. సహకార్యంతరవిధ్యధికరణము-

ఇందు, బృహదారణ్యకోపనిషద్విషయవాక్యముల ననుసరించి, యజ్ఞాదుల వలెనే బాల్యము, పాండిత్యము, మౌనము కూడ బ్రహ్మ విద్యకు అంగములేనని నిర్ణయించబడినది.

13. అనావిష్కారాధికరణము-

ఇందు, బృహదారణ్యకోపనిషద్విషయ వాక్యముననుసరించి, బ్రహ్మజ్ఞానులకవసరమైన "బాల్యము" తన మహిమను ప్రకటించకుండుటయే యగునని చెప్పబడినది.

14. ఐహికాధికరణము-

ఇందు, ఛాందోగ్యోపనిషద్విషయ వాక్యములననుసరించి, "ఐహిక ఫలములనిచ్చు విద్యలు ప్రతిబంధకములు కాకపోయిన అవి అంగీకార యోగ్యములు, ప్రతిబంధకములైన అవి పనికిరావు" అనగా త్యాజ్యములు అని నిరూపించబడినది.

15. ముక్తిఫలాధికరణము-

ఇందు, ముక్తిఫలోపాసనములు బ్రహ్మజ్ఞానులకు అపచారమను ప్రతిబంధము కల్గించకున్న అవియును అంగీకారయోగ్యములే యగును. అట్లు కాకున్న అవియును త్యాజ్యములేనని స్థాపించబడినది.

ఇట్లు ఈ తృతీయాధ్యాయమున 182 సూత్రములు కలవు. అనగా అన్ని అధ్యాయముల యందును అధికసంఖ్యలో సూత్రములు తృతీయాధ్యాయమైన ఉపాసనాధ్యాయమున కలవు.

ఇక, వీటిని సంగ్రహముగా వివరించు అధికరణ సారావళీ శ్లోకములను, వాటి తాత్పర్యములను తెలిసికొను ప్రయత్నము చేయుదము.

## 269. సాధ్యాముక్తిః నచేత్ స్యాత్ ప్రసజతి విఫలా సాధనాధ్యాయ క్లృప్తిః

**269. సాధ్యాముక్తిః నచేత్ స్యాత్ ప్రసజతి విఫలా సాధనాధ్యాయ క్లృప్తిః**
**సాధ్యా చేన్నశ్వరీ స్యాత్ కథమిహ పునరావృత్తి శూన్యోఽపవర్గః।**
**మైవం బ్రహ్మానుభూతిః పరభజనవతా ప్రాగసిద్ధైవ సాధ్యా**
**ధీ సంకోచ ప్రణాశస్త్వియమితి చ భవత్యుత్తరావధ్యతీతా॥**

ముక్తిః సాధ్యాన స్యాత్ చేత్- పురుష ప్రవృత్తి వలన మోక్షము సాధ్యము కాదు. అది నిత్యమైనది అని చెప్పినచో
సాధనాధ్యాయ క్లృప్తిః- మోక్షసాధనములైన ఉపాసనలను ప్రతిపాదించు మూడవ అధ్యాయపు రచనయు
విఫలా ప్రసజతి- వ్యర్థమే అగును. అనగా మోక్షము నిత్యమగుట చేత దానిని పొందుటకు ఉపాసనలను చెప్పుట విఫలమే కదా!
సాధ్యా చేత్- మోక్షము ఉత్పాద్యమగునది అని చెప్పినచో
నశ్వరీ స్యాత్- మోక్షము అనిత్యమగును. ఏలననగా, ఉత్పన్నమైనదానికి దేనికి అయినను వినాశము అపరిహార్యమే అగును.
అతః- అందువలన
ఇహ- ఈ శాస్త్రమున
అపవర్గః- మోక్షము
కథం పునరావృత్తి శూన్యః- ఎట్లు పునరావృత్తి లేనిదగును
మైవమ్- ఇట్లు సంశయించుట అయుక్తము
బ్రహ్మానుభూతిః- పరబ్రహ్మానుభవమైన మోక్షము
ప్రాక్ అసిద్ధా ఏవ- మొదట ఉన్నది కాదు
పర భజనవతా- పరమాత్మ యొక్క ఉపాసనను చేయు పురుషుని చేత
సాధ్యా- ఉత్పాద్యమైనది

ఇయమ్- ఈ ముక్తియు
ధీ సంకోచ ప్రణాశస్తు ఇతి- బంధమునకు కారణమైన ధర్మభూతజ్ఞానసంకోచమును నాశనము చేయును
ఉత్తరావధ్యతీతాచ భవతి- ఉత్తరావధి అనగా నాశమునకు అతీతము అనగా ధర్మభూత జ్ఞానసంకోచము అనునది పూర్ణముగా నాశనమగుట చేత ఆ వినాశనమునకు వేఱొక వినాశనము లేదు అనగా మరల ధర్మభూత జ్ఞానసంకోచము కలుగదు. బ్రహ్మానుభవమును కల్గించు ముక్తియును ఏది యనిన, అది ధర్మభూత జ్ఞాన సంకోచ ప్రధ్వంసమే యగును. ఈ విధమైన నాశనము ఉత్పాద్యమైననూ దానికి నాశనము ఉండదు. జ్ఞాన సంకోచనివృత్తి అనగా జ్ఞానవికాస రూపమైన భావము. అది నిత్యమనుట "న చ పునరావర్తతే" మొదలైన ప్రమాణముల చేత సిద్ధమైనది. ఆ వికాసమైననూ స్వాభావికమే. కర్మోపాధి కారణముగా కల్గిన జ్ఞాన సంకోచము పరమాత్మోపాసన వలన కల్గు పరమాత్మ కటాక్షము చేత నివృత్తమగుటచే జ్ఞానవికాసము స్వాభావికమైనదియే అగును. దీనిని, "స చ అనంత్యాయ కల్ప్యతే" అని శ్రుతియును ప్రతిపాదించుచున్నది.

ఈ శ్లోకమున, ఈ మూడవ అధ్యాయపు ఆవశ్యకత కలదా అను సంశయము పరిష్కరించబడుచున్నది. మోక్షము నిత్యమని చెప్పినచో, అది అందరకూ స్వాభావికముగా నుండవలెను కనుక దాని గురించి ప్రయత్నము చేయనవసరము లేదు. కనుక, ఈ ఉపాసనాధ్యాయము అవసరము లేదు. అట్లు కాక మోక్షము అనిత్యమైనచో, "న చ పునరావర్తతే" అని మోక్షము పొందిన వారు వెనుకకు తిరిగి రారు" అను శ్రుతి వాక్యము అసత్యమగును అను సంశయమునకు ఇచ్చుట సమాధానమీయబడినది.

పురుష ప్రవృత్తి వలన మోక్షము సాధ్యము కాదు. అది నిత్యమైనది అని చెప్పినచో మోక్షసాధనములైన ఉపాసనలను ప్రతిపాదించు మూడవ అధ్యాయపు రచనయు
వ్యర్థమే అగును. అనగా మోక్షము నిత్యమగుట చేత దానిని పొందుటకు ఉపాసనలను చెప్పుట విఫలమే కదా! మోక్షము ఉత్పాద్యమగునది అని చెప్పినచో
మోక్షము అనిత్యమగును. ఏలననగా, ఉత్పన్నమైనదానికి దేనికి అయినను వినాశము అపరిహార్యమే అగును. అందువలన ఈ శాస్త్రమున
మోక్షము ఎట్లు పునరావృత్తి లేనిదగును ఇట్లు సంశయించుట అయుక్తము.

పరబ్రహ్మానుభవమైన మోక్షమును
మొదట ఉన్నది కాదు. అనగా మొదట అందరకునూ కలుగదు. పరమాత్మ యొక్క ఉపాసనను చేయు పురుషుని చేత ఉత్పాద్యమైనది. అనగా పొందబడునది. ఈ ముక్తియు

బంధమునకు కారణమైన ధర్మభూతజ్ఞానసంకోచమును నాశనము చేయును. ధర్మభూత జ్ఞానసంకోచము అనునది పూర్ణముగా నాశనమగుట చేత ఆ వినాశనమునకు వేఱొక వినాశనము లేదు అనగా మరల ధర్మభూత జ్ఞానసంకోచము కలుగదు. బ్రహ్మానుభవమును కల్గించు ముక్తి ఏది యనిన, అది ధర్మభూత జ్ఞాన సంకోచ ప్రధ్వంసమనియే చెప్పనగును. ఈ విధమైన నాశనము ఉత్పాద్యమైననూ దానికి మరల నాశనము ఉండదు. జ్ఞాన సంకోచనివృత్తి అనగా జ్ఞానవికాస రూపమైన భావము. అది నిత్యమనుట "న చ పునరావర్తతే" మొదలైన ప్రమాణముల చేత సిద్ధమైనది. ఆ వికాసమైననూ స్వాభావికమే. కర్మోపాధి కారణముగా కల్గిన జ్ఞాన సంకోచము పరమాత్మోపాసన వలన కల్గు పరమాత్మ కటాక్షము చేత నివృత్తమగుట వలన జ్ఞానవికాసము స్వాభావికమైనదియే అగును. దీనిని, "స చ అనంత్యాయ కల్ప్యతే" అని శ్రుతియును ప్రతిపాదించుచున్నది.

## 270. పాదాభ్యామత్రపూర్వం జనయతి భవినాం బ్రహ్మవిద్యాధికారమ్

# 270. పాదాభ్యామత్రపూర్వం జనయతి భవినాం బ్రహ్మవిద్యాధికారమ్
# పశ్చాత్ తేషాముభాభ్యాం వదతి బహువిధాం తామశేషైః సహాంగైః।
# ఐశ్వర్యాదౌ విరక్తిం నిరవధి విభవే పూరుషే చాభిలాషమ్
# విద్యాభేదావలంబం తదుపకరణమప్యాహ పాదైః క్రమేణ।।

అత్ర- మోక్ష సాధనములను తెల్పు ఈ మూడవ అధ్యాయమున
పూర్వమ్- మొదటగా
పాదాభ్యామ్- వైరాగ్యపాదము, ఉభయలింగపాదము అను రెండు పాదములతో
భవినామ్- సంసారి చేతనులకు
బ్రహ్మ విద్యాధికారం జనయతి- ఇతర ప్రాప్యవస్తువుల యందు, వైరాగ్యమును, ఎట్టి దోషమును లేని సమస్త కళ్యాణ గుణాత్మకుడైన పరమాత్మ స్వరూపమును తెలిసికొని ఆతని పొందవలెనను తృష్ణాతిశయమును కల్గించబడునని భావము.
పశ్చాదుభాభ్యామ్- అనంతరము వచ్చు రెండు పాదములందును
తేషామ్- ఆ జీవులకు
అశేషైః అంగైః సహ- సమస్తమైన అంగములతో కూడ అనగా అగ్ని హోత్రాది వర్ణాశ్రమ ధర్మములు, శమ దమాది ఆత్మ గుణములు —వీటితో కూడియున్న
బహువిధాం తాం వదతి- వైశ్వానరవిద్య, ఉపకోసల విద్య, దహర విద్య, శాండిల్య విద్య మొదలైన అనేక బ్రహ్మోపాసన ప్రకారములనూ, వాటి యందు వేటి యందు ఏయే భేదములున్నవో, అథవా వాటి అభేదములు తెలిసికొని, ఏయే విద్యల వేటితో చేర్చుకొనవలెనో, ఎట్లు చేర్చుకొనరాదో ఇత్యాది విషయముల నిరూపణము చేయబడినది.
వివిధములైన బ్రహ్మోపాసనల యందు ఏయే గుణముల అనుచింతనాకారణమున ఉపాసనల యందు వేఱ్వేఱు శాఖల యందు ప్రస్తుతమైననూ వాటి గుణములన్నియూ చేర్చుకొని ఉపాసన చేయవలెనని సూత్రకారులు విశ్లేషించి నిశ్చయించిరి.
ఐశ్వర్యాదౌవిరక్తిమ్- ఈ లోకముననూ, స్వర్గాది పరలోకముననూ లభించు ఐశ్వర్యాదులందు వైరాగ్యమును
నిరవధి విభవే పూరుషే- ఉభయలింగసిద్ధమైన అనంత కళ్యాణ గుణాత్మకుడైన పురుషోత్తముని యందు
అభిలాషం చ- తృష్ణాతిశయమును
విద్యాభేదావలంబమ్- బ్రహ్మోపాసనములు వివిధములై ఉండుటయును
తదుపకరణమపి- విద్యకు అంగమైన కర్మల స్వరూపమును
పాదైః- సాధనాధ్యాయము యొక్క నాల్గు పాదముల యందు క్రమముగా
ఆహ- సూత్రకారులు ప్రతిపాదించిరి.

ఈ శ్లోకమున, ఈ తృతీయాధ్యాయమున ప్రతిపాదించబడిన ముఖ్య విషయము ప్రస్తావించబడుచున్నది.

మోక్ష సాధనములను తెల్పు ఈ మూడవ అధ్యాయమున మొదటగా వైరాగ్యపాదము, ఉభయలింగపాదము అను రెండు పాదములతో సంసారి చేతనులకు ఇతర ప్రాప్యవస్తువుల యందు, వైరాగ్యమును, ఎట్టి దోషమును లేని సమస్త కళ్యాణ గుణాత్మకుడైన పరమాత్మ స్వరూపమును తెలిసికొని ఆతని పొందవలెనను తృష్ణాతిశయమును కల్గించబడునని భావము.

అనంతరము వచ్చు రెండు పాదములందును ఆ జీవులకు

సమస్తమైన అంగములతో కూడ అనగా అగ్ని హోత్రాది వర్ణాశ్రమ ధర్మములు, శమ దమాది ఆత్మ గుణములు —వీటితో కూడియున్న వైశ్వానరవిద్య, ఉపకోసల విద్య, దహర విద్య, శాండిల్య విద్య మొదలైన అనేక బ్రహ్మోపాసన ప్రకారములనూ, వాటి యందు వేటి యందు ఏయే భేదములున్నవో, అథవా వాటి అభేదములు తెలిసికొని, ఏయే విద్యల వేటితో చేర్చుకొనవలెనో, ఎట్లు చేర్చుకొనరాదో ఇత్యాది విషయముల నిరూపణము చేయబడినది.

వివిధములైన బ్రహ్మోపాసనల యందు ఏయే గుణముల అనుచింతనాకారణమున ఉపాసనల యందు వేర్వేఱు శాఖల యందు ప్రస్తుతమైననూ వాటి గుణములన్నియూ చేర్చుకొని ఉపాసన చేయవలెనని సూత్రకారులు విశ్లేషించి నిశ్చయించిరో అవ్విషయమునూ, ఈ లోకముననూ, స్వర్గాది పరలోకములనూ లభించు ఐశ్వర్యాదులందు వైరాగ్యమును ఉభయలింగసిద్ధమైన అనంత కళ్యాణ గుణాత్మకుడైన పురుషోత్తముని యందు తృష్ణాతిశయమును ఈ అధ్యాయమున ఆవిష్కరించబడినవి.
బ్రహ్మోపాసనములు అనగా బ్రహ్మ విద్యలు వివిధములై ఉండుటయును, వాటి భేదాభేదములను, ఆ బ్రహ్మ విద్యలకు అంగమైన కర్మల స్వరూపమును సాధనాధ్యాయము యొక్క నాల్గు పాదముల యందు క్రమముగా సూత్రకారులు ప్రతిపాదించుచున్నారు.

## 271. సంసారోద్విగ్న చేతాస్తనుభృదధికరోత్యత్ర శారీరకాంశే

# 271. సంసారోద్విగ్న చేతాస్తనుభృదధికరోత్యత్ర శారీరకాంశే వైరాగ్యార్థస్తు పాదః కిమితి పునరసౌ సూత్రకారైః నిబద్ధః। సత్యం ప్రాప్యాన్తరాణాం నిరయగణతులారోపణం ముక్త్యపాయ ప్రారంభేఽభ్యర్థితం స్యాత్ త్వరత ఇహ ఖలు స్పష్టదృష్ట స్వదోషః॥

సంసారోద్విగ్న చేతాః తనుభృత్- జనన మరణాదులతో కూడిన సంసారకారణమున భీతిని పొందు మనస్సు కల జీవాత్మ
అత్ర శారీరకాంశే- ఈ శారీరక శాస్త్రమైన మీమాంసాశాస్త్రపు ఉత్తరార్థమున
అధికరోతి- శ్రవణము చేయుటకు ప్రవర్తించును. ఇట్లున్నను మరల
వైరాగ్యస్తు అసౌ పాదః- వైరాగ్యము సిద్ధించుటకు ఈ మూడవ అధ్యాయపు మొదటి పాదము నిరర్థకమగుట వలన
సూత్రకారైః- సూత్రకారులైన బాదరాయణవ్యాసులచే
కిం ఇతి నిబద్ధః- ఏ ఫలప్రాప్తికి విరచింపబడినది. (అని ప్రశ్నించిన)
సత్యమ్- మీరు చెప్పునది నిజము. మీరు చెప్పునదంతయు మేము అంగీకరించెదము. వైరాగ్యము రెండు విధములు. శాస్త్ర శ్రవణమునకు ఉపయుక్తమైనది ఒక విధము. ఉపాసనానుష్ఠానమునకు ఉపయుక్తమైనది మఱి యొక విధము. వీటి యందు మొదటిదైన శాస్త్రశ్రవణమునకు కావలసిన వైరాగ్యము ముందు సిద్ధమైనది. ఆ రెండవ అంశపు సిద్ధి కొఱకై ఈ వైరాగ్యపాదము ప్రవృత్తమైనది.
ప్రాప్యాంతరాణామ్- పరమాత్మ కన్న భిన్నమైన స్వర్గాది స్థానముల
నిరయ గణ తులారోపణమ్- "ఏతే వై నిరయాస్తాత స్థానస్య పరమాత్మనః" అని చెప్పబడినట్లు అనుసంధానము చేయుటకు

ముక్త్యుపాయ ప్రారంభే అభ్యర్థితమ్ స్యాత్- మోక్షమునకు ఉపాయమైన ఉపాసనముల అనుష్ఠానమునకు ఉపయుక్తమగును.
ఇహ- ఇట్లు మోక్షమునకు ఉపాసనమును అనుష్ఠించునపుడు
స్పష్ట దృష్ట స్వదోష- స్పష్టముగా కాన్పడిన తమ దోషములు అనగా ఇచ్చటనూ పరలోకముననూ సంచరించు తన జాగృత, స్వప్న, సుషుప్తి అవస్థల యందు సంభవించు దుఃఖమునకు కారణమైన దోషములు స్పష్టముగా తెలియవచ్చినపుడు ఒక జీవుడు మోక్షమునకై శీఘ్రముగా ప్రవర్తించును. అందువలన, ఇట్టి తీవ్రమైన వైరాగ్యము కల్గుటకు ఈ పాదము ప్రవృత్తమైనది అని భావము.

(ఈ శ్లోకమున, "స్పష్ట దృష్ట స్వదోషః" అను పాఠమునకు ప్రతిగా "స్పష్ట దృష్ట స్వబోధః" అను పాఠము కూడ కలదు. దీని అభిప్రాయము—-
జీవాత్మ నిత్యసూరుల వలె భగవదనుభవమునకు యోగ్యుడైనను కర్మవశము చేత సంసారిగా ప్రక్షాళన చేయబడును. తనకు పరమశేషి అయిన వాడు పరమాత్మ అని తెలిసికొని తనకునూ స్వరూపమున భగవదనుభవమునకు అర్హత యుండుట చేత తన స్వరూపానురూపముగా స్పష్టముగా ఆ బ్రహ్మానుభవమును పొందుటకు త్వరపడును అని భావము).
"జనన మరణాదులతో కూడిన సంసారపు కారణమున భీతిని పొందు మనస్సు కల జీవాత్మ
ఈ శారీరక శాస్త్రమైన మీమాంసాశాస్త్రపు ఉత్తరార్థమున
శ్రవణము చేయుటకు ప్రవర్తించును. అనగా వైరాగ్యభావము అప్పటికే కల్గియుండును కదా. అట్లైన, మరల ఈ వైరాగ్యము సిద్ధించుటకు ఈ మూడవ అధ్యాయపు మొదటి పాదము నిరర్థకము కనుక, సూత్రకారులైన బాదరాయణవ్యాసులచే
ఏ ఫలప్రాప్తికి విరచింపబడినది". అను శంక కల్గిన అదియును పూర్తిగా సత్యదూరము కాదు. కాని, ఇచ్చట తెలిసికొన వలసినది, వైరాగ్యము రెండు విధములు. శాస్త్ర శ్రవణమునకు ఉపయుక్తమైనది ఒక విధము. ఉపాసనానుష్ఠానమునకు ఉపయుక్తమైనది మఱి యొక విధము. వీటి యందు మొదటిదైన శాస్త్రశ్రవణమునకు కావలసిన వైరాగ్యము ముందు చెప్పబడినది. ఆ రెండవ అంశపు సిద్ధి కొఱకై ఈ వైరాగ్యపాదము ప్రవృత్తమైనది.

ఇట్లు మోక్షమునకు ఉపాసనమును అనుష్ఠించునపుడు
స్పష్టముగా కాన్పడిన తన దోషములు అనగా ఇచ్చటనూ పరలోకముననూ సంచరించు తన జాగృత, స్వప్న, సుషుప్తి అవస్థల యందు సంభవించు దుఃఖమునకు కారణమైన దోషములు స్పష్టముగా తెలియవచ్చినపుడు ఒక జీవుడు మోక్షమునకై శీఘ్రముగా ప్రవర్తించును. అందువలన, ఇట్టి తీవ్రమైన వైరాగ్యము కల్గుటకు ఈ పాదము ప్రవృత్తమైనది అని భావము.

## తృతీయాధ్యాయము- ప్రథమపాదము

## ।।తదంతరప్రతిపత్త్యధికరణము।।3-1-1।।

## ।।సూ.।। తదంతరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః ప్రశ్ననిరూపణాభ్యామ్।।3-1-1।।

ప్రశ్ననిరూపణాభ్యామ్- పంచాగ్ని (విద్యాంతర్గత) ప్రశ్నోత్తరములను బట్టి
తదంతరప్రతిపత్తౌ- దేహాంతరప్రాప్తి సమయమున
సంపరిష్వక్తః- (జీవుడు భూత సూక్ష్మములతో కూడిన వాడై)
రంహతి- వెళ్ళుచున్నాడు.

జీవుడు దేహాంతరప్రాప్తికాలమున, భూత సూక్ష్మములతో కూడుకొని వెళ్ళుచున్నాడని పంచాగ్నివిద్య యందలి ప్రశ్న, ప్రతివచనముల వలన తెలియుచున్నది.

## ।।సూ.।।త్ర్యాత్మకత్వాత్తు భూయస్త్వాత్।।3-1-2।।

త్ర్యాత్మకత్వాత్- పృథివ్యపతేజోరూపమగుట వలనను
భూయస్త్వాత్- అందు జలాంశము అధికమగుట వలనను
తు- పూర్వపక్షము అయుక్తము

త్రివృత్కరణ ప్రక్రియ చేత ఒక్కొక్క భూత సూక్ష్మమునూ మూడు భూతములనూ కలిగి ఉండుట చేత, భూత సూక్ష్మములు అన్నియు పురుషదేహమై, జీవునితో కూడ వెళ్ళును. వాటిలో జలము అధికమై యుండుట వలన ఆ భూతసూక్ష్మములు "అపః"(జలము) అని చెప్పబడుచున్నవి.

## ।।సూ.।।ప్రాణగతేశ్చ।।3-1-3।।

ప్రాణ గతేః చ- లోకాంతరము వెళ్ళు జీవునితో ఇంద్రియములు కూడ వెళ్ళుట వలన, ఇంద్రియములకు స్థానమైన భూతసూక్ష్మములు కూడ వెళ్ళుచున్నవి.

లోకాంతరము వెళ్ళు జీవునితో బాటు ఇంద్రియములు కూడ వెళ్ళుటవలన ఇంద్రియములకు స్థానమైన భూత సూక్ష్మములు కూడ వెళ్ళుచున్నవి.

## ।।సూ.।।అగ్న్యాదిగతిశ్రుతేరితి చేన్న, భాక్తత్వాత్।।3-1-4।।

అగ్న్యాది గతిశ్రుతేః- వాగాదింద్రియములు అగ్న్యాదులను పొందు చున్నట్లు శ్రుతి చెప్పుచుండుటచేత
ఇతి చేత్- ప్రాణగతి మూలకమగు భూతసూక్ష్మగమనము సంభవింపదనిన
భాక్తత్వాత్- అగ్న్యాది గతి గౌణమగుటచేత
న- వాగింద్రియమునకు అగ్న్యాదులను గూర్చిన గమనము ముఖ్యము కాదు

వాగాదింద్రియములు అగ్న్యాదులను పొందుచున్నట్లు శ్రుతి తెల్పుటచే, అవి జీవునితో కూడ పోవుట అసంభవమనుట అయుక్తము. ఏలనన, అగ్న్యాదులను గూర్చిన వాగాదింద్రియగమనము గౌణము.

## ।।సూ.।।ప్రథమే శ్రవణాదితి చేన్న, తా ఏవ హ్యుపపత్తేః।।3-1-5।।

ప్రథమే- మొదటిదగు ద్యులోకాగ్ని యందు
ఆశ్రవణాత్- ఉదకములు హోమద్రవ్యముగ వినబడకుండుట వలన (పంచమాహుతి యందు ఉదకములకు పురుషాకారము రాదు)
ఇతి చేత్- అనినచో
న- అది దోషము కాదు
ఉపపత్తేః- ప్రతివచనమునకు ప్రశ్నానుగుణ్యరూపమగు నుపపత్తి యుండుట వలన
తా ఏవ హి- ఆ యుదకములే కదా "శ్రద్ధా" యను శబ్దముచే నిర్దేశింపబడుచున్నది.

"తస్మిన్నేతస్మిన్నగ్నౌ దేవాః శ్రద్ధాం జుహ్వతి" అను ప్రవహణుని వాక్యమున శ్రద్ధయనబడునది హోమద్రవ్యముగ చెప్పబడెను గాని ఉదకములు చెప్పబడలేదు. కనుక, పంచమాహుతి యందు ఉదకములు పురుషాకారము పొందునవి కావు" అనినచో అది దోషము కాదు. ఏలనన, శ్రుతి యందలి ప్రతి వచనమునకును ప్రశ్నానుగుణ్యరూపమగు నుపపత్తి ఉండుట వలన ఉదకములే శ్రద్ధాశబ్దముచే నిర్దేశింపబడినట్లు నిశ్చయము.

## ।।సూ.।।అశ్రుతత్వాదితి చేన్న ఇష్టాదికారిణాం ప్రతీతేః।।3-1-6।।

అశ్రుతత్వాత్- జీవుడు ఉదకసంపరిష్వక్తుడై పోవునట్లు పంచాగ్ని విద్యాశ్రుతి యందు చెప్పబడకుండుట వలన
ఇతి చేత్- జీవుడట్లు పోవుట లేదనినచో
న- అది అయుక్తము, ఏలననగా
ఇష్టాదికారిణామ్- కేవలము యజ్ఞాదులొనర్చు వారికి
ప్రతీతేః- ఉదకసంపరిష్వక్తగమనము కలదని ఉత్తరవాక్యము వలన తెలియుచున్నది

ఈ పంచాగ్నివిద్యా శ్రుతి వాక్యమున, జీవుడు ఉదక సంపరిష్వక్తుడై పోవునట్లు చెప్పబడక పోవుట వలన, జీవుడు భూత సూక్ష్మములతో బాటు లోకాంతరము వెళ్ళుచున్నాడు అనునది కుదరదు అనిన, అది అయుక్తమే యగును. ఏలననగా, ఇందులోనే ఉత్తరవాక్యమందు, "య ఇమే గ్రామే ఇష్టాపూర్తే దత్తమిత్యుపాసతే" అని యాగాదులను చేయు జీవులు ద్యులోకమును పొందుచుండిరని స్పష్టముగా చెప్పబడినది.

## ।।సూ.।।భాక్తం వానాత్మవిత్త్వాత్తథా హి దర్శయతి।।3-1-7।।

అనాత్మవిత్త్వాత్- ఇష్టాదికారులు(ఇష్టమ్- యాగాది కర్మలు, పూర్తమ్- కూపాది ఖనన కార్యములు దత్తమ్- దానము ఇట్టి కర్మలొనర్చువారు ఇష్టాదికారులనబడుదురు) ఆత్మవేత్తలు కానందున
భాక్తమ్- (వారు దేవతలకు అన్నమగుదురను వచనము) గౌణము
తథా హి- అట్లే కదా
దర్శయతి- శ్రుతి తెలుపుచున్నది.

(సోమరాజును దేవతలు భక్షించుచున్నట్లు "తం దేవా భక్షయంతి" అను శ్రుతిచే తెలియుచున్నది. కాని, జీవుడు అట్టి భక్షించ దగిన పదార్థము కాడు కనుక నిచట సోమరాజనిన జీవుడు కాడు అను శంక కల్గిన అది అయుక్తము).
ఇష్టాది కారుడు బ్రహ్మవేత్త కాదు కనుక (మోక్షమును పొందక) దేవలోకమును పొంది దేవతలకు భోగోపకరణమగుచున్నాడు, కావున నాతడు దేవతలకు అన్నమగునను వచనము గౌణము. శ్రుతియును అట్లే తెలుపుచున్నది.

ఈ అధికరణమున సంశయము, పూర్వపక్షము, విషయవాక్య సందర్భము, సిద్ధాంతము సంగ్రహముగా దిగువ నీయబడినవి.

సంశయము- ఒక దేహము నుండి మఱియొక దేహమును జీవుడు పొందునపుడు దేహోత్పత్తి కారణములగు భూతసూక్ష్మములతో పోవునా లేక తానొక్కడే పోవునా అని సంశయము

పూర్వపక్షము- జీవుడు పోవు తావుల నెల్ల భూతసూక్ష్మములు కూడ లభ్యములు కనుక, జీవుడు భూతసూక్ష్మములతో పోవలెనను నియమము లేదు. కనుక భూతసూక్ష్మములతో కూడుకొనకయే జీవుడు లోకాంతరములకు పోవును.

విషయ వాక్య సందర్భము- ఛాందోగ్యోపనిషత్ పంచాగ్ని విద్యా ప్రకరణమున, ఐదు అగ్నుల గూర్చి ఉపాసనము చెప్పబడెను. ఇందు, పాంచాలరాజైన ప్రవహణుడు, శ్వేతకేతుని ఐదు ప్రశ్నలు అడిగిన సందర్భము ఈ అధికరణమున విషయము. ఇందు ఐదవ ప్రశ్నకు ("వేత్థ యథా పంచమ్యామ్ ఆహుతావాపః పురుష వచసో భవన్తి"-ఛా. 5-3-3) ("ఉదకములు ఐదవ పర్యాయము ఆహుతిగ హోమము చేయబడినవై పురుషరూపమును పొందుట నీవెఱుగవా"! ) శ్వేతకేతు సమాధానము చెప్పలేకపోవుట వలన, ప్రవహణుడు దానికి సమాధానము నిట్లు చెప్పెను.

"దేవతలనబడు జీవుని ప్రాణములు అగ్నిగా భావింపబడిన ద్యులోకమున శ్రద్ధ యను పదార్థమును హోమము చేయుచున్నవి. అట్లు హోమము చేయబడిన శ్రద్ధ సోమరాజను పేరుతో ప్రసిద్దినొంది, అమృతమయమగు శరీరముగ మారుచున్నది. అది అగ్నిగా భావింపబడిన పర్జన్యుని యందు ఆ ప్రాణములచే హోమము చేయబడి వర్షరూపముగను, అది పృథివి యందు హోమము చేయబడి అన్నరూపముగను మారి, ప్రాణములు ఈ అన్నమును పురుషుని యందు హోమము చేయబడుచున్నవి. పురుషాగ్ని యందట్లు హుతమైన అన్నము రేతోరూపముగ మారుచున్నది. ప్రాణములు ఈ రేతస్సును అగ్నిగా భావించిన స్త్రీయందు హోమము చేయుచున్నవి. ఇట్లు హోమము చేయబడిన రేతస్సు గర్భరూపమగును. ఇట్లు ఉదకములు ఐదవపర్యాయము హోమము చేయబడి పురుషశబ్దముచే తెలుపదగినవి."

సిద్ధాంతము- ఇట్లు ముందు ఆహుతులలో, ఉదకములనబడు పంచభూతసూక్ష్మములే జీవునితో నున్నవిగా ఒక్కొక్క అగ్నిలోను హోమము చేయబడి పురుషరూపమును పొందుచున్నవి. కనుక, భూతసూక్ష్మములు కూడ జీవునితో లోకాంతర ప్రయాణమున కూడి యుండునని తెలియుచున్నది.

ఇచ్చట "ఉదకములు మాత్రమే చెప్పబడినవి కనుక, సమస్త భూతసూక్ష్మములు అని ఎట్లు చెప్పగలము"! అను సంశయము కలుగ వచ్చును. ఇట్లు చెప్పుటకు కారణము దేహమున రక్తాది పదార్థముల నీటి భాగమే అధికముగా నుండుట వలన, ఆ వాక్యమున "ఉదకములు" చెప్పబడినవి అని తెలియవలెను.
ఇదే విషయము బృ. 6-4-2 న "స్థూలదేహమును వదలి వెళ్ళు జీవుని అనుసరించియే ముఖ్యప్రాణము, ఇతర ప్రాణములును వెళ్ళునని" చెప్పబడినది. భగవద్గీత యందు కూడ 15-7,8 శ్లోకముల "జీవుడు శరీరమును వదలి వెళ్ళునపుడు మనస్సునూ, జ్ఞానేంద్రియములనూ తనతో కూడ తీసికొనివెళ్ళుననియే" చెప్పబడెను.

కాని బృ. న 5-2-13 న, "మరణించిన పురుషుని వాక్కు అగ్నిలో లయమగును, ప్రాణము వాయువులో లయమగును...అని ఇట్లు ఇంద్రియములు లయించునని చెప్పబడినది కదా" యనిన, ఈ వాక్యమునకు అర్థము "వాగాదులకు అభిమాన దేవతలైన అగ్న్యాదులు మనుష్యుని మరణానంతరము ఆ అభిమానమును వదలి వేయునని మాత్రమే భావము" అని తెలిసికొనవలెను.

అయితే, "తస్మిన్ ఏతస్మిన్ అగ్నౌ దేవాః శ్రద్ధాం జుహ్వతి"(ఛాం. 5-4-2) అని "ఈ దేవలోకమనే అగ్నిలో దేవతలు శ్రద్ధను హోమము చేయుచున్నారు" అని మొదటి హోమములో హోమము చేయబడునది మనస్సునకు సంబంధించిన "శ్రద్ధ" యని కదా చెప్పబడుచున్నది కాని ఉదకములు కాదు కదా" యనిన, "శ్రద్ధా వా ఆపః" అని యజురష్టకములో (3-2-4-33) చెప్పబడుట వలన "శ్రద్ధ" యనిన ఉదకము అని తెలియుచున్నది. గావున, ఉదకములు మొదలగు భూతసూక్ష్మములతో జీవుడు లోకాంతరము వెళ్ళునని స్పష్టము.

కాని, ఉదకము యొక్క స్థితులైన శ్రద్ధాదులే హోమము చేయబడునని చెప్పబడినది కాని, జీవుని గూర్చి చెప్పబడలేదు కదా యనిన, ఇదే ఉపనిషద్వాక్యములలో "ఇష్టాపూర్తాదులు చేసినవారు ధూమాది మార్గమున వెళ్ళెదరు" అని మొదలుపెట్టి, అట్టి వారు బ్రహ్మజ్ఞానము లేని వారై, వారి కర్మ ఫలము పూర్తయిన పిదప తిరిగి ఈ లోకమునకు వచ్చి గర్భవాసాదులను పొందెదరు అని చెప్పబడుట వలన "శ్రద్ధాం జుహ్వతి తస్యా ఆహుతేః సోమో రాజా సంభవతి"(ఛాం. 5-4-2) అనగా "శ్రద్ధను హోమము చేయుచున్నాడు, ఆ ఆహుతి వలన నాతడు సోమరాజు అగుచున్నాడు" అను వాక్యమున, శ్రద్ధా, సోమరాజు మొదలైనవి దేహమును సూచించు శబ్దములు తద్విశేష్యమైన జీవుని కూడ సూచించును. కనుక జీవుడు భూతసూక్ష్మములతోనే లోకాంతరము వెళ్ళునని తెలియుచున్నది.

కాని, "తం దేవా భక్షయంతి" (ఛాం. 5-10-4) అని ఆ సోమరాజు దేవతలచే భుజించదగినట్లు చెప్పబడుట వలన ఆ పదమునకు జీవుడని ఎట్లు అర్థము కుదురుననిన, అట్టి జీవుడు దేవతలకు భోగోపకరణముగునని ఆ వాక్యమునకు అర్థము. కనుక, జీవుడు భూతసూక్ష్మములతో లోకాంతరము వెళ్ళుననుటలో ఎట్టి విప్రతిపత్తియును లేదు.

## 272. దేహాద్యం భోగ్యనీత్యా దివి భువి చ గతౌ తత్ర తత్రైవ లభ్యమ్

## 272. దేహాద్యం భోగ్యనీత్యా దివి భువి చ గతౌ తత్ర తత్రైవ లభ్యమ్

## ప్రాణాద్యైర్భూత సూక్ష్మైరపి కిమిహ ముధా పూర్వదేహాత్ గృహీతైః। జీవస్యాణోర్గతిశ్చ స్వయముపజనయేదీశ్వరః ప్రాణనీత్యా మైవం స్వచ్ఛంద కృత్యే శ్రుతిమితి నియతౌ గౌరవోక్తేరయుక్తేః।।

దివి భువి చ గతౌ- పూర్వ దేహమునందు ఉత్క్రాంతిని పొందిన జీవునికి ద్యులోకము నందైనను, భూలోకము నందైనను వేఱొక శరీరమునకు పోవునపుడు
తత్ర తత్రైవ- ఆయా దేశములనే భోగ్య నీత్యా- భోగ్య పదార్థములు ఎట్లు లభించునో అట్లే
దేహాద్యమ్- దేహ, ఇంద్రియ, మనః, ప్రాణాదులన్నియూ
లభ్యమ్- సులభముగా లభించును. ఈ లోకమున
పూర్వ దేహాత్ ముధా గృహీతైః- పూర్వదేహమునుండి వ్యర్థముగా పరిగృహీతమైన
ప్రాణాద్యైః భూతసూక్ష్మైః అపి కిమ్- ప్రాణ సూక్ష్మ మఱియూ భూత సూక్ష్మాంశముల వలన ఏమి ప్రయోజనము?
అణోః- అణు పరిమాణము గల
జీవస్య- జీవునియొక్క
గతిమ్- దేశాంతర గమనమును
ప్రాణనీత్యా- "ఊర్ధ్వమ్ ప్రాణమ్ ఉన్నయతి, అపానమ్ ప్రత్యగస్యతి" అని చెప్పబడిన విధముగా
ఈశ్వరః- స్వయం ఉపజనయేత్- ఈశ్వరుడు స్వతః తానే కారణమగును" అని ఇట్లు శంకించిన
మైవమ్- అది అయుక్తము
శ్రుతి మితి నియతౌ- వేదప్రమాణముననుసరించి నిశ్చయించబడిన విషయమున
స్వచ్ఛంద కృత్యే- స్వతంత్రమైన ఈశ్వరుని కార్యమగునని
గౌరవోక్తేః అయుక్తేః- గౌరవమును ప్రతిపాదించుట అయుక్తము. శ్రుతి యందు దేనిని ఎట్లు ఈశ్వరుడు చేయుటకు ప్రతిపాదించెనో దానిని అట్లే ప్రమాణమును అంగీకరించువారు తెలిసికొన వలెను. ఊహచే కల్పన చేయుట వలన దోషము సంభవించును.
పూర్వ దేహమునందు ఉత్క్రాంతిని పొందిన జీవునికి ద్యులోకము నందైనను, భూలోకము నందైనను వేఱొక శరీరమునకు పోవునపుడు
ఆయా దేశములనే భోగ్య పదార్థములు ఎట్లు లభించునో అట్లే దేహ, ఇంద్రియ, మనః, ప్రాణాదులన్నియూ
సులభముగా లభించును. ఈ లోకమున పూర్వదేహమునుండి వ్యర్థముగా పరిగృహీతమైన
ప్రాణ సూక్ష్మ మఱియూ భూత సూక్ష్మాంశములను కొనిపోవుట వలన ఏమి ప్రయోజనము?"
అణు పరిమాణము గల జీవునియొక్క దేశాంతర గమన విషయమున "ఊర్ధ్వమ్ ప్రాణమ్ ఉన్నయతి, అపానమ్ ప్రత్యగస్యతి" అని చెప్పబడిన విధముగా "ప్రాణాదులను ఈశ్వరుడు స్వయముగా తానే కల్పించును" అని శంకించిన అది అయుక్తమగును. అనగా, జీవుడు లోకాంతరము వెళ్ళిన పిదప, భూతసూక్ష్మములు మరల ఈశ్వరునిచే కల్పించబడునని శ్రుతి యందు చెప్పబడలేదు. ఇట్లు వేదప్రమాణముననుసరించి నిశ్చయించబడిన విషయమున తద్విరుద్ధముగా ప్రతిపాదించుట అయుక్తము. శ్రుతి దేనిని ఎట్లు ప్రతిపాదించెనో దానిని అట్లే శ్రుతి ప్రమాణమును అంగీకరించువారు తెలిసికొన వలెను. అట్లు కాక, ఊహచే కల్పన చేయుట వలన దోషము సంభవించును.

అనగా, "శ్రుతి యందు జీవుడు లోకాంతరము పోవునపుడు భూతసూక్ష్మములతోడనే పోవునని శ్రుతి ప్రోక్తము గనుక, అట్లే గ్రహించవలెను తప్ప, భూతసూక్ష్మములు భూతసూక్ష్మములు ఇతర లోకములలో లభ్యమగుననియో, ఈశ్వరునిచే మరల కల్పించబడుననియో తలంచుట దోషమగును" అని శ్లోకమునకు భావము.

## 273. నానా జాతీయరాశిం వ్యపదిశతి జనో భూయసోంऽశస్య నామ్నా

**273. నానా జాతీయరాశిం వ్యపదిశతి జనో భూయసోంऽశస్య నామ్నా**
**ప్రాచుర్యాదేవమాపః పురుషవచస ఇత్యుచ్యతే భూతవర్గః।**
**వృష్టిం పంచీకృతైస్తైః సృజతిహి స విభుస్తారతమ్యం పునశ్చ**
**శ్రద్ధా శబ్ద స్త్విహాపః కథయతి నిగమే తత్సమాఖ్యావదుక్తేః॥**

నానా జాతీయ రాశిమ్- నానా జాతీయ ద్రవ్యముల సమూహమును
భూయసః అంశస్య నామ్నా- ఆ రాశి యందున్న ద్రవ్యములందు ఏ ద్రవ్యము యొక్క అంశము అధికమో ఆ ద్రవ్యపు నామమును
జనః- లోక ప్రజలు
వ్యపదిశతి- చెప్పెదరు. అనగా, ఏ ద్రవ్యము అధికముగా నుండునో దానిని ఆ రాశిగా వ్యవహరించెదరు. ఏలననగా ఘృతము అధికమైన ఔషధమును "ఘృతము" అని పిలిచెదరు. అట్లే "శ్రద్ధా" అను శబ్దము జలవాచకమగుట చేత జలము నుండి సంసృష్టమైన భూతాంతరములు కూడ "జలము" అనియే వ్యవహరించబడును.
ఏవమ్- పైన చెప్పబడిన న్యాయము వలెనే
ప్రాచుర్యాత్- దేహమున రక్తము మొదలైన రూపమున అధికాంశమున పొంది యుండుట వలన
ఆపః పురుష వచస ఇతి- "యథా
పంచమ్యామాహుతౌ ఆపః పురుషవచసో భవంతి" అను శ్రుతియు "ఆపః" అను శబ్దముతో పంచభూతవర్గములు చెప్పబడును.
సవిభుః- ఆ పరమాత్మ
వ్యష్టిమ్- దేహాదులను
పంచీకృత్యేః తైః హి సృజతి- ఒకటితో మఱి యొకటి మిశ్రితమైన పృథివి, జలము, తేజస్సు, వాయువు మఱియు ఆకాశము సృష్టించును. అందువలన దేహారంభము సమ్మిశ్రితమైన పంచభూతములచే కావలెనని భావము
పునః తారతమ్యం చ- మరల ఆ దేహమున తారతమ్యము కాన్పడును. ఎట్లనిన వాత, పిత్త, శ్లేష్మాది తారతమ్యము దేహమున విశేషముగా కానవచ్చును. ఇవి ఆయా భూతముల వైషమ్యము మఱియు ప్రాచుర్య కారణము అగును. ఇట్లున్ననూ, మొదటి ఆహుతిలో ద్యులోకాగ్ని యందు "శ్రద్ధాం జుహ్వతి" అని చెప్పబడినది కదా యనిన
ఇహ శ్రద్ధా శబ్దస్తు- ఇచ్చట చెప్పబడిన శ్రద్ధా శబ్దము
ఆపః- జలము
నిగమే- శ్రుతి యందు
తత్సమాఖ్యావదుక్తేః- "శ్రద్ధా వా ఆపః" అని "శ్రద్ధ" యను నామముచేత జలము చెప్పబడుట చేత
అపః కథయతి- జలము చెప్పబడుచున్నది. అందువలన ఈ "శ్రద్ధ" అను శబ్దము భూతాంతరసంసృష్టమైన జలమునే బోధించును.

ఈ శ్లోకమున, "ఆపః పురుష వచసో భవన్తి"(ఛాం.ఉ.5-9-1) యందు జలము పురుషాకారముగా పరిణమించుటయే చెప్పబడినది కదా, అట్లైన జీవుడు సమస్త భూతసూక్ష్మములతో కూడి లోకాంతరము పోవునని చెప్పుట ఎట్లు అను సంశయమును నివృత్తి చేయు చున్నారు. అంతియే కాక, "తస్మిన్ ఏతస్మిన్ అగ్నౌ దేవాః శ్రద్ధాం జుహ్వతి"(ఛాం. ఉ. 5-4-2) అని ఈ దేవలోకమను అగ్నిలో దేవతలు శ్రద్ధను హోమము చేయుచున్నారు అని ఐదు హోమములో, మొదటి దానిలో "శ్రద్ధ" చెప్పబడుచున్నది కాని, జలము చెప్పబడలేదు కనుక, "జీవుడు భూతసూక్ష్మములతో నుండునను వాదము ఎట్లు సమర్థించబడును" అను ప్రశ్నకు కూడ ఈ శ్లోకమున సమాధానమీయబడినది.

నానా జాతీయ ద్రవ్యముల సమూహమున, ఆ రాశి యందున్న ద్రవ్యములందు ఏ ద్రవ్యము యొక్క అంశము అధికమో ఆ ద్రవ్యపు నామముననే అది
లోకమున వ్యవహరించబడును. అనగా, ఏ ద్రవ్యము అధికముగా నుండునో దానిని ఆ నామముతో ప్రజలు వ్యవహరించెదరు. ఎట్లనగా ఘృతము అధికమైన ఔషధమును "ఘృతము" అనియే పిలిచెదరు.

అట్లే "శ్రద్ధా" అను శబ్దము జలవాచకమగుట చేత జలము నుండి సంసృష్టమైన భూతాంతరములు కూడ "జలము" అనియే వ్యవహరించబడును.
పైన చెప్పబడిన న్యాయమును అనుసరించి
దేహమున రక్తము మొదలైన ద్రవ్యముల రూపమున జలము అధికాంశమును పొంది యుండుట వలన "యథా
పంచమ్యామాహుతౌ ఆపః పురుషవచసో భవంతి" అను శ్రుతియందు "ఆపః" అను శబ్దముచే పంచభూతవర్గములు చెప్పబడును. ఆ పరమాత్మయే
దేహాదులను ఒకటితో మఱి యొకటి సమ్మిశ్రితము చేసి పృథివి, జలము, తేజస్సు, వాయువు మఱియు ఆకాశములను సృష్టించును. అందువలన దేహనిర్మాణము సమ్మిశ్రితమైన పంచభూతములచేతనే కావలెనని భావము.
మరల ఆ దేహమున కూడ తారతమ్యము కాన్పడును. ఎట్లనిన వాత, పిత్త, శ్లేష్మాది తారతమ్యము దేహమున విశేషముగా కానవచ్చును కదా. దీనికి కారణము ఆయా దేహముల నాయా భూతముల వైషమ్యము మఱియు ప్రాచుర్యములే అగును.

ఇక, మొదటి ఆహుతిలో ద్యులోకాగ్ని యందు "శ్రద్ధాం జుహ్వతి" అని చెప్పబడినది కదా అనగా, "మొదటి హోమమున, హోమము చేయబడునది "శ్రద్ధ" అని చెప్పబడినది తప్ప జలము కాదు కదా" యనిన
ఇచ్చట చెప్పబడిన శ్రద్ధా శబ్దమునకు
శ్రుతి యందు
"శ్రద్ధా వా ఆపః" అని జలములే "శ్రద్ధ" యను నామముచేత చెప్పబడుచున్నది. అందువలన ఈ "శ్రద్ధ" అను శబ్దము భూతాంతరసంసృష్టమైన జలమునే బోధించును. కనుక, జీవుడు భూతసూక్ష్మములతోడనే లోకాంతరము పోవుననుటలో ఎట్టి సంశయమునకును తావు లేదు.

## 274. ద్యౌః పర్జన్యోఽథ పృథ్వీ తదను చ పురుషో యోషిదిత్యేవ మేతాన్

**274. ద్యౌః పర్జన్యోఽథ పృథ్వీ తదను చ పురుషో యోషిదిత్యేవ మేతాన్**
**పంచాగ్నీన్ కల్పయిత్వా పరికరసహితాం స్తేషు పంచాగ్నివిద్యా।**
**శ్రద్ధాఖ్యం భూతసూక్ష్మం క్రమపరిణతితః సోమవర్షాన్నరేతో**
**రూపం హవ్యం సజీవం తనుధరమరుతో జుహ్వతీతి బ్రవీతి॥**

ఈ శ్లోకమున, పంచాగ్నివిద్య యందు, పంచాగ్నులని ఏమేమి కల్పించబడినవి, అచ్చట హోమము చేయుటకు వలయు ద్రవ్యములేవి, ఎవరెవరు హోమము చేయుదురు—-మొదలైన అంశములను తెల్పుచున్నారు.

పంచాగ్ని విద్యా- "అసౌ వావ లోకః గౌతమ అగ్నిః" అను పాంచాలదేశ రాజు, ఉద్దాలకునకు(శ్వేతకేతునకు) చేసిన ఆత్మోపదేశరూపమైన ఛాందోగ్యశ్రుతి మొట్ట మొదటగా

ద్యౌః- ద్యులోకమును
అథ- తదనంతరము
పర్జన్యః- మేఘమును
తదను- తదనంతరము
పృథ్వీమ్- పృథ్విని
తదనుచ పురుషః- అనంతరము రేతస్సేచనము చేయు పురుషుడును
తదను యోషిత్- అనంతరము రేతస్సును ధరించు స్త్రీని
ఇత్యేవమేతాన్- ఇట్లు ఈ ఐదు తత్త్వములను
పరికరసహితాన్- సమిధలు, ధూమము, జ్వాల, భస్మము, విస్ఫులింగములు —ఇట్లు వర్ణించబడు
పంచాగ్నిన్ కల్పయిత్వా- ఐదు అగ్నులను కల్పించి
తేషు- ఆ ఐదు అగ్నులలో
క్రమపరిణతః- క్రమముగా కల్గు పరిణామ విశేషము చేత
సోమ వర్షాన్న రేతోరూపమ్- సోమ, వర్ష, అన్న, రేతస్సు ఇత్యాదులను
సజీవమ్- జీవాత్మతో కూడి యుండునని నిరూపించి
శ్రద్ధాఖ్యమ్- "శ్రద్ధా" యను శబ్దము చేత చెప్పబడు
భూతసూక్ష్మమ్- భూతసూక్ష్మాంశములను
హవ్యమ్- హోమద్రవ్యములని
తనుధర మరుతః- దేహమును ధరించు ప్రాణాత్తకమైన వాయువులు
జుహ్వతి ఇతి బ్రవీతి- హోమము చేయుననియు ప్రతిపాదించబడినది.

ఇదియే పంచాగ్నివిద్యసారసంగ్రహము. ఇందు ఏ అగ్నుల యందు ఎవరిచే, ఏ హోమ ద్రవ్యము హోమము చేయబడునో విశదముగా తెలుపబడినది.
ఈ శ్లోకమున, పంచాగ్నివిద్య యందు, పంచాగ్నులని ఏమేమి కల్పించబడినవి, అచ్చట హోమము చేయుటకు వలయు ద్రవ్యములేవి, ఎవరెవరు హోమము చేయుదురు—-మొదలైన అంశములను తెల్పుచున్నారు.

"అసౌ వావ లోకః గౌతమ అగ్నిః" అను పాంచాలదేశ రాజు, ఉద్దాలకునకు(శ్వేతకేతునకు) చేసిన ఆత్మోపదేశరూపమైన ఛాందోగ్యశ్రుతి మొట్ట మొదటగా
ద్యులోకమును, తదనంతరము
మేఘమును, తదనంతరము
పృథ్విని, అనంతరము రేతస్సేచనము చేయు పురుషుడును, అనంతరము రేతస్సును ధరించు స్త్రీని—ఇట్లు ఈ ఐదు తత్త్వములను
పరికరసహితముగా అనగా సమిధలు, ధూమము, జ్వాల, భస్మము, విస్ఫులింగములు —ఇట్లు వర్ణించబడు
పంచాగ్నులను కల్పించి, ఆ ఐదు అగ్నులలో, క్రమముగా కల్గు పరిణామ విశేషము చేత
సోమము, వర్షము, అన్నము, రేతస్సు ఇత్యాదులను, అవి ఆయా స్థానములలో జీవాత్మతో కూడి యుండునని నిరూపించి
"శ్రద్ధా" యను శబ్దము చేత చెప్పబడు భూతసూక్ష్మాంశములను
హోమద్రవ్యములుగా రూపకల్పన చేసి, దేహమును ధరించు ప్రాణాత్తకమైన వాయువులు అయా స్థానములలో
హోమము చేయునని, ఇట్లు పంచాగ్ని విద్య ప్రతిపాదించబడినది.

ఇదియే పంచాగ్నివిద్యసారసంగ్రహము. ఇందు ఏ అగ్నుల యందు ఎవరిచే, ఎచ్చట, ఏ యే హోమ ద్రవ్యములు హోమము చేయబడునో విశదీకరించబడినది.

ఇంతటితో "తదంతరప్రతిపత్త్యధికరణము" ముగిసినది.

## ।।కృతాత్యయాధికరణము।।3-1-2।।

## ।।సూ.।।కృతాత్యయేఽనుశయవాన్ దృష్టస్మృతిభ్యామ్ యథేతమనేవమ్ చ।।3-1-8।।

కృతాత్యయే- చేయబడిన కర్మఫలానుభవావసానమున
అనుశయవాన్- కర్మ శేషము కలవాడై
(అవరోహతి- జీవుడు మరల క్రిందకు అనగా ఈ లోకమునకు వచ్చుచున్నాడు ఏలననగా)
దృష్టస్మృతిభ్యామ్- శ్రుతి, స్మృతులవలన
యథేతమ్- ఎట్లు వెళ్ళుటయో
అనేనం చ- ఆ మార్గమున కాక వేఱొక మార్గమున తిరిగి వచ్చుటయును
అవగమ్యతే- తెలియవచ్చుచున్నది.

జీవులు ఏ కర్మఫలమును అనుభవించుటకు లోకాంతరమునకేగిరో, ఆ కర్మఫలమును అచటననుభవించి, కర్మ శేషము తో కూడి, మరల ఈ లోకమునకు వచ్చుచున్నారని శ్రుతి, స్మృతులు తెలుపుచున్నవి. వారిచటకు వచ్చునప్పటి మార్గమునకు భిన్నమైన లోకక్రమమును వారిచట నుండి పోవునపుడు అవలంబించుచున్నారు.

## ।।సూ.।।చరణాదితి చేన్న తదుపలక్షణార్థేతి కార్ష్ణాజినిః।।3-1-9।।

చరణాత్- (శ్రుతిలో "కపూయ చరణాః, రమణీయ చరణాః" అని) చరణశబ్దప్రయోగము వలన
ఇతి చేత్- కర్మశేషము సిద్ధింపదన్నచో
న- అది అయుక్తము
ఉపలక్షణార్థా- చరణశ్రుతి కర్మోపలక్షణార్థము అనగా పుణ్యపాపకర్మను లక్షణముచే చూపించుచున్నది
ఇతి- ఇట్లని
కార్ష్ణాజినిః- కార్ష్ణాజిని ముని వ్యాఖ్యానించిరి

"కపూయ చరణాః, రమణీయ చరణాః.." ఇత్యాది శ్రుతులయందు చరణప్రయోగముచే కర్మశేషము సిద్ధింపదన్నచో అది అయుక్తము. ఆ శ్రుతి ఉపలక్షణము(ఒకదానిని ఉద్దేశించి చెప్పినది సామాన్య ధర్మముచే తదితరస్థలముల యందును ప్రవర్తించుట ఉపలక్షణమనబడును) చేత కర్మశేషమును బట్టియే ఉత్తమ, మధ్యమ, అధమ జన్మలను తెలియజేయుచున్నదని కార్ష్ణాజిని ముని వ్యాఖ్యానించియున్నారు.

## ।।సూ.।।అనర్థక్యమితి చేన్న తదపేక్షత్వాత్।।3-1-10।।

అనర్థక్యమ్- ఆచారము వలన సుఖదుఃఖములు కలుగలేదనిన, అనగా అది నిరర్థకమైనదనిన,
న- అది అయుక్తము, ఏలనన
తదపేక్షత్వాత్ - పుణ్యపాప కర్మము ఆచారమును అపేక్షించి యుండును.

అట్లైన, శ్రుతి, స్మృతుల యందు ఆచారమును విధించుట నిరర్థకమగునే యని శంకించుట అయుక్తము. ఏలననగా, కర్మములన్నియూ ఆచారమును అపేక్షించియే యుండును.

## ।।సూ.।।సుకృత దుష్కృతే ఏవేతి బాదరిః।।3-1-11।।

తు- చరణశబ్దమునకు ఉపలక్షణార్థము గ్రాహ్యము కాదు.
సుకృత దుష్కృతే ఏవ- పుణ్యపాపములే "రమణీయ చరణ", "కపూయ చరణ" శబ్దములచే నిర్దేశింపబడుచున్నది.
ఇతి- అని
బాదరిః- బాదరిమహర్షి
మన్యతే- తలచుచున్నారు.

కార్ష్ణాజిని మహర్షి చెప్పినట్లు కర్మోపలక్షణార్థము గ్రహింప పని లేదు. "రమణీయచరణ", "కపూయచరణ" శబ్దములచే సుకృత, దుష్కృతములే నిర్దేశింపబడుచున్నవని బాదరి మహర్షి తలచుచున్నారు.

వెనుక అధికరణములో ఇష్టాపూర్తాది పుణ్యకర్మలు చేసి లోకాంతరము వెళ్ళువారు భూతసూక్ష్మరూపమైన మూలప్రకృతి సంబంధము తోడనే వెళ్ళుదరని నిష్కర్షించబడినది. ఆ ప్రకృతి సంబంధమునకు కారణమైన కర్మబంధము కూడ ఆ జీవులతోనే ఉంటుందని ఈ అధికరణమున చూపబడుచున్నది.

పూర్వపక్షము-
1. బృ. ఉపనిషత్తున (6-4-6) "ప్రాప్యాంతం కర్మణస్తస్య యత్కిఞ్చేహ కరోత్యయమ్। తస్మాల్లోకాత్ పునరేత్యస్మై లోకాయ కర్మణే।।" ("జీవుడు ఇచ్చట ఏ కర్మను చేసెనో ఆ కర్మ నశించిన తరువాతనే ఆ లోకము నుండి పునః కర్మ చేయుటకు ఈ లోకమునకు తిరిగి వచ్చును" )అనియూ, "యావత్ సంపాతముషిత్వాథైతమేవాధ్వానం పునర్నివర్తన్తే"(ఛాం.ఉ. 5-10-3)("కర్మ యున్నంతవరకును స్వర్గమున నుండి అటు పిదప ఈ లోకమునకు (జీవులు) తిరిగి వచ్చుచున్నారు") అనియును యున్న వేదాంతవాక్యములు కర్మ సంపూర్ణముగా నశించిన పిదపనే జీవుడు తిరిగి వచ్చుచున్నట్లు చెప్పుట వలన జీవులు తిరిగి వచ్చునపుడు కర్మశేషముండ నవసరము లేదు.

2.ఛాం.ఉపనిషత్తు యందు "కపూయ చరణాః, రమణీయ చరణాః.." అని "తిరిగి వచ్చు వారిలో పక్వమైన పుణ్య, పాప కర్మలను బట్టి వారు తద్యోగ్యమైన జాతిలో జన్మించెదరని చెప్పుటకు కూడ, ఈ వాక్యమున చరణ శబ్దమున పుణ్యపాప రూప కర్మము చెప్పబడలేదు. "ఆచారో వృత్త చారిత్ర చరిత్ర చరణానిచ" (వైజయన్తీ భూమికాండము- బ్రాహ్మణాధ్యాయము - 115) అనగా "వృత్తము, చరిత్రము, చారిత్రము, చరణము అను శబ్దములు ఆచారమును చెప్పును" అని చెప్పబడినది కనుక "చరణ"

శబ్దము "ఆచారము" అను అర్థమున ఉపయోగించబడును. దానికి పుణ్య పాప కర్మ యను అర్థము చెప్పబడలేదు.

కనుక, వారి వారి సత్ప్రవర్తన, దుష్ప్రవర్తనల వలననే, వారి వారికి జన్మలు కల్గునని ఈ ఉపనిషద్వాక్యము వలన తెలియుచున్నది.

కనుక, జీవుడు కర్మశేషముతో తిరిగి వచ్చుననుటకు అవకాశము లేదు.

సిద్ధాంతము-

1. ఒక కర్మ ఫలమును అనుభవించినను, జీవుడు కర్మశేషముతోనే తిరిగి ఈ లోకమునకు వచ్చుచున్నాడు. "తద్య ఇహ రమణీయ చరణా..."(ఛాం..ఉ. 5-10-7) అను ఉపనిషద్వాక్యమున "తిరిగి వచ్చు వారిలో పక్వమైన పుణ్యకర్మము అధికముగా నున్నవారు ఉత్తమ జాతులలో జన్మించెదరనియు, పక్వమైన పాప కర్మము అధికముగా కలవారు నీచ జన్మములనందెదరనియు చెప్పబడినది. గౌతమ ధర్మమున కూడ (2-11-12,13) "వర్ణాశ్రమాశ్చ..." అని "ఆయా వర్ణాశ్రమములలో నున్నవారు ఆయా వర్ణాశ్రమ ధర్మములను అనుసరించి, మరణించిన పిదప, కర్మఫలమును అనుభవించి అందు మిగిలిన భాగము వలన తదనుగుణమైన జన్మనందెదరని చెప్పబడినది. ఇట్టి జీవులు, వెళ్ళునపుడు ధూమము, రాత్రి, కృష్ణపక్షము, దక్షిణాయనము, పితృలోకము, ఆకాశము, చంద్రుడు అను క్రమములో ఆరోహణము చేయుదురు. దిగునప్పుడు చంద్రుడు, ఆకాశము, వాయువు, ధూమము, అభ్రము, మేఘము అను క్రమమున అవరోహణము చేయుదురు. కనుక, వీరు వెళ్ళు మార్గమును, పునః తిరిగి వచ్చు మార్గమును భిన్నములై యుండును.

2. పూర్వపక్షమున, చరణ శబ్దమునకు ఆచారమను అర్థముండుట వలన పుణ్యపాప కర్మనెట్లు సూచించునను అభ్యంతరము చెప్పబడినది. కాని, కార్ష్ణాజిని ముని ఇచట లక్షణావృత్తి వలన ఈ చరణ శబ్దము పుణ్యకర్మనే సూచించునని చెప్పియున్నారు.

3. కాని, ఇట్లైన, "స్మృతులలో చెప్పబడిన ఆచారము వలన సుఖ, దుఃఖములు పొందబడుటలేదా" యను సంశయము కలుగవచ్చును. పుణ్యపాప కర్మలను ఆచరించుటకు కూడ నధికారము లభించునది ఆచారానుష్ఠానము వలననే ( "సంధ్యాహీనో ...అనర్హః సర్వ కర్మసు" అనగా సంధ్యావందనమునాచరించని వాడు ఏ కర్మనైన అనుష్ఠించుటకు అనర్హుడు అని దక్షస్మృతి యందు చెప్పబడినది కదా) పుణ్యపాపకర్మఫలమును పొందుటకు, అధికారము కల్గును కనుక, ఆచారానుష్ఠానము నిష్ప్రయోజనము కాదని స్పష్టము.

లౌకికముగా కూడ "పుణ్యకర్మను ఆచరించుట", "పాపకర్మను ఆచరించుట" అనియే కదా వ్యవహారము. కనుక, బాదరి మహర్షి ఈ చరణశబ్దముచే ప్రత్యక్షముగా కూడ పుణ్య, పాప కర్మలే చెప్పబడుచున్నవని నిష్కర్షించి యున్నారు.

కనుక, స్వర్గాదులకు వెళ్ళు జీవులు, కర్మ శేషముతోడనే తిరిగి వచ్చెదరనుట స్పష్టమగుచున్నది.

## 275. ఇష్టాపూర్తాదిరూపం తనుభృదిహ శుభం కర్మ యత్కించ కుర్యాత్

**275. ఇష్టాపూర్తాదిరూపం తనుభృదిహ శుభం కర్మ యత్కించ కుర్యాత్**

**భుక్త్వా కృత్స్నం తదన్తే పునరవనిమియాదిత్యసత్ దృష్టబాధాత్।**
**కార్త్స్నేనేత్య శ్రుతత్వాత్ సుకృతఫలతయా జాతి భోగాద్యధీతేః**
**తస్మాత్ ప్రారబ్ధ శేషైః తదితర సహితైః ఆపతేత్ స్వర్గపాంథః॥**

తనుభృత్- జీవాత్మ
ఇహ- ఈ కర్మ భూమి యందు
ఇష్టాపూర్తాది రూపమ్- యాగ, కూపాది కార్యములను లోకమునకు ఉపకారమును కల్గునట్లు
ఆది- అనగా స్వర్గమునకు కారణమైన గోదానము, భూదానము మొదలైన
యత్కించ శుభం కర్మ కుర్యాత్- ఏదో విధమైన పుణ్యకర్మలను చేసినవాడు
తత్ కృత్స్నమ్ భుక్త్వా- ఆ పుణ్యకర్మల ఫలమైన స్వర్గాదులను పూర్ణముగా ఆ లోకమున అనుభవించి,
తదంతే- ఆ పుణ్య ఫలముల అవసానమునందు
పునః అవనిం ఇయాత్- మరల భూలోకమునకు వచ్చును
ఇతి అసత్- ఇట్లు ప్రతిపాదించుట అయుక్తము.
దృష్ట బాధాత్- ఏలననగా ఈ పక్షము మనకు ప్రత్యక్షముగా కాన్పడుదానికి విరుద్ధముగా యుండును. ఎట్లనగా, శ్రుతి వీరి విషయమున, "తద్య ఇహ రమణీయ చరణాః రమణీయాంయోనిమాపద్యేరన్, కపూయ చరణాః కపూయాం యోనిమాపద్యేరన్" అని వారి వారి కర్మానుగుణముగా జన్మమును పొందెదరని ప్రతిపాదించును. అన్ని కర్మలును అనుభవించి, ముగించినచో ఈ విధమైన కర్మవైషమ్యముండదు.
కిం చ- మఱియును
కార్త్స్నేన ఇతి అశ్రుతత్వాత్- "ప్రాప్యాంతం కర్మణస్తస్య" ఇత్యాది శ్రుతుల యందు సంపూర్ణముగా అన్ని కర్మఫలములను అనుభవించి" అని చెప్పబడిననూ
సుకృత ఫలతయా జాతి భోగాద్యధీతేః- "రమణీయ చరణాః రమణీయాం యోనిమాపద్యేరన్" మొదలైన శ్రుతుల వలన సుకృత ఫలకారణముగా విశిష్టమైన జాతి, సుఖము, దుఃఖము ఇత్యాదులు కల్గునని శ్రుతులందు చెప్పబడుట వలననూ,
తస్మాత్- పైన చెప్పబడిన ఆ ఉపపాదనము వలన
స్వర్గపాంథః- "గతాగతం కామకామా లభంతే" అని చెప్పబడిన స్వర్గమార్గమున ప్రవర్తించువాడు
తదితర సహితైః- స్వర్గఫలమునకు కారణమైన కర్మ కన్న వేఱైన అనాదికాలమునుండి చేయబడిన ఇతర కర్మల వలన కూడినవాడై
ప్రారబ్ధశేషైః- విశిష్టమైన జాతి, ధన, సుఖ, ఐశ్వర్యాదులకు కారణమగునవియూ, ఫలము నిచ్చుటకు ఆరంభమగునవియూ అయిన కర్మశేషముతో
ఆపతేత్- ఈ లోకమునకు మరల తిరిగివచ్చును.
జీవాత్మ ఈ కర్మ భూమి యందు లోకోపకారమునకై యాగ, కూపాది కార్యములను, స్వర్గమునకు కారణమైన గోదాన, భూదానాది పుణ్యకర్మలను చేసినవాడు ఆ పుణ్యకర్మల ఫలమైన స్వర్గాదులను పూర్ణముగా ఆయా లోకములలో అనుభవించి, ఆ పుణ్య ఫలముల అవసానమునందు మరల భూలోకమునకు వచ్చును" అని ఇట్లు ప్రతిపాదించుట అయుక్తము. ఏలననగా ఈ పక్షము మనకు ప్రత్యక్షముగా కాన్పడుదానికి విరుద్ధముగా యుండును.

అంతియగాక, శ్రుతి వీరి విషయమున, "తద్య ఇహ రమణీయ చరణాః రమణీయాంయోనిమాపద్యేరన్, కపూయ చరణాః కపూయాం యోనిమాపద్యేరన్" అని వారి వారి

కర్మానుగుణముగా జన్మమును పొందెదరని ప్రతిపాదించును. అన్ని కర్మలును అనుభవించి, ముగించినచో ఈ విధమైన కర్మవైషమ్యముండదు.
మఱియును "ప్రాప్యాంతం కర్మణస్తస్య" ఇత్యాది శ్రుతుల యందు సంపూర్ణముగా అన్ని కర్మఫలములను అనుభవించి" అని చెప్పబడిననూ
"రమణీయ చరణాః రమణీయాం యోనిమాపద్యేరన్" మొదలైన శ్రుతుల వలన సుకృత ఫలకారణముగా విశిష్టమైన జాతి, సుఖము ఇత్యాదులు కల్గునని చెప్పబడుట వలనను, పైన చెప్పబడిన ఆ ఉపపాదనము వలనను "గతాగతం కామకామా లభంతే" అని చెప్పబడినట్లు స్వర్గమార్గమున ప్రవర్తించువాడు స్వర్గఫలమునకు కారణమైన కర్మ కన్న వేఱైన అనాదికాలమునుండి చేయబడిన ఇతర కర్మల వలన కూడినవాడై

విశిష్టమైన జాతి, ధన, సుఖ, ఐశ్వర్యాదులకు కారణమగునవియూ, ఫలము నిచ్చుటకు ఆరంభమగునవియూ అయిన కర్మశేషముతో ఈ లోకమునకు మరల తిరిగివచ్చును.

## 276. ధూమం రాత్రిం చ పక్షం తిమిరకలుషితం దక్షిణావృత్తి మాసాన్

**276. ధూమం రాత్రిం చ పక్షం తిమిరకలుషితం దక్షిణావృత్తి మాసాన్**
**పశ్చాల్లోకం పితౄణాం గగనమపి మృతశ్చంద్ర మభ్యేతి కర్మీ।**
**ప్రత్యావృత్తౌ తు చంద్రాద్గగన సతతగౌ ధూమమభ్రంచ మేఘమ్**
**వ్రీహ్యాదీన్ యాతి రేతః సిచమథ జననీం యాతనాచక్రవర్తీ।।**

ధూమమ్- మొదట ధూమమును
రాత్రిం చ- ఆ పై రాత్రినీ
తిమిర కలుషితమ్ పక్షమ్- అనంతరము కృష్ణపక్షమును
దక్షిణావృత్తి మాసాన్- తరువాత దక్షిణాయనమను ఆరు మాసములును
పశ్చాత్- తదనంతరము
పితౄణాం లోకమ్- పితృలోకమును
గగనమపి- అనంతరము ఆకాశమును, తత్పశ్చాత్
చంద్రమపి- చంద్రునీ
మృతః కర్మీ లభ్యేతి- మృతుడైన కామ్యకర్మి పొందును
యాతనా చక్రవర్తీ- యాతనల చక్రమునందు తిరుగాడుచుండు జీవుడు
ప్రత్యావృత్తౌ తు- తిరిగి ఈ లోకమునకు వచ్చునపుడు
చంద్రాత్ గగన సతత గౌ- చంద్రుని నుండి ఆకాశ వాయువులను
తతః- అనంతరము
ధూమమ్- ధూమమును
అభ్రమ్- తదనంతరము జలమును పొందు అభ్రమును
మేఘమ్- తదనంతరము మేఘమును
తతో వ్రీహ్యాదీన్- అనంతరము ధాన్యాదులనూ
అథ- దాని తరువాత
రేతస్సిచమ్- పురుషునీ, తదనంతరము
జననీమ్- రేతస్సును ధరించు తల్లినీ
యాతి- చేరును.

ఈ శ్లోకమున, స్వర్గాది ఫలాపేక్ష వలన యాగాదులననుష్ఠించువారు చంద్రుని చేరు పితృయాన నిరూపణమునూ, మఱియు అటనుండి ఈ లోకమునకు భుక్తశిష్టమైన కర్మతో తిరిగి వచ్చు మార్గమునూ నిరూపించుట అయినది. కామ్యకర్మ చేయు సుకృతుల గతాగతక్రమము ఈ విధముగా నుండునని ఈ శ్లోకమున చెప్పబడినది.
మొదట ధూమమును ఆ పై రాత్రినీ అనంతరము కృష్ణపక్షమును తరువాత దక్షిణాయనమను ఆరు మాసములును తదనంతరము
పితృలోకమును అనంతరము ఆకాశమును, తత్పశ్చాత్ చంద్రునీ
మృతుడైన కామ్యకర్మి పొందును
యాతనల చక్రమునందు తిరుగాడుచుండు జీవుడు తిరిగి ఈ లోకమునకు వచ్చునపుడు చంద్రుని నుండి ఆకాశ వాయువులను అనంతరము
ధూమమును తదనంతరము జలమును పొందు అభ్రమును
తదనంతరము మేఘమును
అనంతరము ధాన్యాదులనూ
దాని తరువాత పురుషునీ, తదనంతరము రేతస్సును ధరించు తల్లినీ చేరును.

ఈ శ్లోకమున, స్వర్గాది ఫలాపేక్ష వలన యాగాదులననుష్ఠించువారు చంద్రుని చేరు పితృయాన నిరూపణమునూ, మఱియు అటనుండి ఈ లోకమునకు భుక్తశిష్టమైన కర్మతో తిరిగి వచ్చు మార్గమునూ నిరూపించుట అయినది. కామ్యకర్మ చేయు సుకృతుల గతాగతక్రమము ఈ విధముగా నుండునని ఈ శ్లోకమున చెప్పబడినది. ఇందు జీవుని ఉద్దేశించి దేశికుల
"యాతనాచక్రవర్తీ" అను పదప్రయోగము గమనార్హము.

## 277. ఆచారాంశస్య సాధ్యం చరణవచనతో జాతిభోగాదికం స్యాత్

**277. ఆచారాంశస్య సాధ్యం చరణవచనతో జాతిభోగాదికం స్యాత్**
**కర్మాచారౌ విభక్తౌ శ్రుతిత ఇతి న సత్ గత్యభావాత్ తథోక్తేః।**
**ముఖ్యం వృత్త్యాహి కర్మణ్యపి చరణవచో నైకదేశే నిరోధ్యమ్**
**జాత్యాదిః కర్మభేద ప్రభవ ఇతి మితే చింత్య మాచారసాధ్యమ్॥**

చరణవచనతః- "రమణీయ చరణాః కపూయ చరణాః" అని ఆచారవాచకమైన "చరణ" అను శబ్దముచే
జాతి భోగాదికమ్- విశిష్టమైన జాతి యందు పుట్టుటయూ, సుఖ దుఃఖాదులను పొందుటయూ
ఆచారాంశస్య సాధ్యంస్యాత్- సంధ్యావందనాది ఆచారాంశముల ఫలముగా కావచ్చును. అవి స్వర్గాదులకు చేయు కర్మవిశేషముల ఫలముగా కాకపోవచ్చును.
శ్రుతితః- శ్రుతి యందు
కర్మాచారౌ విభక్తౌ- "యాన్యనవద్యాని కర్మాణి తాని సేవితవ్యాని", "యాన్యస్మాకగ్ం సుచరితాని తాని త్వయోపాస్యాని" —-మొదలైన వాక్యముల "సుచరితాని కర్మాణి" అని కర్మలను ఆచారము కన్న వేఱుగా రెండునూ పరస్పరభిన్నములుగా చెప్పబడినది కదా
ఇతి న సత్- అని ఇట్లు సందేహించుట అయుక్తము. ఏలననగా
గత్యభావాత్ తథోక్తేః- చరణ శబ్దము కర్మ యను అర్థముననే ఆ విధముగా చెప్పబడినది.
చరణవచః- "చరణ" అను శబ్దము
వృత్త్యా- ప్రవృత్తి చేత
కర్మణ్యపి ముఖ్యం హి- కర్మ విషయమున ముఖ్యముగా అన్వయించును. "చర్యతే", "అనుష్ఠీయతే" అను వ్యుత్పత్తిచే "చరణ" శబ్దము ముఖ్యార్థమునందే కర్మను బోధించును. చరణమను ఆ పదమును

ఏకదేశే- దాని వాచ్యార్థము యొక్క ఒక అర్థమున మాత్రమే
న నిరోధ్యమ్- నిర్బంధించుట అయుక్తము. పైన చెప్పబడిన కర్మ, ఆచారము అను రెండునూ చరణ శబ్దముచే వాచ్యమైనపుడు ఆచారమునందే దాని అర్థమును నిర్బంధించి చెప్పుట యుక్తము కాదు.
జాత్యాదిః- స్వర్గమునుండి, అవరోహించు, అనగా క్రిందకు వచ్చు జీవులకు విశిష్టమైన జాతి ఇత్యాదులు
కర్మ భేదప్రభవః- కర్మవిశేషము చేతనే కల్గునని
ఇతి మితే- శాస్త్రము వలన నిశ్చయమైనప్పుడు
ఆచారసాధ్యమ్ చింత్యమ్- ఆచారముల వలన కల్గునని, అది చింతించవలసిన విషయము. "సంధ్యాహీనః అశుచిర్నిత్యమ్" ఇత్యాది ప్రమాణములననుసరించి తరువాత కర్మలందు అధికారము లభించుటకు ఆచారపు ఆవశ్యకత యుండునని ఇచ్చట భావించవలెను.
ఈ శ్లోకమున, శ్రుతి వాక్యమున, చరణ శబ్దమునకు ఆచారమని అర్థము కనుక, ఇచ్చట కర్మ ఫలముగా ఎట్లు చెప్పెదరు అను పూర్వపక్షపు అభ్యంతరమునకు ప్రత్యుత్తరమీయబడుచున్నది.

"రమణీయ చరణాః కపూయ చరణాః" అని ఆచారవాచకమైన "చరణ" అను శబ్దముచే
విశిష్టమైన జాతి యందు పుట్టుటయూ, సుఖ దుఃఖాదులను పొందుటయూ
ఆచారాంశస్య సంధ్యావందనాది ఆచారాంశముల ఫలముగా కావచ్చును. అవి స్వర్గాదులకు చేయు కర్మవిశేషముల ఫలముగా చెప్పుట అయుక్తమగును కదా, శ్రుతి యందు "యాన్యనవద్యాని కర్మాణి తాని సేవితవ్యాని", "యాన్యస్మాకగ్ం సుచరితాని తాని త్వయోపాస్యాని" —-మొదలైన వాక్యములందు, "సుచరితాని కర్మాణి" అని కర్మలును, ఆచారము రెండునూ పరస్పరభిన్నములుగా చెప్పబడినది కదా అని ఇట్లు సందేహించుట అయుక్తము. ఏలననగా
ఈ వాక్యములందు "చరణ" శబ్దము కర్మ యను అర్థముననే ఆ విధముగా చెప్పబడినది.
"చరణ" అను శబ్దము ప్రవృత్తి చేత కర్మ విషయముననే ముఖ్యముగా అన్వయించును. అనగా "చర్యతే", "అనుష్ఠీయతే" అను వ్యుత్పత్తిచే "చరణ" శబ్దము ముఖ్యార్థమునందే కర్మను బోధించును. అట్టి ముఖ్యార్థమును విడచి, చరణమను ఆ పదమును దాని వాచ్యార్థము యొక్క వేఱొక అర్థముననే నిర్బంధించుట అయుక్తము. అనగా, పైన చెప్పబడిన కర్మ, ఆచారము అను రెండునూ చరణ శబ్దముచే వాచ్యమైనపుడు ఆచారమునందే దాని అర్థమును నిర్బంధించి చెప్పుట యుక్తము కాదు.
స్వర్గమునుండి, అవరోహించు, అనగా క్రిందకు వచ్చు జీవులకు విశిష్టమైన జాతి ఇత్యాదులు
కర్మవిశేషము చేతనే కల్గునని
శాస్త్రము వలన నిశ్చయమైనప్పుడు
ఆచారముల వలన నెట్లు కల్గునని, "సంధ్యాహీనః అశుచిర్నిత్యమ్" ఇత్యాది ప్రమాణములననుసరించి తరువాత కర్మల యందు అధికారము లభించుటకు ఆచారపు ఆవశ్యకత యుండునని ఈ సందర్భమున తెలిసికొన వలెను.

## 278. ప్రాప్తాచారాతి వృత్తౌ ప్రతిపదమృషయః సస్మరుః ప్రత్యవాయాన్


# 278. ప్రాప్తాచారాతి వృత్తౌ ప్రతిపదమృషయః సస్మరుః ప్రత్యవాయాన్


**ప్రాచీనాంహః ప్రణాశం తదనుసరణతః పుణ్య కర్మార్హతాం చ।**
**నాతః సత్కర్మ మాత్రాత్ త్రిదివ ఇతి ధియా తత్పరిత్యాగ శంకా**
**నహ్యాచార ప్రహీణే శ్వదృతి జలసమః శోధకో వేద వర్గః॥**

ప్రాప్తాచారాతివృత్తౌ- ప్రాప్తమైన తమ తమ వర్ణాశ్రమములకు అనుగుణమైనవియూ, విధిబలప్రాప్తమైనవియూ అయిన

ఆచారాణామ్- సంధ్యావందనాది ఆచారముల
అతివృత్తౌ- అననుష్ఠానము చేత
కల్గు అపరాధముల
ఋషయః- మనువు, యాజ్ఞవల్క్యుడు మొదలైన స్మృతికారులు
ప్రతిపదమ్- అడుగడుగునా కంఠోక్తముగా
ప్రత్యవాయాన్ సస్మరుః- ఉత్తర కర్మకు అధికారాదులు లేకుండుట మున్నగు దోషములను ప్రతిపాదించిరి.
తదనుసరణతః- అట్టి ఆచారములను, విధులను అనుసరించి సాంగముగా ఆచరించువానికి
ప్రాచీనాంహః ప్రణాశమ్- సంపాదించుకొను ప్రాచీనమైన కర్మల వినాశమును
పుణ్య కర్మార్హతాంచ- పుణ్యకర్మల అనుష్ఠానమునకు యోగ్యతను
సస్మరుః- ప్రతిపాదించిరి. "యదహ్నా పాపమకార్షం, అహః తదవలుంపతు", "శుచినా కర్మ కర్తవ్యమ్" అని నిరూపించబడినది కదా.
అతః- అందువలన, అనగా, ఆచారమును త్యజించుటకు కాకుండుట వలన
సత్కర్మమాత్రాత్ త్రిదివః ఇతిధియా- స్వర్గమునకు కారణమైన కర్మానుష్ఠానముచే స్వర్గప్రాప్తి కల్గును. సంధ్యావందనాదుల ఆచరణ అనావశ్యకము అను బుద్ధిచే
తత్ పరిత్యాగ శంకా న- సంధ్యావందనాదుల విడువ వచ్చునను ఆలోచన అయుక్తము. అట్లే వేదాధ్యయన మాత్రమున శుద్ధి సిద్ధించునని చింతించుటయూ సరి కాదు. ఏలననగా
ఆచార ప్రహీణే- ఆచారశూన్యుడైన మనుష్యుడు
శ్వ దృతి జలసమః- శునకపు చర్మపు సంచీ యందలి జలమునకు సమానము.
వేదవర్గః- సాంగముగా అధ్యయనము చేసిన ఋగ్వేదాది వేదముల సమూహము కూడ
శోధకో నహి- ఆచారశూన్యుడైన వానిని పరిశుభ్రుని చేయ(జాలవు.

ఈ శ్లోకమున, ఆచారహీనుడైన వానికి వేదవిహిత కర్మలు నిర్ధకములను విషయము వక్కాణించబడుచున్నది.

తమ తమ వర్ణాశ్రమములకు అనుగుణమైనవియూ, విధిబలప్రాప్తమైనవియూ అయిన సంధ్యావందనాది ఆచారముల అనుష్ఠించక పోవుట చేత ఉత్తరకర్మాధికారము కలుగకుండుట మున్నగు దోషములను మనువు, యాజ్ఞవల్క్యుడు మొదలైన స్మృతికారులు అడుగడుగునా కంఠోక్తముగా ప్రతిపాదించిరి. అట్టి ఆచారములను, విధులను అనుసరించి సాంగముగా ఆచరించువారు సంపాదించుకొను ప్రాచీనకర్మల వినాశమును, పుణ్యకర్మల అనుష్ఠానమునకు తగిన యోగ్యతను
మన ఋషులు "యదహ్నా పాపమకార్షం, అహః తదవలుంపతు", "శుచినా కర్మ కర్తవ్యమ్" మున్నగు వాక్యములచే నిరూపించి యున్నారు.
అందువలన, ఆచారమును త్యజించక, పాటించు కర్మానుష్ఠానముచేతనే స్వర్గప్రాప్తి కల్గును. సంధ్యావందనాదుల ఆచరణ అనావశ్యకము అను బుద్ధిచే సంధ్యావందనాదుల విడువ వచ్చునను ఆలోచన అయుక్తము. అట్లే ఆచారరహిత వేదాధ్యయన మాత్రమున శుద్ధి సిద్ధించునని చింతించుటయూ సరి కాదు. ఏలననగా ఆచారశూన్యుడైన మనుష్యుడు శునకపు చర్మపు సంచీ యందలి జలమునకు సమానము. సాంగముగా అధ్యయనము చేసిన ఋగ్వేదాది వేదవాఙ్మయము కూడ ఆచారశూన్యుడైన వానిని పరిశుభ్రుని చేయ(జాలవు.

ఇంతటితో "కృతాత్యయాధికరణము" ముగిసినది.

## ||అనిష్టాది కార్యధికరణము||3-1-3||

## ||సూ.||అనిష్టాదికారిణామపి చ శ్రుతమ్||3-1-12||

అనిష్టాదికారిణామపి- యాగాదులను చేయని వారికి కూడ
శ్రుతమ్- (చంద్రలోకమును పొందుట) శ్రుతుల యందు చెప్పబడుచున్నది.

ఇది పూర్వపక్ష సూత్రము.
యజ్ఞాది విహిత కర్మల నాచరింపక శాస్త్ర నిషిద్ధకర్మల నాచరించెడు వారికి కూడ చంద్రమండల ప్రాప్తి కలదని "చంద్రమసమేతే గచ్ఛన్తి" అను శ్రుతి వాక్యము వలన తెలియుచున్నది.

## ||సూ.||సంయమనేతు అనుభూయేతరేషామ్ ఆరోహావరోహౌ తద్గతి దర్శనాత్||3-1-13||

ఇతరేషామ్- అనిష్టాదికారులకు
ఆరోహ అవరోహౌ- చంద్రుని పొందుటయును, తిరిగి వచ్చుటయును
సంయమనే- యమశాసనమున
అనుభూయ తు- (యమయాతనలను) అనుభవించిన తరువాతనే
(సంభవతః- కలుగును) ఏలననగా
తద్గతిదర్శనాత్- వారికి యమప్రాప్తి శ్రుతి యందు తెల్పబడియున్నందున

పుణ్యాత్ములును, పాపాత్ములును అందరును ఒకే గతి పొందుచున్నారనుట అయుక్తము. ఏలననగా, ఇష్టాదులను చేయక పాపకర్మలు చేయువారు యమలోకమునకు పోయి, అచట యమయాతనలను అనుభవించిన తరువాతనే చంద్రుని పొంది ఈ లోకమునకు వచ్చుచున్నారు. వారికి యమప్రాప్తిని శ్రుతి చెప్పుచున్నది.(ఇది పూర్వపక్ష అభిప్రాయము)

## ||సూ.||స్మరన్తి చ||3-1-14||

స్మరన్తి చ- స్మృతులలో కూడ ఈ విషయమే చెప్పబడినది.

పరాశరాది స్మృతులలో కూడ ఇట్లే చెప్పబడియున్నది.

## ||సూ.||అపి చ సప్త||3-1-15||

అపి చ- మఱియు
సప్త- ఏడు నరకములును స్మరింపబడినవి.

సప్తనరకములను కూడ స్మృతికారులు చెప్పియున్నారు.

## ।।సూ.।।తత్రాపి తద్వ్యాపారాదవిరోధః।।3-1-16।।

తత్రాపి- రౌరవాది సప్తనరకములను పొందు విషయమునను
తద్వ్యాపారాత్- యముని ఆజ్ఞ వలన,
అవిరోధః- విరోధము లేదు.

యముని ఆజ్ఞ వలననే వీరు రౌరవాది నరకములకు పోవుచున్నారు కావున, విరోధమేమియును లేదు.

## ।।సూ.।।విద్యాకర్మణోరితి తు ప్రకృతత్వాత్।।3-1-17।।

తు- పూర్వపక్షమయుక్తము. విద్యాకర్మణోః- ఉపాసనాకర్మలు
ఇతి- దేవయాన, పితృయాన ప్రాప్తి సాధనములుగా
ప్రకృతత్వాత్- ప్రకరణ సిద్ధములగుట వలన

విద్యాకర్మలు మాత్రము ప్రకరణసిద్ధములగుట చేత తత్ఫలములగు దేవయాన, పితృయానములు మాత్రము ఉపసంహరింపబడినవి.

## ।।సూ.।।న తృతీయే తథోపలబ్ధేః।।3-1-18।।

తృతీయే- మూడవ స్థానమున నుండు పాపుల విషయమై (పంచమాహుతిని పొందవలసిన నియమము లేదు)
తథా- అట్లు
ఉపలబ్ధేః- కనపడుట వలన

పాపాత్ములు దేహప్రాప్తికై పంచమాహుతిని పొందవలెనను నియమము లేదు.శ్రుతి అట్లే చెప్పుచున్నది.

## ।।సూ.।।స్మర్యతేఽపి చ లోకే।।3-1-19।।

అపి చ- మఱియు

లోకే- లోకమున
స్మర్యతే- (ద్రౌపదీ, దృష్టద్యుమ్నాదులకు అయోనిజత్వము) స్మరింపబడినది.

ద్రౌపదీ, దృష్టద్యుమ్నాదులకు పంచమాహుతి అపేక్ష లేకయే శరీపప్రాప్తి కల్గినట్లు మహాభారతాదులందు చెప్పబడినది.

## ||సూ.||దర్శనాచ్చ||3-1-20||

దర్శనాత్ చ- శ్రుతి యందునూ (పంచమాహుతి లేకనే కొంతమందికి దేహమున్నట్లు) కన్పడుచున్నది.

శ్రుతులందు కూడ పంచమాహుతి లేకనే కొంతమందికి దేహము కల్గునట్లు తెలియవచ్చుచున్నది.

## ||సూ.||తృతీయశబ్దావరోధస్సంశోకజస్య||3-1-21||

సంశోకజస్య- స్వేదజములకు,
తృతీయశబ్దావరోధః- శ్రుతి యందు మూడవదగు ఉద్భిజ్జశబ్దముచే ఉపసంగ్రహము
(కృతః- చేయబడినది)

పూర్వోక్త శ్రుతి యందు ఉద్భిజ్జ శబ్దముచే స్వేదజములు కూడ గ్రహించబడెను.

వెనుకటి అధికరణమున, ఇష్టాపూర్తాది పుణ్యకార్యములు చేయువారు చంద్రలోకమునకు వెళ్ళెదరని చెప్పబడినది. అట్లైన, అట్టి పుణ్యకార్యములు చేయని పాపులు కూడ చంద్రలోకమునకు వెళ్ళెదరా యను సంశయము ఈ అధికరణమున నివృత్తించబడుచున్నది. (ఇచ్చట చంద్రలోకము ఉత్తమగతులకు/ లోకములకు ప్రవేశద్వారము వంటిది అని తెలిసికొన వలెను. స్వర్గాదులకు పోవువారు గాని, అర్చిరాదిమార్గమున పోవువారు గాని చంద్రమండలము ద్వారా ప్రయాణించెదరు. పంచాగ్ని విద్యలో చెప్పబడినట్లు ఈ చంద్రమండల ప్రయాణము కేవలము పాప కర్మలు చేసిన వారికి కూడ వర్తించునా యను సంశయము ఈ అధికరణమున నివృత్తి చేయబడుచున్నది).

పూర్వపక్షము-

పుణ్యకార్యములు చేయని పాపులు కూడ చంద్రలోకమునకు వెళ్ళెదరు. ఏలనన

1. "యేవై కేచాస్మాల్లోకాత్ ప్రయన్తి చంద్రమసమేవ తే సర్వే గచ్ఛన్తి"(కౌషీతకీ 1-2) అని శ్రుతి యందు ఈ లోకమున మరణించిన వారందరును చంద్రలోకమునకు పోవుదురని చెప్పబడినది.

2. అట్లైన, పుణ్యాత్ములకును, పాపులకును చంద్రలోక మార్గము ఒక్కటిగనే యుండునా యనిన, పాపులు ముందు యమలోకమునకు వెళ్ళి అచ్చట యమయాతనలను అనుభవించి తదనంతరము చంద్రలోకమునకు వచ్చెదరు. అనగా పోవునపుడు చంద్రమండల ప్రవేశార్హత లేకున్నను తిరిగి వచ్చునపుడు చంద్రమండలము ద్వారా పాపజీవులు వచ్చెదరని భావము.

3. "సర్వే చైతే వశం యాన్తి యమస్య భగవన్ కిల(వి.పు. 3-7-5) అని అందరూ యమునికి వశపడుచున్నవారేనని విష్ణుపురాణాదులలో కూడ ఈ విషయమే చెప్పబడినది.

4. అంతియ(గాక, స్మృత్యాదులలో, పాపులు వెళ్ళ వలసిన రౌరవాది నరకముల ప్రస్తావనము కూడ ఈ విషయమునే బలపరచుచున్నది.

5. శరీరము సృష్టింపబడుటకు ఐదు ఆహుతులు కావలెనని శాస్త్రమున చెప్పబడినది. అందు, చంద్రలోకము కూడ చెప్పబడినది.

కనుక, పాపులు కూడ చంద్రమండలమునకు వెళ్ళొదరనియే తెలియుచున్నది.

సిద్ధాంతము-

అనిష్టాదికారులైన (పుణ్యకర్మలు చేయనివారైన) పాపులు చంద్రలోకమును పొందరు. ఏలనన

1. అర్చిరాది మార్గము బ్రహ్మవిద్యకే ఫలము అనినట్లు, ధూమాదిమార్గము ఇష్టాపూర్తాది పుణ్యకార్యములు చేసినవారికే లభ్యమగునని శాస్త్రోక్తము. "తద్య ఇత్థమ్ విదుః యే చేమేరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే. తేర్చిషమభిసమ్భవన్తి"(ఛాం. 5-10-1), "అథ య ఇమే గ్రామ ఇష్టాపూర్తే దత్తమ్ ఇత్యుపాసతే, తే ధూమమభిసమ్భవన్తి")ఛాం. 5-10-3) అను శ్రుతి వాక్యములు ఈ విషయమునే చెప్పుచున్నవి. కనుక, పాపులు చంద్రమండలమునకు వెళ్ళొదరనుట అయుక్తము.

2. అట్లైన శరీరధారణకు వలయు ఐదు ఆహుతులు ఎట్లు సంభవించును అని సందేహించిన, శరీరధారణము చేసిన దృష్టద్యుమ్నాదులకు ఐదు ఆహుతులు స్మృతుల యందు చెప్పబడలేదు. కనుక, శరీరము లభించుటకు ఐదు ఆహుతుల ఆవశ్యకత లేదు.

3. "అథైతయోః పథోః ...న సంపూర్యతే(ఛాం. 5-10-8)" అనగా "ఏ జీవరాశులు (విద్యను గాని, పుణ్యకర్మను గాని లేకు యున్న) నవి అర్చిరాది, ధూమాది మార్గముల వెళ్ళక, ఈగ, దోమ మొదలగు నీచ జన్మలను కలిగి అనేక పర్యాయములు జనన, మరణములను కలిగినవిగా అగుచున్నవి." అని శ్రుతిప్రోక్తము. కనుక, పాపులకు అర్చిరాది, ధూమాది మార్గములు వర్తించవు. అట్టి జీవరాశులకు ఐదు ఆహుతులు కావలయునని నియమము లేక అండజములు(అండము నుండి జన్మ కల్గినవి), ఉద్భిజములు, స్వేదజములు మొదలగు వాని వలె తమ తమ జనన, మరణ పరంపరను కల్గియుండును.

కనుక పాపులకు చంద్రమండలప్రాప్తి లేదు అని స్పష్టమగుచున్నది.

## 279. సర్వేషాం దేహపాతే సతి నియమవతీ చంద్రమః ప్రాప్తిరుక్తా

**279. సర్వేషాం దేహపాతే సతి నియమవతీ చంద్రమః ప్రాప్తిరుక్తా తస్మాత్ పాపోత్తరాణాం నిరయగతి పురస్కారిణీ సేతి చేన్న ।
లోకః సంపూర్యతే తైః న పర ఇతి గిరా సంకుచేత్ సర్వశబ్దః**

# తేఽతస్తద్యాత నాంతే తత్ ఇహ సహసా కుత్సితాం యాంతి యోనిమ్।।

దేహపాతే సతి- దేహవియోగమైనచో
సర్వేషాం- అన్ని ప్రాణులకూ
నియమవతీ చంద్రమః ప్రాప్తిః ఉక్తా- తప్పక చంద్రలోక ప్రాప్తి కల్గును అని శ్రుతి ప్రతిపాదించును. "యే వై కేచ అస్మాత్ లోకాత్ ప్రయంతి చంద్రమసమేవ తే సర్వే గచ్ఛంతి" అను శ్రుతి ఈ విషయమునే ప్రతిపాదించును.
తస్మాత్- ఈ శ్రుతిప్రమాణ బలముచే
పాపోత్తరాణామ్- అధికమైన పాపములు చేసినవారు కూడ
నిరయగతి పురస్కారిణీ- నరక ప్రాప్తిని పొంది అచట యమయాతనలను అనుభవించిన అనంతరము వారికి
సా- చంద్రలోక ప్రాప్తి కల్గును
ఇతిచేత్ న- ఇట్లని సందేహించిన అట్లు కాదు. ఏలనన
పరోలోకః తైః న సంపూర్యతే ఇతి గిరా- యాగాది పుణ్యకార్యములు చేయని వారికి స్వర్గలోక ప్రాప్తి లేదని తెలుపు శ్రుతి స్వర్గప్రాప్తికి ద్వారమైన చంద్రలోకప్రాప్తిని నివారించుటకు యాగాది పుణ్యకార్యములు చేయనివారుస్వర్గలోకమునకు పోవకుండుట "తేన అసౌ లోకః న సంపూర్యతే" అని స్పష్టపరచును.
సర్వశబ్దః- "యే వై కేచ తే సర్వే" అను శ్రుతి వాక్యమున "సర్వే" అను శబ్దము
సంకుచీత్- ఇష్టాపూర్తదానాదులను చేసి ఈ లోకమునుండి శరీరత్యాగము చేయువారికి మాత్రము అన్వయించును.
అతః- ఇట్లు ప్రమాణములననుసరించి అందరకూ అనగా ఇష్టాపూర్తాదులను చేయనివారికి చంద్రలోకప్రాప్తి లేకుండుట వలన
తత్ యాతనాంతే- నరకయాతనను అనుభవించిన అనంతరము పాపులైనవారు
తతః- ఆ నరకస్థానము నుండి
సహసా- వెంటనే అనగా చంద్రలోకమును పొందకనే
ఇహ- ఈ లోకమున
కుత్సితాం యోనిమ్ యాంతి- కుక్కుట, వరాహాది యోనులను చేరి జన్మనందెదరు.

"దేహవియోగమైన అనగా మరణించిన అన్ని ప్రాణులకూ
తప్పక చంద్రలోక ప్రాప్తి కల్గును" అనియే శ్రుతి ప్రతిపాదించును. "యే వై కేచ అస్మాత్ లోకాత్ ప్రయంతి చంద్రమసమేవ తే సర్వే గచ్ఛంతి" అను శ్రుతి ఈ విషయమునే ప్రతిపాదించును.
ఈ శ్రుతిప్రమాణ బలముచే అధికపాపములు చేసినవారు కూడ నరక ప్రాప్తిని పొంది అచట యమయాతనలను అనుభవించిన అనంతరము వారికి చంద్రలోక ప్రాప్తి కల్గును"
అని ఇట్లు సందేహించిన అది సరి కాదు. ఏలనన యాగాది పుణ్యకార్యములు చేయని వారికి స్వర్గలోక ప్రాప్తి లేదని తెలుపు శ్రుతి స్వర్గప్రాప్తికి ద్వారమైన చంద్రలోకప్రాప్తిని నివారించుటకు యాగాది పుణ్యకార్యములు చేయనివారుస్వర్గలోకమునకు పోవకుండుట "తేన అసౌ లోకః న సంపూర్యతే" అని స్పష్టపరచును.
"యే వై కేచ తే సర్వే" అను శ్రుతి వాక్యమున "సర్వే" అను శబ్దము
ఇష్టాపూర్తదానాదులను చేసి ఈ లోకమునుండి శరీరత్యాగము చేయువారికి మాత్రము చంద్రలోకప్రాప్తి కల్గునని తెలుపుచున్నది. ఇట్లు శ్రుతిప్రమాణములననుసరించి అందరకూ అనగా ఇష్టాపూర్తాదులను చేయనివారికి చంద్రలోకప్రాప్తి లేకుండుట వలన నరకయాతనను అనుభవించిన అనంతరము పాపులైనవారు ఆ నరకస్థానము నుండి వెంటనే అనగా

చంద్రలోకమును పొందకనే ఈ లోకమున కుక్కుట, వరాహాది యోనులను చేరి నీచజన్మలనందెదరు.

## ।।అనిష్టాది కార్యధికరణము।।3-1-3।।

## ।।సూ.।।అనిష్టాదికారిణామపి చ శ్రుతమ్।।3-1-12।।

అనిష్టాదికారిణామపి- యాగాదులను చేయని వారికి కూడ
శ్రుతమ్- (చంద్రలోకమును పొందుట) శ్రుతుల యందు చెప్పబడుచున్నది.

ఇది పూర్వపక్ష సూత్రము.
యజ్ఞాది విహిత కర్మల నాచరింపక శాస్త్ర నిషిద్ధకర్మల నాచరించెడు వారికి కూడ చంద్రమండల ప్రాప్తి కలదని "చంద్రమసమేతే గచ్ఛన్తి" అను శ్రుతి వాక్యము వలన తెలియుచున్నది.

## ।।సూ.।।సంయమనేతు అనుభూయేతరేషామ్ ఆరోహావరోహౌ తద్గతి దర్శనాత్।।3-1-13।।

ఇతరేషామ్- అనిష్టాదికారులకు
ఆరోహ అవరోహౌ- చంద్రుని పొందుటయును, తిరిగి వచ్చుటయును
సంయమనే- యమశాసనమున
అనుభూయ తు- (యమయాతనలను) అనుభవించిన తరువాతనే
(సంభవతః- కలుగును) ఏలననగా
తద్గతిదర్శనాత్- వారికి యమప్రాప్తి శ్రుతి యందు తెల్పబడియున్నందున

### 280. జన్మప్రాప్తిః జరాయుప్రభృతిషు భవినాం కర్మపాకైః విచిత్రా

**280. జన్మప్రాప్తిః జరాయుప్రభృతిషు భవినాం కర్మపాకైః విచిత్రా భూయిష్ఠైః పుణ్యపాపైః అపవదనవతీ పంచమాహుత్యపేక్షా। తద్వద్ధూమాదిమార్గః కతి కతి చ శుభైః ఉత్కటైః దేహపాతే దివ్యం రూపం విమానాదికమపి సపది ప్రాప్యయాతాః ప్రసిద్ధాః।।**

భవినామ్- ఈ లోకమున నుండు జీవాత్మలు
జరాయుప్రభృతిషు- గర్భావరణ కోశాదులలో (అనగా గర్భము నందలి అండాంకురాదులలో మనుష్య, తిర్యగాది ప్రాణుల యోనుల యందు అని భావము)
జన్మప్రాప్తిః- జన్మమును పొందుట
కర్మపాకైర్విచిత్రా- కర్మవిపాకకారణమున అనేక ప్రకారములుగా ఆశ్చర్యావహముగా కావచ్చును. అందువలన,

పంచమాహుత్యపేక్షా- పంచమాహుతి యొక్క ఆవశ్యకత(కావలెనన్న)
భూయిష్ఠైః- అనేక మహాత్ములకు
పుణ్యపాపైః అపనుదతి- అత్యధిక పుణ్య, పాపముల కారణమున జన్మము సంప్రాప్తించుట చేత అట్టి వారికి పంచమాహుతి ఆవశ్యకత యుండదు. ద్రౌపది, దృష్టద్యుమ్నుడు ఇత్యాదులు పంచమాహుతి అపేక్ష లేకయే జన్మించినవారు.
ధూమాది మార్గః- ధూమాదిమార్గమునందు గమనము కూడ
తద్వత్- పంచమాహుతి అపేక్ష లేకయే కలుగ వచ్చును కనుక పంచమాహుతి సార్వత్రికమైనది కాదు
కతికతిచ- కొంతమంది
దేహపాతే- దేహవియోగమైనపుడు అనగా మరణించినపుడు
ఉత్కటైః శుభైః- ఉత్కృష్టమైన సుకృతవిశేషముల కారణముగా
సపది- దేహపాతమైన ఉత్తర క్షణముననే
దివ్యమ్- ఆశ్చర్యకరమైన (దివ్య)
రూపమ్- శరీరమును
విమానాదికమపి- విమానాదులను
ప్రాప్య- పొందినవారై
యాతాః ప్రసిద్ధాః- స్వర్గమునకు పోయినట్లు పురాణాదులలోను, మహాభారతాది ఇతిహాసముల యందును ప్రసిద్ధము. అందువలన, సమస్త ప్రాణులకు పంచమాహుతి అపేక్ష ఆవశ్యకము కాదు. అనగా ఐదు ఆహుతులు కావలెనను నియమము లేదు. అట్లే ధూమాది మార్గగమనము కూడ అన్ని ప్రాణులకును యుండదని తెలియవచ్చుచున్నది.

పంచాగ్ని విద్య యందు చెప్పబడిన చంద్రలోక ప్రాప్తి అన్ని ప్రాణులకును వర్తించును కనుక, అట్లు పంచాగ్ని విద్య యందు చెప్పబడిన పంచాహుతులును, అందొకటి అయిన చంద్రలోక గమనమును కూడ సార్వత్రికముగా సకల ప్రాణులకును వర్తించును కదా యను వాదము ఈ శ్లోకమున తిరస్కరించబడుచున్నది. అనగా,
ఈ శ్లోకమున, "సకల ప్రాణులకు లోకాంతర ప్రయాణసందర్భమున పంచాహుతుల ఆవశ్యకత లేదు" అను విషయము సోదాహరణముగా నిరూపించబడుచున్నది. ఈ లోకమున నుండు జీవాత్మలు
గర్భావరణ కోశాదులలో (అనగా గర్భము నందలి అండాంకురాదులలో మనుష్య, తిర్యగాది ప్రాణుల యోనుల యందు అని భావము) కర్మవిపాక కారణమున జన్మమును పొందుట
అనేక ప్రకారములుగా ఆశ్చర్యావహముగా జరుగవచ్చును. అందువలన, సకల ప్రాణులకు పంచమాహుతి యొక్క ఆవశ్యకత కావలెనను నియమము వర్తించదు. అనేక మహాత్ములు తమ అత్యధిక పుణ్య, పాపముల కారణమున తమకు జన్మము సంప్రాప్తించుట చేత వారికి పంచమాహుతి ఆవశ్యకత లేకుండుట మనము మన గ్రంథములలో చూచుచున్నాము. . ఉదాహరణమునకు ద్రౌపది, దృష్టద్యుమ్నుడు ఇత్యాదులు పంచమాహుతి అపేక్ష లేకయే జన్మించినవారు. అట్లే, కొంతమందికి ధూమాదిమార్గ గమనము కూడ
పంచమాహుతి అపేక్ష లేకయే కలుగ వచ్చును కనుక పంచమాహుతి సార్వత్రికమైనది కాదు కొంతమంది
తమకు దేహవియోగమైనపుడు అనగా మరణించినపుడు
ఉత్కృష్టమైన తమ సుకృతవిశేషముల కారణముగా
దేహపాతమైన ఉత్తర క్షణముననే
ఆశ్చర్యకరమైన (దివ్య)శరీరమును,
విమానాదులను పొందినవారై
స్వర్గమునకు పోయినట్లు పురాణాదులలోను, రామాయణ, మహాభారతాది ఇతిహాసముల యందును ప్రసిద్ధము. అందువలన, సమస్త ప్రాణులకు పంచమాహుతి అపేక్ష ఆవశ్యకము కాదు. అనగా ఐదు

ఆహుతులు కావలెనను నియమము లేదు. అట్లే ధూమాది మార్గగమనము కూడ అన్ని ప్రాణులకును యుండదని తెలియవచ్చుచున్నది.కనుక, చంద్రలోక ప్రాప్తి కూడ సమస్త ప్రాణులకు వర్తించదు.

ఇంతటితో "అనిష్టాదికార్యధికరణము" ముగిసినది.

## ।।తత్స్వాభావ్యాపత్త్యధికరణము।।3-1-4।।

## ।।సూ.।।తత్స్వాభావ్యాపత్తిరుపపత్తేః।।3-1-22।।

ఉపపత్తేః- ఉపపత్తి వలన
తత్స్వాభావ్యాపత్తిః- (జీవుడు ఆకాశము మొదలైన వాటిని చేరునప్పుడు) ఆ ఆకాశము మొదలైన వాటి సాదృశ్యమును పొందుచున్నాడు.

ఈ లోకమునకు తిరిగి వచ్చునపుడు జీవుడు ఆకాశాదులతో సాదృశ్యము పొందుననుట ఉపపన్నమగుచున్నది.
వెనుకటి అధికరణములలో, ఇష్టాపూర్తాది పుణ్యకార్యములు చేయువారు భూతసూక్ష్మములతో, కర్మశేషములతో చంద్రలోకము ద్వారా తిరిగి వచ్చెదరని నిరూపించబడినది. అట్లైన ఆ తిరిగి వచ్చిన జీవుడు అట్లు ఆకాశాదుల ద్వారా వచ్చినపుడు, ఆ ఆకాశాదులను శరీరముగా కల్గి యుండునా అను సంశయము ఈ అధికరణమున నివృత్తి చేయబడుచున్నది.

పూర్వపక్షము-

"అథైతమేవాధ్వానం పునర్నివర్తన్తే యదేతం ఆకాశం, ఆకాశాద్వాయుః, వాయుర్భూత్వా ధూమో భవతి, ధూమో భూత్వా అభ్రమ్ భవతి, అభ్రమ్ భూత్వా మేఘో భవతి, మేఘో భూత్వా ప్రవర్షతి"(ఛాం. 5-10-5)("అటు తరువాత జీవుడు ఈ ధూమాదిమార్గముననే వెళ్ళినట్లుగా తిరిగి వచ్చును. అపుడు ఆకాశమగును, తరువాత వాయువగును, పిదప ధూమమగును, ఆపై నీటి మేఘమగును, తరువాత వర్షించు మేఘమగును, అనంతరము వర్షబిందువులై భూమిని చేరును") అను శ్రుతి వాక్యమున జీవుడు తిరిగి వచ్చు క్రమము చెప్పబడినది. అట్లైన ఆ జీవుడు ఆయా శరీరములను అనగా ఆకాశాదులను తాను శరీరముగా కలవాడగుననియే అర్థము.

సిద్ధాంతము-

ఈ శ్రుతి వాక్యమున, "జీవుడు ఆకాశాదులు అయ్యెను" అని చెప్పినప్పుడు జీవుడు ఆకాశాదులకు వేఱుగా కనబడుటకు సాధ్యము కాక యుండునని మాత్రమే అర్థము తప్ప ఆకాశాదులు శరీరముగా అయినట్లు అర్థము కాదు. శరీరము సుఖదుఃఖానుభవమునకై ఏర్పడును. ఆకాశాదులలో సుఖదుఃఖాద్యనుభవము యుండదు కనుక, ఆకాశాదులు ఆ మార్గములో దిగి వచ్చు జీవుడు వాటి నుండి వేఱు చేసి చూడలేనట్లు సూక్ష్మశరీరము కలవాడై తిరిగి వచ్చుననియూ, అంతియ(గాని, ఆ ఆకాశాదులను శరీరముగా కల్గియుండడనియూ స్పష్టమగుచున్నది.

## 281. ఆహుత్యోర్దేహవత్వం ప్రథమచరమయోః నిర్వివాదం తథాస్యాత్

# 281. ఆహుత్యోర్దేహవత్వం ప్రథమచరమయోః నిర్వివాదం తథాస్యాత్

# జన్మైవాకాశ వాయు ప్రభృతిషు భవతేరన్వయాదిత్యసారమ్।
# రేతః సిగ్భావనీత్యా పృథగభిలపనానర్హతామాత్రమేవ
# ద్యుభ్వోః పుణ్యప్రసాధ్యం ఫలమిహ పఠితం నాస్తి భోగశ్చ మధ్యే॥

ప్రథమ చరమయోః ఆహుత్యోః- పంచాహుతులలో మొదటి మఱియు చివరి ఆహుతుల యందు
దేహవత్వం నిర్వివాదమ్- దేహము కల్గియుండునను విషయమున ఎట్టి వివాదమును లేదు. ఏలననగా, "సోమో రాజా భవతి", "ఇతితు పంచమ్యామాహుతౌ ఆపః పురుష వచసో భవంతి" అని శ్రుతియే స్పష్టపరచినది.
ఆకాశ వాయు ప్రభృతిషు- ఆకాశ, వాయు, ధూమ, అభ్రాది పదార్థముల యందునూ
భవతేరన్వయాత్- "భవతి" అను "భూ" ధాతువు యొక్క జన్మ బోధకమైన శ్రుతి "యథేతం ఆకాశం ఆకాశాద్వాయుం వాయుర్భూత్వా ధూమోభవతి" అను శ్రుతిననుసరించి
తథాజన్మైవ స్యాత్- మొదటి మఱియు చివరి ఆహుతులందు ఎట్లో అట్లే ఆకాశాదిభావములందునూ ఆయా రూపములందు ఆ జీవునికి జన్మముండును అనగా వాటిని శరీరముగా కల్గి యుండును.
ఇతి అసారమ్- అని ఇట్లు చెప్పుట అంగీకారయోగ్యము కాదు.
రేతస్సిగ్భావనీత్యా- "యోయో హి అన్నమత్తి యో రేతస్సించతి, తద్భూయ ఏవ భవతి" అని రేతస్సేచనము చేయునను భావమును చెప్పుట చేత
పృథక్ అభిలపన అనర్హతా మాత్రమేవ- ఆకాశాది భావములందునూ సంసర్గ విశేష కారణమున ఆయా పదార్థముల నుండి ఇతడు భిన్నుడు అని చెప్పుటకు అనర్హుడు అని మాత్రమే ఇచ్చట స్వీకరించదగినది.
ద్యుభ్వోః- ప్రథమాహుతి స్థానమైన స్వర్గలోకమునందునూ, చివరి ఆహుతి స్థానమైన భూలోకమునందునూ
పుణ్యప్రసాధ్యం ఫలమ్- పుణ్యము వలన కలుగు సుఖానుభవరూపమైన ఫలము కలుగును.
ఇహ- ఈ అంశము పంచాగ్ని విద్య యందు చెప్పబడినది.
మధ్యే- మొదటి మఱియు చివరి ఆహుతుల మధ్య ఆకాశాది భావమును చెప్పబడుచోట
భోగశ్చ నాస్తి- కర్మఫలానుభవము ఏదియునూ లేదు. కర్మఫలానుభవమునకే శరీరధారణము సంభవించును. ఈ మధ్య అవస్థల యందు ఆ కర్మానుభవపు అభావముచేత ఆయా పదార్థములతో సదృశమైన సంసర్గవిశేషమును పొందును తప్ప జీవుడు ఆకాశాదులను శరీరముగా పొందడు.
పంచాగ్ని విద్య యందు చెప్పబడిన పంచాహుతులలో మొదటి మఱియు చివరి ఆహుతుల యందు దేహము కల్గియుండునను విషయమున ఎట్టి వివాదమును లేదు. ఏలననగా, "సోమో రాజా భవతి", "ఇతితు పంచమ్యామాహుతౌ ఆపః పురుష వచసో భవంతి" అని శ్రుతియే ఈ విషయము స్పష్టపరచినది. కాని,
"ఆకాశ, వాయు, ధూమ, అభ్రాది పదార్థముల యందునూ
"భవతి" అను "భూ" ధాతువు యొక్క జన్మ బోధకమైన శ్రుతి "యథేతం ఆకాశం ఆకాశాద్వాయుం వాయుర్భూత్వా ధూమోభవతి" అను శ్రుతిననుసరించి మొదటి మఱియు చివరి ఆహుతులందు ఎట్లో ఆకాశాదిభావములందునూ అట్లే ఆయా రూపముల ఆ జీవునికి జన్మముండును అనగా వాటిని శరీరముగా కల్గి యుండును". అని ఇట్లు చెప్పుట అంగీకారయోగ్యము కాదు.
"యోయో హి అన్నమత్తి యో రేతస్సించతి, తద్భూయ ఏవ భవతి" అని రేతస్సేచన భావము చెప్పబడుట వలన ఆకాశాది భావములందు సంసర్గ విశేష కారణమున ఆయా పదార్థముల నుండి ఇతడు భిన్నుడు అని వేఱు చేసి చెప్పలేనట్లుండునని మాత్రమే ఇచ్చట స్వీకరించదగినది. ప్రథమాహుతి స్థానమైన స్వర్గలోకమునందునూ, చివరి ఆహుతి స్థానమైన భూలోకమునందునూ

కూడ పుణ్యము వలన కలుగు సుఖానుభవరూపమైన ఫలము కలుగును. ఈ అంశము పంచాగ్నివిద్య యందు చెప్పబడినది. మొదటి మఱియు చివరి ఆహుతుల మధ్య ఆకాశాది భావమును చెప్పబడుచోట
కర్మఫలానుభవము ఏదియునూ లేదు. కర్మఫలానుభవమునకే శరీరధారణము సంభవించును. ఈ మధ్య అవస్థల యందు ఆ కర్మానుభవపు అభావముచేత ఆయా పదార్థములతో సదృశమైన సంసర్గవిశేషమును పొందును తప్ప జీవుడు ఆకాశాదులను శరీరముగా పొందడు" అని శ్రీమాన్ దేశికులు ఈ శ్లోకమున ఈ అధికరణసంగ్రహార్థమును అనుగ్రహించుచున్నారు.

ఇంతటితో "తత్స్వాభావ్యాపత్త్యధికరణము" ముగిసినది.

## ||నాతిచిరాధికరణము||3-1-5||

## ||సూ.||నాతిచిరేణ విశేషాత్||3-1-23||

విశేషాత్- వ్రీహ్యాది నిష్క్రమమున విశేషమును (ఎక్కువ కాలము ఉండవలెనని) చెప్పియున్నందున నాతిచిరేణ- (జీవునికి ఆకాశాదికము నుండి) అతి శీఘ్రకాలముననే నిర్గమనము కల్గును.

వ్రీహ్యాది నిష్క్రమము విశేషముగా అనగా జీవుడు ధాన్యమునందు ఎక్కువ కాలముండునని శ్రుతి యందు చెప్పి యుండుట వలన, ఆకాశాదికమున అతి శీఘ్రకాలముననే జీవునికి నిర్గమనము సంభవించును.
వెనుక అధికరణములలో జీవుని మరణానంతరమును, మరల తిరిగి వచ్చునప్పుడును లోకాంతరప్రయాణ మార్గముల గురించి చెప్పబడినది. అట్లైన, ఆ మార్గముల యందు ఆయా స్థానములలో జీవుడు బహు స్వల్ప కాలమే యుండునా లేక ఆయా అవస్థలలో నుండుటకు కాల నియమేమైన కలదా యను సంశయము ఈ అధికరణమున నివృత్తి చేయబడుచున్నది.

పూర్వపక్షము-

1. ఆకాశాదులలో జీవుడు ఇంత కాలముండునని నిరూపించుటకు హేతువులేమియును లేనందున, అతడు ఆయా స్థానముల నింత కాలమే యుండునను కాల నియమము లేదు.

సిద్ధాంతము-

భూమికి వచ్చి ధాన్యమును చేరు వరకు ఆకాశాదుల ద్వారా ప్రయాణించిన జీవుడు అధిక సమయముండుట లేదనియే ఉపపన్నమగుచున్నది. ఏలనన, ధాన్యమును చేరునని చెప్పబడిన పిదప "అతో వై ఖలు దుర్నిష్ప్రపతరమ్"(ఛాం. ఉ.5-10-6) అని "దీని నుండియే కదా జీవుడు చాల శ్రమ పడి బయటకు వచ్చుచున్నాడు" అని విశేషించి చెప్పబడినది. అనగా, ధాన్యమును చేరుటకు ముందు అవస్థలలో అల్ప సమయమే జీవుడుండునని తెలియవచ్చుచున్నది.

## 282. వ్యోమాది స్థిత్యవస్థా చిరమచిరమితి వ్యక్త నిర్దేశహానేః

# 282. వ్యోమాది స్థిత్యవస్థా చిరమచిరమితి వ్యక్త నిర్దేశహానేః శుక్లావస్థానయాత్ స్యాదనియతిరితి న స్వారసిక్యాః ప్రవృత్తేః। వ్రీహ్యాదిభ్యో హి దుర్నిష్ప్రపతరమితి తు శ్రూయతే తేన పూర్వమ్ శీఘ్రం తత్తద్దశాయాస్త్యజనమితి పరిజ్ఞాయతే వాక్యశక్త్యా।।

వ్యోమాది స్థిత్యవస్థా- జీవాత్మకు ఆకాశాదులతో కలుగు సంసర్గవిశేష రూపమైన అవస్థ
చిరం అచిరం ఇతి- చిరకాలముండునా అథవా అల్పకాలముండునా యని
వ్యక్త నిర్దేశ హానేః- స్పష్టముగా నిర్దేశించబడుకుండుట చేత
శుక్లావస్థానయాత్- శుక్లావస్థ పరిపూర్ణముగా గర్భమగు వరకూ చిరకాలముండ వచ్చును అథవా అది పక్వమైనచో అచిరకాలమగును అను న్యాయముననుసరించి,
అనియతిః స్యాత్- ఒక నియమము లేకనే యుండవచ్చును. అనగా, ఇంత కాలము వాటి సంసర్గపు అవస్థ యుండునని చెప్పుటకు కుదరదు. అది అధిక సమయమైనను కావచ్చును లేదా అత్యల్ప సమయమైనను కావచ్చును.
ఇతి న- అని ఇట్లు విచారము చేయుట అయుక్తము.
స్వారసిక్యాః ప్రవృత్తే- నిర్ణాయకమైన వాక్యమున్న కారణమున అట్లు చెప్పుట కుదరదు. ఆ వాక్యము
వ్రీహ్యాదిభ్యః హి దుర్నిష్ప్రపతరమ్- అనగా "వ్రీహి యవ ఓషధి వనస్పతయః మాషాః ఇతి జాయంతే", "అథో వై ఖలు దుర్నిష్ప్రపతరం" అను శ్రుతి వాక్యము. వ్రీహ్యాది భావమున బయటకు నిష్క్రమించుట చాల కష్టతరమని శ్రుతి వాక్యముండుట చేత మిగిలిన స్థానముల నుండి ఆ వ్రీహ్యాది భావమునకు భిన్నముగా అచట నుండి బయల్వెడలుట జరుగునని గుర్తించవలెను. అనగా ఆకాశాదులలో జీవుడు అచిరకాలము మాత్రమే ఉండునని దీనిని బట్టి తెలియవలెనని భావము.
తేన- ఆ కారణము వలన
పూర్వమ్- దానికి ముందు అనగా ధాన్యమును చేరుటకు ముందు అవస్థల యందు
తత్తద్దశాయామ్- ఆయా దశల
త్యజనమ్- త్యాగము
శీఘ్రమ్ ఇతి- శీఘ్రమని
వాక్యశక్త్యా- శ్రుతి వాక్య శక్తి వలన
పరిజ్ఞాయతే- తెలియుచున్నది.

ఈ శ్లోకమున, జీవుడు తిరిగి వచ్చునపుడు, వ్రీహ్యాది భావమును పొందుటకు ముందు ఆకాశాదులలో సంసర్గరూపమైన అవస్థలలో అచిరకాలమే యుండునను విషయము నిర్ణయించబడుచున్నది.

జీవాత్మకు ఆకాశాదులతో కలుగు సంసర్గవిశేష రూపమైన అవస్థ
చిరకాలముండునా అథవా అల్పకాలముండునా యని స్పష్టముగా శ్రుతి యందు నిర్దేశించబడుకుండుట చేత
శుక్లావస్థ పరిపూర్ణముగా గర్భమును పొందు వరకును చిరకాలముండ వచ్చును, అథవా అది పక్వమైనచో అచిరకాలము కూడ కావచ్చును అనినట్లు ఒక నియమము లేకనే యుండవచ్చును. అనగా, ఇంత కాలము వాటి సంసర్గపు అవస్థ యుండునని చెప్పుటకు కుదరదు. అది అధిక సమయమైనను కావచ్చును లేదా అత్యల్ప సమయమైనను కావచ్చును.
అని ఇట్లు తలచుట అయుక్తము.
ఏలననగా, ఈ విషయమును నిర్ణయించు వాక్యము శ్రుతి యందు చెప్పబడినది. ఆ వాక్యము "వ్రీహి యవ ఓషధి వనస్పతయః మాషాః ఇతి జాయంతే", "అథో వై ఖలు దుర్నిష్ప్రపతరం" అను శ్రుతి వాక్యము. వ్రీహ్యాది భావమున బయటకు నిష్క్రమించుట చాల కష్టతరమని దీని భావము. అనగా

ధాన్యాదులలో జీవాత్మ అధిక సమయముండునని తెలియుచున్నది. కనుక, ఆ వ్రీహ్యాది భావమునకు భిన్నముగా ఆకాశాదుల నుండి బయల్వెడలుట జరుగునని గుర్తించవలెను. అనగా ఆకాశాదులలో జీవుడు అచిరకాలము మాత్రమే ఉండునని దీనిని బట్టి తెలియవలెనని భావము.
ఈ కారణము వలన దానికి ముందు అనగా ధాన్యమును చేరుటకు ముందు అవస్థల యందు ఆయా (ఆకాశాదుల సంసర్గ) దశలనుండి బయల్వెడలుట శీఘ్రముగా జరుగునని పై శ్రుతి వాక్య శక్తి వలన తెలియ వచ్చుచున్నది.

ఇంతటితో నాతిచిరాధి కరణము ముగిసినది.

## ।।అన్యాధిష్ఠితాధికరణము।।3-1-6।।

## ।।సూ.।।అన్యాధిష్ఠితే పూర్వవదభిలాపాత్।।3-1-24।।

అన్యాధిష్ఠితే- (క్రిందకు వచ్చిన జీవుడు ధాన్యమగునపుడు) అన్య జీవులచే నధిష్ఠింపబడిన ఆ ధాన్యము
పూర్వవత్- పూర్వము ఆకాశాదులందు వలెనే సంసర్గమాత్రమును
అభిలాపాత్- ఇచట కూడ చెప్పబడుట వలన

ఇతఃపూర్వము "ఈ జీవులాకాశవాయ్వాదులగుచున్నారు" అను చోట ఆకాశవాయ్వాదులతో సంబంధమును పొందుచున్నారన్నట్లు ప్రకృతమునను వ్రీహ్యాదులతో సంబంధమును పొందుచుండిరనుట యుక్తము.

## ।।సూ.।।అశుద్ధమితి చేన్న శబ్దాత్।।3-1-25।।

అశుద్ధమ్- జ్యోతిష్టోమము మొదలైన కర్మలు అపవిత్రము
ఇతి చేత్- ఇట్లన్నచో
న- అది అయుక్తము, ఏలననగా
శబ్దాత్- (జ్యోతిష్టోమాది యజ్ఞకర్మము అహింసాత్మకమని చెప్పునట్టి) శాస్త్రము వలన

జ్యోతిష్టోమాది యజ్ఞ కర్మమునకు పశుహింసాది సంబంధముండుట వలన నది అపవిత్రమనినచో నది సరి కాదు. జ్యోతిష్టోమాదికర్మములట్టివి కావని శాస్త్రము చెప్పుచున్నది.

## ।।సూ.।।రేతస్సిగ్యోగోఽథ।।3-1-26।।

అథ- ధాన్యమైన పిదప

రేతస్సిగ్యోగః- రేతస్సికుక్కు తోడి సంబంధము
(ఆమ్నాయతే- చెప్పబడినది)

వ్రీహ్యాది భావానంతరము ఈ జీవులకు రేతస్సును విడచునట్టి పురుషునితో సంబంధమును శ్రుతి చెప్పుచున్నది.
స్వర్గము నుండి తిరిగి వచ్చు జీవునికి ఆకాశాదులలో కేవలం సంశ్లేషమే యుండునని వెనుకటి రెండు అధికరణములలో చెప్పబడినది. కాని, ధాన్యమయినపుడు, ఆ ధాన్యమును శరీరముగా కల్గి యుండునా యను సంశయము ఈ అధికరణమున నివృత్తించబడుచున్నది.

పూర్వపక్షము-

1. "మేఘో భూత్వా ప్రవర్షతి। త ఇహ వ్రీహియవా ఓషధివనస్పతయః తిలమాషా ఇతి జాయన్తే(ఛాం. 5-10-5)("మేఘమై వర్షముగా భూమిమీదకు వచ్చును. అట్లు వచ్చు జీవుడు, ధాన్యము, గోధుమలు, మూలికలు, చెట్లు, నువ్వులు, మినుములు మొదలైనవిగా జన్మించును.) అని చెప్పబడినందున, భూమికి తిరిగి వచ్చు జీవుడు "ధాన్యము మొదలైనవాటిని శరీరముగా కల్గి యుండును" అనియే తెలియవలెను (ఆకాశాదులలో వలె, ధాన్యము నందు సంశ్లేషమాత్ర సంపర్కము కాదు కదా).

2. అట్లు కాక, ఫలమునిచ్చెడు కర్మ ఏదియును లేకపోవుట వలన, జీవుడు వ్రీహ్యాదుల జన్మించుట లేదని చెప్పుట కూడ అయుక్తమే అగును. ఆ జీవుడు తాను వెనుక చేసిన పాపమునకు ఫలముగా వ్రీహ్యాదులలో జన్మించి, ఆ పాప ఫలమును అనుభవించునని తెలిసికొన వలెను. యాగాదులు చేసిన వారు తత్తత్పుణ్యఫలమును స్వర్గమున అనుభవించినను, "అగ్నిషోమీయం పశుమాలభతే"(యజు. కాట. 6-1-11-76) అని అగ్నిషోమీయమున కూడ పశువును బలి ఈయవలెనని కదా శ్రుతి ప్రోక్తము. అట్లు బలి ఇచ్చుట కూడ ప్రాణిహింసయే కనుక, దానికి సంబంధించిన పాపఫలమును జీవుడు వ్రీహ్యాదులలో అనుభవించును. ఇట్లు పాపఫలమును అనుభవించుటకు శరీరము కావలెను కనుక, వ్రీహ్యాదులను ఆ జీవుడు శరీరముగా కల్గి యుండును.

సిద్ధాంతము-

1. వ్రీహ్యాదులలో కూడ జీవుడు సంయోగమాత్రముగనే యుండును తప్ప ఆ వ్రీహ్యాదులను శరీరముగా కల్గి యుండడు. వ్రీహ్యాదులను కర్మానుభవమునకు తగిన శరీరముగా శ్రుతి భావించిన ఆ విషయము స్పష్టముగా ఆ శ్రుతి యందు చెప్పబడి యుండును. కాని, శ్రుతులందు ఎచ్చటనూ అట్లు చెప్పబడలేదు. అనగా, ఆ జీవునకు, ఫలమీయుటకు పక్వమైన కర్మ ఆయా స్వర్గాది లోకములనే పూర్తి అయినది. అపక్వమైన కర్మశేషముతో ఆ జీవుడు తిరిగి వచ్చుచున్నాడు. ఆ కర్మ వలన జీవునకు పంచమాహుతి అనంతరమే ఫలము కల్గుట ప్రారంభమగును. కనుక, వ్రీహ్యాదులలో కర్మ ఫలానుభవము కాని, అందులకు వ్రీహ్యాదులను జీవుడు శరీరముగా ధరించుట కాని జరుగదు.

2. పూర్వపక్షమున చెప్పబడినట్లు, యజ్ఞాదులలో పశువులను బలి ఇచ్చుట హింస కాదని "హిరణ్య శరీర ఊర్ధ్వ స్వర్గం లోకమేతి" అని ఆ యజ్ఞపశువు సువర్ణదేహముతో స్వర్గమును పొందునని శ్రుతియే చెప్పుచున్నది. కనుక, అట్లు యజ్ఞములలో ఉపయోగించుట పశువునకు హింస కాక ఉపకారమే యగును. కనుక, తత్కారణముగా పొందబడిన పాపకర్మఫలానుభవమునకు జీవుడు వ్రీహ్యాదులను శరీరముగా కల్గి యుండునని చెప్పుట కుదరదు.

3. స్త్రీ గర్భ విషయమై చెప్పబడిన పంచమాహుతి అనంతరమే జీవునికి కర్మానుభవమునకు తగిన శరీరము సంప్రాప్తించును కనుక, అంతకు ముందు వ్రీహ్యాది విషయముల జీవునకు కేవల సంశ్లేషము తప్ప శరీరధారణమునకు అవకాశము లేదు.

## 283. జన్మ వ్రీహ్యాదినామ్నా శ్రుతమిహ తదిదం దేవమర్త్యత్వవత్ స్యాత్

**283. జన్మ వ్రీహ్యాదినామ్నా శ్రుతమిహ తదిదం దేవమర్త్యత్వవత్ స్యాత్**
**నైరాత్మ్యం స్థావరాణాం నచ నిగమవిదః స్థాపయన్తీతి చేన్న।**
**పుణ్యస్యేవ ప్రవృత్తే ఫలపరిగణనే స్థావరత్వోక్త్యయోగాత్**
**రేతః సిద్వర్ష్మణీవ హ్యుపచరతి జనిం స్థావరేఽప్యన్యదేహే॥**

ఇహ- ఈ ప్రకరణమున (జీవుడు)
వ్రీహ్యాది నామ్నా- ధాన్యభావమునుండి
జన్మశ్రుతమ్- పుట్టుక గూర్చి శ్రుతి వలన "త ఇహ వ్రీహి యవా ఓషధివనస్పతయస్తిల మాషా ఇతి జాయంతే" అని చెప్పబడినది
తత్ ఇదమ్- ఇట్లు ధాన్యము మొదలైన వాటినుండి పుట్టుట అట్లు చెప్పబడినట్లే జరుగును.
నిగమవినః- వేదాంతులు
స్థావరాణాం నైరాత్మ్యమ్- స్థావర పదార్థములకు ఆత్మ లేదని
న చ స్థాపయంతి- అగీకరించరు
ఇతి చేత్ న- అని సందేహించిన అది అయుక్తము
పుణ్యస్యైవ ఫలపరిగణనే- ఈ పంచాగ్నివిద్య యందు ఇష్టాపూర్తాది పుణ్యకర్మలను కల్గు ఫలమును తెలుపుటకు
ప్రవృత్తే- ఉద్యుక్తమైన విచారసరణి యందు
స్థావరత్వోక్తి అయోగాత్- "కర్మ దోషముల వలన స్థావరత్వమును పొందెదరని పాపకర్మ ఫలభూతముగా స్థావరత్వమును చెప్పినప్పుడు పుణ్యకర్మను చేసిన వారికి స్థావరత్వప్రాప్తిని చెప్పుట అయుక్తము" అందువలన
రేతస్సిగ్వర్ష్మణీవ- రేతస్సేచనము చేయు పితృదేహమునందెట్లో అట్లే
అన్యదేహే- వేఱైన ఆత్మల దేహమయినపుడు
స్థావరేపి- వ్రీహ్యాది స్థావర విశేషములందునూ
జనిం ఉపచరతి హి- జన్మను అభినయించును. అతడు ఆయా స్థావరములుగా నిజముగా జన్మమును పొందడు. కర్మానుగుణముగా వేఱైనవారు ఎవ్వరో ఆ స్థావరజన్మనందునపుడు అతడితో సదృశునిగా సంసర్గమాత్రమును పొందును.
ఈ శ్లోకమున, వ్రీహ్యాదులలో నున్నప్పుడు కూడ జీవుడు జన్మనంది, తన కర్మఫలావుభవముననుభవించునను పూర్వపక్షాభిప్రాయము విరసించబడుచున్నది.

ఈ ప్రకరణమున (జీవుడు)
ధాన్యభావమునుండి
పుట్టుక గూర్చి శ్రుతి వలన "త ఇహ వ్రీహి యవా ఓషధివనస్పతయస్తిల మాషా ఇతి జాయంతే" అని చెప్పబడినది.
ఇట్లు ధాన్యము మొదలైన వాటినుండి జన్మించుట శ్రుతుల యందే చెప్పబడినది కనుక, జీవుడు ఆ వ్రీహ్యాదులలో కూడ జన్మనంది, కర్మఫలమును అనుభవించుననియూ, వ్రీహ్యాది

స్థావర పదార్థముల కూడ ఆత్మ యుండును కనుక, ఇది సంభవమేననియు (పూర్వపక్షులు) సందేహించిన అది అయుక్తము. ఈ పంచాగ్నివిద్య యందు ఇష్టాపూర్తాది పుణ్యకర్మలను కల్గు ఫలమును తెలుపుటకు
ఉద్యుక్తమైన విచారసరణి యందు
కర్మ దోషముల వలన స్థావరత్వమును పొందెదరని పాపకర్మ ఫలభూతముగా స్థావరత్వమును చెప్పినప్పుడు పుణ్యకర్మను చేసిన వారికి స్థావరత్వప్రాప్తిని చెప్పుట అయుక్తము" . అనగా, ఆ పుణ్యకర్మలనొనర్చిన ఆ జీవులు తమ పాపకర్మను అనుభవించుటకు ఆ వ్రీహ్యాదుల జన్మనంది తమ పాపకర్మానుభవము పొందు చున్నారని చెప్పుట అయుక్తము. అందువలన రేతస్సేచనము చేయు పితృదేహమునందు జీవుడు ప్రవేశించినపుడు ఆ తండ్రి దేహమున కర్మఫలమును ఎట్లు అనుభవించడో, అట్లే
వేఱైన ఆత్మల దేహమయిన
వ్రీహ్యాది స్థావర విశేషములందునూ జన్మను అభినయించును, తప్ప అతడు ఆయా స్థావరములుగా నిజముగా జన్మమును పొందడు. కర్మానుగుణముగా భిన్నులై ఆ వ్రీహ్యాదులలో జన్మనందిన ఎవ్వడో ఆ జీవునితో, చంద్రలోకమునుండి తిరిగి వచ్చి, ఆ వ్రీహ్యాది స్థావరముల చేరిన జీవుడు తత్సదృశునిగా సంసర్గమాత్ర స్థితిని మాత్రమే పొందును, తప్ప తచ్ఛరీరమును కల్గి, కర్మఫలమును అనుభవించడు.

### 284. హింసాయోగాదశుద్ధం శ్రుతివిహితమపి న్యాయ్యమిష్టాదికం తత్

## 284. హింసాయోగాదశుద్ధం శ్రుతివిహితమపి న్యాయ్యమిష్టాదికం తత్
## పాపాంశమ్ వ్రీహిభావ ప్రభృతిషు సుకృతీ భుంక్త ఇత్యప్యయుక్తమ్।
## ఉక్తా మంత్రార్థవాదైః పశుహితమితి సా తచ్చికిత్సావదేషామ్
## బ్రూతే యజ్ఞే వధోసావవధ ఇతి మనుస్తౌతి నిందా త్విహాన్యత్।।

ఇష్టాదికమ్- యాగాదులు
శ్రుతివిహితమపి- వేదములందు విధించబడిననూ
హింసాయోగాత్- పశువధను చేయు రూపమున హింసకు సంబంధించుట వలన
అశుద్ధమ్- పాపమిశ్రితమైనదని చెప్పుట
న్యాయ్యమ్- న్యాయసమ్మతమైనదే
సుకృతీ- యాగాదులను చేయు పుణ్యశాలి కూడ
వ్రీహిభావ ప్రభృతిషు- వ్రీహ్యాది రూపమైన జన్మలందు
తత్పాపాంశమ్- యాగమునందు చేసిన పుణ్యమునకు సంబంధించిన పాపాంశమును
భుంక్తే- అనుభవించును. అనగా పుణ్యకర్మమైన యాగమును చేయుట చేత స్వర్గమునూ, ఆ యాగ సంబంధమైన పశుహింస వలన వ్రీహ్యాది రూపమున జన్మించి తత్పాపఫలమును అనుభవించును.
ఇత్యపి- ఇట్లు కల్పన చేయుట
అయుక్తమ్- అయుక్తము, ఏలననగా
ఏషామ్- ఈ పశువుల
సా- ఆ హింస కూడ
తచ్చికిత్సావత్- ఆ పశువునకు శస్త్రచికిత్స వలె
పశుహితమితి- ఆ పశువునకు తదుత్తరకాలమున మహాసుఖానుభవమునకు కారణమగుట చేత ఆ పశువధ తాత్కాలికముగనే కించిత్ దుఃఖమని

మంత్రార్థవాదైరుక్తా- "న వా ఉ ఏతన్మ్రియసే న రిష్యసి" ఇత్యాది మంత్రముల యందు "హిరణ్య శరీరః ఊర్ధ్వమ్ స్వర్గమ్ లోకమేతి" ఇత్యాది అర్థవాదముల చేతనూ ప్రతిపాదించబడినది.
మనుః- ప్రమాణశాలి అయిన మనువుచే కూడ
యజ్ఞే అసౌ వధః అవధ" ఇతి బ్రూతే- యజ్ఞమున జరుగు పశువధ, నిజమునకు పశువధ కాదను అభిప్రాయమే చెప్పబడినది.
ఇహ- యాగాది విషయమున
నిందాతు- యాగాది కర్మను నిందించుట అయిననూ
అన్యత్ స్తౌతి- అది ఆ యాగ సంబంధిత జ్ఞానమును స్తుతించుటకే యగును.

"నహి నిందాన్యాయము" న అట్టి నింద కూడ నిందించుటకు వర్తించక, దానిచే నిందితమైన దాని కన్న, వేఱొక్కదానిని ప్రశంసించుటకే యగును. ఇచ్చట కూడ యాగాదులలో పశుహింస, పశువును హింసించుటకు కాక, తదుపకారమునకే యగును" అని భావము.
ఈ శ్లోకమున, యజ్ఞాదులలో చేయబడు పశువధ నిజమునకు హింస కాక ఆ పశువునకు మహోపకారమే యగును. కనుక, యజ్ఞాదులు చేసినవారు తత్సంబంధితమైన పాపకర్మఫలమును వ్రీహ్యాదులలో నున్నపుడు అనుభవించెదరు అను పూర్వపక్షవాదము అయుక్తమే యగునని నిష్కర్షించబడుచున్నది.

"వేదముల యందు, యాగాదులకప విధించబడిన పశువధ, హింసకు సంబంధించుట వలన పాపమిశ్రితమైనదని చెప్పుట
న్యాయసమ్మతమైనదే
యాగాదులను చేయు పుణ్యశాలి కూడ వ్రీహ్యాది రూపమైన జన్మలందు యాగమునందు చేసిన పుణ్యమునకు సంబంధించిన పాపాంశమును అనుభవించును. అనగా పుణ్యకర్మమైన యాగమును చేయుట చేత స్వర్గమునూ, ఆ యాగ సంబంధమైన పశుహింస వలన వ్రీహ్యాది రూపమున జన్మించి తత్పాపఫలమును అనుభవించును". ఇట్లు కల్పించి చెప్పుట అయుక్తము, ఏలననగా
ఈ పశువుల ఆ హింస కూడ
ఆ పశువునకు శస్త్రచికిత్స వలె తదుత్తరకాలమున మహాసుఖానుభవమునకు కారణమగును. ఆ పశువధ తాత్కాలికముగనే స్వల్ప దుఃఖకారణమనియు, తదనంతరము దానికి కల్గు మహోపకారమునకు కారణమగుననియూ,
"న వా ఉ ఏతన్మ్రియసే న రిష్యసి" ఇత్యాది మంత్రముల యందు "హిరణ్య శరీరః ఊర్ధ్వమ్ స్వర్గమ్ లోకమేతి" ఇత్యాది అర్థవాదముల చేతనూ ప్రతిపాదించబడినది.
ప్రమాణశాలి అయిన మనువుచే కూడ "యజ్ఞే అసౌ వధః అవధ" ఇతి యజ్ఞమున జరుగు పశువధ, నిజముగా పశువధ కాదను అభిప్రాయమే చెప్పబడినది. కావున, యాగాది విషయమున
యాగాది కర్మను నిందించుట,
అది ఆ యాగ సంబంధిత జ్ఞానమును స్తుతించుటకే యగును.

"నహి నిందాన్యాయము" న అట్టి నింద కూడ నిందించుటకు వర్తించక, దానిచే నిందితమైన దాని కన్న, వేఱొక్కదానిని ప్రశంసించుటకే యగును. ఇచ్చట కూడ యాగాదులలో పశుహింస, పశువును హింసించుటకు కాక, తదుపకారమునకే యగును" అని భావము.

## 285. కర్తుర్దోషం దిశేత్ సంజ్ఞపనమిహ పశోస్తత్ క్రతోశ్చోపకుర్యాత్

**285. కర్తుర్దోషం దిశేత్ సంజ్ఞపనమిహ పశోస్తత్ క్రతోశ్చోపకుర్యాత్**
**తస్మాదస్మిన్నిషేధం క్షిపతి న విధిరిత్యబ్రువన్ సాంఖ్యభక్తాః।**

## నిర్ధూతే పశ్వనర్థే న ఖలు తదుచితం పిష్టపశ్చాదికల్పః తత్తత్కాలాధికారి ప్రతినియత ఇతి క్వాపి న స్యాద్విరోధః।।

ఇహ పశోస్సంజ్ఞపనమ్- యాగమున పశువధ
కర్తుః దోషమ్- యాగకర్త కాలాంతరమున అనుభవించవలసిన దుఃఖహేతువైన పాపమును
దిశేత్- కల్గునట్లు చేయును
తత్- ఆ పశువధయే
క్రతోః చ ఉపకుర్యాత్- యాగమునకు ఉపకారకమగును
తస్మాత్- ఇట్టి పశువధ పాపమునకు కారణమగుటయూ, మఱియూ పశువధ యాగమునకు ఉపకారకమగుటయూ —ఇట్లు ఈ రెండు విషయములునూ ప్రామాణికములే యగుట వలన
విధిః- అగ్నీషోమీయం పశుమాలభేత" ఇత్యాది విధులు
అస్మిన్- పశువధ యందు
నిషేధం న క్షిపతి- నిషేధమును కల్పించవు
ఇతి సాంఖ్యభక్తాః అబ్రువన్- అని సాంఖ్యసిద్ధాంత ప్రవర్తకులు చెప్పెదరు.
పశ్వనర్థే నిర్ధూతే- పశువునకు అనర్థమును పరిహారము చేయుట అనగా పాపిష్ఠమైన క్షుద్రశరీరపు సంబంధమునుండి విడిపించి
తత్- ఆ విడి వడుట వలన ఉత్తమ శరీరప్రాప్తి కల్గించుటచే
తత్- ఆ వధ పాపమని చెప్పుట
ఉచితమ్ న ఖలు- ఉచితము కాదు కదా. అట్లైన పిష్టపశువు ఇత్యాదులను కల్పించుట ఎందులకు అనిన
పిష్టపశ్వాదికల్పః- పురాణేతిహాసాదులలో తెలియవచ్చినట్లు పిష్టపశువును చేసి దానిని ఉంచుకొని యాగము చేయుట
తత్తత్ కాలాధికారి ప్రతినియతః- ఆయా కృతయుగాదుల యందు ఆయా శుద్ధయాజుల విషయమున వ్యవస్థితమైనది.
ఇతి క్వాపి న విరోధః స్యాత్- ఈ విధముగా అర్థము చేసుకొనిన ఎట్టి విరోధమునూ లేదు.
యాగార్థమై వధించబడిన పశువునకు ఉత్తమగతి ప్రాప్తి కల్గును కనుక, అందు జరుగునది పశుహింస కాదు అని వెనుక నిరూపించబడినది. అట్లైన, కొందరు పిష్టపశువు( పిండితో చేసిన పశువు) నేల యుపయోగించెదరు! అను సంశయము ఈ శ్లోకమున నివృత్తి చేయబడుచున్నది.

యాగమున పశువధ యాగకర్త కాలాంతరమున అనుభవించవలసిన దుఃఖహేతువైన పాపమును కల్గునట్లు చేయును. ఆ పశువధయే యాగమునకు ఉపకారకమగును. ఇట్టి పశువధ పాపమునకు కారణమగుటయూ, మఱియూ పశువధ యాగమునకు ఉపకారకమగుటయూ —ఇట్లు ఈ రెండు విషయములునూ ప్రామాణికములే యగుట వలన "అగ్నీషోమీయం పశుమాలభేత" ఇత్యాది విధులు పశువధకు నిషేధమును కల్పించవు. అని సాంఖ్యసిద్ధాంత ప్రవర్తకులు చెప్పెదరు. కాని, పశువునకు ఉపకారము చేయుట అనగా దాని పాపిష్ఠమైన క్షుద్రశరీరపు సంబంధమునుండి దానిని (దాని ఆత్మను) విడిపించి
ఆ విడి వడుట వలన దానికి ఉత్తమ శరీరప్రాప్తి కల్గించుటచే
ఆ వధ పాపమని చెప్పుట
ఉచితము కాదు కదా. అట్లైన కొందరు పిష్టపశువు ఇత్యాదులను కల్పించుట ఎందులకు అనిన
పురాణేతిహాసాదులలో తెలియవచ్చినట్లు, పిష్టపశువును చేసి దానిని ఉంచుకొని యాగము చేయుట కృతయుగాదుల యందు ఆయా శుద్ధయాజుల విషయమున వ్యవస్థితమైనది. ఈ విధముగా అర్థము చేసుకొనిన ఎట్టి విరోధమునూ లేదు.

## 286. కించోత్సర్గాపవాద క్రమమిహ జహతః కీదృశీ నిత్యహింసా

286. కించోత్సర్గాపవాద క్రమమిహ జహతః కీదృశీ నిత్యహింసా
శుద్ధం న క్వాపి సిద్ధ్యేత్ తవ హి విధిపదం స్పృష్టతన్నిషేధమ్।
యత్రా సత్యాది వైధం తదను చ విహితా నిష్కృతిః తన్నిమిత్తా
తత్రాగత్యా తథా స్యాదితరవదథవా కేవలం తన్నిమిత్తమ్।।

కించ- మఱియు
ఇహ- పశువును వధించు విషయమునందు
ఉత్సర్గాపవాదక్రమమ్- సామాన్యవచనము మఱియు విశేషవచనముల యందు దాని అపవాదమును చెప్పిన క్రమము ఎట్లనిన "న హింస్యాత్ ఇతి సామాన్యేన" అను వచనమున హింసానిషేధమునూ, దానికి అపవాదమై చెప్పిన "అగ్నిషోమీయం పశుమాలభేత" అను విశేష వచనము వలన హింసావిశేష విషయము మొదట చెప్పిన సామాన్య విధికి అపవాదమగునను క్రమమును
జహతః తవ- పరిత్యజించు నీకు
నిత్య హింసా కీదృశీ- పాపాంశరహితమై శుద్ధమైన హింస యుండదు. ఏ హింస యైనను పాపాంశసంబంధితమయే యుండును.
విధిపదమ్- విధించబడిన సమస్త కర్మలును
స్పృష్ట తత్తన్నిషేధమ్- వాటి నిషేధములతో సంబంధించియే యుండును. ఎట్లనగా, పంచమహా యజ్ఞానుష్ఠాన, హెూమాదులు కూడ వ్రీహి, తిల, మాష, క్షీరాదులచే చేయవలసినదగుటచే, వ్రీహ్యాదుల హింసను కూడియే యుండును.
"పంచ సోనా గృహస్థస్య వర్తంతే అహరహః తథా" ఇత్యాదులచే మన దైనందిన కార్యములెన్నియో హింసాత్మకములే యగును. అందువలన
తవ శుద్ధం క్వాపి న సిద్ధ్యేత్- కేవల పుణ్యాత్మకమైన కర్మము ఎచ్చటనూ వేదభాగముల సిద్ధించదు.
యత్ర- వివాహాది విషయముల
అసత్యాది- అనృత వచనాదులు
వైధమ్- విధిబలముచే ప్రాప్తమగును
తదను- తదనంతరము
తన్నిమిత్తా నిష్కృతిశ్చ విహితః- అట్టి అనృతవచనమును చెప్పినందులకు ప్రాయశ్చిత్తమును విధించు వాక్యమునకు గత్యంతరము లేని కారణమున
తథాస్యాత్- అనృతవచనము మఱియు సత్యవచనము కూడ యుండవచ్చును. అథవా
తత్- వివాహాది విషయమున అసత్యవచనము
ఇతరవత్- ఉపరాగాదులవలె
కవల నిమిత్తమ్- కాలసూచకమాత్రముచే ప్రవృత్తమగును.

యజ్ఞమున, పశువధ పాపమని పేర్కొనిన, మన దైనందిన కార్యములన్నియూ కూడ హింసాత్మకములే యగును. కనుక, అట్లు భావింపక, ఒక కార్యము నిర్వహించినపుడు, సామాన్య ధర్మము, విశేషధర్మము అను రెంటి యందు వివేకము కల్గి యుండి, అట్టి కార్యము యొక్క అంతిమ ప్రయోజనమును పరిగణనలోనికి తీసికొని తదనుగుణముగా ప్రవర్తించవలెనని ఈ శ్లోకమున విష్కరించబడుచున్నది.

పశువును వధించు విషయమునందు శ్రుతి యందు చెప్పబడిన, సామాన్యవచనము మఱియు విశేషవచనములును తదపవాదములును చెప్పిన క్రమము ఎట్లనిన "న హింస్యాత్ ఇతి సామాన్యేన" అను వచనమున హింసానిషేధమునూ, దానికి అపవాదమై చెప్పబడిన "అగ్నిషోమీయం

పశుమాలభేత" అను విశేష వచనమున హింసావిశేష విషయమును చెర్పబడినవి. మొదట చెప్పబడిన సామాన్య విధి మాత్రము పరిగణించి, తదపవాదక్రమమును
పరిత్యజించిన, పాపాంశరహితమై శుద్ధమైన కార్యమేదియును లభ్యము కాదు. అనగా, ఏ హింస యైనను పాపాంశసంబంధితమయే యుండును. విధించబడిన సమస్త కర్మలును
వాటి నిషేధములతో సంబంధించియే యుండును. ఎట్లనగా, పంచమహా యజ్ఞానుష్ఠాన, హొమాదులు కూడ వ్రీహి, తిల, మాష, క్షీరాదులచే చేయవలసినవగుటచే, అవి కూడ వ్రీహ్యాదుల హింసను కూడియే యుండును.
"పంచ సోనా గృహస్థస్య వర్తంతే అహరహః తథా" ఇత్యాదులచే మన దైనందిన కార్యములెన్నియో హింసాత్మకములే యగును. అందువలన కేవల పుణ్యాత్మకమైన కర్మము ఎచ్చటనూ వేదభాగముల సిద్ధించదు. వివాహాది సందర్భముల కూడ అనృత వచనాదులు విధిబలముచే ప్రాప్తమగును. తదనంతరము
అట్టి అనృతవచనమును చెప్పినందులకు ప్రాయశ్చిత్తమును విధించు వాక్యములు కూడ చెప్పబడును. ఇట్లు, విధి వాక్యములను, సామాన్య, విశేష ధర్మ రూపమున సమన్వయము చేసికొని, అర్థము చేసికొన వలెను. అట్లైన, యజ్ఞాదులలో జరుగు పశువధాదులు హింసాత్మకము కాదని తెలియనగును.

ఇంతటితో "అన్యాధిష్ఠితాధికరణము" ముగిసినది.

## 287. అశ్లిష్టం విగ్రహాద్యైః నభ ఇవ ముసలైః క్షేత్రిణం కేచిదాహుః

287. అశ్లిష్టం విగ్రహాద్యైః నభ ఇవ ముసలైః క్షేత్రిణం కేచిదాహుః
కర్మాకర్తారమేవం ఫలమపి వివిధోపాధి భేదైకనిష్ఠమ్।
అవ్యక్తస్యాపవర్గం భవభజమపి చానాది ముక్త స్వభావమ్
తేషామిత్వం మనీషాం బహిరకృత నయైరేష వైరాగ్యపాదః॥

ఈ శ్లోకమున సాంఖ్య, అద్వైత సిద్ధాంతముల నిరాకరణము చేయబడుచున్నది.

కేచిత్- కొంతమంది అనగా సాంఖ్యులును, అద్వైతులును
ముసలైః- ముసలములతో అనగా బాధకల్గించు ప్రహారములతో
నభ ఇవ- ఆకాశమునకు బాధ ఎట్లు కలుగదో ఆ విధముగా
క్షేత్రిణమ్- జీవాత్మను
విగ్రహాద్యైః- బాధకములైన దేహేంద్రియాదుల చేత
అశ్లిష్టం ఆహుః- బాధించబడదని ప్రతిపాదించిరి. ఇట్లు ఫలభోక్తృత్వము లేదని చెప్పినట్లు కర్తృత్వమునూ లేదని చెప్పిరి.
ఏవమ్- ఈ విధముగా ఎట్లు భోక్తృత్వముండదో, అట్లే
కర్మాకర్తారమ్- కర్మలను చేయు కర్తృత్వము కూడ క్షేత్రజ్ఞులకు లేనట్లు చెప్పిరి.
ఫలమపి- (అట్లే వారు) సాంసారిక ఫలము కూడ లేనట్లు చెప్పెదరు.
వివిధ ఉపాధి భేదైక నిష్ఠమ్- జీవునికి ఉపాధి అయిన అహంకారాదుల యందు ఈ కర్తృత్వ, భోక్తృత్వాదులు నిష్ఠమైనవని వారు చెప్పెదరు. ఇట్లు కర్తృత్వ, భోక్తృత్వాది సాంసారిక ధర్మములు అహంకారమునకైనచో మోక్షము "ఎవరికి" అని ప్రశ్నించిన మోక్షము ప్రకృతికి అని చెప్పెదరు.
అవ్యక్తస్య అపవర్గమ్- మోక్షము ప్రకృతికి "సంసరతి బధ్యతే ముచ్యతే చ నానాశ్రయా ప్రకృతిః" అని వారు చెప్పెదరు.
భవభుజమపిచ వస్తుతా- నానావిధమైన సాంసారిక దుఃఖములకు భాగి అయిన జీవాత్మ

అనాది ముక్త స్వభావమ్- తన స్వరూపమున ఎల్లప్పుడూ నిత్య, ముక్త స్వభావుడే నని చెప్పెదరు. "తస్మాన్న బధ్యతే- నాపి ముచ్యతే- నాపి సంసరతి కశ్చిత్" అనునది వారి భావము.
ఇత్థం మనీషామ్- ఈ విధముగా ప్రతిపాదించు సిద్ధాంతము
ఏష వైరాగ్య పాదః- ఈ మూడవ అధ్యాయపు ప్రథమపాదమైన వైరాగ్యపాదము
నయైః- అధికరణ సిద్ధమైన న్యాయములచే
బహిరకృత- నిరాకరించబడినది.
ఈ పాదము యొక్క ప్రయోజనమేమి! అను విమర్శ చేసినచో, ఈ వైరాగ్య పాదమునందు, సాంఖ్యులును, శాంకరాద్వైతులును ప్రకృతియే సంసారమునకూ, మోక్షమునకు కూడ ఆటంకము. జీవుడు సహజముగా నిత్య, శుద్ధ, బుద్ధ, ముక్త స్వభావి అని చెప్పెడు వారి సిద్ధాంతములు జీవుని ఉత్క్రాంతి, గతి, ఆగతి ఇత్యాది అవస్థలను వర్ణించిన ఈ ఆరు అధికరణముల యందు సూత్రకారులచే ఉభయసామాన్యముగా నిరాకరించబడినవి. అనగా సాంఖ్యులు, శాంకరాద్వైతులును కూడ ఈ పాదమునందు నిరాకరించబడిరి అని భావము.
ఇట్లు, ఈ శ్లోకమున సాంఖ్య, అద్వైత సిద్ధాంతముల నిరాకరణము చేయబడుచున్నది.

కొంతమంది అనగా సాంఖ్యులును, అద్వైతులును
ముసలములతో, అనగా బాధకల్గించు ప్రహారములతో
ఆకాశమునకు బాధ ఎట్లు కలుగదో, ఆ విధముగా
జీవాత్మ బాధకములైన దేహేంద్రియాదుల చేత బాధించబడదని ప్రతిపాదించిరి. ఇట్లు జీవాత్మకు ఫలభోక్తృత్వము లేనట్లే కర్తృత్వమునూ లేదని చెప్పిరి.
అట్లే వారు సాంసారిక ఫలము కూడ జీవునికి లేనట్లు చెప్పెదరు.
జీవునికి ఉపాధి అయిన అహంకారాదుల యందు ఈ కర్తృత్వ, భోక్తృత్వాదులు నిష్ఠమైనవని వారి భావము. ఇట్లు కర్తృత్వ, భోక్తృత్వాది సాంసారిక ధర్మములు అహంకారమునకైనచో మోక్షము "ఎవరికి" అని ప్రశ్నించిన మోక్షము ప్రకృతికి అనగా, "సంసరతి బధ్యతే ముచ్యతే చ నానాశ్రయా ప్రకృతిః" అని వారి అభిప్రాయము.
నానావిధమైన సాంసారిక దుఃఖములకు భాగి అయిన జీవాత్మ తన స్వరూపమున ఎల్లప్పుడూ నిత్య, ముక్త స్వభావుడే నని వారు చెప్పెదరు. "తస్మాన్న బధ్యతే- నాపి ముచ్యతే- నాపి సంసరతి కశ్చిత్" అనునది వారి వాదము. ఈ విధముగా ప్రతిపాదించు వారి సిద్ధాంతములు
ఈ మూడవ అధ్యాయపు ప్రథమపాదమైన వైరాగ్యపాదమున అధికరణ సిద్ధమైన న్యాయములచే నిరాకరించబడినవి.

## 288. పాదేత్వర్థాః షడస్మిన్ వపురిహ విజహద్భూత సూక్ష్మైః సహేయాత్

**288. పాదేత్వర్థాః షడస్మిన్ వపురిహ విజహద్భూత సూక్ష్మైః సహేయాత్**
**భుక్తస్వర్గోఽపరోహేదనుశయసహితో మాత్రయా భిన్నమార్గః।**
**చంద్రావాప్త్యాది న స్యాన్నిరయపథజుషైమంబరాదౌ సదృక్త్వమ్**
**తస్మాచ్చీఘ్రోఽవరోహః పరవపుషి చిరం వ్రీహి పూర్వేతు యోగః।।**

ఇహ- ఈ లోకమున
వపుః- విజహత్
దేహపరిత్యాగము చేయు జీవాత్మ
భూతసూక్ష్మైః సహేయాత్- భూతసూక్ష్మముల నుండి పరిష్వక్తమయే పోవును. (ఇది తదంతర ప్రతిపత్త్యధికరణ విషయము).

భుక్త స్వర్గః- స్వర్గసుఖమును అనుభవించిన జీవాత్మ
మాత్రయా భిన్న మార్గః- స్వల్ప విలక్షణమైన మార్గమున
అనుశయసహితః- భుక్తశిష్టమైన కర్మతో కూడినవాడై
అవరోహతే- స్వర్గలోకమునుండి ఈ లోకమునకు వచ్చును. (ఇది కృతాత్యయాధికరణ విషయము)
నిరయపథ జుషామ్- నరకమునకు పోవు మార్గమును చేరిన జీవులకు
చంద్రావాప్తి ఆది- చంద్రలోక ప్రాప్తి, పంచమాహుతి అపేక్ష ఇత్యాదులు
న స్యాత్- కలుగవు(ఇది అనిష్టాది కార్యధికరణ విషయము)
అంబరాదౌ- ఆకాశాదులను చేరినపుడు
సదృశత్వమ్- ఆకాశాదుల సాదృశ్యమే వినా ఆయా రూపముల జన్మముండదు
(ఇది తత్స్వాభావ్యాపత్త్యధికరణ విషయము)
తస్మాత్- ఆకాశాదులనుండి
అవరోహః- నిర్గమనము
శీఘ్రః- శీఘ్రముగనే కల్గును
(ఇది నాతిచిరాధికరణ విషయము)
పరవపుషి- ఇతర జీవుల శరీరమైన
వ్రీహి పూర్వేతి- వ్రీహి, తిల, మాషాదుల యందు (జీవాత్మకు)
చిరంయోగస్తు- సంసర్గ మాత్రస్థితియే చాల కాలముండును. (ఇది అన్యాధిష్ఠితాధికరణ విషయము)
ఈ విధముగా
అస్మిన్ పాదే- ఈ తృతీయాధ్యాయ, ప్రథమపాదమున
షడర్థాస్తు- ఆరు అధికరణముల సంగ్రహార్థము ఈ శ్లోకమున చెప్పబడినది.
ఈ శ్లోకమున, శ్రీమాన్ దేశికులు, ఈ తృతీయాయాధ్యాయపు ప్రథమపాదమున నున్న ఆరు అధికరణముల యొక్క సంగ్రహార్థమును తెలుపుచున్నారు.

ఈ లోకమున దేహపరిత్యాగము చేయు జీవాత్మ భూతసూక్ష్మములను కూడియే పోవును. (ఇది తదంతర ప్రతిపత్త్యధికరణ విషయము).
స్వర్గసుఖమును అనుభవించిన జీవాత్మ స్వల్ప విలక్షణమైన మార్గమున భుక్తశిష్టమైన కర్మతో కూడినవాడై స్వర్గలోకమునుండి ఈ లోకమునకు వచ్చును. (ఇది కృతాత్యయాధికరణ విషయము)
నరకమునకు పోవు మార్గమును చేరిన జీవులకు చంద్రలోక ప్రాప్తి, పంచమాహుతి అపేక్ష ఇత్యాదులు
కలుగవు(ఇది అనిష్టాది కార్యధికరణ విషయము)
ఆకాశాదులను చేరినపుడు
ఆకాశాదుల సాదృశ్యమే వినా ఆయా రూపముల జీవునకు జన్మముండదు
(ఇది తత్స్వాభావ్యాపత్త్యధికరణ విషయము).
ఆకాశాదులనుండి నిర్గమనము జీవునకు శీఘ్రముగనే కల్గును
(ఇది నాతిచిరాధికరణ విషయము).
ఇతర జీవుల శరీరమైన
వ్రీహి, తిల, మాషాదుల యందు (జీవాత్మకు)
సంసర్గ మాత్రస్థితియే చాల కాలముండును. (ఇది అన్యాధిష్ఠితాధికరణ విషయము)

ఈ విధముగా ఈ తృతీయాధ్యాయ, ప్రథమపాదమున ఆరు అధికరణముల సంగ్రహార్థము ఈ ఒక్క శ్లోకమున చెప్పబడినది.
ఇంతటితో అధికరణసారావళి తృతీయాధ్యాయము యొక్క ప్రథమపాదము ముగిసినది.

## ।।తృతీయాధ్యాయము- ద్వితీయపాదము।।

## ।।ఉభయలింగ పాదము।।

సాధనాధ్యాయమైన ఈ తృతీయాధ్యాయమున తృతీయ పాదము నుండి పరమాత్మకు నిరూపించబడు ప్రాప్యత్వము, ఉపాస్యత్వము, పరబ్రహ్మమును పొందు సాధనములైన ఉపాసనాదులు, బ్రహ్మవిద్యలు పరిశీలించబడును. దానికి ముందు, ప్రథమపాదమున జీవుడు స్వకర్మానుగుణముగ స్వర్గాదిలోకములను పోయి, మరల ఈ లోకమునకు వచ్చి జాగ్రదవస్థ యందు దుఃఖముల ననుభవించుచున్నాడని జీవాత్మ దోషములు బహిర్గతము చేయుట జరిగినది. అట్లే స్వప్న, సుషుప్త్యవస్థలు కూడ పరిశీలించబడి, ఆ అవస్థలలో కూడ జీవుడు అనుభవించు దుఃఖాదుల తెలుపుట ద్వారా జీవాత్మ స్వకర్మానుగుణముగా, ప్రకృతి సంసర్గముచే దుఃఖభాజనుడగుచున్నాడని నిర్ధారించబడి, పరమాత్మ అట్లు కాక సమస్త కళ్యాణగుణైకతానుడనియూ, అఖిలహేయ ప్రత్యనీకుడనియూ ఈ పాదమున నిరూపింపబడుచున్నది. పరమాత్మకే చెందిన ఈ కళ్యాణగుణాకరత్వము, అఖిలహేయ ప్రత్యనీకత్వమను ఈ రెండు అతిశయములును పరమాత్మ యొక్క ఉభయలింగములనబడును. కనుక ఈ పాదమునకు “ఉభయలింగపాదము” అని పేరు. ఇందు మొదటగా, “సంధ్యాధికరణము” నందు జీవుని స్వప్నావస్థ గూర్చి విచారించబడి, అందు కూడ జీవుడు అనుభవించు దుఃఖాదులు నిరూపించబడి, జీవుని స్వప్నానుభవములను కూడ పరమాత్మయే కల్పించునని చెప్పుట ద్వారా ఈ అధికరణమున పరమాత్మాతిశయము నిరూపించబడుచున్నది.

### 289. బ్రహ్మైవ స్వైః స్వభావైః బహుముఖమవదత్ ప్రాక్తనాధ్యాయ యుగ్మే

**289. బ్రహ్మైవ స్వైః స్వభావైః బహుముఖమవదత్ ప్రాక్తనాధ్యాయ యుగ్మే**
**తస్యేహాకృష్య చింతా కిమితి పునరసౌ సాధనాధ్యాయ మధ్యే।**
**మైవం విద్యా ప్రభేత్తుం విశదయతి పరంతద్ధి తద్రూపభేదాత్**
**సిద్ధోపాయాదిభావం ప్రథయతి చ విభోః ప్రాప్యతృష్ణాప్రథిమ్నే।।**

ప్రాక్తనాధ్యాయ యుగ్మే- ఈ శాస్త్రపు మొదటి మఱియు రెండవ అధ్యాయములందు
స్వైః స్వభావైః- తనకు చెందిన అసాధారణమైన ధర్మములలో
బ్రహ్మ ఏవ- ఆ పరబ్రహ్మమును
బహుముఖ- బహుప్రకారములుగా
అవదత్- సూత్రకారులు స్పష్టముగా ప్రతిపాదించిరి.
ఇహ సాధనాధ్యాయమధ్యే- మోక్షసాధనములను ప్రతిపాదించుటకు ప్రత్యేకించబడిన ఈ మూడవ అధ్యాయపు మధ్య భాగమున
తస్య- మొదట ప్రతిపాదించబడిన బ్రహ్మవస్తువు గురించిన
అసౌ పునరాకృష్య చింతా- మరల ఆకాంక్షను పెంచి ఆలోచనము చేయుట
కిమితి- ఏ ప్రయోజనమునకు? అని ఇట్లు ఆక్షేపించిన
మైవమ్- ఆ ఆక్షేపము అయుక్తము

విద్యాః- మోక్షసాధనములైన
ఉపాసనలను
ప్రభేత్తుమ్- విభాగించి దర్శింపఁజేయుటకు
పరమ్- ఉపాసనకు విషయమైన పరబ్రహ్మ వస్తువును
విశదయతి- స్పష్టముగా (ఇచట) ప్రతిపాదించుచున్నారు.
తద్ధి- ఆ పరవస్తు విశదీకరణము
తద్రూపభేదాత్- దాని గుణ, భేదములతో  అనగా ఉభయలింగత్వాది విశేషములతో కూడిన పరబ్రహ్మమే ధ్యానమునకు విషయమగునని తెలుపుటకు మఱియూ
సిద్ధోపాయాది భావంచ- పరబ్రహ్మము సిద్ధోపాయమను భావమును
ప్రాప్యతృష్ణాప్రధీమ్నే- ప్రాప్యమైన పరబ్రహ్మమును పొందుటకును, అందు అభినివేశము కలుగఁజేయుటకును
ప్రథయతి- (ఇట్లు) ప్రతిపాదించుచున్నారు. ఇచ్చట విశేషముగా ప్రతిపాదించబడినవి
పరబ్రహ్మ వస్తువు యొక్క.
1. సిద్ధోపాయత్వము మఱియు
2. సిద్ధోపేయత్వము

వీటి రెండింటి ప్రతిపాదన వలన బ్రహ్మవస్తువు యొక్క ప్రాప్తి యందు విశేషమైన తృష్ణయు, అభినివేశమును కలుగును. ఇవి లేకున్న ఉపాయముననుష్ఠించుటకు అధికారమే యుండదు. పరబ్రహ్మ ప్రాప్తికాముడైన వ్యక్తి బ్రహ్మోపాసనమును చేయగలడు. అందువలన "ఉభయలింగత్వాధికరణము" ఉపాసనమును అవలంబించుటకు విశేషముగా ఉపకరించును.

ఈ శ్లోకమున శ్రీమాన్ దేశికులు ఈ సాధానాధ్యాయమున, మధ్యలో వచ్చు "ఉభయలింగపాదము" అనబడు రెండవ పాదము యొక్క ఆవశ్యకతయు, తత్ప్రయోజనమును విశదీకరించుచున్నారు.

ఈ శాస్త్రపు మొదటి మఱియు రెండవ అధ్యాయములందు
పరబ్రహ్మమునకు చెందిన అసాధారణమైన ధర్మములతో ఆ పరబ్రహ్మమును
బహుప్రకారములుగా నిర్ద్వంద్వముగా, స్పష్టముగా
సూత్రకారులు ప్రతిపాదించి యున్నారు.
ఇక, మోక్షసాధనములను ప్రతిపాదించుటకు ప్రత్యేకించబడిన ఈ మూడవ అధ్యాయపు మధ్య భాగమున,
మొదటిలో ప్రతిపాదించబడిన బ్రహ్మవస్తువు గురించిన
ఆకాంక్షను మరల పెంచి ఆలోచింపఁజేయుట
ఏ ప్రయోజనమునకు? అని ఇట్లు ఆక్షేపించిన ఆ ఆక్షేపము అయుక్తమే యగును. మోక్షసాధనములైన ఉపాసనలను
విభాగము చేసి దర్శింపఁజేయుటకు
ఉపాసనకు విషయమైన పరబ్రహ్మ వస్తువును స్పష్టముగా (ఇచట) ప్రతిపాదించుచున్నారు.
ఆ పరవస్తు విశదీకరణము దాని గుణ, భేదములతో  అనగా ఉభయలింగత్వాది విశేషములతో కూడిన పరబ్రహ్మమే ధ్యానమునకు విషయమగునని తెలుపుటకును,  మఱియూ పరబ్రహ్మము సిద్ధోపాయమను భావమునెఱిగి,  ప్రాప్యమైన పరబ్రహ్మమును పొందుటకు తగినట్లు అందు అభినివేశము కలుగుటకును
(ఇట్లు) ప్రతిపాదించబడుచున్నది. ఇచ్చట విశేషముగా ప్రతిపాదించబడినవి
పరబ్రహ్మ వస్తువు యొక్క

1. సిద్ధోపాయత్వము మఱియు

2. సిద్ధోపేయత్వము

వీటి రెండింటి ప్రతిపాదన వలన బ్రహ్మవస్తువు యొక్క ప్రాప్తి యందు విశేషమైన తృష్ణయు, అభినివేశమును కలుగును. ఇవి లేకున్న ఉపాయముననుష్ఠించుటకు అధికారమే యుండదు. పరబ్రహ్మప్రాప్తికాముడైన వ్యక్తియే బ్రహ్మోపాసనమును చేయగలడు. అందువలన "ఉభయలింగత్వాధికరణము" ఉపాసనమును అవలంబించుటకు విశేషముగా ఉపకరించును.

## 290. నైర్గుణ్యమ్ బ్రహ్మణశ్చేత్ వితథ ఇహ గుణైః బ్రహ్మ విద్యావిభాగః



# 290. నైర్గుణ్యమ్ బ్రహ్మణశ్చేత్ వితథ ఇహ గుణైః బ్రహ్మ విద్యావిభాగః



**స్వోస్త్వేతైః కల్పితైశ్చేత్ శ్రుతిమత విహతిః నాత్ర దృష్టిక్రమోపి।**
**నిర్దోషత్వమ్ చ నిత్యం యది వదసి ముధాదోషశాంత్యర్థయత్నః**
**కల్ప్యం చేద్దుష్టతా స్యాత్ ప్రకృతిరితి పరక్షిప్తయేచైషపాదః।।**

ఈ శ్లోకమున సమస్త హేయరహితుడునూ, సకలకళ్యాణగుణాకరుడునూ అయిన పరమాత్మను నిరూపించు ఉభయలింగపాదము విశేషముగా మాయావాదుల ప్రతిక్షేపణము చేయుచున్నదని నిష్కర్షించుచున్నారు.

బ్రహ్మణః నైర్గుణ్యం చేత్- పరబ్రహ్మవస్తువునకు ఏ గుణమూ యుండదని అంగీకరించినట్లైన
ఇహ- ఈ సాధనాధ్యాయమున మూడవ పాదమున
గుణైః- ఒక్కొక్కదాని గురించి, ఉపాసన యందు వ్యవస్థితమైన సంయద్వామత్వాది గుణముల కారణముగా
బ్రహ్మవిద్యా విభాగః- బ్రహ్మవిద్యల అన్యోన్య భేదము యొక్క అవగాహన కల్గించుట
వితథః- వ్యర్థమే యగును
సః- ఆ విద్యాభేదము
కల్పితైః ఏతైః అస్తు ఇతి చేత్- ఆరోపితమైన గుణములు అనగా బ్రహ్మమునకు సంబంధించిన గుణములు అవాస్తవములు అనగా ఆరోపించబడవలసినవియేనని చెప్పినట్లయిన
శ్రుతి మత విహతి- శ్రుతుల యందు అభిమతమైన అర్థమునకు విరోధము కల్గును. అనాదికాలము నుండి వచ్చిన అవిచ్ఛిన్నమైన సంప్రదాయానుసారముగా తెలియవచ్చిన శ్రుత్యర్థములనే కల్పితములు అని చెప్పినట్లైన కల్పితము కానిదేమి యుండును! అట్లే గుణములు కల్పితమన్నచో నట్టివారు వేదాంతమునకే బహిర్భూతులగుదురు. వేదాంతమున "మనోబ్రహ్మేత్యుపాసీత" ఇత్యాది వాక్యముల యందు దృష్టి విధి కాన్పడునట్లు ఇచ్చటనూ కావచ్చుననిన శ్రీమాన్ దేశికులు దానిని కూడ ఇచ్చట నిరాకరించుచున్నారు.
అత్ర- ఈ పరబ్రహ్మోపాసనము చేయు స్థలమున
దృష్టి క్రమోఽపి- "మనో బ్రహ్మ" ఇత్యాది వాక్యముల యందు ఎట్లో అట్లే దృష్టి విధిక్రమము లేదు. దృష్టి విధి యనునది ఒకదాని యందున్న గుణములను మఱియొక దాని యందు ఆరోపించి, అనుసంధానము చేయుట. "సత్యత్వము, జ్ఞానత్వము" మొదలైన పరబ్రహ్మ గుణములు స్వరూప నిరూపక గుణములైనవి.
నిర్దోషత్వమ్ చ నిత్యం వదసి యది- పరబ్రహ్మ యొక్క నిర్దోషత్వము నిత్యమైనది అని చెప్పినచో

దోష శాంత్యర్థ యత్నః ముధా- పరబ్రహ్మము కన్న భిన్నుడై సంసారమునందున్న జీవుడే లేని కారణమున నిత్య నిర్దోషత్వమనునది నిరర్థకమే యగును. సంసారదోష శాంత్యర్థమై వేదాంతశ్రవణమును చేయుట వ్యర్థమే యగును
కల్ప్యంచేత్- నిర్దోషత్వమును ఆరోపించవలెనని చెప్పినచో
దుష్టతా ప్రకృతిః స్యాత్- దోషమును పొంది యుండుటయే పరబ్రహ్మ వస్తుస్వభావమగును
ఇతి- ఈ విధముగా
పరక్షిప్తయేచ- మృషావాదులైన ఇతర దార్శనికుల ప్రతిక్షేపమునకై
ఏషః పాదః- ఈ ఉభయలింగపాదము ప్రవృత్తమైనది. అందువలన ఈ పాదము నిరర్థకము కాదు.

ఈ శ్లోకమున సమస్త హేయరహితుడునూ, సకలకళ్యాణగుణాకరుడునూ అయిన పరమాత్మను నిరూపించు ఉభయలింగపాదము విశేషముగా మాయావాదుల ప్రతిక్షేపణము చేయుచున్నదని నిష్కర్షించుచున్నారు.

పరబ్రహ్మవస్తువునకు ఏ గుణమూ యుండదని అంగీకరించినట్లైన
ఈ సాధనాధ్యాయమున మూడవ పాదమున ఒక్కొక్కదాని గురించి, ఉపాసన యందు వ్యవస్థితమైన సంయద్వామత్వాది గుణముల కారణముగా బ్రహ్మవిద్యల అన్యోన్య భేదము యొక్క అవగాహన కల్గించుట వ్యర్థమే యగును.
ఆ విద్యాభేదము ఆరోపితమైన గుణములు అనగా బ్రహ్మమునకు సంబంధించిన గుణములు అవాస్తవములు అనగా ఆరోపించబడినవియేనని చెప్పినట్లయిన శ్రుతుల యందు అభిమతమైన అర్థమునకు విరోధము కల్గును. అనాదికాలము నుండి అవిచ్ఛిన్నమైన సంప్రదాయానుసారముగా తెలియవచ్చిన శ్రుత్యర్థములనే కల్పితములు అని చెప్పినట్లైన కల్పితము కానిదేమి యుండును! అట్లే గుణములు కల్పితమన్నచో నట్టివారు వేదాంతమునకే బహిర్భూతులగుదురు. వేదాంతమున "మనోబ్రహ్మేత్యుపాసీత" ఇత్యాది వాక్యముల యందు దృష్టి విధి కాన్పడునట్లు ఇచ్చట కూడా కావచ్చుననిన శ్రీమాన్ దేశికులు అట్టి అభిప్రాయమును కూడ ఇచ్చట నిరాకరించుచున్నారు.

"ఈ పరబ్రహ్మోపాసనము చేయు విషయమున "మనో బ్రహ్మ" ఇత్యాది వాక్యముల యందు ఎట్లో అట్లు దృష్టి విధిక్రమము లేదు. "దృష్టి విధి" యనునది ఒకదాని యందున్న గుణములను మఱియొక దాని యందు ఆరోపించి, అనుసంధానము చేయుట. "సత్యత్వము, జ్ఞానత్వము" మొదలైన పరబ్రహ్మ గుణములు స్వరూప నిరూపక గుణములైనవి. పరబ్రహ్మ యొక్క నిర్దోషత్వము నిత్యమైనది అని చెప్పినచో పరబ్రహ్మము కన్న భిన్నుడై సంసారమునందున్న జీవుడే లేకున్న, నిత్య నిర్దోషత్వమనునది నిరర్థకమే యగును. అట్టిచో, సంసారదోష శాంత్యర్థమై వేదాంతశ్రవణమును చేయుట కూడ వ్యర్థమే యగును
నిర్దోషత్వమును ఆరోపించవలెనని చెప్పినచో దోషమును పొంది యుండుటయే పరబ్రహ్మ వస్తుస్వభావమగును. ఈ విధముగా మృషావాదులైన ఇతర దార్శనికుల ప్రతిక్షేపమునకై ఈ "ఉభయలింగపాదము" ప్రవృత్తమైనది. అందువలన ఈ పాదము నిరర్థకము కాదు" అని ఈ శ్లోకమున శ్రీమాన్ దేశికులు ఈ ఉభయలింగ పాదము యొక్క సార్థకత ఈ శ్లోకమున స్థాపించుచున్నారు.

## 291. కిం చాదౌ చింత్యభావః ప్రమితి విషయతా స్వప్రభత్వమ్ సుఖత్వమ్

**291. కిం చాదౌ చింత్యభావః ప్రమితి విషయతా స్వప్రభత్వమ్ సుఖత్వమ్**
**విశ్వాధిష్ఠానతా చ స్వబహుభవనధీః నిర్విశేషే కథం స్యాత్।**

# సర్వశ్రుత్యర్థహానం స్వవచనవిహతిః సర్వమానైశ్చ బాధో మాయా వైయాత్యభాజామితి సగుణదశోపాస్తి పాదశ్చ దుఃస్థః॥

కిం చ- ఇంకనూ అనేక దోషములు వారి (మృషావాదుల) వాదమునందు కలవని చెప్పుచున్నారు.
ఆదౌ- శాస్త్రారంభమున మొదటి అధికరణమున
చింత్యభావః- జిజ్ఞాస్యత్వము
ప్రమితి విషయతా- విచారము చేసిన దానికి ఫలభూతమై "ప్రమితి" అని చెప్పబడు జ్ఞాన విషయము
స్వప్రభత్వమ్ సుఖత్వమ్- స్వయంప్రకాశకత్వమునూ, ఆనందస్వరూపమునూ
విశ్వాధిష్ఠానతాచ- విశ్వము ఆరోపితమగుట చేత దానికి అధిష్ఠానమగుటయు
స్వబహుభవనధీః- "బహుస్యాం" అని చెప్పినట్లు బహుభవన సంకల్పము
నిర్విశేషే- బ్రహ్మవస్తువు నిర్విశేషమనునది పరమార్థమైనచో అట్టి నిర్విశేష బ్రహ్మమునందు ప్రమాణము
కథం స్యాత్- ఎట్లు తానే అగును! బ్రహ్మము నిర్విశేషమనునది పరమార్థమే అయినచో "బ్రహ్మ జిజ్ఞాసా కర్తవ్యా" అనగా "బ్రహ్మ జిజ్ఞాస కర్తవ్యము" మొదలైన
సర్వశ్రుత్యర్థ హానమ్- సర్వ శ్రుత్యర్థముల తాత్పర్యము త్యజించినట్లగును.
స్వవచన విహతిః- (అట్లు) తమ వాక్యములనే విరోధించును
సర్వమానైశ్చబాధః- అబాధితమైన అనేక ధర్మవిశిష్టమైన ధర్మిని ప్రతిపాదించు ప్రత్యక్ష, అనుమాన, శబ్దాది సమస్త ప్రమాణములకును విరుద్ధమగును
మాయా వైయాత్య భాజామ్- మాయ యొక్క అంగీకారము వలన కష్టదశను పొంది యున్న మృషావాదులకు ఈ దోషములన్నియూ కల్గును. ఇట్లు
సగుణదశోపాస్తి పాదశ్చ- గుణోపసంహార పాదమునందున్న సగుణోపాసన వచనములన్నియూ
దుఃస్థః- వారికి విరుద్ధములే యగును.

ఈ శ్లోకమున ఈ "ఉభయలింగపాదము" వలన మాయావాదసిద్ధాంతము ఎట్లు అనుపపన్నమో శ్రీమాన్ దేశికులు ఇంకను వివరించుచున్నారు.

ఇంకనూ అనేక దోషములు వారి (మృషావాదుల) వాదమునందు కలవు. శాస్త్రారంభమున మొదటి అధికరణమున జిజ్ఞాస్యత్వము,
విచారము చేసిన దానికి ఫలభూతమై "ప్రమితి" అని చెప్పబడు జ్ఞాన విషయము స్వయంప్రకాశకత్వమునూ, ఆనందస్వరూపమునూ,
విశ్వము ఆరోపితమగుటచేత దానికి అధిష్ఠానమగుటయు "బహుస్యామ్" అని చెప్పినట్లు బహుభవనసంకల్పము ఇత్యాదులు
బ్రహ్మవస్తువు నిర్విశేషమనునది పరమార్థమైనచో (యథార్థమైనచో) అట్టి నిర్విశేష బ్రహ్మమునందు ప్రమాణము తానే ఎట్లగును! బ్రహ్మము నిర్విశేషమనునది పరమార్థమే అయినచో "బ్రహ్మ జిజ్ఞాసా కర్తవ్యా" అనగా "బ్రహ్మ జిజ్ఞాస కర్తవ్యము" మొదలైన సర్వ శ్రుత్యర్థముల తాత్పర్యము త్యజించినట్లగును.
(అట్లు) తమ వాక్యములనే విరోధించును అబాధితమైన సకల ధర్మవిశిష్టమైన ధర్మిని ప్రతిపాదించు ప్రత్యక్ష, అనుమాన, శబ్దాది సమస్త ప్రమాణములకును విరుద్ధమగును. మాయ యొక్క అంగీకారము వలన కష్టదశను పొంది యున్న మృషావాదులకు ఈ దోషములన్నియూ కల్గును. ఇట్లు గుణోపసంహార పాదమునందున్న సగుణోపాసన వచనములన్నియూ వారికి విరుద్ధములే యగును.

## 292. త్యక్తం దోషైర్గుణాఢ్యం యది పునరిహ తద్బ్రహ్మ చింత్యేత పాదే

**292. త్యక్తం దోషైర్గుణాఢ్యం యది పునరిహ తద్బ్రహ్మ చింత్యేత పాదే**

**జీవ స్వాప్నాద్యవస్థా మననమథ కథం సంఘటీతేతి చేన్న ।**
**స్వాప్నార్థస్రష్టృభావ ప్రభృతి బహువిధ బ్రహ్మ మాహాత్మ్య సిద్ధ్యై**
**జంతోరస్య స్వయుక్తౌ వతిపరవశతాజ్ఞప్తయే చైతదత్ర ।।**

దోషైస్త్యక్తమ్- క్లేశకర్మ, విపాక, ఆశయాది దోషముల స్పర్శమే లేకున్ననూ
గుణాఢ్యమ్- జ్ఞాన, శక్తి, బలాది కళ్యాణ గుణములతో కూడియున్న
తత్ బ్రహ్మ- ఆ పరబ్రహ్మవస్తువు
ఇహ పాదే- ఈ ఉభయలింగపాదమున
పునః చింత్యేత యది- మరల విచారించవలెననిన ఆ పక్షమునకు
జీవ స్వాప్నాది అవస్థా మననమ్- జీవాత్మ స్వాప్నావస్థ, సుషుప్త్యవస్థ, మూర్ఛావస్థ మొదలైన అవస్థల విచారము
అథ కథం సంఘటేత- విచారించబడవలసిన "ఉభయలింగ విశిష్టమైన" పరబ్రహ్మమును వదలి మొదటనే విచారించబడు జీవాత్మ విచారమును చేయుట ఎట్లు యుక్తమగును!
ఇతి చేత్- ఇట్లు శంకించిన
న- అట్టి శంక అయుక్తము
స్వాప్నార్థ- స్వాప్నావస్థ కాలమున అనుభవిణచబడు రథము ఇత్యాదులను
స్రష్టభావప్రభృతి- ఆయా వ్యక్తులకు, ఆయా కాలమున మాత్రము గోచరమై, అదృశ్యమగునట్లు సృష్ట్యాదులను
బ్రహ్మ మాహాత్మ్య సిద్ధ్యై- అనేక ప్రకారములైన విచిత్ర శక్త్యాదులతో కూడి యుండు పరబ్రహ్మ మహాత్మ్యమును తెలియపరచుటకు, ఆ బ్రహ్మ మాహాత్మ్యజ్ఞానమునకే యుక్తమై సంపన్నమైనది. ఇంకనూ, వేఱొక ప్రయోజనము కూడ కలదు.
అస్య జంతోః- ఈ జీవాత్మ
స్వముక్తౌ- వాని మోక్ష దశ యందు
అతిపరవశతాజ్ఞప్తయే- అత్యంత పరవశుడగుటను తెలియజేయుటకు
ఏతత్- ఈ జీవాత్మ ప్రసక్తి
అత్ర- ఈ పాదమున చేయబడినది.

పరమాత్మ గూర్చి చెప్పవలయునన్న, జీవాత్మ ప్రసక్తి ఏల వచ్చునను శంకా పరిహారము ఈ శ్లోకమున చేయబడు చున్నది.

జీవాత్మ అన్ని అవస్థల యందునూ, పరమశేషి అయిన పరమాత్మకు అధీనమయే యుండును. "దాసభూతాః స్వతః సర్వే ఆత్మానః పరమాత్మనః" అని తెలిసినట్టి జీవుడు స్వరూపతః అన్ని అవస్థల యందునూ పరమాత్మకు శేషభూతుడే అని తెలియపరచుటకు జీవాత్మ యొక్క విచారమును ఈ ఉభయలింగపాదమున చేయబడినది.
క్లేశకర్మ, విపాక, ఆశయాది దోషముల స్పర్శమే లేకున్ననూ
జ్ఞాన, శక్తి, బలాది కళ్యాణ గుణములతో కూడియున్న
ఆ పరబ్రహ్మవస్తువు ఈ ఉభయలింగపాదమున
మరల విచారించవలెననిన ఆ పక్షమునకు జీవాత్మయొక్క స్వాప్నావస్థ, సుషుప్త్యవస్థ, మూర్ఛావస్థ మొదలైన అవస్థల యొక్క విచారము అందునను "ఉభయలింగ విశిష్టమైన" పరబ్రహ్మమును

వదలి మొదటనే చేయుట ఎట్లు యుక్తమగును! ఇట్లు శంకించిన అట్టి శంక అయుక్తము. స్వప్నావస్థ కాలమున అనుభవిణచబడు రథాది పదార్థములు ఆయా వ్యక్తులకు, ఆయా కాలమున మాత్రము గోచరమై, అదృశ్యమగునట్లు సృష్ట్యాదులను

నిర్వహించు, అనేక ప్రకారములైన విచిత్ర శక్త్యాదులతో కూడి యుండు పరబ్రహ్మ మహాత్మ్యమును తెలియపరచుటకు, ఆ బ్రహ్మ మాహాత్మ్యజ్ఞానమునకే యుక్తమై ఈ పాదము సంపన్నమైనది. ఇంకనూ, ఇందు వేఱొక ప్రయోజనము కూడ కలదు. ఈ జీవాత్మ వాని మోక్ష దశ యందు అత్యంత ఆనందపరవశుడగుటను కూడ తెలియఁజేయుటకు ఈ జీవాత్మ ప్రసక్తి ఈ పాదమున చేయబడినది.

## 293. పాదస్యాస్యాఽద్యమర్థం కతిచదధిజగుః పూర్వపాదస్య శేషమ్

**293. పాదస్యాస్యాఽద్యమర్థం కతిచదధిజగుః పూర్వపాదస్య శేషమ్**
**పశ్చార్థంచాత్ర సాక్షాదను ఘటితముపాస్త్యర్థతత్తద్గుణోక్తః।**
**ఏతన్నాతీవ హృద్యం శబలిత కథనే చాతురీవైపరీత్యాత్**
**బ్రహ్మోక్తౌ జీవదోషగ్రహ ఇహ తు ముఖం తత్రప్రతిద్వంద్విబుద్ధేః।।**

కతిచిత్- కొంతమంది వ్యాఖ్యాన కర్తలు
అస్యపాదస్య అద్యమర్థమ్- ఈ ఉభయలింగపాదము యొక్క పూర్వార్థమును
పూర్వపాదస్య శేషం అధిజగుః- జీవపరమైన వైరాగ్యపాదమునకు శేషమైనదని చెప్పెదరు. ఏలననగా, ఈ పూర్వార్థమున జీవాత్మ స్వప్న, సుషుప్తి మఱియు మూర్చావస్థల ప్రతిపాదనమున్నది.
పశ్చార్థం చ- ఉత్తరార్థమున
ఉపాస్త్యర్థ- ఉపాసనకు ఉపయుక్తమైన
తత్తద్గుణోక్తేః- ఆయా భగవద్గుణములను ఉపపాదనము చేయుట చేత
అత్ర- సాక్షాత్ అనుఘటితమ్- ఆ భాగము ఈ ఉభయలింగపాదమునకు సాక్షాత్తుగా సంబంధించినది యని
అధిజగుః- చెప్పెదరు
ఏతత్- ఒకే పాదమున పూర్వార్థము, ఉత్తరార్థము అని విభాగము చేసి చెప్పుట
అతీవ హృద్యమ్ న- అంత ఉచితము కాదు
ఏలనన
శబళిత కథనే- పూర్వార్థమును పూర్వపాదమునకు సంబంధించి, ఉత్తరార్థమును ఉత్తరపాదమునకు అనుగుణమైనదని రెండు అర్థములను ఏకీకరించి నిరూపించుట
చాతురీవైపరీత్యాత్- సూత్రరచనాచాతుర్యమునకు హాని కల్గునట్లు చేయు ప్రసంగమగును
ఇహ- ఈ ఉభయలింగ పాదమున
జీవదోష గ్రహస్తు- జీవాత్మ దోషములను ఉపపాదించబడిననూ
తత్రప్రతిద్వంద్వి బుద్ధేః- అనంత దోషాస్పదుడైన జీవునికి ప్రతిద్వంద్వి అయిన సకల కళ్యాణ గుణాకరుడైన పరబ్రహ్మవస్తు జ్ఞానము యొక్క అవగాహన కల్గించుటకు
బ్రహ్మోక్తౌ- అఖిల హేయ ప్రత్యనీకుడై, సమస్త కళ్యాణగుణాకరుడైన బ్రహ్మ యొక్క ప్రతిపాదనకు ఇది
ముఖమ్- ఉపాయమైనది. అందువలన ఉభయలింగ పాదమున జీవుని దోషమును చెప్పెడు భాగము నిర్దోషమైన పరబ్రహ్మప్రతిపాదనమునకు సహాయకమై యున్నది.

ఈ శ్లోకమున, శ్రీమాన్ దేశికులు, ఈ పాదమును పూర్వార్ధ, ఉత్తరార్ధములుగా విభజించి అన్వయించెడు కొందరు వ్యాఖ్యాన కర్తల అభిప్రాయమెట్లు అంత సముచితము కాజాలదో వివరించుచున్నారు.

కొంతమంది వ్యాఖ్యాన కర్తలు ఈ ఉభయలింగపాదము యొక్క పూర్వార్ధమును జీవపరమైన వైరాగ్యపాదమునకు శేషమైనదని చెప్పెదరు. ఏలననగా, ఈ పూర్వార్ధమున జీవాత్మ స్వప్న, సుషుప్తి మఱియు మూర్చావస్థల ప్రతిపాదనమున్నది. ఉత్తరార్ధమున మాత్రము ఉపాసనకు ఉపయుక్తమైన ఆయా భగవద్గుణములను ఉపపాదనము చేయుట చేత
ఆ భాగము మాత్రము ఈ ఉభయలింగపాదమునకు సాక్షాత్తుగా సంబంధించినది యని
వారు యభిప్రాయము. కాని, ఒకే పాదమున పూర్వార్ధము, ఉత్తరార్ధము అని విభాగము చేసి చెప్పుట అంత ఉచితము కాదు.
ఏలనన పూర్వార్ధమును పూర్వపాదమునకు సంబంధించి, ఉత్తరార్ధమును ఉత్తరపాదమునకు అనుగుణమైనదని ఇట్లు రెండు అర్ధములను ఏకీకరించి నిరూపించుట సూత్రరచనాచాతుర్యమునకు హాని కల్గునట్లు చేయు ప్రసంగమగును.
ఈ ఉభయలింగ పాదమున
జీవాత్మ దోషములు ఉపపాదించబడిననూ, అనంత దోషాస్పదుడైన జీవునికి ప్రతిద్వంద్వి అయి సకల కళ్యాణ గుణాకరుడైన పరబ్రహ్మవస్తు జ్ఞానము యొక్క అవగాహన కల్గించుటకు అఖిల హేయ ప్రత్యనీకుడై, సమస్త కళ్యాణగుణాకరుడైన బ్రహ్మ యొక్క ప్రతిపాదనకు ఇది
ఉపకరించునదే యగును. అందువలన ఉభయలింగ పాదమున జీవుని దోషమును చెప్పెడు భాగము నిర్దోషమైన పరబ్రహ్మప్రతిపాదనమునకు సహాయకమై యున్నది.

## ॥సంధ్యాధికరణము॥3-2-1॥

## ॥సూ.॥సంధ్యే సృష్టిరాహ హి॥3-2-1॥

సంధ్యే- స్వప్నమున
సృష్టిః- (పదార్ధముల) సృష్టి
(జీవేనైవ క్రియతే ఇతి)- జీవుని చేతనే చేయబడుచున్నది అని
ఆహ హి- శ్రుతియే చెప్పుచున్నది కదా!

(ఇది పూర్వపక్ష సూత్రము.) స్వప్నమునందు తోచు పదార్ధములను సృజించువాడు జీవుడే. శ్రుతియును, అట్లే చెప్పుచున్నది.

## ॥సూ.॥ నిర్మాతారం చైకే పుత్రాదయశ్చ॥3-2-2॥

ఏకే- ఒక శాఖకు చెందిన వారు
నిర్మాతారమ్ చ- (జీవుని స్వప్నస్థానమున కామములను) సృష్టించువానిగా

పుత్రాదయః- పుత్ర, పౌత్రాదులే ఆ శ్రుతి యందు కామశబ్ద వాచ్యులు (అని పఠించుచున్నారు)

(ఇదియును పూర్వపక్ష సూత్రము. ) కొన్ని శాఖలవారు జీవుని స్వప్నమున కామములనబడు పుత్రాదులే కామశబ్దవాచ్యులుగా ఆ శ్రుతి యందు చూపబడినట్లు పఠించుచున్నారు.

## ।।సూ.।।మాయామాత్రం తు కార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాత్।।3-2-3।।

తు- పూర్వపక్షమయుక్తము
మాయామాత్రమ్- ఆశ్చర్యకరమైన స్వప్నపదార్థముల సృష్టి (పరమాత్మచే కల్పింపబడినది, ఏలనన జీవుడు)
కార్త్స్న్యేన- సంపూర్ణముగా
అనభివ్యక్తస్వరూపత్వాత్- (జీవుడు సంసార దశ యందు) స్ఫుటముగా ప్రకాశింపని స్వరూపము కలవాడు కనుక

ఆశ్చర్యకరమైన స్వప్నసృష్టి పరమాత్మచే కల్పింపబడినది. ఏలననగా, జీవుడు సంసారదశయందు సంపూర్ణముగా స్ఫుటముగా ప్రకాశింపక, సత్యసంకల్పత్వాది స్వరూపము లేనివాడు కదా. కావున పూర్వపక్షమయుక్తము.

## ।।సూ.।।పరాభిధ్యానాత్తు తిరోహితం తతోహ్యస్య బన్ధవిపర్యయౌ।।3-2-4।।

తు- పూర్వపక్షమయుక్తము.
పరాభిధ్యానాత్- పరమ పురుషుని సంకల్పము వలన
అస్య- ఈ జీవుని యొక్క స్వాభావికమగు రూపము
తిరోహితమ్- సంకుచితమగుచున్నది
తతః హి- అట్టి సంకల్పము వలననే
అస్య- ఈ జీవునికి
బన్ధవిపర్యయౌ- బంధమోక్షములు(కల్గునని)
(శ్రుతౌ- శ్రుతి యందు వినబడుచున్నవి)

పరమాత్మ సంకల్పము వలననే సంసారదశ యందు ఈ జీవుని యొక్క స్వాభావిక రూపమగు సత్యసంకల్పాదులు స్పష్టముగా ప్రకాశింపబడుట లేదు. అందువలననే పరమాత్మ సంకల్పముచే జీవునికి బంధ, మోక్షములు కల్గుచున్నవని శ్రుతులు చెప్పుచున్నవి.

## ।।సూ.।।దేహయోగాద్వా సోఽపి।।3-2-5।।

సః అపి- ఆ (జీవుని) స్వరూపాచ్ఛాదము

దేహయోగాద్వా- సృష్టికాలమున దేహముతో కూడి యుండుట వలననో
(అథవా, ప్రళయ కాలమున సూక్ష్మమైన అచిత్తుతో సంబంధము వలననో) కలుగుచున్నది.

ఆ జీవుని పురుషాచ్ఛాదము సృష్టికాలమున దేహముతో కూడి యుండుట వలననో లేక ప్రళయకాలమున సూక్ష్మమైన అచిత్తుతో సంబంధము వలననో కలుగుచున్నది.

## ||సూ.||సూచకశ్చ హి శ్రుతేరాచక్షతే చ తద్విదః||3-2-6||

శ్రుతేః సూచకశ్చ హి- వేదవాక్యమున (స్వప్నము శుభాశుభ ఫలములనుతెలియ చేయునని), చెప్పబడుచున్నది కదా!
తద్విదః చ ఆచక్షతే- స్వప్నశాస్త్రవిదులు (స్వప్నము శుభాశుభఫలములను తెలియజేయునని) చెప్పుచున్నారు.

వేదవాక్యమున స్వప్నము శుభాశుభఫలములను తెలియజేయునని చెప్పబడుచున్నది కదా! స్వప్నశాస్త్రవిదులును (స్వప్నము శుభాశుభఫలములను తెలియజేయునని చెప్పుచున్నారు.

విషయము-

బృహదారణ్యకోపనిషత్ యందు"న తత్ర రథా న రథయోగా న పన్థానో భవన్తి, అథ రథాన్ రథయోగాన్ పథః సృజతే"(బృ. 6-3-10) అనగా "ఆ స్వప్నావస్థలో రథములు గాని, గుఱ్ఱములు గాని, అవి పోవు మార్గములు కాని లేవు. అయినను, వానిని సృజించుచున్నాడు." అనియూ, "న తత్ర వేశాన్తాః...స హి కర్తా" (బృ. 6-3-10) "ఆ స్వప్నావస్థలో చిన్న గుంటలు కాని, చెరువులు కాని, నదులు కాని లేవు. కాని, వాటిని సృజించువాడు అతడే కదా!" అనియూ జీవుని స్వప్నమును గూర్చి చెప్పబడుచున్నది. ఇట్లు ఈ శ్రుతి వాక్యమున రథాదులను సృజించువాడు జీవుడా లేక పరమాత్మయా అను విషయము ఈ అధికరణమున పరిశీలించబడుచున్నది.

పూర్వపక్షము-

1. "సన్ధ్యమ్ తృతీయమ్ స్వప్నస్థానమ్"(బృ. 6-3-10) అని "స్వప్నరూపమైన స్థానము తృతీయస్థానమని చెప్పబడుట వలన, ఆ స్వప్నములను చూచెడువాడుగా "స హి కర్తా" అని చెప్పబడిన జీవుడే ఇచ్చట సూచింపబడుచున్నాడు. కనుక, స్వప్నములో తోచు పదార్థముల సృష్టి జీవుని వలననే జరుగుచున్నది.
2. అట్లే, "య ఏష సుప్తేషు జాగర్తి కామం పురుషో నిర్మిమాణః" (కఠ. 2-5-8) అనగా "ఈ ఇంద్రియముల నిద్రలో ఏ జీవుడు మేల్కొని, తాను కోరుకొను పదార్థములను సృజించుచున్నాడో" అని చెప్పబడుట వలన కూడ స్వప్నావస్థలో ఆయా పదార్థములు జీవునిచే సృజింపబడినవేనని తెలియుచున్నది.

3. జీవుడు తాను స్వప్నమునందు ఆయా పదార్థములను సృజించగలడా యను సంశయమునకు, జీవునికి కూడ సత్యసంకల్పాది గుణములు సహజముగనే యుండుట వలన జీవుడు స్వప్నావస్థలో అట్టి పదార్థములను సృజించుననుటకు ఎట్టి ఆటంకమును లేదు.

సిద్ధాంతము-

1. స్వప్నావస్థలో పదార్థములు జీవునిచే సృజింపబడినవి కాదు. ఆయా పదార్థములు ఆ స్వప్నావస్థలోనున్న వ్యక్తిచే మాత్రము అనుభవింపబడి, తదితరులకు అనుభవ గ్రాహ్యములు కాక యుండును. అట్టి నిర్వాహమునకు తగిన ఆశ్చర్యకరమైన శక్తి, సామర్థ్యములు పరమాత్మకే సంభవము.

2. సంసారదశలో నున్న జీవుడు సత్యసంకల్పాది గుణములను కల్గి యుండడు. జీవునికి, ముక్త దశలో అష్టగుణావిర్భావము కల్గి ఆ గుణములు ప్రకాశించును. కనుక, సంసార దశలో నున్న జీవునికి సత్య సంకల్పాది గుణములు ప్రకాశించవు. కనుక, స్వప్నావస్థలో పదార్థముల సృష్టి సంసారదశ యందున్న జీవునికి సాధ్యము కాదు.

3. "యదా కర్మసు కామ్యేషు స్త్రియం స్వప్నేషు పశ్యతి। సమృద్ధిం తత్ర జానీయాత్ తస్మిన్ స్వప్నదర్శనే"(ఛాం. 5-2-9) అనగా "కామ్య కర్మలను చేయునపుడు స్వప్నమున స్త్రీని చూచినచో, తత్ఫలముగా ఆ కర్మ ఫలమును పొంది పూర్తి అగుననియూ", "అథ స్వప్నాః- పురుషం కృష్ణం కృష్ణదంతం పశ్యతి, స ఏనం హన్తి"(ఐ. ఆరణ్యకము 3-2-4) అనగా "స్వప్నము నందు నల్లని వ్యక్తిని, నల్లని దంతములున్న పురుషుని చూచినచో, అట్టి వ్యక్తి తత్స్వప్నఫలముగా హతుడగును" అనియూ కొన్ని స్వప్నములకు శుభఫలములును, కొన్నిటికి అశుభఫలములును శాస్త్రమున చెప్పబడినవి. ఆయా స్వప్నములలో పదార్థములను జీవుడే సృజించినచో, అశుభఫలములనిచ్చు పదార్థములను తనకు తాను సృజించుకొనడు కదా. కనుక, స్వప్నావస్థలో పదార్థములు జీవసృష్టి కాదు.

4. సృష్టికాలము, ప్రళయకాలము అను భేదము లేక, బద్ధజీవునికి ఆయా సందర్భమున స్వరూపవికాసము లేకపోవుట వలన ఆ జీవుడు స్వప్నమున తాను అనుభవించు పదార్థములను సృజించుటకు ఏ విధముగను సమర్థుడు కాడు. కనుక, ఆ జీవుని అత్యంతస్వల్పములైన పుణ్య, పాపములను ఆతనొక్కనిచే అనుభవింపజేయుటకు, పరమాత్మయే ఆయా సుఖ, దుఃఖములను కల్గించు పదార్థముల సృష్టి చేయునని స్పష్టమగుచున్నది.

5. జీవుడు తాను సుస్వప్నములను పొందవలెనను సంకల్పము చేసికొనినను, అట్లు పొందలేకున్నట్లు లోకమున ప్రత్యక్షానుభవము. స్వాప్నికవస్తువులు జీవసృష్టియే అయిన, జీవుడు తన సంకల్పానుసారము స్వప్నమున తాను కోరుకున్న పదార్థములనే దర్శించవలెను. కాని అట్లు జరుగదు కనుక, స్వప్నము నందు అనుభవింపబడు పదార్థములు జీవసృష్టిచే సంభవించవు.

## 294. స్వప్నేఽర్థాః సంతు సృష్టాస్తదపి బహువిధాదుస్త్వజా భ్రాంతిరత్ర

**294. స్వప్నేఽర్థాః సంతు సృష్టాస్తదపి బహువిధాదుస్త్వజా భ్రాంతిరత్ర**
**ప్రధ్వస్తానామిదానీన్తనవదనుభవాత్ స్థాయితాది భ్రమాచ్చ।**
**సత్యం శ్రుత్యాదిసిద్ధే శ్రుతపరిహరణాయోగతః సృష్టిమాత్రమ్**
**స్వీకృత్యాంశే తు బాధాత్ భ్రమమపి హి యథా జాగరం న క్షిపామః॥**

స్వప్నే- స్వప్న సమయమున
అర్థాః- రథములు, అశ్వములు, మార్గములు మొదలైన పదార్థములు

సృష్టాః సంతు- ఈశ్వరునిచే సృష్టించబడినవి అని అంగీకరించ వచ్చును
తదపి- అట్లు అంగీకరించిననూ
అత్ర- స్వప్నమున
ప్రధ్వస్తానామ్- చాలా వెనుక నశించిన పితరులు మొదలైన వారు
ఇదానీం తనవత్- వర్తమాన కాలముననున్నట్లు
స్థాయితాది భ్రమాచ్చ- స్వప్నమున లబ్ధమైన అస్థిరమైన స్వర్ణాదులు స్థిరముగా నుండునవిగా భ్రమ కల్గి యుండుట వలన
బహు విధ భ్రాంతిః దుస్త్యజా- అనేక విధములైన భ్రమలు అపరిహార్యములైనవి అని శంకించిన
సత్యమ్- అది కొంతవరకు సత్యమని అంగీకరించ వచ్చును.
శ్రుత్యాది సిద్ధే- శ్రుతి, స్మృత్యాదుల వలన సిద్ధమైన అర్థము యొక్క విషయమున
శ్రుత పరిహరణ అయోగతః- శ్రుతి యందు చెప్పినదానిని త్యజించరాని కారణమున
సృష్టి మాత్రం స్వీకృత్య- సర్వకర్త అయిన భగవంతుడు స్వప్నమున ఆయా కాలములకు మాత్రము ఆయా పురుషులచే అనుభవించబడు వస్తువును సృష్టించునని అంగీకరించి
అంశేతు బాధాత్- అత్యంత విరోధమైన అంశముల యందు బాధ కల్గుట వలన
యథా జాగరమ్- జాగ్రతావస్థారీతిలో దానికి సమముగా
భ్రమమపి స్వీకృత్య- భ్రాంతిని అంగీకరించిన
న క్షిపామి- శ్రుతి సిద్ధమైన అర్థము త్యజించబడక తత్సమన్వయము సిద్ధించును.
స్వప్న సమయమున కాన్పడు వస్తువులు సత్య దూరములై భ్రాంతి మాత్రములుగా తోచును. ఈ విషయమునెట్లు అర్థము చేసుకొనవలెనను విషయము శ్లోకమున శ్రీమాన్ దేశికులు వివరించుచున్నారు.

స్వప్న సమయమున రథములు, అశ్వములు, మార్గములు మొదలైన పదార్థములు ఈశ్వరునిచే సృష్టించబడినవి అని అంగీకరించ వచ్చును. అట్లు అంగీకరించిననూ స్వప్నమున
చాలా వెనుక నశించిన పూర్వీకులు మొదలైన వారు వర్తమాన కాలముననున్నట్లు కాన్పడును. అట్లే స్వప్నమున లబ్ధమైన అస్థిరమైన స్వర్ణాదులు స్థిరముగా నుండునవిగా భ్రమ కల్గించును. ఇట్లు స్వప్నమున కన్పించు పదార్థములు భ్రాంతి విషయకములు కాదా యని శంకించిన అది కొంతవరకు సత్యమని అంగీకరించ వచ్చును.

కాని, అట్లు తలంచుట వలన శ్రుత్యాదుల వలన సిద్ధమైన విషయమును త్యజించరాదు. కనుక, సర్వకర్త అయిన భగవంతుడు స్వప్నమున ఆయా కాలములకు మాత్రము ఆయా పురుషులచే అనుభవించబడు వస్తువులను సృష్టించునని అంగీకరించిన, ఆ స్వప్నావస్థలో అయా పదార్థములును, తత్తదనుభవములును సత్యములే యగును. అట్లే, జాగ్రతావస్థలో ఆయా పదార్థములు లభ్యములు కావు కనుక, జాగ్రతావస్థలో ఆయా పదార్థములు భ్రాంతిసిద్ధములని అనగా అసిద్ధములని అంగీకరించిన శ్రుతిప్రోక్తమైన అర్థము త్యజించబడక తత్సమన్వయమునూ సిద్ధించగలదు.

అనగా, "స్వప్నమున కల్గు సృష్టి పరమార్థభూతమని చెప్పుట ఎట్లు సంభవము! అతీతమైన అనాగతమైన అర్థములును, పదార్థములును స్వప్నమున కాన్పడును. అసంభావితమైన అర్థములను చూచుట జాగ్రదవస్థలో కూడ మిథ్యయే యగును. అట్లైన, స్వప్నావస్థ విషయమున చెప్పదగునదేమి! అందువలన, స్వప్నసృష్టి పరమార్థము కాదు" ఇట్లు ఆక్షేపించిన, దానికి సమాధానము ఈ శ్లోకమున నీయబడుచున్నది. శ్రుతులందు చెప్పబడునది అవిరోధ్యము. ఇచట అంగీకరించబడు అంశము
1. భగవంతుడు స్వప్న పదార్థములను సృష్టించుననునది అంగీకరించెదము.

2. అత్యంత విరోధమైన అంశముల యందు భ్రాంతిని, జాగ్రదవస్థలో ఎట్లో అట్లే అంగీకరించెదము అని చెప్పబడినది.

## 295. కశ్చిద్యోగప్రభావాన్నిజపరభవన స్వైరసంచారనీత్యా

**295. కశ్చిద్యోగప్రభావాన్నిజపరభవన స్వైరసంచారనీత్యా**
**నిష్క్రాంతః పూర్వదేహాద్విశతి పరవపుః పూర్వమాప్నోతి భూయః।**
**ఇత్థం స్వప్నేఽప్యుదంత స్థితిరితి కతిచ చ్ఛ్వాసవృత్త్యాతథాన్యే**
**చిత్తోద్యద్ధీ ప్రసృత్యేతరతనుభజనే సౌభరిన్యాయసిద్ధేః॥**

కశ్చిత్- యోగి ఒక్కడు
యోగప్రభావాత్- సాంగమైన యోగాభ్యాసము వలన కల్గు శక్తివిశేష కారణముగా
నిజ పర భవన స్వైర సంచార నీత్యా- తన మఱియు ఇతరుల గృహములందు మనస్సునకు తోచిన విధముగా సంచారము చేయు న్యాయము వలె
పూర్వదేహాత్ నిష్క్రాంతః- తన పాత శరీరము నుండి బయల్వెడలినవాడై
పరవపుః విశతి- మఱియొక శరీరమును ప్రవేశించును
భూయః- మఱియును, పూర్వము తాను మొదట వదలిన శరీరమునే
ఆప్నోతి- పొందును
ఇత్థమ్- ఈ విధముగా
స్వప్నేఽపి- స్వప్నావస్థ యందునూ
ఉదంత స్థితిః- కల్గు వృత్తాంతపు పరిస్థితి యుండును
యద్వా- అథవా, స్వప్నము నందునూ యోగి ఎట్లు స్వ-పర గృహములలో సంచారము చేయునో అట్లే తన దేహమునుండి బయల్వెడలి వేఱొక దేహమును చేరును. పునః తన దేహమునందే స్థితుడగును.
ఇతి కతిచేత్- ఇట్లు కొందరు స్వప్నావస్థను నిరూపించి చెప్పెదరు.
అన్యే- మఱి కొందరు
చిత్తోద్యత్ ధీప్రసృత్యా- మనస్సు నుండి వికాసము పొందిన ధర్మభూతజ్ఞానప్రసారము వలన
ఇతరనుభజనే- ఇంకొక శరీరమును ప్రవేశించునని
సౌభరి న్యాయసిద్ధేః- ఎట్లు సౌభరి యోగ మాహాత్మ్యము వలన అనేక శరీరములయందు ధర్మభూతజ్ఞానము ద్వారా ప్రవేశించి యుండెనో, అట్లే సిద్ధించుట వలన ఆ విధముగా కావచ్చును అని చెప్పెదరు
శ్వాస వృత్యా- నిద్రించిన దేహమును పరిత్యజించి వేఱొక శరీరమును జీవాత్మ ప్రవేశించుననిన అట్లు నిద్రించిన శరీరమున శ్వాస ప్రవృత్తి యుండరాదు కదా! అందువలన జీవుడు నిద్రించిన దేహముననే యుండునని చెప్పవలెను.
తథా- అట్లే ధర్మభూత జ్ఞాన మూలకమే జీవాత్మకు ఇతర శరీరప్రవేశమని కొందరు చెప్పెదరు.
ఒక యోగి సాంగమైన యోగాభ్యాసము వలన కల్గు శక్తివిశేష కారణముగా తన మఱియు ఇతరుల గృహములందు మనస్సునకు తోచిన విధముగా సంచారము చేయు న్యాయము వలె తన పాత శరీరము నుండి బయల్వెడలినవాడై మఱియొక శరీరమును ప్రవేశించును.
పిదప, మరల పూర్వము తాను మొదట వదలిన శరీరమునే పొందును. ఈ విధముగా
స్వప్నావస్థ యందునూ కల్గు వృత్తాంతపు పరిస్థితి యుండును
అథవా, స్వప్నము నందునూ యోగి ఎట్లు స్వ-పర గృహములలో సంచారము చేయునో అట్లే తన దేహమునుండి బయల్వెడలి వేఱొక దేహమును చేరును. పునః తన దేహమునందే స్థితుడగును.

అని ఇట్లు కొందరు స్వప్నావస్థను నిరూపించి చెప్పెదరు.
మఱి కొందరు మనస్సు నుండి వికాసము పొందిన ధర్మభూతజ్ఞానపు ప్రసారము ఇంకొక శరీరమును ప్రవేశించుచునని ఎట్లు సౌభరి యోగ మాహాత్మ్యమున చెప్పబడెనో, అట్లే సిద్ధించుట వలన పైన చెప్పిన విధముగా ఈ దేహమున నుండియే ఇతర దేహముల అనుభవమును పొందుట జరుగవచ్చునని కూడ చెప్పెదరు.

మొదట చెప్పబడినట్లు, అనగా ఒక యోగి మొదటి దేహమును పరిత్యజించి వేరొక దేహమును తత్కాలికముగా స్వీకరించునట్లు అని చెప్పబడిన రీతిలో సంభవించుననిన, అట్లు నిద్రించిన శరీరమున శ్వాస ప్రవృత్తి యుండరాదు కదా! అందువలన జీవుడు నిద్రించిన దేహముననే యుండునని చెప్పవలెను.
కనుక, ధర్మభూత జ్ఞాన మూలకమే జీవాత్మకు ఇతర శరీరప్రవేశమునకు కారణముగా కొందరు చెప్పెదరు.

## 296. ఉక్తం పత్యాప్రజానాం భవిని దహరవత్ సత్యసంకల్పతాద్యమ్

**296. ఉక్తం పత్యాప్రజానాం భవిని దహరవత్ సత్యసంకల్పతాద్యమ్**
**పుత్రాదేశ్చైష కర్తా ప్రకృత ఇహ సృజేత్ స్వాప్నమర్థంచ మైవమ్।**
**ముక్తౌ తాగృగ్గుణోక్తేరనభిమత సముత్పాదనాదేరయోగాత్**
**స్వాప్నానాం సూచకత్వాదపి నిఖిలజగత్కర్తురేషాపి సృష్టిః।।**

ప్రజానాం పత్యా- ప్రభువైన ప్రజాపతి నుండి
భవిని- సంసారి అయిన జీవాత్మ యందునూ
దహరవత్- దహరాకాశ శబ్దము చేత వ్యవహరించబడు పరమాత్మ వలె
సత్యసంకల్పతాద్యమ్- సత్యసంకల్పత్వము మొదలైన 8 గుణములు
ఉక్తమ్- చెప్పబడినవి. (కనుక)
ఏషః- ఈ జీవాత్మ స్వప్నమున వచ్చు పదార్థములను సృష్టించుకొనగలవాడగును.
పుత్రాదేః కర్తాచ ఇహ ప్రకృతః- "కామమ్ కామమ్ పురుషో నిర్మిమాణః" అని చెప్పినట్లు జీవాత్మయే
స్వాప్నమ్ అర్థంచ సృజతే- స్వప్నమున గోచరమగు రథాదులను పుత్రాదులను పొందునట్లే జీవాత్మ తనకు కావలసినట్లు సృజించుకొనును. శ్రుతి యందు
అథరథాన్ రథయోగాన్ పథః సృజతే- అని చెప్పబడినది, అంతియే అని శంకించిన
మైవమ్- ఇట్లు శంకించుట అయుక్తము
ముక్తౌ తాదృక్ గుణోక్తేః- ముక్తి దశ యందే జీవునికి అపహతపాప్మత్వాది అష్టగుణముల ఆవిర్భావము చెప్పబడుట వలనను, స్వప్నావస్థ యందు వాటి ఆవిర్భావము కలుగకుండుట వలనను జీవాత్మకు తన సంకల్పమాత్రము చేత ఆయా వస్తువులను సృజించుట సాధ్యము కాదు. మఱియు
అనభిమత- తనకు ఇష్టము కాని మఱియూ తనకు ప్రతికూలమైన పదార్థములను అనగా భయంకరమైన పురుషులు మొదలైనట్టి
సముత్పాదనాదేః అయోగాత్- తనకు అనర్థమును లేదా భయమును కల్గించు వస్తువులను జీవాత్మ తానే సృజించుకొనుననుట అయుక్తము
కించ- మఱియు
స్వాప్నానామ్- స్వప్నమున కాన్పడు పదార్థములకు

సూచకత్వాదపి- ముందు వచ్చు శుభాశుభ సూచకత్వము ఉండుట వలన కూడ, జీవాత్మ స్వాప్న పదార్థములను తానే సృజించికొననుట అసంబద్ధమే యగును. తనకు అనర్థమును సూచించు వస్తువులను అతడెట్లు సృజించుకొనగలడు? అందువలన
ఏషాపిసృష్టిః- ఈ స్వప్నమున కాన్పడు పదార్థముల సృష్టి
నిఖిల జగత్కర్తుః- సమస్త జగత్తును సృష్టించిన పరమాత్మ వలననే కాగలదు. అందువలన జీవాత్మ స్వప్నపదార్థములను సృష్టించుకొను సామర్థ్యమును కల్గి యుండడు.
ఈ శ్లోకమున, "జీవాత్మకు స్వప్నదశ యందలి పదార్థముల సృష్టి తాను తన సంకల్పముచే సృజించుకొనలేకపోవుటచే అవి పరమాత్మసృష్టియే" అను విషయము వివరించబడుచున్నది.

ప్రజాపతి నుండి సంసారి అయిన జీవాత్మ వరకును దహరాకాశ శబ్దము చేత వ్యవహరించబడు పరమాత్మకు వలెనే
సత్యసంకల్పత్వాది అష్టగుణములు కల్గియున్నట్లు చెప్పబడినది. (కనుక) ఈ జీవాత్మ స్వప్నమున వచ్చు పదార్థములను సృష్టించుకొనగలవాడేయగును.
"కామమ్ కామమ్ పురుషో నిర్మిమాణః"అని శ్రుతి యందు చెప్పినట్లు జీవాత్మయే స్వప్నమున గోచరమగు రథాదులను పుత్రాదులను పొందుటకు తనకు కావలసినట్లు సృజించుకొనును. శ్రుతి యందు కూడ అట్లే చెప్పబడినది, అని శంకించిన, ఇట్లు శంకించుట అయుక్తము. ముక్తి దశ యందే జీవునికి అపహతపాప్మత్వాది అష్టగుణముల ఆవిర్భావము చెప్పబడినది కనుక, స్వప్నావస్థ యందు జీవాత్మకు వాటి ఆవిర్భావము కలుగదు. అందువలన, జీవాత్మకు తన సంకల్పమాత్రము చేత ఆయా వస్తువులను సృజించుట సాధ్యము కాదు. మఱియును

తనకు ఇష్టము కాని మఱియూ తనకు ప్రతికూలమైన పదార్థములను అనగా భయంకరమైన పురుషులు మొదలైనట్టి తనకు అనర్థమును లేదా భయమును కల్గించు వస్తువులను జీవాత్మ తనకు తానే సృజించుకొనుననుట అయుక్తము.
అంతియగాక, స్వప్నమున కాన్పడు పదార్థములకు తరువాత వచ్చు శుభాశుభ సూచకత్వము ఉండుట వలన కూడ, జీవాత్మ స్వాప్న పదార్థములను తానే సృజించికొనుననుట అసంబద్ధమే యగును. తనకు అనర్థమును సూచించు వస్తువులను అతడెట్లు సృజించుకొనగలడు? అందువలన ఈ స్వప్నమున కాన్పడు పదార్థముల సృష్టి
సమస్త జగత్తును సృష్టించిన పరమాత్మ వలననే కాగలదు. కనుక జీవాత్మ స్వప్నమునందలి పదార్థములను సృష్టించుకొను సామర్థ్యమును కల్గి యుండడు.

## 297. కామం కామం విధాతేత్యపి ణములుచితోఽనోద్యతే చేత ఇత్థమ్

**297. కామం కామం విధాతేత్యపి ణములుచితోఽనోద్యతే చేత ఇత్థమ్**

**సోఽయం సుప్తేషు జాగర్త్యపి విశదమిదం సంపరిష్వంగ వాక్యాత్।**
**తత్తత్కాలావసానాః కతికతి నియతాః జాగరేఽప్యర్థభేదాః**
**తత్తత్కర్మానురూపం ఫలవితరణమిత్యేతదప్యుక్తమాప్తైః**

కామం కామం విధాతేత్యపి- "కామం కామం పురుషో నిర్మిమాణః" అను వాక్యమున "కామం కామం" అను
ణముల్ ఉచితః- ణముల్ ప్రత్యయము చెప్పుట యక్తమే యగును. ఇది "ఇచ్ఛకు" విషయమైనదానిని చెప్పెడు ద్వితీయా విభక్తి పదము కాదు. జీవాత్మకు సత్యసంకల్పత్వము

ఇంకనూ ఆవిర్భాగము కాకుండుట వలన వానికి సృష్టించు కర్తృత్వమునకు సంబంధించని కారణమున భగవంతుని సంకల్పమాత్రము చేత స్రష్టృత్వము కలుగుననుటచే "ణముల్" ప్రత్యయాంతత్వము సంభవించునని అర్థము. "కామం కామం" అనగా "సంకల్పించి సంకల్పించి" అని అర్థము.
ఇత్థం చ ఈశః అనోద్యతే- ఈ ప్రకారముగా ఈశ్వరుడే ఇచ్చట నిరూపణము చేయబడెను.
సోఽయమ్- ఆ పరమాత్మ
సుప్తేషు- జీవులందరూ నిద్రించినపుడు
జాగర్తి- మేల్కొని యుండును. అందువలన ఆశ్చర్యరూపమైన కార్యమును కల్గించుట యందు వానికి కర్తృత్వము యుక్తమైనది.
ఇదమ్- ఈశ్వరుడు ఇట్లే మేల్కొని యుండుట
సంపరిష్వంగ వాక్యాదపి- "ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః" అను శ్రుతి వలన కూడ
విశదమ్- . "ప్రాజ్ఞేన" అనుట చేత నతడు మేల్కొని యుండునని స్పష్టముగా తెలియవచ్చును.
జాగరేఽపి- జాగ్రదవస్థ యందు కూడ
తత్తత్ కాలావసానాః- ఉత్పత్తి కాలమందును నాశనమగు స్వభావము గల
అర్థభేదాః- పదార్థవిశేషములు
కతి కతి- అనేకముగా
నియతాః- ఎల్లప్పుడూ ఉపలబ్ధమగును
తత్తత్ కర్మానురూపమ్ ఫలవితరణమ్ ఇతి- స్వప్నమున కాన్పడు పదార్థములు సుఖదుఃఖాత్మకములుగా యుండుటచేత ఆయా జీవులు చేసిన శుభాశుభ కర్మలు, తత్తత్ఫలములు ఈశ్వరసంకల్పవిశేషములగుట చేత ఈశ్వరునికే అధీనమై యుండుట చేత స్వప్నకాలమున కల్గు సుఖదుఃఖాదులు ఈశ్వరుని వలననే కల్పించబడినవి అని
ఏతదపి- ఈ అంశము కూడ
ఆప్తైః యుక్తమ్- ఆప్తులైన జ్ఞానవృద్ధులచే నిరూపించబడినది. అందువలన స్వప్న పదార్థముల వలన కల్గు సుఖదుఃఖాదులకు కారణము వారి వారి కర్మలే యగును. ఆ యా ఫలములనిచ్చునది ఆ పరమాత్మయే. అందువలన స్వప్నపదార్థములను సృష్టించునది పరమాత్మయేనని నిరూపితమగుచున్నది.
ఈ శ్లోకమున కూడ స్వప్నదశ యందలి పదార్థముల సృష్టి పరమాత్మ కార్యమేనను విషయము నిరూపించబడుచున్నది.

జీవాత్మ స్వప్నమున పదార్థముల సృష్టి గావించడనిన, "కామం కామం పురుషో నిర్మిమాణః" అను శ్రుతి వాక్యమును ఎట్లు వివరించగలము" అని శంక కల్గిన, ఈ "కామం కామం..." అను శ్రుతివాక్యము నందు వచ్చు "ణముల్" ప్రత్యయము "ఇచ్చకు" విషయమైనదానిని చెప్పెడు ద్వితీయా విభక్తి పదము కాదు. జీవాత్మకు సత్యసంకల్పత్వము ఇంకనూ ఆవిర్భాగము కాకుండుట వలన వానికి సృష్టించు కర్తృత్వము లేని కారణమున, భగవంతుని సంకల్పమాత్రము చేతనే స్రష్టృత్వము కలుగును అని చెప్పుటకు ఈ "ణముల్" ప్రత్యయాంతత్వము సంభవించునని ఇచట భావము. "కామం కామం" అనగా "సంకల్పించి సంకల్పించి" అని అర్థము. ఈ ప్రకారముగా ఈశ్వరుడే ఈ శ్రుతివాక్యమున నిరూపణము చేయబడెను. ఆ పరమాత్మ జీవులందరూ నిద్రించినపుడు మేల్కొని యుండును, కనుక ఆశ్చర్యరూపమైన కార్యమును కల్గించుట యందు వానికి కర్తృత్వము యుక్తమైనది.
"ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తః" అను శ్రుతి వలన కూడ "ప్రాజ్ఞేన" అనుట చేత పరమాత్మ ఆ స్థితి యందు మేల్కొని యుండునని స్పష్టముగా తెలియవచ్చుచున్నది.
జాగ్రదవస్థ యందు కూడ
ఉత్పత్తి కాలముననే నాశనమగు స్వభావము గల
పదార్థవిశేషములనేకములు మనము చూడవచ్చును.

స్వప్నమున కాన్పడు పదార్థములు సుఖదుఃఖాత్మకములుగా యుండుటచేత ఆయా జీవులు చేసిన శుభాశుభ కర్మలును, తత్తత్ఫలములును ఈశ్వరసంకల్పవిశేషములై ఈశ్వరునికే అధీనమై యుండుట చేత స్వప్నకాలమున కల్గు సుఖదుఃఖాదులు ఈశ్వరుని వలననే కల్పించబడినవి. ఈ విషయము ఆప్తులైన జ్ఞానవృద్ధులచే కూడ నిరూపించబడినది. అందువలన స్వప్న పదార్థముల వలన కల్గు సుఖదుఃఖాదులకు కారణము వారి వారి కర్మలే యగును. ఆ యా ఫలములనిచ్చునది ఆ పరమాత్మయే. అందువలన స్వప్నదశ యందు పదార్థములను సృష్టించునది పరమాత్మయేనని నిరూపితమగుచున్నది.

## 298. మాయామాత్రోక్తి లాభాత్ శ్రుతిముఖ సుగతా విశ్వమిథ్యాత్వమాహుః

## 298. మాయామాత్రోక్తి లాభాత్ శ్రుతిముఖ సుగతా విశ్వమిథ్యాత్వమాహుః

## శాస్త్రారంభే తదేభిః కథితమిహ తతోఽసంగతత్వాదిదుఃస్థమ్।
## మాయాశబ్దో న మిథ్యావచన ఉపచరత్వం తతః కిం తతః స్యాత్
## సత్యేఽస్త్రాదౌ ప్రయోగాదుచిత నియమనే సోఽయమాశ్చర్యతార్థః॥

మాయామాత్రోక్తి లాభాత్- "మాయా మాత్రంతు కార్త్స్న్యేన అనభివ్యక్త స్వరూపాత్" (3-2-3) అను సూత్రమున చెప్పబడుట వలన ఆ "మాయామాత్ర" అను పదప్రయోగమునవలంబించి
శ్రుతి ముఖ సుగతాః- వేదవాదమను ముసుగును ధరించిన బౌద్ధులు (ప్రచ్ఛన్నబౌద్ధులు) అనగా మాయావాదులు
విశ్వమిథ్యాత్వమాహుః- జగత్తు యొక్క మిథ్యాత్వమును చెప్పెదరు.
తత్- ఆ జగత్తు యొక్క మిథ్యాత్వము
ఏభిః- ఈ అద్వైత వాదులచేత
శాస్త్రారంభే కథితమ్- శాస్త్రమును ఆరంభించు జిజ్ఞాసాధికరణప్రారంభమునందు సూత్రతాత్పర్యమని చెప్పబడిన అధ్యాసభాష్యాదుల యందు సూత్రమును వ్యాఖ్యానించు సమయమున ప్రతిపాదించబడినది.
తతః- అందువలన
ఇహ- ఈ అధికరణమున పునరుక్తి యగునను యుద్ధేశ్యమున అసంగతత్వాదిదుఃస్థమ్- జీవాత్మ యొక్క అవస్థావిశేషమును ప్రతిపాదించు ప్రకరణమున జగత్తు యొక్క మిథ్యాత్వమును చెప్పుట అసంగతమగుట చేత పునరుక్తి మొదలైన దోషములు వచ్చు కారణమున చెప్పబడుటలేదు.
మాయాశబ్దః- మాయ అను శబ్దము
మిథ్యావచసో న- అసత్యము అను అర్థమున చెప్పబడినది కాదు. లోకమున "మాయా" శబ్దమును "మిథ్య" అను అర్థమున చెప్పుట కుదరదు.
అంతతః- ఎచ్చటనో, ఎప్పుడో ఒకప్పుడు కొన్ని చోట్ల అట్టి ప్రయోగము చేయు నిమిత్తకారణమున
ఉపచరతు- గౌణముగా ఆ అర్థమును స్వీకరించవచ్చును. గౌణముగా ప్రయోగించబడు శబ్దముచే అభిదాన శక్తిని నిర్ధారించరాదు.
కింతతః స్యాత్- ఔపచారికముగా ప్రయోగించుట వలన ఏమి యగును
సత్యాస్త్రాదౌ ప్రయోగాత్- సత్యభూతమైన అస్త్రాదుల యందు మాయాశబ్దము ప్రయోగించబడుట వలన "తేన మాయా సహస్రం తత్ శంబరస్య ఆశుగామినా। బాలస్య రక్షతా దేహం ఏకైకత్వేన సూదితమ్॥" (విష్ణు. పు. 1-19-20) (అనగా బాలుడైన ప్రహ్లాదుని శరీరమును రక్షించుటకు త్వరగా వెళ్ళగల ఆ చక్రముతో శంబరాసురుడు ప్రహ్లాదుని మీద వేసిన సహస్రాధికమైన మాయలు

ఒక్కొక్కటిగా నాశనము చేయబడినవి) అని సుదర్శనము వలన నశించునవిగా ఆశ్చర్యకరమైన హింసాప్రవృత్తమైన శంబరాసురుని చేష్టితముల గురించి చెప్పబడినది. అనగా మాయ యనగా ఆశ్చర్యకరమైన చేష్టితములని తెలియవలెను. అట్లే
సోఽయమ్- ఈ మాయాశబ్దము
ఉచిత నియమనే- అన్ని ప్రయోగములకు అనుగతమైన అర్థ నిష్కర్షను పొంది యుండుట వలన
ఆశ్చర్యతార్థః- ఆశ్చర్యకరత్వమను అర్థమును ప్రవృత్తినిమిత్తమును అనుసరించి పొందినది. అందువలన సూత్రమునందు చెప్పబడిన "మాయా" శబ్దము ఆశ్చర్యభూతమైన సృష్టి యొక్క విశేషములను తెలుపును అని ఇచ్చట నిర్ధారించిబడినది.

ఈ అధికరణమున "మాయామాయా మాత్రంతు కార్త్స్యేన..." అను సూత్రమున "మాయ" అను పదమునకు శాంకరాద్వైతులు "మిథ్య" అని అర్థము చెప్పి, జగత్తు అంతయును మిథ్య యని వాదించెదరు. కాని, మాయ అను పదమునకు "ఆశ్చర్యభరితమైన చేష్టితము" అని సామాన్యార్థము. మన పురాణేతిహాసములలో ఈ అర్థముననే ప్రయోగింబడినది. కనుక, జగత్తు మిథ్య యను వారి వాదము అసంగతమగును. ఈ విషయమే జిజ్ఞాసాధికరణమున విపులరీతిలో చర్చించబడియుండుట చేత మరల ఆ విషయము ఇచ్చట సంపూర్ణముగా చర్చించబడకున్నను, ప్రసంగవశమున ఈ శ్లోకమున ఆ ప్రస్తావనము చేయబడుచున్నది.

ఈ అధికరణమున "మాయా మాత్రంతు కార్త్స్యేన అనభివ్యక్త స్వరూపాత్" (3-2-3) అను సూత్రమున "మాయామాత్ర"అని చెప్పబడుట వలన ఆ "మాయామాత్ర" అను పదప్రయోగము నెపమున వేదవాదమను ముసుగును ధరించిన బౌద్ధులు (ప్రచ్ఛన్నబౌద్ధులు) అనగా మాయావాదులు జగత్తు యొక్క మిథ్యాత్వమును చెప్పెదరు. ఆ జగత్తు యొక్క మిథ్యాత్వము ఈ అద్వైత వాదులచేత శాస్త్రమును ఆరంభించు జిజ్ఞాసాధికరణప్రారంభమునందు సూత్రతాత్పర్యమని చెప్పబడిన అధ్యాసభాష్యాదుల యందు సూత్రమును వ్యాఖ్యానించు సమయమున వారిచే ప్రతిపాదించబడినది. అట్లే, శ్రీభాష్యమున కూడ ఈ విషయము జిజ్ఞాసాధికరణమున ప్రస్తావించబడి, తన్నిరసనము సప్రమాణముగా వివరించబడినది. అందువలన
జీవాత్మ యొక్క అవస్థావిశేషమును ప్రతిపాదించు ఈ ప్రకరణమున జగత్తు యొక్క మిథ్యాత్వమును చెప్పుట అసంగతమగుట చేత పునరుక్తి మొదలైన దోషములు వచ్చు కారణమున ఆ విషయము వివరించబడుట లేదు.

మాయ అను శబ్దము
అసత్యము అను అర్థమున చెప్పబడినది కాదు. లోకమున "మాయా" శబ్దమును "మిథ్య" అను అర్థమున చెప్పుట కుదరదు.

ఎచ్చటనో, ఎప్పుడో ఒక పర్యాయము అట్టి ప్రయోగము చేయబడిన కారణమున గౌణముగా ఆ అర్థమును విశేషసందర్భములలో స్వీకరించవచ్చును. కాని, అట్లు గౌణముగా ప్రయోగించబడు శబ్దముచే అభిదాన శక్తిని నిర్ధారించరాదు.
ఉదాహరణమునకు మన పురాణేతిహాసముల(ఇంద్రజిత్తు మాయాయుద్ధము చేసెననియూ),
సత్యభూతమైన అస్త్రాదుల యందు మాయాశబ్దము ప్రయోగించబడుట వలన "తేన మాయా సహస్రం తత్ శంబరస్య ఆశుగామినా। బాలస్య రక్షతా దేహం ఏకైకత్వేన సూదితమ్।।" (విష్ణు. పు. 1-19-20) (అనగా బాలుడైన ప్రహ్లాదుని శరీరమును రక్షించుటకు త్వరగా వెళ్ళగల ఆ చక్రముతో, శంబరాసురుడు ప్రహ్లాదుని మీద వేసిన సహస్రాధికమైన మాయలు ఒక్కొక్కటిగా నాశనము చేయబడినవి) అని సుదర్శనము వలన నశించునవిగా ఆశ్చర్యకరమైన హింసాప్రవృత్తమైన శంబరాసురుని చేష్టితముల గురించి చెప్పబడినది. అనగా మాయ యనగా ఆశ్చర్యకరమైన

చేష్టితములని తెలియవలెను. అందువలన "ఈ సూత్రమునందు చెప్పబడిన "మాయా" శబ్దము ఆశ్చర్యభూతమైన సృష్టి యొక్క విశేషములను తెలుపును" అని ఇచ్చట నిర్ధారించిబడుచున్నది.

ఇంతటితో సంధ్యాధికరణము ముగిసినది.

## ||తదభావాధికరణము||3-2-2||

## ||సూ.||తదభావో నాడీషు తచ్ఛ్రుతేరాత్మని చ||3-2-7||

తదభావః- స్వప్నములు లేని సుషుప్త్యవస్థ
నాడీషు- నాడుల యందును
ఆత్మని- పరమాత్మ యందును
చ- (సముచ్చయముచే) పురీతత్ నందును
(భవతి- కల్గుచున్నది)
తచ్ఛ్రుతేః- అని ఇట్లు శ్రుతులు చెప్పుట వలన

సుషుప్తి నాడుల యందును, పురీతత్తు నందును పరమాత్మ యందును కల్గునది. నాడీ, పురీతత్, బ్రహ్మములు సుషుప్తి స్థానములని కదా శ్రుతులు చెప్పుచున్నవి.

## ||సూ.||అతః ప్రబోధోఽస్మాత్||3-2-8||

అతః- పరబ్రహ్మమే సుషుప్తి స్థానమగుటను బట్టి
అస్మాత్- పరబ్రహ్మము నుండి
ప్రబోధః- మెలకువ
ఉపపద్యతే- ఉపపన్నమగుచున్నది.

పరబ్రహ్మమే సాక్షాత్తుగ సుషుప్తిస్థానమగుటచే ప్రబోధసమయమున జీవుడు పరబ్రహ్మమునుండి వచ్చుచున్నాడని శ్రుతి వాక్యము తెల్పుటయును సంభవమే యగును.

జీవుని స్వప్నావస్థ గురించి వెనుకటి అధికరణమున విచారించబడినది. ఈ అధికరణమున జీవుని నిద్రావస్థ గూర్చి విచారించబడుచున్నది.

పూర్వపక్షము/ సంశయము-

జీవుడు స్వప్నరహిత నిద్రావస్థలో నున్నపుడు, "అథ యత్రైతత్ సుప్తః సంప్రసన్నః స్వప్నం న విజానాతి, అయి తదా నాడీషు సృప్తో భవతి"(ఛాం. 8-6-3) అనగా "ఎప్పుడు అన్ని ఇంద్రియములు అణగిపోయి, బాహ్యవిషయానుభవము లేక జీవుడు స్వప్నరహితమైన నిద్రావస్థలో యుండునో, అపుడు ఆ జీవుడు నాడుల యందు ప్రవేశించుచున్నాడు" అనియూ, "అథ యదా సుప్తో భవతి యదా న కస్యచన వేద హితా నామ నాడ్యః ద్వాసప్తతిసహస్రాణి హృదయాన్ పురీతతం

అభిప్రతిష్ఠన్తే, తాభిః ప్రత్యవసృప్య పురీతతి సేతే”(బృ. 4-1-19) అనగా “ఏమియునూ తెలియక నిద్రించునపుడు హితానాడులు అనబడు 72,000 నాడుల ద్వారా వచ్చి హృదయమున నున్న పురీతత్ అను భాగమును చేరి అందు జీవుడు శయనించుచున్నాడు” అనియును, “యత్రైతత్ పురుషః స్వపితి నామ సదా సోమ్య తదా సంపన్నో భవతి”(ఛాం. 6-8-1) అనగా నిద్రించునపుడు జీవుడు చక్కగా పరమాత్మతో చేరియుండును అనియూ ఇట్లు మూడు విధములుగా శ్రుతుల యందు చెప్పబడినది. అట్లైన, జీవుడు సుషుప్త్యవస్థలో ఏ స్థానమున నుండుననునది సంశయము.

సిద్ధాంతము-

ఒక వ్యక్తి, తన గృహమున మిద్దెపై మంచము మీద పరుపుపై పండుకొనినట్లు, జీవాత్మ నాడుల యందు, పురీతత్తులో పరమాత్మతో నిద్రించునని చెప్పుకొనిన, సాక్షాత్తు పరుపుపై నిద్రించునట్లు, జీవాత్మ పరమాత్మతో కూడి యుండునట్లును, అయినను పరోక్షముగా ఆ వ్యక్తి మిద్దె, మంచములతో సంబంధము కల్గి యుండునట్లు జీవాత్మ కూడ పరోక్షముగా నాడులతోను, పురీతత్తు తోను సంబంధము కల్గి యుండుననియూ అర్థము చేసికొనుట వలన జీవాత్మ సుషుప్త్యవస్థలో సాక్షాత్తు పరమాత్మతో నుండునట్లును , నాడులతోను, పురీతత్ తోను పరోక్ష సంబంధము కల్గి యుండుననియూ తెలియుచున్నది.

## 299. స్థానం జంతోః సుషుప్తౌ శ్రుతిరనియమతో వక్తి నాడ్యః పురీతత్

## 299. స్థానం జంతోః సుషుప్తౌ శ్రుతిరనియమతో వక్తి నాడ్యః పురీతత్ హార్దం బ్రహ్మేతి తస్మాదిహ భవతు మిథో నైరపేక్షాద్వికల్పః। తన్న ప్రాసాద ఖట్వా శయనవదుపకృత్యంతరైః యోజితానామ్ పక్షే పక్షే వికల్పః క్రమఘటిత చతుర్ధోషయుక్తో న యుక్తః॥

శ్రుతి- అపౌరుషేయమైన శ్రుతి
జంతోః- ప్రాణులకు
సుషుప్తౌ స్థానమ్- సుషుప్త్యవస్థ యందు
నాడ్యః- ఆధారస్థానమైన “హితా” యను పేరు గల 72,000 నాడులను
పురీతత్- నాడులకు మూలమైన స్థానవిశేషమును
హార్దం బ్రహ్మ- హృదయమున దివ్యమంగళవిగ్రహ విశిష్టుడై స్థాపితుడైన పరబ్రహ్మమును
ఇతి-ఈ ప్రకారముగా
అనిమియతో వక్తి- ఇది ఒకటే స్థానమని నిర్ధారించక, కొన్ని నాడియందనియు, కొన్ని పురీతత్ నందనియూ, కొన్ని పరబ్రహ్మమునందనియూ ప్రతిపాదించుచున్నవి.
తస్మాత్- ఇట్లు ఒక నియమము లేక సామాన్యముగా చెప్పుట వలన
మిథోనైరపేక్ష్యాత్- నాడులు, పురీతత్, పరబ్రహ్మము ఒకదానిని మఱి యొకటి అపేక్షించక, స్వతంత్రమైనవగుట వలన,
ఇహ- ఈ సుషుప్తి యందు
వికల్పః భవతు- ఏ నియమము లేక కొన్ని సార్లు నాడులయందు అథవా పురీతత్ లేదా పరబ్రహ్మమునందనియూ చెప్పుచున్నవి అని ఇట్లు తలచినచో
తన్న- అది అయుక్తము

ప్రాసాద ఖట్వా శయనవత్- ఒక వ్యక్తి మొదట గృహము, దానిపై మంచము దానిపై పరుపుపై పండుకొనినట్లు
ఉపకృత్యం తరైః- విలక్షణమైన ఉపకారవిశేషణములచే
యోజితానామ్- కూడియున్న నాడులు, పురీతత్, పరబ్రహ్మముల
పక్షే పక్షే- వికల్పమునకు అపేక్ష లేనట్టి ప్రత్యేకమైన
క్రమఘటిత చతుర్దోషయుక్తః- క్రమముగా అనుష్ఠానపర్యాత్మకముగా సంభవించు నాల్గుదోషములచే(ఫలసాధ న ప్రతిపత్తి బాధ, అనుష్ఠాన బాధ, అపూర్వోత్పత్తిత్మకముగా సంభవ బాధ, ఫలబాధ యని నాలుగు దోషములు శ్రుతప్రకాశిక యందు చెప్పబడినవి. ఆ వివరములు ఇచట ఈయబడలేదు) కూడియున్నవాడగుటవలన
వికల్పః న యుక్తః- ఏదో ఒకదాని యందే శయనించుననుట అయుక్తము గత్యభావమున వికల్పమును స్వీకరించవలెను తప్ప, ప్రకృతమున సమస్తమును సంఘటించుట యందు శాస్త్రసమ్మతి యుండుట వలన అనగా గృహము, మంచము, పరుపు అనినట్లు మూడును సంయుక్తముగా సంభవించుట వలన ఏదో ఒకదానిని మాత్రమే వికల్పముగా స్వీకరించుట అయుక్తమగును.
అపౌరుషేయమైన శ్రుతి
ప్రాణులకు సుషుప్త్యవస్థ యందు ఆధారస్థానమైన “హితా” యను పేరు గల 72,000 నాడులను, నాడులకు మూలమైన స్థానవిశేషమును అనగా పురీతత్ ను, హృదయమున దివ్యమంగళవిగ్రహవిశిష్టుడై స్థాపితుడైన పరబ్రహ్మమును
ఈ ప్రకారముగా సుషుప్త్యవస్థలో జీవాత్మకు ఇది ఒకటే స్థానమని నిర్ధారించక, కొన్ని శ్రుతి వాక్యములు నాడి యందనియు, కొన్ని పురీతత్ నందనియూ, కొన్ని పరబ్రహ్మమునందనియూ ప్రతిపాదించుచున్నవి. ఇట్లు ఒక నియమము లేక సామాన్యముగా చెప్పుట వలన
నాడులు, పురీతత్, పరబ్రహ్మము ఒకదానిని మఱి యొకటి అపేక్షించక, స్వతంత్రమైనవగుట వలన, ఇట్లు సుషుప్తి యందు
ఏ నియమము లేక కొన్ని సార్లు నాడులయందు అథవా పురీతత్ లేదా పరబ్రహ్మమునందునూ జీవాత్మ యుండునని చెప్పినచో అది అయుక్తమగును.
ఒక వ్యక్తి ఒక గృహములో, దానిపై మంచము దానిపై పరుపు ఉండి ఆ పరుపు పైన పండుకొనినట్లు విలక్షణమైన ఉపకారవిశేషణములచే
అనగా నాడులు, పురీతత్, పరబ్రహ్మముల
ప్రత్యేక ప్రత్యేకముగా కూడి యుండిన సంభవించు నాల్గుదోషములచే (ఫలసాధన ప్రతిపత్తి బాధ, అనుష్ఠాన బాధ, అపూర్వోత్పత్తి సంభవ బాధ, ఫలబాధ యని నాలుగు దోషములు శ్రుతప్రకాశిక యందు చెప్పబడినవి. ఆ వివరములు ఇచట ఈయబడుటలేదు) జీవాత్మ ఏదియో ఒకదానియందు శయనించుననుట అయుక్తము. గత్యభావమున వికల్పమును స్వీకరించవలెను తప్ప, గత్యంతరమున్న స్థలములలో వికల్పమును అంగీకరించుట న్యాయము కాదని ఆర్యోక్తి. ప్రకృతమున నాడులు, పురీతత్ , పరబ్రహ్మము(ఒక వ్యక్తి గృహము, మంచము, పరుపులపై పండుకొనెను అనినట్లు) అను మూడును సంయుక్తముగా సంభవించుట వలన ఏదో ఒకదానిని మాత్రమే వికల్పముగా స్వీకరించుట అయుక్తమగును. అనగా ఏదియో ఒక వికల్పమునే స్వీకరించుట దోషమగుననియు , మూడింటిని సంయుక్తముగా స్వీకరించి పరబ్రహ్మముతో ప్రత్యక్షముగా కూడియుండుననియు , మిగిలిన వాటితో పరోక్షముగా కూడియుండుననియు తెలియవలెనని భావము.

ఇంతటితో "తదభావాధికరణము" ముగిసినది.

## ||కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణము||3-2-3||

## ||సూ.|| స ఏవ తు కర్మానుస్మృతిశబ్దవిధిభ్యః||3-2-9||

తు- పూర్వపక్షమయుక్తము.
కర్మానుస్మృతిశబ్దవిధిభ్యః- కర్మము వలనను, స్మరణము వలనను, శ్రుతి వలనను, బ్రహ్మవిద్యాదులవలనను,
స ఏవ- పూర్వము నిద్రించిన జీవుడే
(పునరుత్తిష్ఠతి- మరల లేచుచున్నాడు.)

పూర్వము సుషుప్తిని పొందిన జీవుడే మరల మేల్కొనుచున్నాడని కర్మము వలనను, స్మరణము వలనను, శ్రుతుల వలనను బ్రహ్మవిద్యా విధుల వలనను తెలియుచున్నది.

వెనుక అధికరణమున జీవుడు సుషుప్త్యవస్థలో పరమాత్మతో కూడి యుండునని చెప్పబడినది. ఈ అధికరణమున నిద్రించుటకు
ముందును, తదనంతరమును ఆ జీవుడు ఒక్కడేనా, వేఱ్వేఱా అను విషయము చర్చించబడుచున్నది.

పూర్వపక్షము- అట్లు సుషుప్త్యవస్థలో పరమాత్మతో కూడియున్న జీవుడు ముక్తునితో సమానము కనుక, అతడు మరల తిరిగి లీలావిభూతికి రాజాలడు. అందువలన, ఆ నిద్రనుండి తిరిగి మేల్కొను జీవుడు వేఱొక జీవుడు కావలెను.

సిద్ధాంతము- కర్మ, స్మరణము, శ్రుతులు, బ్రహ్మవిద్యావిధుల వలన సుషుప్త్యవస్థలోనున్న జీవుడును, తదనంతరము ఆ నిద్రనుండి లేచిన జీవుడును వేఱు కాదని తెలియుచున్నది.

కర్మము- నిద్ర పోవువాని పూర్వకర్మఫలములనే, నిద్ర నుండి లేచిన వాడు అనుభవించ వలసి యుండును. లేకున్న ఒకరి కర్మఫలము వేఱొకరు అనుభవించవలయనను దోషము సంభవించును.

స్మరణము- నిదురకు ముందు విషయ, ఆలోచనల స్మరణమే నిదుర నుండి లేచిన పిదప కూడ కొనసాగును. కనుక నిద్ర నుండి లేచిన జీవుడు వేఱు కాజాలడు.

శ్రుతి వాక్యములు- "త ఇహవ్యాఘ్రో వా సింహో వా వృకో వా కీటో వా ....యద్యద్భవన్తి తథా భవన్తి"(ఛాం. 6-10-2) అనగా "జీవులు పులి, సింహము, తోడేలు, పంది, పురుగు, పక్షి, ఈగ, దోమ అను ఏ శరీరమున నిద్రించుచున్నారో ఆ శరీరముతోనే మరల లేచుచున్నారు" ఇత్యాది వేదవాక్యములు నిద్రించిన జీవుడే మరల నిద్ర నుండి మేల్కొనుచున్నాడు" అని నిర్ధారించు చున్నవి.
బ్రహ్మవిద్యావిధులు- మోక్షమును పొందుటకు వేదవాక్యములలో చెప్పబడిన విధులు నిద్రించినవాడే ముక్తుడైనచో వ్యర్థములగును.

పై కారణముల వలన, నిద్రావస్థ కన్న మోక్షావస్థ విలక్షణమైనది అని తెలియుచున్నది. కనుక, నిద్రించిన పిదప మేల్కొనిన జీవుడు, నిద్ర కన్న ముందు జీవుని కన్న భిన్నుడు కాదు.

## 300. ముక్తి బ్రహ్మణ్యపీతిర్జహదసుఖగణా తాదృశీయం సుషుప్తిః

**300. ముక్తి బ్రహ్మణ్యపీతిర్జహదసుఖగణా తాదృశీయం సుషుప్తిః**
**శ్రుత్వైవ ఖ్యాప్యతేతస్తదను తనుభృదుద్బుధ్యమానస్తతోऽన్యః|**
**మైవం కర్మానువృత్తేః స్మరణ నియమతః పూర్వ ఏవేతి శబ్దాన్**
**మోక్షోపాయాదిశిష్టేః స్వపదనువదనాత్ ప్రాచ్య ఏవ ప్రబుద్ధః||**

ముక్తిః- ముక్తి
జహదసుఖగణా- దుఃఖ సమూహము నుండి విడువబడినదే అగును.
బ్రహ్మణి ఆపీతి- పరబ్రహ్మము నందు లయమైనదే అగును.
ఇయం సుషుప్తిః తాదృశీ- ఈ సుషుప్తి అట్టిదే అయినది
శ్రుత్వైవ- శ్రుతి యందే "సతా సౌమ్య తదా సంపన్నో భవతి", "స్వమ్ ఆపీతో భవతి" అని ముక్తి శ్రుతికి సమానమైన అర్థమును పొంది యున్నట్లు
ఖ్యాప్యతే- ఈ సుషుప్త్యవస్థ ప్రతిపాదించబడినది.
అతః- బ్రహ్మ సంపత్తి రూపమైన అర్థమును చెప్పుట వలన అట్లే బ్రహ్మము నందు ప్రలీనమైన వాడు పునరావృత్తి పొందకుండుట వలన
తదను- సుషుప్తి అనంతరము
ఉద్బుధ్యమానః- మేల్కొనిన
తనుభృత్- జీవాత్మ
తతో అన్యః- సుషుప్తికి ముందు జీవాత్మ కన్న భిన్నము అని అభిప్రాయపడినచో
మైవమ్- అది అయుక్తము.
కర్మానువృత్తేః- సుఖదుఃఖముల అనుభవమునకు కారణమైన పూర్వకర్మఫలములే ఆనువృత్తి యగుట వలనను
స్మరణ నియమితః- నిదురపోయిన నేనే ఇపుడు మేల్కొంటిని" అని జ్ఞప్తికి తెచ్చుకొను కారణమునను
పూర్వ ఏవేతి శబ్దాత్- మొదట నిదురపోయిన వాడే మేల్కొనినాడు అను అర్థమునిచ్చు "తే ఇహ వ్యాఘ్రో వా సింహో వా ....యద్యద్భవంతి తథా భవంతి" అను శ్రుతి వచనకారణమునను
మోక్షోపాయాది శిష్టేః- మోక్షమును పొందుటకు అనుష్ఠించవలసిన ఉపాసనలను దానికి అంగములైన నియమవిధులను శాస్త్రము విధించుట చేతను, అనగా
నిద్ర పోయిన వ్యక్తి ముక్తుడగుననినచో, ప్రయత్నమే లేక మోక్షము కల్గునట్లగుట వలన ఆయా మోక్షోపాయములను విధించుట నిరర్థకమగుట వలననూ
స్వపదనువదనాత్- "నాహం ఖలు అయం ఏవం సంప్రత్యాత్మానం జానాతి అయం అహమస్మీతి నో ఏవ ఇమాని భూతాని వినాశమేవ ఆపితో భవతి నాహమత్ర భోగ్యమ్ పశ్యామి" అని శ్రుతి యందు చెప్పబడి యుండుట వలననూ
ప్రబుద్ధః- నిద్ర నుండి మేల్కొనిన వ్యక్తి
ప్రాచ్య ఏవ- సుషుప్తికి ముందున్న వ్యక్తియే తప్ప భిన్నుడు కాదు.
ముక్తి యనగా దుఃఖ సమూహము నుండి విడివడి
పర బ్రహ్మము నందు లయమగుట కదా. ఈ సుషుప్తి కూడ అట్టి స్థితియే నని
తెలియుచున్నది. శ్రుతి యందే ."సతా సౌమ్య తదా సంపన్నో భవతి", "స్వమ్ ఆపీతో భవతి" అని ముక్తికి సమానమైన అర్థమును పొంది యున్నట్లు ఈ సుషుప్త్యవస్థ ప్రతిపాదించబడినది. ఇట్లు
సుషుప్తి యనగా బ్రహ్మ సాయుజ్య రూపమైన అర్థమును చెప్పబడుట వలనను, అట్లే బ్రహ్మము నందు ప్రలీనమైన వాడు పునరావృత్తి పొందకుండుట వలనను

సుషుప్తి అనంతరము. మేల్కొనిన జీవాత్మ
సుషుప్తికి ముందు జీవాత్మ కన్న భిన్నము అని అభిప్రాయపడినచో అది అయుక్తము.
సుఖదుఃఖముల అనుభవమునకు కారణమైన పూర్వకర్మఫలములే ఆనువృత్తి యగుట వలనను
" నిదురపోయిన నేనే ఇపుడు మేల్కొంటిని" అని అట్లు నిదురపోయిన వ్యక్తి జ్ఞప్తికి తెచ్చుకొను కారణమునను
మొదట నిదురపోయిన వాడే మేల్కొనినాడు అను అర్థమునిచ్చు "తే ఇహ వ్యాఘ్రో వా సింహో వా ....యద్యద్భవంతి తథా భవంతి" అను శ్రుతి వచనకారణమునను
మోక్షమును పొందుటకు అనుష్ఠించవలసిన ఉపాసనలను దానికి అంగములైన నియమవిధులను శాస్త్రము విధించుట చేత
నిద్ర పోయిన వ్యక్తియే ముక్తుడగుననినచో, శాస్త్రమునందు విధించబడిన విధులను నిర్వర్తించు ప్రయత్నమే లేక మోక్షము కల్గునట్లగుట వలన శాస్త్రమునందు ఆయా మోక్షోపాయములను విధించుట నిరర్థకమగుట వలననూ "నాహం ఖలు అయం ఏవం సంప్రత్యాత్మానం జానాతి అయం అహమస్మీతి నో ఏవ ఇమాని భూతాని వినాశమేవ ఆపీతో భవతి నాహమత్ర భోగ్యమ్ పశ్యామి" అని శ్రుతి యందు చెప్పబడి యుండుట వలననూ
నిద్ర నుండి మేల్కొనిన వ్యక్తి
సుషుప్తికి ముందున్న వ్యక్తియే తప్ప భిన్నుడు కాదు అని తెలియుచున్నది.

## 301.జీవానాదిత్యమూచే దృపదనుకరణం క్షేప్స్యతే చాపవర్గే

**301.జీవానాదిత్యమూచే దృపదనుకరణం క్షేప్స్యతే చాపవర్గే**
**స్వర్గాద్యర్థప్రవృత్తిః శ్రుతినయవిదితా సౌగతాద్యాశ్చ భగ్నాః|**
**కల్పాంతేప్యేకతోక్తిర్నియమిత విషయా నామరూపప్రహాణాత్**
**భూయశ్చింతా సుషుప్తేః ప్రలయసమదశా సంజిహాసాదిసిద్ధ్యై||**

జీవానాదిత్యమ్- జీవాత్మ నిత్యత్వమును
ఊచే- "ఆత్మా శ్రుతేః నిత్యత్వాచ్చతాభ్యః", "న కర్మ అవిభాగాదితిచేత్", ఇత్యాది సూత్రముల చేత సూత్రకారులు ప్రతిపాదించుచున్నారు, "అనాదిత్వాత్' అనియును సూత్రకారులు చెప్పెదరు,
అపవర్గే- మోక్షదశ యందు
దృషదనుకరణం చ- శిలకు సమానముగా ఉండుటను అనగా సమస్త విశేషగుణములును నాశనమగుట వలన జీవాత్మ శిల వలె ముక్తావస్థ యందుండునను వైశేషికుల కల్పన
క్షేప్స్యతే- నాల్గవ అధ్యాయపు నాల్గవ పాదమునందు "బ్రాహ్మణ జైమినిః" ఇత్యాది సూత్రములచే నిరాకరించబడినది.
స్వర్గాద్యర్థప్రవృత్తిః- జీవులు నిత్యులు అని ప్రతిపాదించబడుట వలన కాలాంతరమున కల్గు స్వర్గాది సాధనములైన జ్యోతిష్టోమాది కర్మలందు ప్రవర్తించుట అయినను
శ్రుతి నయ విధితా- శ్రుతి ప్రతిపాదించిన నిత్యత్వ పూర్వకముగా పూర్వమీమాంసా శాస్త్రపు న్యాయముల కారణముగా స్పష్టముగా తెలియవచ్చును,
సౌగతాద్యాశ్చ- క్షణికవాదులైన బౌద్ధాదుల విషయమున
భగ్నాః- "అనుస్మృతేశ్చ" ఇత్యాది సూత్రములచే బౌద్ధమతమును నిరాకరించి జీవుని నిత్యత్వమును సూత్రకారులు ప్రతిపాదించి యున్నారు
కల్పాంతేపి- ప్రళయదశ యందు కూడ
ఏకతోక్తిః- "సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్ ఏకమేవ అద్వితీయమ్" ఇత్యాది శ్రుతులచే తెలియవచ్చు బ్రహ్మము ఒక్కటే యున్నదను వాక్యములు కూడ

నామరూప ప్రహాణాత్- నామరూపములను ఆ దశ యందు జీవాత్మ బ్రహ్మతో ఐక్యమగునని భావము కాదు, అందువలన
నియమిత విషయా- చిదచిత్తులు పరబ్రహ్మమును వదలి వ్యవహారము చేయుటకు తగని సంశ్లేషమును మాత్రము ఈ ఏకతోక్తి ప్రతిపాదించును. అనగా, చిదచిత్తులు, పరమాత్మను విడచి వేఱుగా యుండజాలవని దాని భావము.
సుషుప్తేః భూయః- ఈ ప్రకరణమున సుషుప్తిని చెప్పునపుడు మరల
చింతా- జీవాత్మ విచారము
ప్రళయసమదశా- సంజిహాసాది సిద్ధ్యై- ముక్తి యందు జీవునికి వైశేషికులు ఏ స్థితిని కల్పించి చెప్పెదరో అట్టి దశ హేయమని నిందించుటను సాధించుటకే యగును.
జీవాత్మ నిత్యత్వమును
"ఆత్మా శ్రుతేః నిత్యత్వాచ్చతాభ్యః", "న కర్మ అవిభాగాదితిచేత్", ఇత్యాది సూత్రముల చేత సూత్రకారులు ప్రతిపాదించుచున్నారు. "అనాదిత్వాత్' అని కూడ సూత్రకారులు చెప్పెదరు.
మోక్షదశ యందు
శిలకు సమానముగా ఉండుటను అనగా సమస్త విశేషగుణములును నాశనమగుట వలన జీవాత్మ శిల వలె ముక్తావస్థ యందుండునను వైశేషికుల కల్పన ఈ బ్రహ్మసూత్రముల నాల్గవ అధ్యాయపు నాల్గవ పాదమునందు "బ్రాహ్మణ జైమినిః" ఇత్యాది సూత్రములచే నిరాకరించబడినది.
జీవులు నిత్యులు అని ప్రతిపాదించబడుట వలన కాలాంతరమున కల్గు స్వర్గాది సాధనములైన జ్యోతిష్టోమాది కర్మలందు ప్రవర్తించుట అయినను శ్రుతి ప్రతిపాదించిన నిత్యత్వ పూర్వకముగా పూర్వమీమాంసా శాస్త్రపు న్యాయముల కారణముగా స్పష్టముగా తెలియవచ్చును,
క్షణికవాదులైన బౌద్ధాదుల విషయమున,
"అనుస్మృతేశ్చ" ఇత్యాది సూత్రములచే బౌద్ధమతమును నిరాకరించి జీవుని నిత్యత్వమును సూత్రకారులు ప్రతిపాదించి యున్నారు.
ప్రళయదశ యందు కూడ
"సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్ ఏకమేవ అద్వితీయమ్" ఇత్యాది శ్రుతులచే తెలియవచ్చు బ్రహ్మము ఒక్కటే యున్నదను వాక్యములు కూడ
నామరూపములు లేని ఆ దశ యందు జీవాత్మ పరబ్రహ్మతో ఐక్యమగునని భావము కాదు, ఆ వాక్యములు
చిదచిత్తులు పరబ్రహ్మమును వదలి వ్యవహారము చేయుటకు తగనట్టి సంశ్లేషమును మాత్రము ప్రతిపాదించును. అనగా, చిదచిత్తులు, పరమాత్మను విడచి వేఱుగా యుండజాలవని దాని భావము.
ఈ ప్రకరణమున సుషుప్తిని చెప్పునపుడు మరల జీవాత్మ విచారము, ముక్తి యందు జీవునికి వైశేషికులు ఏ స్థితిని కల్పించి చెప్పెదరో అట్టి దశ హేయమని నిందించుటను సాధించుటకే యగుచున్నది.

ఇంతటితో "కర్మానుస్మృతి శబ్దవిధ్యధిణము" ముగిసినది.

## ||ముగ్ధాధికరణము||3-2-4||

## ||సూ.|| ముగ్ధేऽర్ధసంపత్తిః పరిశేషాత్||3-2-10||

ముగ్ధే-మూర్ఛాప్రాప్తుడగు జీవుని యందు

అర్థసంపత్తిః- మరణావస్థపు అర్థాంశము
(భవతి- కలుగు చున్నది), ఏలనన
పరిశేషాత్- సుషుప్త్యాద్యవస్థా చతుష్టయము కన్న మూర్చావస్థ వేరేఱు అవస్థ యగుట వలన

మూర్చావస్థ, మరణావస్థ యొక్క అర్థాంశమును కల్గి యున్నందున అది స్వప్న, జాగరణ, సుషుప్తి, మరణాద్యవస్థల కన్న వేఱైనది.
వెనుక అధికరణములలో జీవుని జాగ్రదావస్థ, స్వప్నావస్థ, నిద్రావస్థల గూర్చి విచారించబడినది. ఇందు జీవుని మూర్చావస్థ మిగిలిన అవస్థలలో నొకటియా, లేక భిన్నమైనదియా అను విషయము విచారించబడుచున్నది.

పూర్వపక్షము-

నిద్రాద్యవస్థలలో, నిద్ర లేక మరణావస్థ ఒకే విధముగా నుండుట వలన మూర్చావస్థ కూడ వీటిలో ఒకటి యని చెప్పుకొనుట యుక్తము కనుక, అది వేఱొక అవస్థ కాదు అని
పూర్వపక్ష భావము.

సిద్ధాంతము-

మూర్చ నందిన వాని అవస్థ మరణావస్థలో సగమగును. ఏలననగా, జాగరణ, స్వప్నావస్థలలో జ్ఞానముండును. మూర్చావస్థలో జ్ఞానము లేదు. మరియు, ఇది నిమిత్తభేదము వలనను, ఆకారభేదము వలనను సుషుప్తి, మరణావస్థలలో నొక్కటి కాదు. భరింపరాని అవస్థ వలన మూర్చ కల్గును. ఇట్టి మూర్చదశ, సుషుప్త్యాద్యవస్థల కన్న వేరైనదగుట వలన మరణావస్థ యందు అర్థాంశమనదగును. సర్వ ప్రాణులతోడను, శరీరము తోడను, సంబంధము విడచి పోవుట మరణమనబడును. జీవునకు సూక్ష్మ ప్రాణదేహములతో సంబంధము కల్గి యుండుట మూర్చ యనబడును.
ఇట్లు మూర్చావస్థ తక్కిన అవస్థలకు భిన్నమై యుండును.

## 302. జాగ్రత్ స్వప్నౌ న బాహ్యావగమ విరహితౌ శ్వాసపూర్ణాసుషుప్తిః

**302. జాగ్రత్ స్వప్నౌ న బాహ్యావగమ విరహితౌ శ్వాసపూర్ణాసుషుప్తిః**
**తస్మాన్ముగ్ధిర్మృతిః స్యాత్ ప్రశమిత శరణ ప్రాణవర్గేతి చేన్న।**
**మృత్యాదేః హేతు భేదాత్ స్థితి మతి విశయాదుత్థితేరానియత్యాత్**
**మర్తుం ప్రక్రమ్య మధ్యే విరమతి విధినేత్యత్ర తుర్యార్ధభావః॥**

జాగ్రత్ స్వప్నౌ- జాగ్రదవస్థ మఱియు స్వప్నావస్థలలో
బాహ్యావగమవిరహితౌ న- జ్ఞానము వీడదు. కాని స్వప్నావస్థ బాహ్యజ్ఞానరహితమగుట
చేత జాగృదవస్థ స్వప్నావస్థ కన్న వేఱైనది.
సుషుప్తిః శ్వాసపూర్ణా- సుషుప్త్యవస్థ ప్రాణ వ్యాపారముతో కూడి యుండును. అందువలన సుషుప్తి ముగ్ధావస్థ, అనగా మూర్చావస్థ కాదు.
తస్మాత్- ఆ కారణముగా అనగా జాగ్రదవస్థ, స్వప్నావస్థ మఱియు సుషుప్త్యవస్థలు ముగ్ధావస్థ కాని కారణమున
ముగ్ధిః- మూర్చావస్థ

ప్రశమిత కరణ ప్రాణవర్గాన్- తమ తమ వ్యాపారమలను చేయుటకు అసమర్థులగునట్లు చేసిన ఇంద్రియముల మఱియు ప్రాణాపానముల సమూహమును కల ముగ్ధావస్థ
మృతిః స్యాత్- మరణమే యగును
ఇతి చేత్- ఇట్లు సందేహించిన
న- అది అయుక్తము
మృత్యాదేః హేతు భేదాత్- మరణము మఱియు మూర్ఛ అవస్థల యందు కారణము వేఱ్వేఱు అగుట వలన
స్థితి మృతి విశయాత్- ఉనికి లేదా మరణముల గురించి సందేహముండుట వలన
ఉత్థితేః ఆనియత్వాత్- మేల్కొలుపుటయు, లేదా మేల్కొనకుండుటయు అనియతముగా నుండుట వలన
మర్తుమ్ ప్రక్రమ్య- మరణమునకు ఉపక్రమించి
విధినా- అదృష్ట విశేషము చేత
మరణించక మధ్యలో
విరమితి- మరణమునకు కారణమైన వ్యాపారము చేత నివృత్తుడగును
ఇతి- ఇట్టి స్థితి యుండుట వలన
అత్ర- మూర్చావస్థ యందు
తుర్యార్థభావః- "తుర్యా" అనగా నాల్గవ అవస్థ అయిన మరణావస్థపు అర్థభాగము జీవుడు పొందునట్లు అనుకొనవలెను. అభిఘాతము మొదలైన
వాటి చేత మూర్చావస్థ కల్గును. అప్పుడు అతడు బ్రతికియున్నాడో లేదో అను సందేహమునకు అవకాశముండును. ఎవ్వడో ఒకడు అట్లే మూర్చావస్థను పొందినవాడు మంత్రౌషధాదుల వలన మరల మేల్కొనవచ్చును లేదా మేల్కొనకయే మరణించవచ్చును. అతడు అట్లు మేల్కొనుట సర్వసాధారణము కాదు. అందువలన మూర్ఛ అర్థమరణమని చెప్పబడును.
జాగ్రదవస్థ మఱియు స్వప్నావస్థలలో జ్ఞానము వీడదు. కాని జాగ్రదవస్థలో వలె ధర్మభూతజ్ఞానప్రసారము స్వప్నావస్థలో బాహ్యముగా జరుగదు. కనుక, స్వప్నావస్థ బాహ్యజ్ఞానరహితమగుటచే
జాగృదవస్థ స్వప్నావస్థ కన్న వేఱైనది. కాని, స్వప్నావస్థ యందు మనస్సు ద్వారా మాత్రము ధర్మభూతజ్ఞానప్రసారము జరుగును. సుషుప్త్యవస్థ ప్రాణ వ్యాపారముతో కూడి యున్నను, మనస్సు ద్వారా కూడ ధర్మభూతజ్ఞానప్రసారము జరుగదు. ఇట్లు సుషుప్త్యవస్థ జాగ్రత్స్వప్నావస్థల కన్న భిన్నము. కాని, అది ముగ్ధావస్థ, అనగా మూర్చావస్థ కాదు. ఆ కారణముగా అనగా జాగ్రదవస్థ, స్వప్నావస్థ మఱియు సుషుప్త్యవస్థలు ముగ్ధావస్థ కాని కారణమున మూర్చావస్థయందు జీవులు
తమ తమ వ్యాపారమలను చేయుటకు అసమర్థులగునట్లు చేయునట్లు, అనగా, అట్టి ఇంద్రియములను మఱియు ప్రాణాపానాదుల సమూహమును కల్గి యుండు ముగ్ధావస్థ మరణమే యగును
ఇట్లు సందేహించిన
అది అయుక్తము.
మరణము మఱియు మూర్ఛ అవస్థలకు కారణము వేఱ్వేఱు అగుట వలనను,
ఉనికి లేదా మరణముల విషయమై (మూర్చావస్థ యందు) సందేహముండుట వలనను,
మేల్కొనుటయు లేదా మేల్కొనకుండుటయు అనియతముగా నుండుట వలనను మరణమునకు ఉపక్రమించి
విధి విశేషము చేత
మరణించక మధ్యలో
మరణమునకు కారణమైన వ్యాపారము నుండి మూర్చావస్థలో నున్నవాడు ఆ స్థితి నుండి నివృత్తుడగును.
ఇట్టి స్థితి యుండుట వలన

మూర్ఛావస్థ యందు
"తుర్య" అనగా నాల్గవ అవస్థ అయిన మరణావస్థపు అర్ధభాగము జీవుడు పొందునట్లు అనుకొనవలెను. అభిఘాతము మొదలైన
వాటి చేత మూర్ఛావస్థ కల్గును. అప్పుడు అతడు బ్రతికియుండునో లేదో అను సందేహమునకు అవకాశముండును. ఎవ్వడో ఒకడు అట్లే మూర్ఛావస్థను పొందినవాడు మంత్రౌషధాదుల వలన మరల మేల్కొనవచ్చును లేదా మేల్కొనకయే మరణించవచ్చును. కాని అతడు అట్లు మేల్కొనుట సర్వసాధారణము కాదు. అందువలన మూర్ఛ అర్ధమరణమని చెప్పబడును.

### 303. జంతూనామ్ జాగరాదిస్థితిషు భవతి యద్వైశసం దర్శితం తత్

## 303. జంతూనామ్ జాగరాదిస్థితిషు భవతి యద్వైశసం దర్శితం తత్

## తత్తత్ స్థానేషు యోగేऽప్యనఘ శుభగణం బహ్మ సంశోధ్యతేऽత్ర|
## సంసర్గక్యాది మూలాన్ పరిహరతి తతో దోష వర్గానుభాభ్యామ్
## హీనత్వౌదార్యహానీ పరమపనయతే నీతియుగ్మేన నేతుః||

జంతూనామ్ జాగరాది స్థితిషు- ప్రాణులకు జాగ్రదావస్థ, స్వప్నావస్థ, సుషుప్త్యవస్థల యందు
యత్ వైశసంభవతి- దేని గురించి దుఃఖము సంభవించునో
తద్దర్శితమ్- అది మొదలు ఈ నాలుగు అధికరణముల యందు
తత్తత్ స్థానేషు- హేయతమమైన ఆ అన్ని అవస్థల యందునూ
యోగేऽపి- (పరమాత్మ) అంతర్యామియై సంబంధించిననూ
అనఘ శుభగుణమ్- దోషరహితమును, కల్యాణగుణ పరిపూర్ణమును అయిన
బ్రహ్మ- పరబ్రహ్మ గురించి
సంశోధ్యతే- సందేహములను పరిహరించి గుణప్రతిపాదన వలన స్పష్టముగా నిరూపించబడినది.
తతః- జీవదోషములను చెప్పిన
అనంతరము
ఉభాభ్యామ్- ఉభయ లింగాధికరణము, అహికుండలాధికరణము అను రెండు అధికరణముల వలన
సంసర్గ్యక్యాది మూలాన్ దోషవర్గాన్- దోషయుక్తముతో సంసర్గమును పొంది యుండుట వలన వచ్చు దోషములు
పరిహరతి- శ్రుతియందు ప్రతిపాదితమైన బ్రహ్మ స్వభావము గూర్చి వివరణ వలన నిరాకరించబడుచున్నవి.
పరమ్- దాని తరువాత
నీతి యుగ్మేన- రెండు అధికరణములతో
నేతుః- పరమాత్మ యొక్క
హీనత్వౌదార్య హానీ- హీనత్వమును ఔదార్యము లేకయుండుటయును
పరిహరతి- నిరాకరించబడినవి. అనగా అన్నిటికన్న శ్రేష్ఠమైన స్వభావమును నిరతిశయమైన ఔదార్యభావమును బ్రహ్మము కల్గి యుండునని ప్రతిపాదించబడుచున్నది.
ఈ పాదమున మొదటి నాల్గు అధికరణములు ఒక పేటిక. ఇక, తరువాత నాల్గు అధికరణములు మఱియొక పేటిక. సూత్రకారులు మొదటి పేటిక యందు జీవాత్మ దోషములను తెలియఁజేసి రెండవ పేటిక యందు పరమాత్మ ఉభయలింగత్వమును సూత్రకారులు సమర్థించుచున్నారు.
ప్రాణులకు జాగ్రదావస్థ, స్వప్నావస్థ, సుషుప్త్యవస్థల యందు దేని గురించి దుఃఖము సంభవించునో అది మొదలుకొని, ఈ నాలుగు అధికరణముల యందు

హేయతమమైన ఆ అన్ని అవస్థల యందునూ (పరమాత్మ) అంతర్యామియై సంబంధించియున్ననూ,
దోషరహితమును, కల్యాణగుణ పరిపూర్ణమును అయిన ఆ పరబ్రహ్మము గురించి కల్గు సందేహములను పరిహరించి గుణప్రతిపాదన చేయుట వలన ఆ విషయము స్పష్టముగా నిరూపించబడినది. ఇట్లు
జీవదోషములను చెప్పిన
అనంతరము
ఉభయ లింగాధికరణము, అహికుండలాధికరణము అను రెండు అధికరణముల వలన
దోషయుక్తమైన దానితో సంసర్గమును పొంది యుండుట వలన పరబ్రహమమునకు వచ్చుటకు అవకాశము గల దోషములు శ్రుతియందు ప్రతిపాదితమైన బ్రహ్మ స్వభావము గూర్చి ప్రోక్తమైన వివరణముల వలన నిరాకరించబడుచున్నవి.
దాని తరువాత రెండు అధికరణములతో పరమాత్మ యొక్క హీనత్వ, ఔదార్యరాహిత్యాదులు
నిరాకరించబడినవి. అనగా పరమ శ్రేష్ఠమైన స్వభావమును, నిరతిశయమైన ఔదార్యభావమును, సకల కళ్యాణగుణాకరత్వమును, నిఖిల హేయ ప్రత్యనీకత్వమును బ్రహ్మము కల్గి యుండునని ప్రతిపాదించబడుచున్నది.

ఇంతటితో ముగ్ధాధికరణము ముగిసినది.

## ||ఉభయలింగాధికరణము||2-3-5||

## ||న స్థానతోఽపి పరస్యోపలింగం సర్వత్ర హి||3-2-11||

పరస్య-పరమాత్మకు
స్థానతోఽపి- పృథివ్యాది స్థానసంబంధము వలనను
(దోషః- దోషము)
న- సంభవింపదు
హి- ఏలనన
సర్వత్ర- శ్రుతి, స్మృతుల యందతటను
ఉభయలింగమ్- (పరబ్రహ్మము) నిరస్త నిఖిల దోషుడుగను, కళ్యాణగుణాకరుడుగను వినబడుట వలనను

పరమాత్మకు పృథివ్యాదులతో సంబంధమున్నను అందుండు దోషములెంత మాత్రము అతనికి చెందవు. ఏలనన, పరమాత్మ దోషములు లేనివాడనియు, కళ్యాణగుణాకరుడనియు శ్రుతి, స్మృతిలందంతటను చెప్పబడుచున్నాడు కదా!

## ||సూ.|| భేదాదితి చేన్న ప్రత్యేకమతద్వచనాత్||3-2-12||

భేదాత్- అవస్థాభేదము వలన (అపురుషార్థయోగః-దోషసంబంధము
సంభవతి- కలుగుచున్నది)
ఇతి చేత్- ఇట్లు అనినచో
న- అది సరికాదు, ఏలనన
ప్రత్యేకమ్- ప్రతి పర్యాయము
అతద్వచనాత్- దోష సంబంధమును నిషేధించుట వలన

అంతర్యామి బ్రాహ్మణమున ప్రతి పర్యాయము బ్రహ్మమునందు దోష సంబంధమును నిషేధించుట వలన బ్రహ్మమునకు దేవాది శరీరసంబంధరూపమగు అవస్థాభేదమును బట్టి యుండు దోషసంబంధము లేదు.

## ||సూ.||అపి చైవమేకే||3-2-13||

అపి చ- మఱియు
ఏకే- కొన్ని శాఖల వారు
(అధీయతే- పఠించుచున్నారు)

కొన్ని శాఖల వారు ఈ విధముగా పఠించుచున్నారు

## ||సూ.|| అరూపవదేవ హి తత్ప్రధానత్వాత్||3-2-14||

తత్- బ్రహ్మము
అరూపదేవ- రూపరహితమైన దానివంటిదే, ఏలననగా
ప్రధానత్వాత్- నామ రూపములను కలుగ జేయునది యగుటచే బ్రహ్మము ప్రధానమైనందున

బ్రహ్మము సకల పదార్థములలో యుండునదగుటచే బ్రహ్మము ప్రధానమైనందున

బ్రహ్మము సర్వపదార్థములలో యుండునదగుటచే అది వాని రూపము గలదైనను, నిజమునకది రూపము లేనిదాని వంటిదే. బ్రహ్మము వానికి నామరూపములను కలుగ జేయునదగుటచేతనే ప్రధానమైనది.

## ||సూ.|| ప్రకాశవచ్చావైయర్థ్యాత్||3-2-15||

అవైయర్థ్యాత్- శ్రుతి వాక్యము వ్యర్థము కాకుండుటకై
ప్రకాశవచ్చ- బ్రహ్మము ప్రకాశస్వరూపమని అంగీకరించినట్లు,("సత్యసంకల్పః.." ఇత్యాది వాక్యములు వ్యర్థము కాకుండుటకై బ్రహ్మము ఉభయలక్షణుడని యంగీకరించవలెను.)

"సత్యం జ్ఞానమ్..." ఇత్యాది శ్రుతి వాక్యములు వ్యర్థము కాకుండుటకు బ్రహ్మము ప్రకాశస్వరూపమని యంగీకరించినట్లు,"సత్య సంకల్పః" ఇత్యాది శ్రుతి వాక్యములు వ్యర్థము గాకుండుటకై బ్రహ్మము ఉభయ లక్షణుడనియు యంగీకరించవలెను.

## ||సూ.|| అహ చ తన్మాత్రమ్||3-2-16||

తన్మాత్రమ్- ప్రకాశ స్వరూపమాత్రమును
ఆహ చ- శ్రుతి చెప్పుచున్నది.

"సత్యమ్ జ్ఞానమనంతం బ్రహ్మ" ఇత్యాది శ్రుతి వాక్యము ప్రకాశస్వరూప మాత్రమును తెల్పుచున్నది.

## ||సూ.|| దర్శయతి చాథో అపి స్మర్యతే||

దర్శయతి చ- ఉపనిషత్సముదాయమును కల్యాణగుణాకరత్వ, నిరస్తనిఖిలదోషత్వములను తెల్పుచున్నది.
అథో- అట్లే
స్మర్యతే అపి- స్మృతి యందును తెల్పబడినది.

శ్రుతి, స్మృతులును పరమాత్మ కల్యాణగుణాకరత్వ, నిరస్త నిఖిలదోషత్వములను తెల్పుచున్నవి.

## ||సూ.|| అత ఏవ చోపమా సూర్యకాదివత్||3-2-18||

అత ఏవ చ- అందువలననే
సూర్యకాదివత్- జలస్థసూర్యప్రతిబింబము వంటివాడనెడి
ఉపమా- సామ్యము
(క్రియతే-చేయబడుచున్నది)

కనుకనే బ్రహ్మము జలమున కన్పించు సూర్యప్రతిబింబాదులతో పోల్చ బడుచున్నాడు.

## ||సూ.|| అంబువదగ్రహణాత్తు న తథాత్వమ్|| 3-2-19||

అంబువత్- జలమునందు(సూర్యుని వలె)
అగ్రహణాత్తు-పృథివ్యాదులందు పరమాత్మ గ్రహింపబడనందున
తథాత్వమ్- జల సూర్యకాది తుల్యత్వము

న- ఉపపన్నము కాదు.

జలమునందు సూర్యుని వలెనే పృథివ్యాదులందు పరమాత్మ గ్రహింపబడకున్నందున పరమాత్మను జలసూర్యకాదులతో పోల్చుట తగదు.

## ||సూ.|| వృద్ధిహ్రాసభాక్త్వమంతర్భావాదుభయసామంజస్యాదేవందర్శనాచ్చ||2-2-20||

అంతర్భావాత్- పృథివ్యాదులలో ప్రవేశించుట వలన (ఏర్పడు)
వృద్ధిహ్రాసభాక్త్వమ్-వైపుల్యసంకోచాదిప్రాప్తి(వృద్ధి, సంకోచములను పొందుట)
(నివర్త్యతే- నివర్తింపబడుచున్నది).
ఉభయసామంజస్యాత్- రెండు విధములగు దృష్టాంతములకును ఆనుకూల్యము వలనను
దర్శనాచ్చ- అట్లు కన్పించుట వలనను
ఏవమ్- ఇట్లు నిశ్చితమగు చున్నది.

బ్రహ్మము పృథివ్యాద్యంతర్భావము వలన జల ప్రతిబింబితసూర్యుని వలె వృద్ధి, హ్రాసాది ధర్మములను పొందదని ఇంత మాత్రమే ఈ దృష్టాంతము వలన చూపబడెను. కావున దృష్టాంత దార్ష్టాంతికములకు విరోధము లేదు.

## ||సూ.||ప్రకృతైతావత్త్వం హి ప్రతిషేధతి తతో బ్రవీతి చ భూయః||3-2-21||

ప్రకృతైతావత్త్వమ్- ప్రకృతమగు మూర్తామూర్త శరీరము యొక్క పరిచ్ఛిన్నతను
ప్రతిషేధతి- నిరాకరించుచున్నది.
తతః- అందువలన
భూయః- మరల మరల
బ్రవీతి చ- చెప్పుచున్నది

"నేతి నేతి" యను శ్రుతివాక్యము ప్రకృతమగు మూర్తామూర్త శరీరము యొక్క పరిచ్ఛిన్నత్వమును నిషేధించుచున్నది. కావుననే, "అన్యత్పరమస్తి" అని మరల మరల చెప్పుచున్నది.

## ||సూ.||తదవ్యక్తమాహ హి|| 3-2-22||

తత్- బ్రహ్మము
అవ్యక్తము- ప్రమాణాంతర వేద్యము కాదని

ఆహ హి- శ్రుతి తెలుపుచున్నది

బ్రహ్మము ప్రమాణాంతరవేద్యము కాదని శ్రుతివాక్యము తెల్పుచున్నది.

## ||సూ.|| అపి సంరాధనే ప్రత్యక్షానుమానాభ్యామ్||3-2-23||

అపి- మఱియు
సంరాధనే- సర్వేశ్వరునికి అధికప్రీతిని కలుగ చేయునదియు, భక్తి యనబడునదియు అయిన ధ్యానము నందే
(అస్య- ఈ మూర్తామూర్త స్వరూపము యొక్క
సాక్షాత్కారః- సాక్షాత్కారము
భవతి- కలుగుచున్నది, ఏలనన)
ప్రత్యక్షానుమానాభ్యామ్- శ్రుతి, స్మృతుల వలన
(అవగమ్యతే- తెలియుచున్నది.)

పరమాత్మకు మిక్కిలి ప్రీతిని కల్గించు భక్తి యనబడు ధ్యానము నాచరించునపుడే అతని మూర్తామూర్త రూపము యొక్క సాక్షాత్కారము కల్గుచున్నదని శ్రుతి, స్మృతుల వలన తెలియుచున్నది.

## ||సూ. || ప్రకాశాదివచ్చావైశేష్యం ప్రకాశశ్చ కర్మణాభ్యాసాత్||3-2-24||

ప్రకాశాదివత్- పరమాత్మ యొక్క జ్ఞానానంద స్వరూపము వలె
(మూర్తామూర్త విశిష్ఠత్వమును ఒక గుణమగు విషయమై)
అవైశేష్యమ్- విశేషాభావము
(ప్రతీయతే- తెలియవచ్చుచున్నది. ఏలనన)
కర్మణి- సంరాధన కర్మమును
అభ్యాసాత్- పలు పర్యాయములొనర్చుట వలన
ప్రకాశచ్చ- జ్ఞానానందాది స్వరూపమే తెలియుచున్నది.
చ- ఈ కారణముల వలనను

పరమాత్మ యొక్క జ్ఞానానందాది స్వరూపమెట్టిదో మూర్తామూర్తస్వరూపమును అట్టిదే. విశేషము లేదు. జ్ఞానానందస్వరూపమును యోగాభ్యాసము వలన తెలియునదే కదా. ఈ కారణములచే పరిచ్ఛిన్నత్వమే నిషేధింపబడుచున్నది కాని మూర్తామూర్తస్వరూప విశిష్టత్వము నిషేధింపబడుట లేదని స్పష్టము.

## ||సూ.|| అతోఽనంతేన తథా హి లింగమ్||3-2-25||

అతః- పూర్వోక్త హేతువులచే
అనంతేన- బ్రహ్మము అనంతములగు కళ్యాణ గుణములతో కూడి యుండునది.
తథాహి- కనుకనే
లింగమ్- బ్రహ్మము ఉభయలింగమగుట సిద్ధము.

పూర్వము తెల్పిన కారణములచే బ్రహ్మము అనంత కళ్యాణ గుణవిశిష్ఠుడని తెలియు చున్నది. కనుక, బ్రహ్మము ఉభయ లక్షణుడనుట సంభవము.
వెనుక అధికరణములలో, వివిధ దశలలోనుండు జీవుని దోషములు నిరూపింపబడినవి. ఈ అధ్యాయమున ఇక ముందు, ఆ జీవుడు పరమాత్మను పొందవలెనను కోరిక కల్గుటకు, ఆ పరబ్రహ్మము దోషములు లేనిదనియూ, సమస్త కళ్యాణ గుణైకతానమనియూ నిరూపింపబడుచున్నది.

పూర్వపక్షము-

1. వెనుక అధికరణములలో చెప్పబడినట్లు, జీవుడు దోషములు కల్గి యుండుననునది స్పష్టము. అట్టిచో, వివిధ స్థితులలో నుండు జీవునితో చేరి యున్న పరమాత్మ ఆ దోషముల సంపర్కము కల్గి యుండవలెను. మాలిన్యము పూసుకొని యున్న ఒక మనుజుడు ఆ హేయతను కల్గి యుండును కదా! పరమాత్మ జీవునితో కలసి యుండునని "యః పృథివ్యామ్ తిష్ఠన్...య ఆత్మని తిష్ఠన్"(ఎవడు పృథివి యందున్నాడో, ...ఎవడు ఆత్మ యందున్నాడో... బృ.అ. 5-7) అని ఇట్లు సకల చేతనాచేతనములలో పరమాత్మ అంతర్యామియై యుండునని శ్రుతులు ముక్త కంఠమున నిర్దేశించుచున్నవి కదా.

2. పరమాత్మకు చెప్పబడినట్లే జీవునకు కూడ అపహతపాప్మత్వాది గుణములు చెప్పబడినవి. అయినను, ఆ యా శరీరములతో సంబంధము వలన, జీవునకు దోష సంపర్కము కలుగుచున్నది. అదే విధముగా, పరమాత్మ కూడా దోష సంపర్కము కల్గి యుండవలెను.

3. పరమాత్మ "అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య నామ రూపే వ్యాకరవాణి" (ఛా. 6-3-2) అనగా నేను అయిన (నన్ను అంతర్యామిగా గల) ఈ జీవునితో ప్రవేశించి ఈ చేతన పదార్థములకు నామ రూపములను ఏర్పాటు చేసిన వాడు కనుక, ఆ చేతనా చేతనములకు అట్లు అంతర్యామిగా నుండు బ్రహ్మకు కూడా దేవ, మనుష్యాదుల స్వభావమును, ఆయా నామ, రూపములతో వ్యవహరించబడుటయు కల్గును. అందువలన, జీవుని వలెనే, తదంతర్యామి అయిన పరబ్రహ్మము కూడ కర్మఫలముననుభవించ వలసి వచ్చుటయు, తత్కారణముగా, తత్తద్దోషసంపర్కము కల్గి యుండుటయును సిద్ధమగుననియే చెప్పవలెను.

4. "సత్యమ్ జ్ఞానమనంతమ్
బ్రహ్మ" (తై.ఆ. 1-1) అనగా బ్రహ్మము అసత్యము కన్నను, జడము కన్నను, పరిచ్ఛిన్నమైన దాని కన్నను భిన్నమైనదని పరమాత్మ యని శ్రుతి వాక్యములు పరబ్రహ్మమును ఎట్టి గుణమునూ లేని నిర్విశేషచిన్మాత్రముగా చెప్పుచున్నవి. ఈ విషయమే "నేతి నేతి..." అను బృహదారణ్యక శ్రుతి వాక్యములు (4-3-6) కూడ బ్రహ్మకు సర్వజ్ఞత్వ సత్యసంకల్పత్వాది గుణములైన భేదములేవియునూ లేనట్లు నిర్దేశించుచున్నవి. కనుక, అట్టి నిర్గుణమైన పరబ్రహ్మమును కళ్యాణ గుణైకతానమని చెప్పుట అయుక్తమే యగును.

5. "ఆకాశమేకం హి యథా ఘటాదిషు పృథగ్భవేత్|
తథాత్మకో హ్యనేకస్థో జలాధారేషు ఇవాంశుమాన్|

ఏక ఏవహి భూతాత్మా భూతే భూతే వ్యవస్థితః|
ఏకధా బహుధా చైవ దృశ్యతే జలచంద్రవత్|| (యా. స్మృతి) అనగా "ఏకైకమైన ఆకాశము ఎట్లు ఘటాదులలో వేఱ్వేఱుగా కాన్పడునో, అట్లే ఒకే పరమాత్మ ఎన్నో పదార్థములలో కాన్పడును. ఒకే చంద్రుడు ప్రతిఫలించినట్లు సర్వభూతాంతరాత్మ అయిన పరమాత్మ కూడ ప్రతీ వస్తువు యందునూ భిన్నరీతులలో ప్రతిఫలించుచుండును." అని చెప్పబడినది. ఇట్లైన,నీటిలో ప్రతిఫలించినపుడు ఆ జలాదులలో కాన్పడు ప్రతిబింబము యథార్థము కాదు కనుక, ఆ దృష్టాంతము అయుక్తము. అట్లు కాక, యథార్థముగా పరమాత్మ చేతనాచేతనములలో వసించినచో, వాటి దోషములు పరమాత్మకు సంక్రమించవనుట యుక్తము కాదు.

6. పై దృష్టాంతమున, జలాదులలో చంద్రుని ప్రతిబింబము కుచించుకొని పోవుట గాని, వృద్ధి పొందుట గాని సంభవము. కాని, పరమాత్మ విషయములో, ఇట్లు జరుగదు. కనుక, పై దృష్టాంతమును బట్టి జలాదులలో మాలిన్యము చంద్రునికి అంటనట్లు, చేతనాచేతనముల దోషములు వాటిలోనున్న పరమాత్మకు అంటవని చెప్పుట కూడ అయుక్తమే యగును.

7. "ద్వే వావ బ్రహ్మణో రూపే మూర్తం చామూర్తమేవ చ...(బృ. 4-3-1 నుండి 6) అనగా "బ్రహ్మమునకు స్థూల, సూక్ష్మ రూపమైన ఈ లోకము అంతయూ శరీరము. ఆతనికి దివ్య మంగళ విగ్రహము కలదు. అని ఆ విగ్రహమును చెప్పిన పిదప, మూర్తము, అమూర్తము మొదలైన రూపములేవియును లేవు, కనుక, కల్పితమైన వాటికి అధిష్ఠానమైన చిన్మాత్ర బ్రహ్మము ఒక్కటియే యథార్థము." అని కూడ శ్రుతుల యందు చెప్పబడుట వలన దోషరహిత, గుణ సహిత ఉభయలింగ పదార్థముగా పరబ్రహ్మమును నిర్వచించుట అయుక్తము.

8. పరబ్రహ్మము శాస్త్రేతర ప్రమాణముల వలన తెలియబడదని వెనుక చెప్పబడినది. కాని, ఆ శ్రుతుల యందే దానికి రూపముగా మూర్తామూర్తరూపములు చెప్పబడి, వేఱొక చోట ఆ విషయము నిరాకరించబడు చున్నది. అవే శ్రుతులు పరమాత్మను "నిర్గుణమ్ నిరంజనమ్..." ఇత్యాదిగా కూడ గుణ రహితుడని చెప్పినది. ఇట్లు పరస్పర సమన్వయము లేని శాస్త్రమును ఆధారముగా గొని, పరబ్రహ్మమును నిర్వచించుటయూ, తత్కారణముగా పరమాత్మ నిరస్తనిఖిలహేయుడనియూ, సకల కళ్యాణ గుణాకరుడనియూ నిర్ణయించుటయూ సముచితము కాజాలదు.
సిద్ధాంతము-

1. చేతనాచేతనములను శరీరముగా కల్గినను పరమాత్మకు వాటి హేయగుణ సంపర్కము కలుగదు. ఏలనన, శ్రుతుల యందు అవ్విధముగనే యుద్ఘోషించబడినది. "నిరవద్యమ్ నిరంజనమ్..(శ్వే. ఉ. 6-19) అని బ్రహ్మము హేయగుణ ప్రత్యనీకమనియు, "అపహతపాప్మా, విజరో,...,సత్యకామః, సత్యసంకల్పః" ఇత్యాది వాక్యములచే సకల కళ్యాణ గుణాకరమనియూ శ్రుతుల యందు చెప్పబడినది.

2. జీవుడు కూడ సత్య సంకల్పాది గుణములు సహజముగా కల్గియున్ననూ, కర్మ సంబంధము వలన ఆ గుణములు కప్పివేయ బడునని "పరాభిధ్యానాత్తు తిరోహితమ్" మున్నగు వాక్యములు నిష్కర్షించుచున్నవి కాని పరమాత్మ అట్టి కర్మ సంబంధము కల్గి యుండడు కనుక, ఆతనికి దోషములు సంక్రమించవు.

3. జీవుడు ప్రాకృతమైన నామరూపములను, సృష్టి కాలమున కర్మానుసారముగా పొందును కనుక, వానికి కర్మఫలములను అనుభవించుట తప్పించలేనిదే యగును. పరమాత్మ ఆ జీవ శరీరములను తన శరీరముగా కల్గి వ్యాపించడా యనిన ఆ వ్యాప్తి ఆయా శరీరములతో నున్న జీవులను, అచేతన పదార్థములను నిర్వహించుటకే యగును తప్ప, వాటి దోషములు పరమాత్మను స్పృశింపవు.

4. "సత్యమ్ జ్ఞానమనంతమ్ బ్రహ్మ" అను శ్రుతి వాక్యమునకు "సత్య ముగను,జ్ఞానముగను, అపరిచ్ఛిన్నముగను పరబ్రహ్మము యున్నది" అని అర్థము. ఇట్లే, యస్సర్వజ్ఞః సర్వవిత్" (ముం. 1-1-10), "నిరవద్యమ్"(శ్వే. 6-19) మున్నగు శ్రుతి వాక్యములు కూడ పరమాత్మ కళ్యాణ గుణాకరత్వమును, హేయ గుణ ప్రత్యనీకత్వమును తెలుపుచున్నవి. కనుక, శ్రుతులన్నియు పరమాత్మ కల్యాణ గుణాకరత్వమును, హేయప్రత్యనీకత్వమునే తెలుపుచున్నవి. "ఇచట "నిర్గుణమ్" అనిన హేయగుణ ప్రత్యనీకుడనియే అర్థము చేసికొనవలెను తప్ప గుణహీనుడని కాదు.

5. "అహమ్ కృత్స్నస్య జగతః ప్రభవః ...మత్తః పరతరమ్ నాన్యత్ కించిత్ అస్తి(భ. గీత 7-8) ఇత్యాది గీతా వాక్యములందు, ఇంకను అనేక పురాణేతిహాసముల యందును కూడ పరమాత్మ కళ్యాణ గుణాకరత్వమే చెప్పబడినది.

6. "ఆకాశమేకం ...జలచంద్రవత్" అను వాక్యము "జలాదులందు చంద్రబింబము ప్రతిఫలించినను, ఆ జలాదుల యందలి మాలిన్యము చంద్రబింబమును స్పృశించనట్లు, పరమాత్మ వివిధ చేతనాచేతనుల శరీరములలో నున్నను, వాని దోషములు పరమాత్మకు కలుగవు" అనియే స్పష్టీకరించుచున్నది. అట్లైన, నీటిలో అయథార్థమైన చంద్ర ప్రతిబింబమును చేతనాచేతనశరీరములలో యథార్థముగా నుండు పరమాత్మకు నెట్లు సామ్యము చెప్పగలమను పూర్వపక్ష వాదమునకు, ఇచ్చట రెండు పదార్థముల సామ్యత్వమును చెప్పునపుడు ఆ సామ్యత్వము సామ్యము చెప్పబడిన ధర్మమునకే వర్తించును తప్ప, తక్కిన అన్ని ధర్మములకు వర్తించనక్కరలేదు. కనుక, ఇచ్చట చంద్రప్రతిబింబ, పరమాత్మలకు సామ్యత, దోషములు అంటకుండుటకు తప్ప, అయథార్థత విషయమై కాదు.

7. "నేతి నేతి..." అను శ్రుతి వాక్యమునకు, "ఇంత మాత్రమే కాదు, ఇంత మాత్రమే కాదు" అని అర్థము కనుక, పరమాత్మకు నామ రూప గుణములు లేనట్లు అర్థము కాదు. అంతియే కాక, ఆ వాక్యశేషమున "హ్యేతస్మాదితి...సత్యమ్(బృ. 4-3-6)అనగాఈబ్రహ్మము కన్న గొప్పదైన పదార్థము వేఱొకటి లేదు, ఇది సత్యమునకు సత్యము అనియు, ఇది బ్రహ్మమునకు పేరు అనియు, చెప్పబడి యుండుట వలన పరమాత్మ సకల కళ్యాణ గుణాకరుడనియే తెలియుచున్నది.

8. "జ్ఞానప్రసాదేన ..ధ్యాయమానః(ముం. 3-1-8)" పరమాత్మను ధ్యానించు వాడు ...ఆయన కటాక్షము వలన పరిశుద్ధుడై ఆయనను చూచును" అని చెప్పబడుట వలనను, భగవద్గీతాదుల యందు "భక్త్యా త్వనన్యయా శక్యః" "నేను అనన్యమైన భక్తి చేతనే శక్యుడను" మొదలైన శాస్త్రవాక్యములందు కూడ పరమాత్మ గొప్పదనము చెప్పబడినది.

9. జ్ఞానులచేతను, మహర్షులచేతను కూడ దర్శించబడినట్లు శ్రుతులందు చెప్పబడిన పరమాత్మను గుణ , రూపములు లేనట్లు భావించుట కుదరదు.

10. పై కారణముల వలన పరమాత్మ అనంత కళ్యాణ గుణాకరుడనియు, హేయ ప్రత్యనీకుడనియు తెలియుచున్నది.
(పై విషయములు వెనుక జిజ్ఞాసాధికరణమునను, ఇతర అధికరణములను వివరించబడి యుండుట వలన ఇచ్చట ఈ విషయము సంక్షిప్తముగా నీయబడినది.)

## 304. నైర్గుణ్యమ్ నిర్గుణోక్తేర్గుణ వచనమిహా విద్యధర్మార్థవాదో

# 304. నైర్గుణ్యమ్ నిర్గుణోక్తేర్గుణ వచనమిహా విద్యధర్మార్థవాదో నైర్దోష్యం వస్తువృత్త్యా తదితరదఖిలం స్వాప్న భోగాదితుల్యమ్| ఇత్థం జీవేశ భూమాపహరణకుహనా వాద మోముహ్యమానాన్క్షేప్తుమ్ న స్థానతోపీ త్యధికరణమిహా రభ్యతేऽనేక శృంగమ్!||

ఇహా- ఈ పరబ్రహ్మ విషయమున
నిర్గుణోక్తేః- "నిర్గుణం నిరంజనమ్" ఇత్యాది శ్రుతివచనములుండుట వలన
నైర్గుణ్యమ్- పరమాత్మకు సర్వగుణ శూన్యత్వమే ప్రామాణికమైనది
గుణవచనమ్- "సత్యకామః సత్యసంకల్పః" ఇత్యాది భగవద్గుణములను ప్రతిపాదించు శ్రుతివాక్యములు
ఆవిద్యధర్మార్థవాదః- అవిద్య నుండి పరికల్పితమైన ధర్మముల ప్రశంసార్థముగా వచ్చినవి. అనగా అందు వాస్తవమైన అర్థము చెప్పబడుటలేదు.
వస్తు వృత్యా- బ్రహ్మ స్వరూపమున
నైర్దోష్యమ్- దోషశూన్యత్వమే ప్రామాణికమైనది. ఎల్లప్పుడూ తన స్వరూపముననే నున్న బ్రహ్మము ఉపాధితో కూడిన కారణమున జీవభావమును అనుభవించుచుండుట వలన వస్తు స్థితికి అనుగుణముగా దోషశూన్యత్వమే ప్రామాణికము.
తదితరదఖిలమ్- బ్రహ్మ కన్న వేఱైన గుణములు రూపములు మొదలైనవియు, సంసార సంబంధాదులన్నియు
స్వాప్నభోగాది తుల్యమ్- స్వప్నదేశమున అనుభవించు రాజ్యాభిషేకము, శిరశ్ఛేదము, వ్యాఘ్రాదుల వలన భయము ఇత్యాదులకు సమానమైనది. అందువలన బ్రహ్మ యొక్క నిర్గుణత్వము మఱియు నిర్దోషత్వము వాస్తవమైనవి. గుణ, విగ్రహాదులన్నియూ అవిద్యాకల్పితములు, బ్రహ్మ కన్న వేఱు కాని జీవుని సంసారానుభవమును మిథ్యయే. దోషరాహిత్యమే స్వాభావికమైనది.
ఇత్థమ్- ఈ విధముగా
జీవేశ భూమ అపహరణ కుహనావాద మోముహ్యమానాన్- జీవాత్మ విషయమున, సంసారభయముతో కూడినదియు, దానిని పోగొట్టుకొనుటకు భగవదుపాసన చేయుటయు, భగవంతునికి శేషుడై యుండుటయు, పరతంత్రుడై యుండుటయు, భగవంతుని అనుగ్రహముచే సకల పురుషార్థములను పొందుటయు, భగవత్కైంకర్యము చేయుటయు ఇట్లు చెప్పబడునవి అన్నియు, "ఈశ భూమా" అనగా ఈశ్వరుడు జగత్కారణుడై యుండుటయు, అప్రాకృతమైన దివ్యమంగళ విగ్రహము పొంది యుండుటయు ఇత్యాది భగవద్గుణ, వైభవాదులను అపహరించుటకు ప్రవృత్తమైన వంచనార్థమైనట్టి మిథ్యావాదులను
క్షేప్తుమ్- నిరాకరించుటకు
అనేక శృంగమ్- బహుప్రకారములైన
న స్థానతోऽపి ఇత్యధికరణమ్- "న స్థానతోऽపి" ఇత్యాది సూత్రములతో ప్రారంభమైన ఈ అధికరణములు
అథ- జీవదోషములను సూచించు అధికరణముల అనంతరము
ఆరభ్యతే- సూత్రకారులచే ఆరంభించబడుచున్నది.
ఈ పరబ్రహ్మ విషయమున
"నిర్గుణం నిరంజనమ్" ఇత్యాది శ్రుతివచనములుండుట వలన
పరమాత్మకు సర్వగుణ శూన్యత్వమే ప్రామాణికమైనది. "సత్యకామః సత్యసంకల్పః" ఇత్యాది భగవద్గుణములను ప్రతిపాదించు శ్రుతివాక్యములు

అవిద్య నుండి పరికల్పితమైన ధర్మముల ప్రశంసార్థముగా వచ్చినవి. అనగా అందు వాస్తవమైన అర్థము చెప్పబడుటలేదు.
బ్రహ్మ స్వరూపమున
దోషశూన్యత్వమే ప్రామాణికమైనది. ఎల్లప్పుడూ తన స్వరూపముననే నున్న బ్రహ్మము ఉపాధితో కూడిన కారణమున జీవభావమును అనుభవించుచుండుట వలన వస్తు స్థితికి అనుగుణముగా దోషశూన్యత్వమే ప్రామాణికము. బ్రహ్మ కన్న వేఱైన గుణములు రూపములు మొదలైనవియు, సంసార సంబంధాదులన్నియు
స్వప్నకాలమున అనుభవించు రాజ్యాభిషేకము, శిరశ్ఛేదము, వ్యాఘ్రాదుల వలన భయము ఇత్యాదులకు సమానమైనవి. అందువలన బ్రహ్మ యొక్క నిర్గుణత్వము మఱియు నిర్దోషత్వము వాస్తవమైనవి. గుణ, విగ్రహాదులన్నియూ అవిద్యాకల్పితములు, బ్రహ్మ కన్న వేఱు కాని జీవుని సంసారానుభవమును మిథ్యయే. దోషరాహిత్యమే స్వాభావికమైనది,
ఈ విధముగా జీవాత్మ విషయమున చెప్పుట అయుక్తము. ఈ వాదములన్నియూ, సంసార భయముతో కూడినదియు, దానిని పోగొట్టుకొనుటకు భగవదుపాసన చేయుటయు, భగవంతునికి శేషుడై యుండుటయు, పరతంత్రుడై యుండుటయు, భగవంతుని అనుగ్రహముచే సకల పురుషార్థములను పొందుటయు, భగవత్కైంకర్యము చేయుటయు, "ఈశ భూమా" అనగా ఈశ్వరుడు జగత్కారణత్వమునంగీకరించుటయూ, ఆతడు అప్రాకృతమైన దివ్యమంగళ విగ్రహము పొంది యుండుటయూ తెలియక, ఆ భగవద్గుణ, వైభవాదులను అపహరించుటకు ప్రవృత్తమైన వంచనార్థమైనట్టి మిథ్యావాదులు చేయు వాదములు.
వాటినన్నింటిని నిరాకరించుటకు బహుప్రకారములైన
"న స్థానతోऽపి" యను సూత్రముతో ప్రారంభమైన ఈ అధికరణము,(ఉభయలింగాధికరణము)
జీవదోషములనుసూచించు అధికరణముల అనంతరము
సూత్రకారులచే ఆరంభించబడుచున్నది.

## 305. హేయమ్ వస్తు స్వతో యత్ స్థితిరిహ హిభవేద్దుఖకృత్ స్వేచ్ఛయాऽపి

**305. హేయమ్ వస్తు స్వతో యత్ స్థితిరిహ హిభవేద్దుఖకృత్ స్వేచ్ఛయాऽపి**
**త్యాజ్యత్వం నాన్యథా స్యాదితి న నిరుపధేర్హేయ భావస్య హానేః|**
**నిత్యస్వాతంత్ర్యభాజో భవిన ఇవ దశాభేదతో నాప్యవద్యమ్**
**శుత్యైవైకత్ర దేహే పర తదితరయోః శుద్ధ్యశుద్ధీహ్యధీతే||**

యత్ వస్తు స్వతోహేయమ్- స్వతః స్వరూపము వలన ఏ వస్తువు త్యాజ్యమో, నింద్యమో
ఇహ- అట్టి వస్తువు నందు
స్వేచ్ఛయాపి స్థితిః- తన ఇష్టము వలననే యుండిననూ (అట్లుండుట)
దుఃఖ కృత్ భవేత్ హి- దుఃఖమును కలుగచేయునని సర్వలోక సిద్ధమే కదా!
అన్యథా- అట్లు గాక తన ఇష్టముచే ఆయా అవస్థల నున్నవానికి బ్రహ్మము దుఃఖము కలుగచేయదనిన
త్యాజ్యత్వం న స్యాత్- వానికి హేయత్వమే కలుగదు. అందువలన, జీవుని వలె ఈశ్వరునకు దోషమునందుండుట దుఃఖ కారణమే కావలెను.
ఇతి న- ఈ విధముగా సందేహించిన అది అయుక్తము
నిరుపధేః హేయ భావస్య హానేః- నిరుపాధికమైన హేయత్వము ఎవరియందును ఉండదు.
"తదేవ ప్రీతయే భూత్వా పునః దుఃఖాయ జాయతే

తదేవ కోపాయ యతః ప్రసాదాయ చ జాయతే
తస్మాత్ దుఃఖాత్మకం నాస్తి కించిత్సుఖాత్మకమ్"
అని చెప్పబడిన వచనమును అనుసరించి లోకమున ఉపలభ్యమగు అల్పానుకూలమైనదియూ, అథవా ప్రతికూలమైనదియూ అగుటకు కర్మ ఉపాధియే కారణమగుట వలనను, ఈశ్వరునికి ఆ కర్మ లేని కారణముననను దేహ సంబంధమాత్రము చేత వానికి దుఃఖము కలుగదు.
నిత్యస్వాతంత్ర భాజః- ఎల్లప్పుడూ స్వతంత్రుడైన పరమాత్మకు కర్మఫలమును అనుభవించుటకు కారణమైన పారతంత్ర్యము లేని కారణమున
భవిన ఇవ- సంసారి అయిన జీవుని వలె
దశాభేదతోఽపి అవద్యం న- అవస్థా భేదము చేతను సుఖ దుఃఖానుభవమునకు కారణమైన కర్మ సంబంధము కలుగదు. జీవాత్మకు ఎట్లు బద్ధ దశ యందు కర్మ సంబంధముండి ముక్తిదశ యందు అది పోవునో అట్లు ఈశ్వరునికి ఎప్పుడును కర్మ సంబంధముండదు. ఏలనన,ఈశ్వరుడు నిత్యస్వతంత్రుడగుట చేత అవస్థాభేదములున్ననూ, సుఖ దుఃఖాదుల అనుభవముండదు.
ఏకత్రదేహే- ఒకే శరీరమున యుండు
పర తదితరయోః- పరమాత్మ మఱియు జీవాత్మలలో
శుధ్యశుద్ధీ- పరమాత్మకు కర్మఫలమును అనుభవించని శుద్ధియు, జీవునికి కర్మఫలానుభవరూపమైన అశుద్ధియు కలుగుననునది
శ్రుత్యైవ-"తయోరన్యః పిప్పలం
స్వాద్వత్తి అనశ్నన్ అన్యో అభిచాకశీతి" అని
అధితేహి- స్పష్టముగా ప్రతిపాదించబడినది. అందువలన దేహమున అంతర్యామిగా
నున్నంత మాత్రమున పరమాత్మకు కర్మ మూలకమైన సుఖదుఃఖానుభవము కలుగదు.
ఈ శ్లోకమున, "జాగ్రదాద్యవస్థలలో, స్వకీయకర్మఫలసంపాదితమైన శరీరసంబంధ ప్రయుక్తముగా, జీవునికి కలుగు ఆయా దోషములు కర్మఫలానుభవసంబంధము లేని పరమాత్మకు వర్తించవు" అను విషయము నిర్ధారించబడుచున్నది.

స్వతః స్వరూపము వలన ఏ వస్తువు త్యాజ్యమో, నింద్యమో
అట్టి వస్తువు నందు
తన ఇష్టము వలననే యుండిననూ (అట్లుండుట)
దుఃఖమును కలుగచేయుట సర్వలోక సిద్ధమే కదా!
అట్లు గాక తన ఇష్టముచే ఆయా అవస్థల నున్నవానికి బ్రహ్మము దుఃఖము కలుగచేయదనిన
ఆ జీవునకు కూడ హేయత్వమే కలుగదు. అందువలన, జీవుని వలె ఈశ్వరునకు దోషమునందుండుట దుఃఖ కారణమే కావలెను.
ఈ విధముగా సందేహించిన అది అయుక్తము
నిరుపాధికమైన హేయత్వము ఎవరియందును ఉండదు.
అనగా, శరీరమునందుండుటకు జీవునకును, పరమాత్మకును కారణములు వేఱుగా నుండును. జీవుడు తాను వెనుక చేసిన కర్మ ఫలానుభవమునకు ఆయా శరీరములను పొందుచున్నాడు. కాని, పరమాత్మ, ఉపాసకుని అనుగ్రహించుటకు, తన ఇచ్ఛ చేత ఆయా శరీరములలో అంతర్యామి రూపమున ప్రవేశించుచున్నాడు. కనుక శరీరాంతర్వర్తిత్వమాత్రమునసుఖదుఃఖానుభవ ప్రాప్తి కల్గునని చెప్పుటకు వీలు లేదు.

పాపము చేసిన వారికి దాని ఫలముగా రాగల నరకము ఇచ్చుట పాపము అనబడును. పుణ్యము చేసిన వారికి దాని ఫలముగా వచ్చు స్వర్గము ఇచ్చుట పుణ్యము అనబడును. ఒకే వస్తువు కాల భేదము చేత సుఖదుఃఖములకు కలుగుటకు కారణమగుచున్నది. ఏది కోపము కలుగుటకు కారణమగుచున్నదో, అదియే వేరొక సమయమున ప్రసాదకారణమగుచున్నది. అందుచే ఒక వస్తువు ఎల్లప్పుడునూ సుఖరూపముననో, లేక దుఃఖూపముననో యుండునని చెప్పుటకు సాధ్యము కాదు.

కనుక, జీవాత్మ కర్మపరవశముగా నున్నందున వారి వారి కర్మానుగుణముగా ఆయా వస్తువుల సంబంధమే దోషకారణమగుచున్నది. స్వతంత్రుడైన పరమాత్మకు ఈ దోషములు వర్తించవు అని తెలియుచున్నది.
విష్ణుపురాణమున "తదేవ ప్రీతయే భూత్వా పునః దుఃఖాయ జాయతే
తదేవ కోపాయ యతః ప్రసాదాయ చ జాయతే
తస్మాత్ దుఃఖాత్మకం నాస్తి కించిత్సుఖాత్మకమ్"
అని ఈ విషయమే చెప్పబడినది కదా. దీనిని అనుసరించి లోకమున ఉపలభ్యమగు అల్పానుకూలత, అథవా ప్రతికూలతలకు కర్మసంబంధిత ఉపాధియే కారణమగుట వలనను, ఈశ్వరునికి ఆ కర్మ లేని కారణముననను దేహ సంబంధమాత్రము చేత పరమాత్మకు దుఃఖము కలుగదు. ఎల్లప్పుడునూ స్వతంత్రుడైన పరమాత్మకు కర్మఫలమును అనుభవించుటకు కారణమైన పారతంత్ర్యము లేని కారణమున
సంసారి అయిన జీవుని వలె
అవస్థా భేదము చేతను సుఖ దుఃఖానుభవమునకు కారణమైన కర్మ సంబంధము కలుగదు. జీవాత్మకు బద్ధ దశ యందు కర్మ సంబంధముండి, ముక్తిదశ యందు అది పోవును, కాని ఈశ్వరునికి ఎప్పుడును కర్మ సంబంధముండదు. ఏలనన,ఈశ్వరుడు నిత్యస్వతంత్రుడగుట చేతను, కర్మసంబంధము లేకుండుట వలననూ అవస్థాభేదములున్ననూ, సుఖ దుఃఖాదుల అనుభవముండదు.
ఒకే శరీరమున యుండు
పరమాత్మ మఱియు జీవాత్మలలో
పరమాత్మకు కర్మఫలమును అనుభవించని శుద్ధస్థితియు, జీవునికి కర్మఫలానుభవరూపమైన అశుద్ధస్థితియు కలుగుననునది
"తయోరన్యః పిప్పలం
స్వాద్వత్తి అనశ్నన్ అన్యో అభిచాకశీతి" (శరీరమను ఒక వృక్షముపై జీవపరమాత్మలను రెండు పక్షులు ఉన్నవి. అందొకడు కర్మఫలములను అనుభవించుచున్నాడు వేఱొకడు అట్లు అనుభవించక ప్రకాశించుచున్నాడు) అను ముండకోపనిషద్వాక్యమున స్పష్టముగా జీవ, పరమాత్మల భేదము ప్రతిపాదించబడినది. అందువలన దేహమున అంతర్యామిగా
నున్నంత మాత్రమున పరమాత్మకు కర్మ మూలకమైన సుఖదుఃఖానుభవము కలుగదు.

## 306. బ్రహ్మక్షత్రాది దేహేష్వణురివ విభురప్యాత్మభావేన తిష్ఠన్

**306. బ్రహ్మక్షత్రాది దేహేష్వణురివ విభురప్యాత్మభావేన తిష్ఠన్
తత్తచ్ఛబ్దాభిలప్యస్తదిహ స న కథం తత్తదాదేశవశ్యః|
మైవం న జ్ఞాప్యతేऽసావవిదిత విరహాచ్చాసితృత్వాన్నశాస్యః
కించిజ్జ్ఞోహ్యన్యతంత్రః జగతి హితవిదా బోధ్యతే ప్రేర్యతేచ||**

బ్రహ్మక్షత్రాది దేహేషు- బ్రాహ్మణ, క్షత్రియాది దేహములందు
అణురివ- అణు పరిమాణుడైన జీవుని వలెనే
విభురపి- సర్వవస్తు వ్యాపకుడైన ఈశ్వరుడు కూడ
ఆత్మభావేన తిష్ఠన్- ఆత్మభావముతో నుండి
తత్తత్ శబ్దాభిలప్యః- బ్రాహ్మణ క్షత్రియాది శబ్దములచే చెప్పబడినవాడగును.
తత్- ఆ కారణము వలన అనగా ఆయా
శరీరములనుండుట వలననూ, ఆయా శబ్దములచే వాచ్యుడగుటవలననూ,

ఇహ- ఈ కర్మ లోకమున
సః- ఆ ఈశ్వరుడు తత్తదాదేశవశ్యః కథం న- "బ్రాహ్మణో యజేత",
"క్షత్రియో యజేత" మొదలైన ఆయా విధులకు ఎట్లు అధీనము కాక యుండును. అట్లు విధికి పరతంత్రుడైనచో, కర్మాధీనత, సుఖ దుఃఖానుభవములు ఈశ్వరునికి సిద్ధించును కదా.
మా ఏవమ్- ఇట్లు సందేహించుట అయుక్తము.
అవిదిత విరహాత్- "యః సర్వజ్ఞః సర్వవిత్", "అజ్ఞాతం నాస్తి తే కించిత్" ఇత్యాది ప్రమాణముల ననుసరించి ఆ పరమాత్మకు
తెలియని వస్తువే లేని సర్వజ్ఞుడైన కారణమున
అసౌ- ఈ ఈశ్వరుడు
న జ్ఞాప్యతే- తెలియబడడు. విధి అజ్ఞాతమైనదానిని మాత్రము జ్ఞప్తికి తెచ్చును. ఈశ్వరునికి తెలియని అంశమే లేని కారణమున అజ్ఞాత జ్ఞాపనము సంభవించదు.
శాసితృత్వాత్-"ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే", "అంతః ప్రవిష్టః శాస్తా జనానామ్" అను ప్రమాణములననుసరించి
న శాస్యః- మఱి యొకరి నుండి ప్రవర్తించుటకు లేదు.
కించిజ్ఞః- సర్వజ్ఞుడు కానివాడు
అన్య తంత్రః - అన్యులకు అధీనుడైన వాడు
హితవిదా- వాని హితమును తెలిసిన జనకాదులైన ఇతరుల వలన
బోధ్యతే- వస్తుస్థితి ఇట్లుండునని తెలియపరచబడును.
ప్రేయతే చ- అతడు చేయవలసిన కర్తవ్యము నందు ప్రేరేపించబడును. అందువలన, సర్వజ్ఞుడైన పరమాత్మ బోధ్యుడునూ, ప్రేరితుడును కాడు.
ఈ శ్లోకమున, పరమాత్మ వివిధశరీరములలోనున్నను, వాటి దోషములు ఎట్లు సంక్రమించవో వివరించబడుచున్నది.

విష్ణుపురాణము నందు, "సర్వజ్ఞః సర్వకృత్ సర్వశక్తి జ్ఞాన బలర్ధిమాన్...నిరవద్యః పరః ప్రాప్తేః నిరధిష్ఠః అక్షరః క్రమః" అని, పరమాత్మ సమస్తమును తెలిసిన వానిగను, సమస్తమును సృష్టించుచున్న వానిగను, సామాన్య విశేషజ్ఞానములన్నియు కలవానిగను, బల శక్త్యాదులను కలవానిగను, సర్వకార్య రూపునిగ నున్నను కార్యదోషము లేనివాడుగను, వృద్ధి క్షయములు లేనివాడగను, వేరొకరికి అధీనుడు కానివాడుగను, ఉత్పత్తి లేనివాడుగను, సకల జగన్నియంతగను, శ్రమ, భయ, కామ, క్రోధాదులతో సంబంధము లేని వాడుగను, అనగా ఎట్టి దోషములు లేనివాడుగను,నిరవద్యుడును, నిర్మలుడును, నిరాధారుడును, ఇతరులెవరైనను పొందుటకు దుస్సాధ్యుడును, అపరిమితోత్సాహశీలియును.. ...అని ఇట్లు పరమాత్మ సకల కళ్యాణగుణాకరుడును, నిరస్తనిఖిలదోషుడును,సర్వజ్ఞుడును నని చెప్పబడినది.
అట్టి పరమాత్మ బ్రాహ్మణ, క్షత్రియాది దేహములందు
అణు పరిమాణుడైన జీవుని వలెనే సర్వవస్తు వ్యాపకుడై తాను కూడ ఆత్మభావముతో నుండిన, ఆయా
బ్రాహ్మణ క్షత్రియాది శబ్దములచే చెప్పబడినవాడై, ఆ కారణము వలన అనగా ఆయా శరీరముల నుండుట వలననూ, ఆయా శబ్దములచే వాచ్యుడగుటవలననూ,
ఈ కర్మ లోకమున "బ్రాహ్మణో యజేత", "క్షత్రియో యజేత" మొదలైన ఆయా విధులకు ఎట్లు అధీనము కాక యుండును" అని సంశయము. అట్లు విధికి పరతంత్రుడైనచో, కర్మాధీనత, సుఖ దుఃఖానుభవములు ఈశ్వరునికి సిద్ధించవలెను" అని పూర్వపక్షవాదము. కాని ఇట్లు సందేహించుట అయుక్తమే యగును.

"యః సర్వజ్ఞః సర్వవిత్", "అజ్ఞాతం నాస్తి తే కించిత్" ఇత్యాది ప్రమాణముల ననుసరించి ఆ పరమాత్మకు

తెలియని వస్తువే లేని సర్వజ్ఞుడైన కారణమున
ఆ ఈశ్వరుడు తెలిసికొనుటకు వేరొక సహాయ, సహకారముల ఆవశ్యకత లేదు. విధి అజ్ఞాతమైనదానిని మాత్రము జ్ఞప్తికి తెచ్చును. ఈశ్వరునికి తెలియని అంశమే లేని కారణమున అజ్ఞాత జ్ఞాపనము సంభవించదు.
"ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే", "అంతః ప్రవిష్టః శాస్తా జనానామ్" మన్నగు ప్రమాణములననుసరించి
పరమాత్మ మఱియొకరి శాసనముననుసరించి ప్రవర్తించుటకు లేదు.
సర్వజ్ఞుడు కానివాడును,
అన్యులకు అధీనుడైన వాడును వాని హితమును తెలిసిన జనకాదులైన ఇతరుల వలన వస్తుస్థితి ఇట్లుండునని బోధించబడును. అతడు చేయవలసిన కర్తవ్యము నందు ప్రేరేపించబడును. కాని, సర్వజ్ఞుడైన పరమాత్మ బోధ్యుడునూ, ప్రేరేపితుడునూ కాడు. కనుక, నాతనికి, కర్మాధీనతయు, సుఖ దుఃఖానుభవములును వర్తించవు. కనుక, నాతనికి హేయగుణములు సంక్రమించవు.

## 307. ఉత్సర్గేణాపవాదం నఖలు నయవిదః క్షోభణీయం క్షమంతే

**307. ఉత్సర్గేణాపవాదం నఖలు నయవిదః క్షోభణీయం క్షమంతే
తస్మాత్ బ్రాహ్మే గుణాదౌ విధివిషయమతిక్రమ్య తిష్ఠే నిషేధః|
ఏవం శాంతే విరోధే నహి సమవిషయాపచ్ఛిదా న్యాయసిద్ధిః
దృష్టో నిత్యం నిషేధః పర ఇహ చ తతః స్యాదుపక్రాంతి నీతిః||**

నయవిదః- న్యాయమును తెలిసిన మీమాంసకులచే
ఉత్సర్గేణ- "న హింస్యాత్సర్వభూతాని" ఇత్యాది రూపమైన ఉత్సర్గము అనగా
సామాన్యవాక్య వచనము వలన
అపవాదమ్- "అగ్నీ షోమీయం పశుమాలభేత" ఇత్యాది రీతిలో అపవాద వచనము
క్షోభణీయమ్- బాధనీయము అనుట
నక్షమంతే ఖలు- సహింపజాలరు. ఇది శాస్త్రజ్ఞులు ప్రసిద్ధముగా చెప్పు విధము. అపవాద వచనముచే
ఉత్సర్గ వచనమునకు సంకోచము కల్గును. కాని, ఉత్సర్గ వచనము వలన అపవాద వచనమునకు బాధ కలుగదు అని భావము.
తస్మాత్- అందువలన,
బ్రాహ్మే- బ్రహ్మకు సంబంధించిన
గుణాదౌ- గుణములు, దివ్యమంగళ విగ్రహము ఇత్యాది విషయముల యందు
నిషేధః- "నిర్గుణమ్ నిరంజనమ్", "అశరీరం శరీరేషు" మొదలైన నిషేధములు(నిర్గుణశ్రుతి వాక్యములు)
విధివిషయమతిక్రమ్య తిష్ఠేత్- " సత్య కామః, సత్య సంకల్పః", తస్య కప్యాసం పుండరీకమేవమక్షిణీ" ఇత్యాది సగుణశ్రుతుల విధివాక్యములకు విషయమైన కళ్యాణగుణములను అప్రాకృతమైన దివ్య మంగళ విగ్రహమును వదలి, సత్త్వరజస్తమస్సాది హేయ గుణములను కర్మకృతమైన ప్రాకృతవిషయమును విషయముగా స్వీకరించి సార్థక్యమును పొందెదము.
ఏవమ్- ఈ విధమైన ఉత్సర్గ, అపవాద న్యాయమున గుణ, రూపములను నిషేధించు వాక్యములకు గుణ విగ్రహములను విధించు వాక్యములకు విషయవిభాగ కారణమున
విరోధే శాంతే- పరస్పర బాధ్య బాధకమైన విరోధము నివృత్తి యగుటకు
సమవిషయాపచ్ఛిదా న్యాయసిద్ధిః న హి- సమమైన విషయమునకు అన్వయించు అపచ్ఛేద న్యాయము యొక్క ప్రవృత్తి ఇచ్చట సంభవించదు.

అందువలన, ఉపక్రమాధికరణము యొక్క న్యాయము వలెనే, సగుణ వాక్యములకు ప్రాబల్యము కల్గుట
నిషేధః నిత్యమ్ పరో దృష్టః- నిషేధము ఎల్లప్పుడూ తరువాత కాలమున కల్గునని తెలియ వచ్చును.
తతశ్చ- ఆ కారణమున
ఇహ- భవద్గుణ, రూపాదుల గూర్చి యున్న విధి, నిషేధపరమైన శాస్త్రమున నిషేధము ప్రతియోగిని నిరీక్షించు కారణమున, దానిని విధించు శాస్త్రము మొదలుకొని దానిని నిషేధించు శాస్త్రము చివరవరకూ సర్వత్ర కాన్పడును.
తతశ్చ- ఆ కారణమున
ఇహ- భగవద్గుణ, రూపాదులను విధించు మఱియు నిషేధించు విషయమున
ఉపక్రాంతి నీతిః స్యాత్- ఉపక్రమాధికరణ న్యాయమే అన్వయించును.

అద్వైతులు సగుణశ్రుతి వాక్యములను పరిగణింపక, కేవలము నిర్గుణశ్రుతి వాక్యములనే పరిగణన లోనికి స్వీకరించెదరు. పూర్వమీమాంసాశాస్త్రమున చెప్పబడిన "అపచ్ఛేదన్యాయము" ప్రకారము ఈ విధముగా కేవలము నిర్గుణ శ్రుతులనే పరిగణించవలయునని వారి వాదము. దీనికి సమాధానముగా, ఈ సందర్భమున "అచ్ఛేదన్యాయము" ఎట్లు వర్తించదో, తత్స్థానమున "ఉత్సర్గ అపవాదన్యాయమును, ఉపక్రమాధికరణ న్యాయమును స్వీకరించుట వలన సగుణ శ్రుతులెట్లు పరిగణనీయములో ఈ శ్లోకమున వివరించబడుచున్నది.

ఇందులకు ఈ న్యాయముల పరిచయము సంగ్రహముగా నిచ్చట నీయబడుచున్నది.
(అపచ్ఛేదన్యాయము- పూర్వమీమాంసా శాస్త్రమున, అపచ్ఛేదాధికరణమున, "పూర్వశాస్త్రస్య దౌర్బల్యమ్ పరశాస్త్రస్య ప్రాబల్యమ్" అని చెప్పబడినది. అనగా ఒక యజ్ఞమున, రెండు దోషములు అసంకల్పితముగా, అనియతముగా సంభవించినపుడు, ఆ రెంటికిని ప్రాయశ్చిత్తము చేయ జాలనపుడు, మొదటి దోషమును వదలి, రెండవ దోషమునకు ప్రాయశ్చిత్తము చేసికొన వలెనని నియమము. అద్వైతులు, ఈ నియమమును అనుసరించి, బ్రహ్మము గూర్చి సగుణ శ్రుతుల అనంతరము నిర్గుణ శ్రుతివాక్యములు చెప్పబడుట చేత, సగుణ శ్రుతులను పరిగణనలోనికి తీసికొనక, కేవలము నిర్గుణ శ్రుతులను మాత్రము స్వీకరించవలెనని చెప్పెదరు. కాని, ఈ అపచ్ఛేదన్యాయము నియతపూర్వాపరములలో, వర్తించదు. అనగా, ఉదాహరణమునకు, పొరపాటున చేయ బడిన దోషములందు, ప్రాయశ్చిత్తము చేసికొనవలసినపుడు ఆ రెంటిని చేసికొన జాలకుండిన నపుడు, పూర్వ దోషమునకు కాక, తరువాత దోషమునకు ప్రాయశ్చిత్తము చేసికొన వలెనని నియమము. కాని, సగుణ, నిర్గుణ శ్రుతి వాక్యముల సందర్భమున, అనియతపూర్వాపరములు కాకుండుటచే ఈ న్యాయము వర్తించదు.

ఉత్సర్గాపవాదన్యాయము-

" న హింస్యాత్ భూతాని" అనగా "భూతహింస చేయరాదు" అని నియమమువ్నది. ఇది సామాన్య నియమము. దీనినే ఉత్సర్గ నియమమని యందురు. "అగ్నిషోమీయమ్ పశుమాలభేత" అనగా, అగ్నిషోమీయాగమున పశ్వాలంభన చేయవలెను" అనునది విశేష నియమము, దీనినే అపవాదమని యందురు. సామాన్య నియమము అనగా ఉత్సర్గము, విశేషనియమముచే అనగా అపవాదముచే అతిక్రమిపబడును. అనగా, యాగ కార్యము విశేష సందర్భము కనుక, ఆ సమయమున పశుహింస సమ్మతమే యగునని భావము. సగుణ , నిర్గుణ శ్రుతుల విషయమున కూడ, ఉత్సర్గ, అపవాద న్యాయమే వర్తించును. అనగా, "నిర్గుణమ్ నిరంజనమ్..."ఇత్యాది ఉత్సర్గ శాస్త్రము, బ్రహ్మమునకు "సత్యకామ, సత్యసంకల్పాదిగుణములను చెప్పు" అపవాదశాస్త్రముచే బాధింపబడి, అచ్చట, నిర్గుణ వాక్యములచే పరమాత్మ కళ్యాణవ్యతిరిక్త గుణములే

నిషేధించబడుచున్నవని తెలిసికొనవలెను. అనగా, ఉదాహరణమునకు పరమాత్మకు హేయగుణములు లేవు ఇత్యాదిగా ఆ నిర్గుణ వాక్యముల భావము.

ఉపక్రమాధికరణ న్యాయము-

పూర్వ మీమాంసాశాస్త్రమున, దాత, ప్రతిగ్రహీతల విషయమున,ఉపక్రమ వాక్యముననుసరించి, దాతయే ప్రతిగ్రహణము చేయవలెనని నిర్ణయించబడినది. కనుక, ఈ న్యాయము ప్రకారము, సగుణ వాక్యములు పూర్వము చెప్పబడి యుండుట వలన, అవియే ప్రబలమగుచున్నవి. గుణనిషేధము ఎల్లప్పుడును గుణవిషయము ప్రస్తావించబడిన అనంతరమే చెప్పబడును. అట్టిచో, "ఏ గుణములు నిషేధించబడినవి" అను ప్రశ్నకు "హేయగుణములు నిషేధంచబడినవి" అని సమాధానము. ఈ ప్రకారముననే శ్రీభాష్యకారులు తమ సిద్ధాంతమున సగుణబ్రహ్మ స్థాపనము ప్రతిపాదించుచున్నారు.

న్యాయమును తెలిసిన మీమాంసకులు
"న హింస్యాత్సర్వభూతాని" ఇత్యాది రూపమైన ఉత్సర్గము అనగా సామాన్యవాక్య వచనము వలన "అగ్నీ షోమీయం పశుమాలభేత" ఇత్యాది రీతిలో అపవాద వచనము
బాధనీయము అనుట
సహింపజాలరు. ఇది శాస్త్రజ్ఞులు ప్రసిద్ధముగా చెప్పు విధము. అపవాద వచనముచే
ఉత్సర్గ వచనమునకు సంకోచము కల్గును. కాని, ఉత్సర్గ వచనము వలన అపవాద వచనమునకు బాధ కలుగదు అని భావము.
అందువలన, బ్రహ్మకు సంబంధించిన "నిర్గుణమ్ నిరంజనమ్", "అశరీరం శరీరేషు" మొదలైన నిషేధవాక్యములకు(నిర్గుణ శ్రుతి వాక్యములకు)భావము
" సత్య కామః, సత్య సంకల్పః", తస్య కప్యాసం పుండరీకమేవమక్షిణీ" ఇత్యాది సగుణశ్రుతుల విధివాక్యములకు విషయమైన కళ్యాణగుణములను అప్రాకృతమైన దివ్య మంగళ విగ్రహమును పరమాత్మ కలిగియుండి, సత్త్వరజస్తమస్సాది హేయ గుణములను, కర్మకృతమైన ప్రాకృత విషయములను పరమాత్మ పొంది యుండడని భావము.
ఈ విధమైన ఉత్సర్గ, అపవాద న్యాయమున గుణ, రూపములను నిషేధించు వాక్యములకు గుణ విగ్రహములను విధించు వాక్యములకు పైన నీయబడిన విషయవిభాగ కారణమున
పరస్పర బాధ్య బాధకమైన విరోధము నివృత్తి యగుచున్నది. కనుక, అనియత సందర్భమున అన్వయించు అపచ్ఛేద న్యాయము ఇచ్చట వర్తించదు.
మఱియు, ఉపక్రమాధికరణము యొక్క న్యాయమున చెప్పబడినట్లు, సగుణ వాక్యములకే ప్రాబల్యము కల్గుటయు, నిషేధము ఎల్లప్పుడూ తరువాత ప్రస్తావించబడుట వలన పూర్వ వాక్యములననుసరించి ఉత్తర వాక్యములను అర్థము చేసికొనవలెననియు భావము.
భవద్గుణ, రూపాదుల గూర్చి యున్న విధి, నిషేధపరమైన శాస్త్రమున నిషేధము ప్రతియోగిని నిరీక్షించు కారణమున, దానిని విధించు శాస్త్రము మొదలుకొని దానిని నిషేధించు శాస్త్రము చివరవరకూ సమగ్రముగా సమన్వయించుకొనవలసి యుండును.
ఆ కారణమున
భగవద్గుణ, రూపాదులను విధించు మఱియు నిషేధించు విషయమున
ఉపక్రమాధికరణ న్యాయమే అన్వయించును. కనుక, పరమాత్మ సకలకళ్యాణగుణారుడును, హేయప్రత్యీకుడునూ అని తెలియుచున్నది.

## 308. సత్త్వం కార్యస్య గోపాయతి కథమసతః సద్భవేదిత్యధీతిః



# 308. సత్త్వం కార్యస్య గోపాయతి కథమసతః సద్భవేదిత్యధీతిః

# ద్రవ్యాన్యత్వం హి కార్యే వ్యపనయతి పరం మృత్తికేత్యేవ శబ్దః| అంతర్భావాద్విశేషే భగవతి జగతో నేహ నానేతి యుక్తమ్ నిర్దిష్టేయత్వశంకామ్ ప్రశమయతి పరే నేతినేతీతి చోక్తిః||

కొందరు పూర్వపక్షులు "అట్లైన మనము శ్రుతినే అవలంబించెదము. శ్రుతి కూడ సర్వత్ర ప్రపంచపు మిథ్యాత్వమునే చెప్పుచున్నది. అనుచు "అసదేవేదమగ్ర ఆసీత్" ఇత్యాది శ్రుతుల వలన ప్రపంచ మిథ్యాత్వమే తత్త్వము అని వాదించెడు వారిని ఈ శ్లోకమున నిరారించుచున్నారు.

కథం అసతః సద్భవేత్ ఇత్యధీతిః- అసత్తు నుండి సత్తు ఎట్లు సంభవించును అను శ్రుతి
కార్యస్య సత్వం గోపాయతి- కార్యము సత్ అని అంగీకరించి అసత్తు కారణమనుట విరోధించును.
మృత్తికేత్యేవ శబ్దః- "వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్" అను వాక్యమున "మృత్తికేత్యేవ" అను శబ్దము
కార్యే- కార్యమున
ద్రవ్య అన్యత్వం హి పరం వ్యపనయతి- కారణము కన్న వేరైన ద్రవ్యముండుననుట మాత్రము ప్రతిక్షేపించును. కాని కార్యపు మిథ్యాత్వమును స్థాపించదు. అట్లైన "నేహ నానాస్తి" అను వచనమునకు ప్రాధాన్యత నీయవలెనను వాదమును నిరాకరించి చెప్పుచున్నారు.
విశిష్టే భగవతి- ఘటత్వ విశిష్టమైన ఘటము ఎట్లో, ప్రభావిశిష్టమైన సూర్యుడెట్లో అట్లే చేతనాచేతనాత్మకమైన విశేషణము వలన యుక్తమైన బ్రహ్మము నందునూ
జగతః అంతర్భావాత్- బ్రహ్మమునకు ప్రకారముగా నుండి, బ్రహ్మమును వదలి యుండజాలని జగత్తులో,ఇట్టి విశిష్టమైన అంతర్భావమును పొంది ఏకరూపమైన బ్రహ్మమున
నానా ఇహ న ఇతి యుక్తమ్- కార్యకారణ భావమూలక అబ్రహ్మాత్మకవాదము నానాత్వము లేదని చెప్పుట యుక్తమే యగును.
నేతినేతీత్యుక్తిశ్చ- "నేతి నేతి" అను శ్రుతి వాక్యము కూడ
పరే- పరమాత్మ యందు
నిర్దిష్టేయత్వ శంకామ్ ప్రశమయతి- మొదట కొన్ని విశేషణములను చెప్పి నిర్దేశించిన దానిని "నేతి నేతి" అనుటచే పూరించుచున్నది.
ఇతి న- అనగా మొదట తెలిపిన ప్రకారము విశిష్టమాత్రమును తెలిపి బ్రహ్మము అంతియే అనుట నిషేధించుచున్నది. సూత్రమున "ప్రకృతైతావత్త్వం
హి ప్రతిషేధతి తతో బ్రవీతిచ భూయః" అని ఈ అంశమే దృఢపరచబడినది.

అవతారిక-

పరబ్రహ్మ ఉభయలింగత్వమును నిరసించుటకు, పూర్వపక్షులు తాము కొన్ని శ్రుతి వాక్యముల నుదాహరించెదరు. ఈ శ్లోకమున, ఆ శ్రుతివాక్యముల గూర్చి, ఆయా పూర్వపక్షుల వాదములను, వాటిని ప్రతిక్షేపించు సిద్ధాంత స్థాపనమును శ్రీమాన్ దేశికులు సంగ్రహముగా ప్రస్తావించుచున్నారు. శ్లోకార్థమునకు ముందు ఆయా విషయములు కొలదిగా తెలిసికొను ప్రయత్నము చేయుదము.

పూర్వపక్షము-
"అసదేవేదమగ్ర ఆసీత్"(పరిదృశ్యమైన ఈ జగత్తు అసత్తుగనే అనగా లేనిదిగనే యుండెను.) ఈ వాక్యము వలన ప్రపంచమిథ్యాత్వము సిద్ధించుచున్నది.

సిద్ధాంతము-

ఈ వాక్యము తరువాత "కతమసదస్సజ్జాయతే" అను వాక్యమున్నది. (అనగా అసత్తు నుండి సత్తైన జగత్తు ఎట్లు సృజింపబడుచున్నది అని అర్థము) ఇందుచే, కార్యము యొక్క అనగా ప్రపంచము యొక్క ఉనికిని అంగీకరించి, కారణము యొక్క యథార్థత్వమును చెప్పినట్లయినది. కనుక, కార్య, కారణములైన జగత్బ్రహ్మములును రెండునూ యథార్థములేనని ఇచట చెప్పబడినది. కనుక, పరమాత్మ కాని, జగత్తు కాని "అసత్" అని చెప్పుట అసంగతమే అవుతుంది.

పూర్వపక్షము-

"యథా సోమ్య ఏకేన మృత్పిండేన సర్వమ్ మృణ్మయమ్ విజ్ఞాతం స్యాత్, వాచారంభణమ్ వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్" అను వాక్యమున "మృత్తికేత్యేవ సత్యమ్" (ఛాం. 6-1-4) అని చెప్పబడుట చేత, ప్రపంచము మిథ్యయే యని సిద్ధించుచున్నది.(అనగా కేవలము మట్టి మాత్రమే సత్యము అని చెప్పబడినట్లు బ్రహ్మమొక్కటే సత్యము కనుక, ఈ కాన్పించు జగత్తు మిథ్యయేనని వారి వాదము).

సిద్ధాంతము-

ఇచ్చట కారణ పదార్థము నుండియే కార్య పదార్థములు తయారగుట వలన, కార్య పదార్థములైన ఘట, కరకాదులన్నియు మట్టితో తయారైనవే తప్ప మట్టి కన్న పూర్తిగా వేఱు కాదు, అట్లే ఈ ఘట, కరకాదులు కారణ పదార్థమైన మట్టి నుండి వచ్చినవే తప్ప శూన్యము నుండి రాలేదు అను విషయమే పై శ్రుతి వాక్యములలో చెప్పబడుచున్నది. అనగా ఇచ్చట కార్యమనునది, కారణాతిరిక్త ద్రవ్యము కాదని మాత్రమే చెప్పబడుట వలన, ఇచ్చట జగన్మిథ్యాత్వము సిద్ధించుట లేదు.

పూర్వపక్షము-

"నేహ నానాస్తి కించన" (బృ. 6-4-19) అను శ్రుతి వాక్యము "భేదము లేదు అనగా బ్రహ్మము తప్ప వేఱేదియును లేదు" అను విషయమునే తెలుపుచున్నది. అనగా, జగత్తు మిథ్య యని స్థాపితమగుచున్నది.

సిద్ధాంతము-

పై శ్రుతి వాక్యమునకు "బ్రహ్మకు అతిరిక్తముగా అనగా బ్రహ్మ అంతర్యామిగా కూడి యుండక బ్రహ్మకు వేఱుగా యుండు పదార్థమేమియును లేదు" అని అర్థము. అనగా బ్రహ్మము సమస్త చేతనాచేతనములను అపృథక్సిద్ధస్థితిలో కూడి యుండునని అర్థము. కనుక ఈ వాక్యములు కూడ జగన్మిథ్యాత్వమును స్థాపించుట లేదు.

పూర్వపక్షము-

"అథాత ఆదేశః నేతి నేతి" (బృ. 4-3-6) అను శ్రుతి వాక్యము కూడ "ఇది కాదు ఇది కాదు" అని వ్యతిరేకార్థముతో చెప్పుట వలన ఇచ్చట బ్రహ్మ నిర్గుణత్వమే చెప్పబడుచున్నది.

సిద్ధాంతము-

ఇచ్చట "నేతి నేతి.." అను శ్రుతి వాక్యమునకు "ఇంత మాత్రమే కాదు, ఇంత మాత్రమే కాదు" అని అర్థము. ఇచట "ఇయత్త" అనగా "ఇతి" శబ్దముచే పరామర్శింపబడుచున్నది అని అర్థము. "ఇతి

న" అని ఇయత్తారహితముగా ఏ బ్రహ్మము చెప్పబడినదో, ఆ బ్రహ్మము కన్నను, స్వరూపము చేతను, గుణము చేతను వేరొక ఉత్కృష్ట మైన వస్తువు లేదు అని "న హ్యేతస్మాత్ ఇతి నేత్యన్యత్ పరమస్తి..." అను ఆ సందర్భమున నున్న వాక్యమునకు అర్థము. అంతియ కాని బ్రహ్మము తప్ప వేఱొక వస్తువు లేదని కాదు. కాకున్న, "అన్యత్ పరమ్" అను రెండు పదములు వ్యర్థమగును కదా. కనుక, ఇచ్చట "పరమ్" అనగా ఉత్కృష్టమైనదనియే అర్థము. కనుక, ఈ వాక్యములు కూడ పరబ్రహ్మము యొక్క సర్వోన్నత్యమును నిరూపించును తప్ప జగన్మిథ్యాత్వమును గాని, బ్రహ్మ నిర్విశేషత్వమును గాని ప్రతిపాదించుట లేదు.

పై విషయములు ఈ అధికరణమున "ప్రకృతైతావత్త్వమ్ హి ప్రతిషేధతి తతో బ్రవీతి చ భూయః" అను సూత్రమున నిష్కర్షించబడినవి. ఈ విధముగా బ్రహ్మము యొక్క ఉభయలింగత్వము ప్రతిపాదించబడుచున్నది. ఈ విషయములన్నియు శ్రీమాన్ దేశికులు పై ఒక్క శ్లోకములో సిద్ధాంతీకరించుచున్నారు.

కొందరు పూర్వపక్షులు "అట్లైన మనము శ్రుతినే అవలంబించెదము. శ్రుతి కూడ సర్వత్ర ప్రపంచపు మిథ్యాత్వమునే చెప్పుచున్నది. అనుచు "అసదేవేదమగ్ర ఆసీత్" ఇత్యాది శ్రుతుల వలన ప్రపంచ మిథ్యాత్వమే తత్త్వము అని వాదించెడు వారిని ఈ శ్లోకమున నిరారించుచున్నారు.

"అసత్తు నుండి సత్తు ఎట్లు సంభవించును" అను శ్రుతి కార్యము సత్ అని అంగీకరించి అసత్తు కారణమనుట విరోధించును.
"వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్" అను వాక్యమున "మృత్తికేత్యేవ" అను శబ్దము
కార్యమున కారణము కన్న వేఱైన ద్రవ్యముండుననుట మాత్రము ప్రతిక్షేపించును. కాని కార్యపు మిథ్యాత్వమును స్థాపించదు. అట్లే "నేహ నానాస్తి" అను వచనమునకు ప్రాధాన్యత నీయవలెనను వాదమును నిరాకరించి చెప్పుచున్నారు.
ఘటత్వ విశిష్టమైన ఘటము ఎట్లో, ప్రభావిశిష్టమైన సూర్యుడెట్లో అట్లే చేతనాచేతనాత్మకమైన విశేషణము వలన యుక్తమైన బ్రహ్మము నందునూ

బ్రహ్మమునకు ప్రకారముగా నుండి, బ్రహ్మమును వదలి యుండజాలని జగత్తులో,ఇట్టి విశిష్టమైన అంతర్భావమును పొంది ఏకరూపమైన బ్రహ్మమున
కార్యకారణ భావమూలక అబ్రహ్మాత్మకవాదము నానాత్వము లేదని చెప్పుట యుక్తమే యగును.
"నేతి నేతి" అను శ్రుతి వాక్యము కూడ పరమాత్మ యందు మొదట కొన్ని విశేషణములను చెప్పి నిర్దేశించిన దానిని "నేతి నేతి" అనుటచే పూరించుచున్నది.
అనగా మొదట తెలిపిన ప్రకారము విశిష్టమాత్రమును తెలిపి బ్రహ్మము అంతియే అనుట నిషేధించుచున్నది. "ప్రకృతైతావత్త్వం
హి ప్రతిషేధతి తతో బ్రవీతిచ భూయః" అను సూత్రమున ఈ అంశములే దృఢపరచబడినవి.

## 309. తత్తద్వస్తు ప్రదేశే సకలగుణతయా పూర్ణ దృశ్యః పరాత్మా

309. తత్తద్వస్తు ప్రదేశే సకలగుణతయా పూర్ణ దృశ్యః పరాత్మా
వృద్ధిహ్రాసాదిభేదోజ్ఝిత ఇతి హి జలాధార సూర్యోపమోక్తిః|
అస్పర్శోదాహృతిశ్చేన్నహి ఘటకరకాకాశదృష్టాంతయుక్తిః
తస్మాద్బ్రహ్మ ద్విలింగం ద్వివిధవిభవమిత్యేవ వేదాంతపక్షః||

తత్తద్వస్తు ప్రదేశే- శైల, సముద్ర, దేవ, తిర్యక్, మనుష్య, స్థావరాది వస్తు ప్రదేశముల యందు

సకలగుణతయా- పరిపూర్ణమైన కళ్యాణగుణములైన జ్ఞాన, శక్త్యాదులలో
పూర్ణదృశ్యః- పరిపూర్ణుడై పరమాత్మ యుండునని తెలియవచ్చును.
పరాత్మా- ఆ పరమాత్మ
వృద్ధి హ్రాసాదిభేదోజ్ఝిత ఇతి- ఆయా వస్తువులకు కలుగు వృద్ధి, హ్రాసాది భేదముల వలన విడచిపెట్టి యుండడు
ఇతి హి- అని ఇట్లు తెల్పుటకు
జలాధార సూర్యోపమోక్తిః- జలమున సూర్యబింబము యొక్క ఉపమానము చెప్పబడినది. "జలాధారేషు ఇవ అంశుమాన్" అని
అస్పర్శోదాహృతిః ఇతి చేత్- అన్నిటి యందూ యున్ననూ, వాటిచే స్పృశించబడకుండుటయే జలమున ప్రతిఫలించు సూర్య దృష్టాంతము వలన తెలియునని చెప్పినచో
ఘట కరకాకాశ దృష్టాంతయుక్తిః న హి- "ఆకాశమేకం హి యథా ఘటాదిషు పృథగ్భవేత్" అను మఱియొక వచనము వలన పరమాత్మను ఘటకకరకాదుల యందు యున్న ఆకాశపు దృష్టాంతమునకు ఒకే ఆకాశము వేఱ్వేఱుగా ఘటకరకాదులలో ప్రతిఫలించినట్లు ఒకే పరమాత్మ వివిధ చేతనాచేతనములలో వేంచేసియుండునని తెలిసికొనవలెను. అందువలన రెండు దృష్టాంతములకు సమన్వయము చేసికొని ఇట్లు చెప్పుకొను అర్థము ఉచితమైనది. అనగా ఏయే వస్తువులలో అతడున్ననూ ఆయా దోషములతో అతనికి స్పర్శ యుండదు అనియూ, ఒకే పరమాత్మ ఆయా వస్తువులలో వేఱ్వేఱుగా నుండుననియూ ఈ దృష్టాంతముల భావము.
తస్మాత్- అందువలన
బ్రహ్మద్విలింగమ్- బ్రహ్మము అఖిల హేయప్రత్యనీకత్వము మఱియు కళ్యాణ గుణాకరత్వము అను రెండు లక్షణములను కల్గి యుండుననునది
వేదాంతపక్షః- ఉపనిషత్ సమ్మతమైన సిద్ధాంతము. పరాశరాదులు "సమస్త కళ్యాణగుణాత్మకోసౌ" ఇత్యాది వాక్యములచే ఈ విషయమే ప్రతిపాదించి యున్నారు.
శ్రుతుల వలన, పరమాత్మ శైల, సముద్ర, దేవ, తిర్యక్, మనుష్య, స్థావరాది చేతనాచేతనముల యందు జ్ఞాన, శక్త్యాది కళ్యాణగుణములతో
పరిపూర్ణుడై యుండునని తెలియవచ్చును. ఆ పరమాత్మ ఆయా వస్తువులకు కలుగు వృద్ధి, హ్రాసాది భేదములు కల్గినను, తాను విడిచిపెట్టక వేంచేసి యుండును.
ఈ విషయము తెల్పుటకు జలాధారమున నున్న సూర్యబింబము యొక్క ఉపమానము చెప్పబడినది. "జలాధారేషు ఇవ అంశుమాన్" అని ఘట, కరకాదులందు వాటితో సంపర్కము లేక అనగా తాను స్పృశించబడక జలమునందు ప్రతిఫలించు సూర్యుని వలె యుండునని అచట చెప్పబడినది. "ఆకాశమేకం హి యథా ఘటాదిషు పృథగ్భవేత్" అను మఱియొక వచనము వలన ఒకే ఆకాశము ఘటకకరకాదుల యందు వేఱ్వేఱుగా కాన్పడినట్లు పరమాత్మ వివిధ వస్తువులలో వేంచేసియుండునను విషయము తెలుపబడినది. అందువలన రెండు దృష్టాంతములకు సమన్వయించి ఇట్లు అర్థము చేసికొనుట ఉచితమైనది. ఏయే వస్తువులలో అతడున్ననూ ఆయా దోషములతో అతనికి స్పర్శ యుండదు, అటులనే ఒకే పరబ్రహ్మము వేఱ్వేఱు వస్తువులలో వేఱ్వేఱుగా వేంచేసి యుండును అని ఈ దృష్టాంతముల భావము.
అందువలన బ్రహ్మము అఖిల హేయప్రత్యనీకత్వము మఱియు కళ్యాణ గుణాకరత్వము అను రెండు లక్షణములను కల్గి యుండుననునది
ఉపనిషత్ సమ్మతమైన సిద్ధాంతము. పరాశరాదులు కూడ "సమస్త కళ్యాణగుణాత్మకోసౌ" (ఈతడు సమస్త కళ్యాణగుణములు కలవాడు) ఇత్యాది వాక్యములచే ఈ విషయమే ప్రతిపాదించి యున్నారు.

ఇంతటితో "ఉభయలింగాధికరణము" ముగిసినది.

## ||అహికుండలాధికరణము||3-2-6||

## ||సూ.||ఉభయవ్యపదేశాత్త్వహికుండలవత్||3-2-26||

ఉభయవ్యపదేశాత్తు-తాదాత్మ్య వ్యపదేశమును, భేదవ్యపదేశమును కూడ (బ్రహ్మము కన్న లోకము భిన్నముగను, అభిన్నముగను కూడ) యున్నట్లు (శ్రుతి యందు) చెప్పబడుట చేత
అహి కుండలవత్- అహి కుండలన్యాయ ప్రకారము(సర్పము తన శరీరము కుంచించు కొనినట్లును పొడవుగా చేసినట్లుగను) అచేతనములన్నియును బ్రహ్మ స్వరూపమే యగును.

ఇది పూర్వపక్షసూత్రము. శ్రుతుల యందు కొన్ని చోట్ల బ్రహ్మమునకును, అచేతన పదార్థములకును తాదాత్మ్యమును, భేదవ్యపదేశమును కూడ చెప్పబడినందున, అహికుండల న్యాయ ప్రకారము అచేతన వస్తువులు పరబ్రహ్మ ఆకారవిశేషములే యగును.

## ||సూ.||ప్రకాశాశ్రయవద్వా తేజస్త్వాత్||3-2-27||

వా-అట్లు కాక
తేజస్త్వాత్- తేజోస్వరూపమగుట వలన
ప్రకాశాశ్రయవత్- ప్రకాశవంతములగు(సూర్యుడు మొదలైన) పదార్థముల వలెనే, అచేతన పదార్థములును పరబ్రహ్మ రూపమనుట స్వీకార్యము.

ఇదియును, పూర్వపక్ష సూత్రము.
ప్రకాశమును, ప్రకాశవంతమగు పదార్థమును తేజస్సగుటచే, ఈ రెంటికినీ తాదాత్మ్యము పొసగునట్లు అచేతన పదార్థము బ్రహ్మము యొక్క రూపమగుట పొసగును.

## ||సూ.|| పూర్వవద్వా|| 3-2-28||

వా- పై రెండు పూర్వపక్షములును అయుక్తము.కావున
పూర్వవత్- పూర్వము వలెనే

పైన చెప్పిన రెండు పక్షములును దోష యుక్తములు. కావున, పూర్వము చెప్పిన అంశాంశి భావమే యుక్తమైనది.

## ||సూ.|| ప్రతిషేధాచ్చ||3-2-29||

ప్రతిషేధాచ్చ- బ్రహ్మమునందు అచిత్పదార్థ ధర్మములను నిషేధించుట వలనను, (అంశాంశిభావము సిద్ధించుచున్నది. )

బ్రహ్మము నందు అచిత్పదార్థము యొక్క ధర్మములను నిషేధించుట వలన అంశాంశిభావము సిద్ధించుచున్నది.
వెనుకటి "ఉభయలింగాధికరణము" నందు, "ద్వే వావ బ్రహ్మణో రూపే" అని మూర్తముగను, అమూర్తముగను యున్న అచేతన పదార్థములు పరబ్రహ్మ రూపమని చెప్పబడినది. "అథాత ఆదేశో నేతి నేతి" అను శ్రుతి వాక్యమున పరబ్రహ్మము మూర్తామూర్త అచిద్వస్తు మాత్ర విశిష్టమైనదనియును చెప్పబడినది. "నహ్యేతస్మాదితినేత్యన్యత్పరమస్తి" అను శ్రుతి వాక్యమున బ్రహ్మము కన్న నధికమింకొకటి లేదని తెలుపబడినది. ఈ విషయము ప్రతిపాదించుటకై "అథ నామధేయం సత్యస్య సత్యమితి ప్రాణా వై సత్యమ్ తేషామేవ సత్యమ్" జీవులకన్న పరబ్రహ్మము సత్యము, అనగా
ఈతనికి జ్ఞాన సంకోచాదులుండవనియు చెప్పబడినది. మరియు, "ప్రధానక్షేత్రజ్ఞపతిర్గుణేశః" అనగా బ్రహ్మము ప్రకృతి, పురుషులకును గుణములకును స్వామి యనియు ఇట్లు అచిత్పదార్థజాతము బ్రహ్మ యొక్క ఆకారముగా నుండినను, అందలి దోషములు స్వల్పమైనను బ్రహ్మమునకు సంబంధంచవనియును తెలుపబడినది.
ఈ విధముగా పరబ్రహ్మము అచిద్రూపమున పరిణమించిన, ఆ అచిద్రూపము గూర్చియు, అది బ్రహ్మమునకు ఆకారమగు విధమును గూర్చియు ఈ అధికరణమున విచారించబడుచున్నది.

సంశయము- అచిద్వస్తువునకు, బ్రహ్మరూపము పాము చుట్టుకొనుటయు(దీనినే అహికుండల న్యాయమని యందురు), సాగి యుండుట వలె రెండు అవస్థలు కలదిగా యున్నదా, లేక ప్రభయును, ఆ ప్రభను గల పదార్థముల వలె, ఒకే తేజో జాతికి చెందినవియై, అభిన్నములును, ధర్మము, ధర్మి యగుట వలన భిన్నములుగను యున్నట్లు అచిత్బ్రహ్మములను పరిగణించవలెనా అని సంశయము.

పూర్వపక్షము-
1. "బ్రహ్మైవేదం సర్వమ్" (బృ. 4-5-1) "ఈ లోకమంతయునూ బ్రహ్మమే") అను శ్రుతి వాక్యము వలన జగత్, బ్రహ్మములు భిన్నము కాదని తెలియుచున్నది. అటులనే "హంతాహమిమాస్తిస్రో దేవతాః అనేన జీవేన ఆత్మనా అనుప్రవిశ్య ....") అనగా "ఈ మూడు భూతములను నేనుగా యుండు ఈ జీవునితో వ్యాపించి నామరూప విభాగము చేయుదును" అని చెప్పబడుట వలన, జగత్, బ్రహ్మములు భిన్నమనియూ తెలియుచున్నది. ఈ రెంటినీ సమన్వయించుటకై, సర్పము, తన శరీరమును సంకోచింప చేయుట, మరల దీర్ఘముగా చేయుట వలె, పరమాత్మ సృష్టికి ముందు సూక్ష్మ రూపమును, సృష్ట్యనంతరము స్థూల రూపమును ధరించుట వలన బ్రహ్మమే ఈ విధమైన పరిణామము చెందును. అనగా, బ్రహ్మము యొక్క అవస్థాభేదమే ఈ జగత్తున అచిత్పదార్థములని తెలియు చున్నది. ఈ విధముగా భేద, అభేద శ్రుతుల సమన్వయము సిద్ధించుచున్నది .

2. కాని, పైన చెప్పబడినట్లు బ్రహ్మము పరిణామము కలుగుననిన, బ్రహ్మమునకు అపరిణామత్వము చెప్పు శ్రతులు బాధితమగును, కనుక ఈ విధముగ చెప్పుట అయుక్తమనిన, అట్లు కాక, ధర్మి, ధర్మముల వలె (సూర్యుడు, ప్రభ వల) ఏకజాతీయ యోగముచే అభిన్నత్వమును, వేఱ్వేఱు పదార్థములగుటచే భిన్న త్వమును కూడ కలిగి, కాంతి, సూర్యుల సంబంధము కలిగి యుండుననునది రెండవ పూర్వపక్ష వాదము.

సిద్ధాంతము-

1. పూర్వపక్షమున చెప్పబడినట్లు జగత్బ్రహ్మముల సంబంధము "అహి కుండల న్యాయము" ప్రకారముగా నుండునని అంగీకరించిన, బ్రహ్మ స్వరూపమునకే అచిద్ద్రవ్య స్వరూపమును అంగీకరించినట్లగును. అనగా అచిత్పదార్థ దోషములు పరబ్రహ్మమునకు సంక్రమించును. ఇది అయుక్తము.

2. కాంతి, కాంతి పదార్థముల వలె కేవలము ధర్మ, ధర్మి సామ్యమును జగత్, బ్రహ్మములకు అంగీకరించిన, జగత్, బ్రహ్మముల అపృథక్సిద్ధ స్థితితో బాటు ధర్మమున సంభవించు దోషములు ధర్మికి సంక్రమించినట్లు, అచిత్పదార్థ దోషములు బ్రహ్మమునకును ప్రాప్తించును. కావున, అచిత్బ్రహ్మములు సజాతీయములు కాజాలవు.

3. కనుక , అచిత్బ్రహ్మములను, శరీర, శరీరి సంబంధమున అపృథక్సిద్ధ స్థితిలో నుండునని చెప్పినపుడు, శరీర దోషములు శరీరికి సంక్రమించనట్లు, అచిద్దోషములు బ్రహ్మమునకు సంక్రమించవు. అటులనే, శరీరము, శరీరి ఏక జాతీయములు కానట్లు అచిత్బ్రహ్మములును ఏక జాతీయములును కావు, కాని అపృథక్సిద్ధ స్థితిలో కలసి యుండును.

## 310. విశ్వస్రష్టుః స్వదుఃఖ ప్రజననమిహ న స్వాంశతోచిత్వక్లృప్తౌ

**310. విశ్వస్రష్టుః స్వదుఃఖ ప్రజననమిహ న స్వాంశతోచిత్వక్లృప్తౌ
మృత్ తత్కార్యాదికం చ స్వరసమిహ బహూదాహృతం సప్రతిజ్ఞమ్|
తస్మాదవ్యాకృతాదిః విహరణ నియతావిక్రియైవేతి చేన్న
స్వాంశే మౌఢ్యం వితన్వన్ విహరతి భగవానిత్యనర్థానపోహాత్||**

విశ్వస్రష్టుః- జగత్కారణమైన పరబ్రహ్మము
స్వాంశతః అచిత్వ క్లృప్తౌ- తన అంశము నుండియే అచిత్పదార్థసమూహమును సృజించిన,
స్వదుఃఖ ప్రజననం ఇహ- తనకే దుఃఖమును కల్గించుకొనుట
న- యుండదు. ఏలనన, అచేతనమునకు దుఃఖమనునది లేదు.
ఇహ- బ్రహ్మము తన ఒక అంశము నుండి అచిద్వర్గము సృజించుట యందు
సప్రతిజ్ఞమ్- ప్రతిజ్ఞాపూర్వకముగా
ఉదాహృతమ్- దృష్టాంతముగా చెప్పబడినది.
బహు- మృత్పిండ, లోహ, మణి ఇత్యాది రూపముల బహువిధములుగా నున్న
మృత్ తత్కార్యాదికం చ-
మన్ను మఱియు దాని నుండి వచ్చు కార్యభేదములు
స్వరసమ్-అత్యంతము అనుగుణమే యగును.
తస్మాత్- ఇట్లే దృష్టాంతముల స్వారస్యముండుట వలన
అవ్యాకృతాదిః- ప్రకృతి, మహత్తు, అహంకారము మొదలైన అచిత్పదార్థముల సమూహమంతయూ
విహరణ నియతా- లీలావశుడైన పరమాత్మచే సృజింపబడిన
విక్రియైవ- తన ఒక అంశపు వికారములే అగుటకు తగినది. అచిద్వర్గమంతయూ ఇట్లే బ్రహ్మ అంశము నుండియే సంభవించును.
ఇతి చేత్ న- ఇట్లు సందేహించిన అది అయుక్తము.
భగవాన్- జ్ఞానానందాత్ముడైన పరమాత్మ
స్వాంశే- తన స్వరూపము యొక్క ఒక అంశము నందు
మౌఢ్యం వితన్వన్- జడ స్వభావమును పొందినవాడై

విహరతి ఇతి- లీలను అనుభవించును, అని కల్పన చేయుట
అనర్థానపోహాత్- తనకే అనర్థమును తెచ్చుకొను స్థితికి చేరుట వలన బ్రహ్మము తన ఒక అంశము నుండి అచేతనమై వ్యవహరించుననుట అయుక్తము.
ఈ శ్లోకమున పరబ్రహ్మము
తాను, అచేతన రూపమును పొంది దుఃఖ భాజనుడు కాజాలడను విషయము వివరించబడుచున్నది.

అనర్థమనునది రెండు విధములుగా నుండును.
దుఃఖము కలుగచేయుట ఒకటి. నిరతిశయమైన ఆనందమయమగు వస్తువు యందు మౌఢ్యమును అనగా జడత్వమును పొందియుండుట ఇంకొక విధము. అచిద్వస్తువునందు, దుఃఖము కలుగ చేయుట లేకున్ననూ, నిరతిశయమైన జ్ఞానానంద స్వరూపమైన వస్తువైన బ్రహ్మమున, ఒక అంశమునందు జడమైన అచేతనమై, పరిణమించునని చెప్పుట కూడ ఆ బ్రహ్మమునకు అనర్థమును కల్గించుటయే యగును. అందువలన, బ్రహ్మము తన ఒక అంశము నందు, అచేతనమై పరిణమించునని కల్పించుట యుక్తము కాదు.
జగత్కారణమైన పరబ్రహ్మము
తన అంశము నుండియే అచిత్పదార్థసమూహమును సృజించిన, తనకే దుఃఖమును కల్గించుకొనుట యుండదు. ఏలనన, అచేతనమునకు దుఃఖమనునది లేదు.
బ్రహ్మము తన ఒక అంశము నుండి అచిద్వర్గము సృజించుట "సర్పము తాను చుట్ట చుట్టకొని యున్నప్పుడును, సాగి నిటారుగా యున్నప్పుడును అనెడు రెండు అవస్థలలోనుండునట్లు పరమాత్మ కూడ రెండు అవస్థలలో నుండునట్లు అహికుండల దృష్టాంతము చెప్పవచ్చును. అనగా సృష్టికి పూర్వము సూక్ష్మస్థితిలో నుండి, సృష్ట్యనంతరము తన అంశమే అచిత్తుగా పరిణమించును అని చెప్పవచ్చును.
మృత్పిండ, లోహ, మణి ఇత్యాది రూపముల బహువిధములుగా నున్న అచిత్తున,
మృదాదుల నుండి వచ్చు కార్యభేదముల దృష్టాంతము
అత్యంతము అనుగుణమే యగును.
ఇట్లు దృష్టాంతముల స్వారస్యముండుట వలన
ప్రకృతి, మహత్తు, అహంకారము మొదలైన అచిత్పదార్థముల సమూహమంతయూ లీలావశుడైన పరమాత్మచే సృజింపబడిన
తన యొక్క ఒక అంశపు వికారములే అగుటకు తగినది. అచిద్వర్గమంతయూ ఇట్లే బ్రహ్మ అంశము నుండియే సంభవించును.
ఇట్లు సందేహించిన అది అయుక్తము.(ఇంత వర కు పూర్వపక్షము) జ్ఞానానందాత్మ్కుడైన పరమాత్మ తన స్వరూపము యొక్క ఒక అంశము నందు జడ స్వభావమును పొందినవాడై
లీలను అనుభవించును, అని కల్పన చేయుట తనకే అనర్థమును తెచ్చుకొను స్థితికి చేరినట్లగును. కనుక బ్రహ్మము తన ఒక అంశము నుండి అచేతనమై వ్యవహరించుననుట అయుక్తము.

## 311. కశ్చిన్నిత్యోచిదంశో వివిధ వికృతిమాన్ బ్రహ్మణీత్యాహురేశే

**311. కశ్చిన్నిత్యోచిదంశో వివిధ వికృతిమాన్ బ్రహ్మణీత్యాహురేశే ఫేనాదిన్యాయతోకన్యే సతి వికృతి వశాత్ జ్ఞాజ్ఞసర్వజ్ఞభాగాన్| చంద్ర జ్యోత్స్నాదినీత్యా కతిచదిహ జగత్ బ్రహ్మణోర్యేక జాత్యమ్ సర్వేతే సర్వవేద స్వరసగతిహతేరత్ర విత్రాసనీయాః||**
ఏకే- కొందరు దార్శనికులు

బ్రహ్మణి- బ్రహ్మ స్వరూపమున
కశ్చిదంశః- ఏదియో ఒక అంశము
నిత్యః- అనాదిసిద్ధమైన
అచిత్- చైతన్య శూన్యమైన అచేతనమై
వివిధ వికృతిమాన్ ఇతి- మహత్తు, అహంకారము మొదలైన నానావిధమైన వికారములను పొందుటకున్నట్లు
ఆహుః- చెప్పెదరు.
అన్యే- మఱి కొందరు దార్శనికులు
సతి- సద్రూపమైన బ్రహ్మ యందు
ఫేనాది న్యాయతః- సాగరమునందు తరంగములు, నురుగు, బుద్బుదముల వలె
జ్ఞాజ్ఞసర్వజ్ఞ భాగాన్- చిత్తు, అచిత్తు, ఈశ్వరుడు అను మూడు అంశములను
వికృతి వశాత్- పరిణమించు కారణము వలన కలుగును అని చెప్పెదరు.
కతిచేత్- మఱి కొందరు
చంద్రజ్యోత్స్నాది నీత్యా- చంద్రుడు-కాంతి, సూర్యుడు-వేడి అను విధముగా
ఇహ- ఈ విషయమున వారు
జగద్బ్రహ్మణోః ఐకజాత్యమ్ ఆహుః- జగత్తును, బ్రహ్మమును ఒకే జాతికి చెందినట్లు చెప్పెదరు. అనగా, చంద్రుడు- వెన్నెల అను రెండును తేజోరూపములగుట చేత అవి రెండునూ, ఒకే జాతికి చెందినవని భావము. వీరు స్వరూపైక్యత చెప్పరు.
తే సర్వే- పైన చెప్పబడిన ఈ అందరునూ
అత్ర- ఈ అధికరణమునందు
సర్వవేద స్వరస గతి హతేః- అన్ని ఉపనిషత్తుల నుండి తెలియవచ్చు స్వరసమైన ఉపదేశమునకు విరోధమగుట వలన
విత్రాసనీయాః- నిరాకరింపబడుచున్నారు. వీరందరునూ సర్వజ్ఞుడైన బ్రహ్మమునకు
దాని స్వరూపము యొక్క ఒక అంశమైన జడత్వమును చెప్పుచున్నవారు మాత్రమే. మఱి కొందరు నిర్వికారమైన బ్రహ్మమునకు వికారములతో కూడుకొనిన అనర్థమును పొందినట్లు చెప్పెదరు. "భోక్తా భోగ్యం ప్రేరితారమ్ చ" అని చెప్పు శ్రుతికి వీరు చెప్పు అభిప్రాయములు విరోధి యగుట వలన వీరందరూ నిరసించబడినవారే అగుచున్నారు.
ఈ శ్లోకమున పరమాత్మనుండి జగదుత్పత్తి విషయమై కొందరు దర్శనకారుల అభిప్రాయములు ఎట్లు శ్రుతిప్రోక్తము కాకపోవుట వలన నిరాదరణీయములో ప్రస్తావించబడుచున్నది.

కొందరు ,దార్శనికులు
బ్రహ్మ స్వరూపమున ఏదియో ఒక అంశము అనాదిసిద్ధమైన
చైతన్య శూన్యమైన అచేతనమైన మహత్తు, అహంకారము మొదలైన నానావిధమైన వికారములను పొందుతున్నట్లు చెప్పెదరు.
మఱి కొందరు దార్శనికులు
సద్రూపమైన బ్రహ్మ యందు సాగరమునందు తరంగములు, ఫేనము, బుద్బుదముల వలె
చిత్తు, అచిత్తు, ఈశ్వరుడు అను మూడు అంశములును
పరిణమించుచున్నవని అని చెప్పెదరు.
మఱి కొందరు చంద్రుడు-కాంతి, సూర్యుడు-వేడి అను విధముగా
ఈ విషయమున వారు జగత్తును, బ్రహ్మమును ఒకే జాతికి చెందినట్లు చెప్పెదరు. అనగా, చంద్రుడు- వెన్నెల అను రెండును తేజోరూపములగుట చేత అవి రెండునూ, ఒకే జాతికి చెందినవని భావము. వీరు స్వరూపైక్యత చెప్పరు.
పైన చెప్పబడిన ఈ అందరునూ ఈ అధికరణమునందు అన్ని ఉపనిషత్తుల నుండి తెలియవచ్చు స్వరసమైన ఉపదేశమునకు విరోధమగుట వలన నిరాకరించబడదగుదురు. వీరందరూ సర్వజ్ఞుడైన

బ్రహ్మమునకు దాని స్వరూపము యొక్క ఒక అంశమైన జడత్వమును చెప్పుచున్నవారు మాత్రమే. మఱి కొందరు నిర్వికారమైన బ్రహ్మము తాను పరిణామము చెందుట వలన వికారమును కల్గియున్న అనర్థమును పొందినట్లు చెప్పెదరు. కాని "భోక్తా భోగ్యం ప్రేరితారమ్ చ" అని చెప్పు శ్రుతికి వీరు చెప్పు అభిప్రాయములు విరోధి యగుట వలన వీరందరూ నిరసించబడినవారే అగుచున్నారు. అనగా అచిత్బ్రహ్మములకు, శరీర-శరీరి సంబంధమే శిష్టజనాదరణీయమును, శ్రుతిప్రోక్తమునై యున్నది.

ఇంతటితో "అహికుండలాధికరణము" ముగిసినది.

## ||పరాధికరణము||3-2-7||

## ||సూ.|| పరమత సేతూన్మానసంబంధభేదవ్యపదేశేభ్యః||3-2-7||

సేతూన్మానసంబంధభేదవ్యపదేశేభ్యః- పరమాత్మ సేతువు అనియును, దీనికి మానము(కొలత)ను, ప్రాపకమైన దీనికి వేఱొక ప్రాప్యముతో) సంబంధమును , (ఆ వేఱు వ్యక్తితో) భేదమును చెప్పుట చేత అతః పరమ్- ఈ పరమాత్మ వస్తువు కన్న వేఱొక గొప్ప పదార్థము కలదు.

ఇది పూర్వపక్ష సూత్రము.
పరమాత్మను సేతువు అనియును, దానికి మానమును అనగా పరిమితిని, పరమాత్మను ప్రాపకముగా మాత్రము చెప్పి ప్రాప్యముతో సంబంధమును చెప్పుటయు, ఆ వేఱు వ్యక్తితో భేదమును చెప్పుటయు కొన్ని శ్రుతి వాక్యముల కన్పడుట చేత పరమాత్మ కన్న వేఱైన గొప్ప పదార్థము కలదు.

## ||సూ.|| సామాన్యాత్తు||3-2-31||

సామాన్యాత్ తు- సామాన్యమైన (రెండు ప్రక్కలను ఉన్న పదార్థములను కలసిపోకుండ కాపాడుట అను) గుణము
చేతనే (సేతు శబ్దము చెప్పబడు చున్నది).

చేతనాచేతనములను
రెంటినీ కాపాడుట అను గుణము వలన పరమాత్మ "సేతు" శబ్దముచే చెప్పబడుచున్నాడు.

## ||సూ.||బుద్ధ్యర్థః పాదవత్||3-2-32||

పాదవత్- పాదవ్యపదేశము వలెనే
బుద్ధ్యర్థః- ఉపాసనము కొరకు చేయబడెను.

బ్రహ్మము పాదములు కలదని చెప్పినట్లు, బ్రహ్మము పరిమితి కలదని చెప్పుట ఉపాసన కొరకని తెలిసికొనవలెను.

## ||స్థానవిశేషాత్ప్రకాశాదివత్||3-2-33||

ప్రకాశాదివత్- ప్రకాశము మొదలగు వానివలెనే
స్థానవిశేషాత్- ఉపాధి విశేషమును బట్టి (పరిమితి విశేషము ఉపపన్నమగును)

కిటికీల వంటి ఉపాధుల వలన కాంతి పరిమితమైనట్లు, వాగాది రూప సంబంధము వలన బ్రహ్మము తత్పరిమితమైనదిగ అనుసంధింపబడుచున్నది.

## ||సూ.|| ఉపపత్తేశ్చ||3-2-34||

ఉపపత్తేశ్చ- శ్రుత్యుపపత్తి యుండుట వలన బ్రహ్మమే భక్తులు తనను చేరుటకు ఉపాయమగును. అనగా పరమాత్మ తాను ప్రేమించు వారిని తనను తానే పొందించును అని శ్రుతి వాక్యము చెప్పుచున్నది.

## ||సూ.|| తథాన్యప్రతిషేధాత్||3-2-35||

తథా- అట్లే
అన్యప్రతిషేధాత్- పరమాత్మ కన్న గొప్పది వేఱొకటి లేదని చెప్పి
 యుండుటచేత
(పరబ్రహ్మమే ప్రాప్య ప్రాపకములని సిద్ధమగుచున్నది.)

శ్రుతుల యందు పరబ్రహ్మము కన్న గొప్పది మరొకటి లేదని చెప్పబడి యుండుట చేత, పరబ్రహ్మమే ప్రాప్య ప్రాపకములని సిద్ధమగు చున్నది.

## ||సూ.|| అనేన సర్వగతత్వమాయామశబ్దాదిభ్యః||3-2-36||

అనేన- పూర్వోక్త హేతువుల వలనను
ఆయామశబ్దాదిభ్యః- వ్యాప్తి బోధకములగు శ్రుతి, స్మృతుల వలనను,
సర్వగతత్వము- సర్వవ్యాపకత్వము
(విజ్ఞాయతే- తెలియుచున్నది)

పూర్వము చెప్పిన హేతువుల వలనను, పరమాత్మ వ్యాప్తి బోధకములగు శ్రుతి, స్మృతుల వలనను, పరమాత్మ సర్వవ్యాపకత్వము తెలియుచున్నది.

ఉభయలింగాధికరణమున పరమాత్మ నిఖిల హేయప్రత్యనీకుడనియు, సకలకళ్యాణగుణాకరుడనియు నిష్కర్షించబడినది. అహికుండలాధికరణమున పరమాత్మ అచిత్పదార్థముతో కూడి యున్ననూ తద్దోషములు సంప్రాప్తించవని నిరూపించబడినది. ఈ అధికరణమున, పరమాత్మ కన్న ఉత్కృష్టమైన తత్త్వము వేఱొకటి లేదు అను విషయము నిర్ధారించబడుచున్నది.

పూర్వపక్షము-

1. "య ఆత్మా స సేతుర్విధృతిః" (ఛాం. 8-4-1) అను శ్రుతి వాక్యము "పరమాత్మను సేతువు" అని చెప్పుచున్నది. సేతువు అనగా, ఒక ప్రాప్యమును పొందవలసిన సాధనము అనగా ఒక ఒడ్డు నుండి, చేరవలసిన మఱియొక ఒడ్డును చేరుటకు ఉపయోగపడునదిగా లోక వ్యవహారము. అనగా, పరమాత్మ కేవలము సాధనము తప్ప ప్రాప్యము కాదనియూ, పరమాత్మ కన్న ఉత్కృష్టమైన ప్రాప్యము వేఱొకటి యున్నదని ఈ శ్రుతి వాక్యము వలన తెలియుచున్నది.

2. "చతుష్పాత్ బ్రహ్మ" (ఛాం. 3-18-2 ) అనగా "ఈ బ్రహ్మము నాలుగు పాదములు గలది, "షోడశకలమ్"(ప్రశ్న. 6-1) "పదునారు కళలు కలది" మున్నగు శ్రుతి వాక్యములు ఈ పరమాత్మకు పరిమితిని విధించుచున్నవి. దీనిని బట్టి, ఇట్లు పరిమితి గల వస్తువు కన్న ఉత్కృష్టమైన వస్తువు వేఱొకటి యుండవలెనని తెలియుచున్నది.

3. "అమృతస్యైష సేతుః"(ముం. 2-2-5) అనగా పరమాత్మ మోక్షమును పొందించునది అని చెప్పబడుట వలన పరమాత్మకు, మోక్షతత్త్వమునకు ఉపాయ-ఉపేయ సంబంధమున్నదని తెలియుచున్నది.

4. "పరాత్పరం పురుషముపైతి" (ముం. 3-2-8) అనగా "పరమాత్మ కన్న గొప్ప పురుషుని పొందుచున్నాడు" అనియూ, "పరాత్పరమ్ యన్మహతో మహాంతమ్" (తై. నా. 1-5) అనగా "పరమాత్మ కన్న ఉత్కృష్టమైనది" మున్నగు శ్రుతి వాక్యములు పరమాత్మ కన్న గొప్ప తత్త్వము వేఱొకటి యున్నదనియు, "తతో యదుత్తరతరం తదరూపం అనామయమ్(శ్వే 3-10) "ఆ పురుషుని కన్న గొప్పదైన అది రూపము లేనిది, దోషరహితమైనది" అనియు చెప్పబడుట వలన పరమాత్మ కన్న ఉత్కృష్టమైన తత్త్వము వేఱొకటి కలదని తెలియుచున్నది.

సిద్ధాంతము-

1. " ఆత్మా స సేతుః.." అను వాక్యమున, తనకు రెండు ప్రక్కలైన చేతనాచేతనములను కాపాడువానిగా పరమాత్మ తెలుపబడుచున్నాడు. "సేతుం తీర్త్వా" యనిన, సేతువును దాటి వేఱొకటి పొందుట అని కాక, "వేదాంతమ్ తరతి" యనినట్లు "సేతువును చేరి" అనగా పరమాత్మను చేరి అని భావము.

2. "చతుష్పాత్ బ్రహ్మ" ఇత్యాది వాక్యములందు పరమాత్మ యొక్క ఉపాసనా సౌలభ్యమునకై పరిమితి తెలుపబడుచున్నది. అంత మాత్రమున పరమాత్మ అనంతత్వమును ప్రశ్నించజాలము.

3. "అమృతస్యైష సేతుః" ఇత్యాది వాక్యములందు, పరమాత్మను పొందుటకు పరమాత్మయే ఉపాయమను విషయము చెప్పబడుచున్నది. అనగా, ఉపేయమైన పరమాత్మను పొందుటకు ఉపాయము కూడ పరమాత్మయేనను విషయము ఉపనిషత్ప్రోక్తము.

4. "పరాత్పరం పురుషం ఉపైతి" మున్నగు వాక్యములలో పరమాత్మ కన్న ఉత్కృష్ఠమైనది వేఱొకటి గలదని అర్థము కాదు. "యస్మాత్పరం నాపరమస్తి కించిత్..." (శ్వే. 3-9) "ఏ పరమాత్మ కన్న గొప్పది వేఱొకటి లేదో, "పరాత్పరం యన్మహతో మహాంతమ్" (తై. నా. 1-5) "చేతనాచేతనముల కన్న గొప్పదైన పరమాత్మ తత్త్వమును", "తతో యదుత్తరతరం తదరూపం అనామయం"(శ్వే. 3-10) "అతని కన్న గొప్పది ఏది యున్నదో అది ఇది అని నిర్ణయించ గల రూపము లేనిది, ఏ దోషములు లేనిది యై యున్నది" మున్నగు వాక్యములు చెప్పబడిన ఈ ప్రకరణమున, శ్వేతాశ్వతరోపనిషత్తులో, "వేదాహమేతం" అని ప్రారంభించబడి, "నాన్యః పంథా అయనాయ విద్యతే" అనగా పరమాత్మయే మోక్ష సాధనమని నిర్ణయించి, "యస్మాత్పరం నాపరమస్తి" అని ఆ పరమపురుషుడే ఉత్కృష్ఠుడనియు, అంతకు మించి గొప్పది వేఱొకటి లేదనియు నిష్కర్షించినప్పుడు అంతకన్న గొప్పదివేఱొకటి కలదని చెప్పుట కుదరదు కదా.
"యదుత్తరతరం" అనగా "ఇతరముల కన్న గొప్పదైన ఏ తత్త్వము కలదో "తత్" అనగా అది రూపము లేనిదిగను, దోషములు లేనిదిగను యున్నది, దానిని తెలిసికొనిన వారు మోక్షమును పొందెదరు అని ఆ వాక్యముల అర్థము.

"పరాత్పరమ్ పురుషముపైతి దివ్యమ్" అను వాక్యమునకు పూర్వము "దివ్యోహమూర్తః పురుషః..." అని చెప్పబడి యుండుట వలన, ఏ పురుషుడు చెప్పబడినాడో అతడు, అవ్యాకృతమైన అక్షరము కంటెను, పరుడైన సమష్టి పురుషుని కన్నను పరుడు, సర్వజ్ఞుడైన పరమపురుషుడు, అతడే పరాత్పరుడు అన్నపుడు కూడ చెప్పబడుచున్నాడు. కనుక, పరమాత్మ కన్న వేఱొక ఉత్కృష్ఠమైన వస్తువు కలదని ఈ వాక్యములు బోధించుట లేదు.

5. "యచ్చ కించిత్ జగత్సర్వమ్..." (తై. నా. 11),అనగా "సమస్త పదార్థముల లోననూ, బయటనూ పరమాత్మ వ్యాపించియున్నాడు", "నిత్యం విభుం సర్వగతం"(ముం. 1-1-6) "నిత్యుడును, అన్నియును అయినవాడును, విభువును అయిన పరమాత్మ", ఇత్యాది అనేక శ్రుతివాక్యములు పరమాత్మ సర్వోన్నత్యమును ముక్త కంఠముతో ఘోషించుచున్నవి. కనుక, జగత్కారణమైన పరబ్రహ్మము కన్న ఉత్కృష్ఠమైనది వేఱొక తత్త్వము లేదనుట నిర్వివాదాంశము.

## 312. సేతుం తీర్త్వత్యధీతేః పరిమితివచనాత్ ప్రాప్య సంబంధితోక్తేః

### 312. సేతుం తీర్త్వత్యధీతేః పరిమితివచనాత్ ప్రాప్య సంబంధితోక్తేః అన్యాధిక్యశ్రుతేః అప్యతివహన నయాత్ కారణం ప్రాపకం స్యాత్| ప్రాప్యం త్వన్యత్ భవేదిత్యసదనవధికే కారణే ప్రాప్యతోక్తేః సేతుత్వాదుక్తిరస్మిన్ బహుభిరవిహతాం వృత్తి మంగీకరోతు||

సేతుం తీర్త్వా ఇత్యధీతేః- "ఏతం సేతుం తీర్త్వా అంధస్సన్ అనంధో భవతి" మున్నగు శ్రుతి వాక్యములందు "సేతువును దాటి వేఱొక తీరమును చేరుటకు" అను శ్రుతి వాక్యము వలననూ,
పరిమితి వచనాత్- "చతుష్పాద్బ్రహ్మ, షోడశకలమ్" మున్నగు శ్రుతులందు జగత్కారణభూతుడైన బ్రహ్మమునకు పరిమితిని చెప్పుట వలననూ,
ప్రాప్యసంబంధితోక్తేః- "అమృతస్య పరం సేతుమ్" అను శ్రుతి వాక్యముల బ్రహ్మము కన్ననూ వేఱొకటి ప్రాప్యమైనది అని చెప్పుట వలననూ

అన్యాధిక్యశ్రుతేరపి- "పరాత్పరం యన్మహతో మహాంతమ్", "తతో యదుత్తరతరమ్" మున్నగు శ్రుతులందు "అన్నిటికన్ననూ గొప్పదను పరబ్రహ్మము కన్న వేఱొక గొప్ప వస్తువున్నదని చెప్పబడుట వలననూ
అతివహన నయాత్- అతివాహకులు అర్చిరాది మార్గమున వేఱొక తీరమునకు నడిపించు విధముగా కారణమ్ ప్రాపకమ్ స్యాత్- జగత్కారణరూపమైన బ్రహ్మము ప్రాపకమే అగును.
ప్రాప్యంతు అన్యత్ భవేత్- జగత్కారణ భూతుడైన బ్రహ్మము కన్న ప్రాప్యమైన వస్తువు వేఱొకటి కావలెను.
ఇత్యసత్- ఇట్లు సందేహించుట అయుక్తము.
ఏలనన
అనవధికే కారణే ప్రాప్యతోక్తేః- స్వరూపము చేతనూ, గుణముల చేతను తనకన్న అధికమైనది లేక జగత్కారణమైన బ్రహ్మవస్తువే "ప్రాప్యము" అని శ్రుతులు చెప్పుచున్నవి. "కారణంతు ధ్యేయః" అను శ్రుతియూ ఇట్లే చెప్పుచున్నది. ఎవరిని ధ్యానించవలెను అనగా "బ్రహ్మవిత్ ఆప్నోతి పరమ్" అనియు "బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి" అను శ్రుతియు నిర్దేశించి ప్రాప్యమును, ప్రాపకమును ఒకే బ్రహ్మ అని ఉద్ఘోషించుచున్నది. అట్లైన సేతు అని చెప్పుట ఎట్లు కుదురును. అనిన
అస్మిన్ సేతుత్వాదుక్తిః- జగత్కారణమును, తానే ప్రాప్యమూ, ప్రాపకమునూ అయిన బ్రహ్మమునందు సేతుత్వము మొదలైన నిర్దేశములను చేసియున్ననూ
బహుభిః అవిహతాంవృత్తిం అంగీకరోతు- బహు ప్రమాణములచే అవిరుద్ధముగా అర్థనిరూపణము చేయుటను అంగీకరించవలయును. పరమాత్మయే
ప్రాప్యుడునూ, ప్రాపకుడునూ అగునని సమస్త ఉపనిషత్తుల యందును ఉద్ఘోషించబడినది. అందువలన, "సేతు" మొదలైన శబ్దములకు ఉచితమైన అర్థమును నిశ్చయించ వలయును.
ఈ శ్లోకమున వరమాత్మ కన్న ఉత్కృష్టమైనది వేఱొకటి యున్నదని పూర్వపక్షులు పేర్కొను కొన్ని శ్రుతివాక్యముల అర్థము వివరించబడుచున్నది.

"ఏతం సేతుం తీర్త్వా అంధస్సన్ అనంధో భవతి" మున్నగు శ్రుతి వాక్యములందు "సేతువును దాటి వేఱొక తీరమును చేరుటకు" అను శ్రుతి వాక్యము వలననూ,
"చతుష్పాద్బ్రహ్మ, షోడశకలమ్" మున్నగు శ్రుతులందు జగత్కారణభూతుడైన బ్రహ్మమునకు పరిమితిని చెప్పుట వలననూ,
"అమృతస్య పరం సేతుమ్" అను శ్రుతి వాక్యముల బ్రహ్మము కన్ననూ వేఱొకటి ప్రాప్యమైనది అని చెప్పుట వలననూ
"పరాత్పరం యన్మహతో మహాంతమ్", "తతో యదుత్తరతరమ్" మున్నగు శ్రుతులందు "అన్నిటికన్ననూ గొప్పదను పరబ్రహ్మము కన్న వేఱొక గొప్ప వస్తువున్నదని చెప్పబడుట వలననూ అతివాహకులు అర్చిరాది మార్గమున వేఱొక తీరమునకు నడిపించు విధముగా జగత్కారణరూపమైన బ్రహ్మము ప్రాపకమే అగును. జగత్కారణ భూతుడైన బ్రహ్మము కన్న ప్రాప్యమైన వస్తువు వేఱొకటి కావలెను.
ఇట్లు సందేహించుట అయుక్తము.
ఏలనన స్వరూపము చేతనూ, గుణముల చేతను తనకన్న అధికమైనది లేక జగత్కారణమైన బ్రహ్మవస్తువే "ప్రాప్యము" అని శ్రుతులు చెప్పుచున్నవి. "కారణంతు ధ్యేయః" అను శ్రుతియూ ఇట్లే చెప్పుచున్నది. ఎవరిని ధ్యానించవలెను అనగా "బ్రహ్మవిత్ ఆప్నోతి పరమ్" అనియు "బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి" అను శ్రుతియు ప్రాప్యమును, ప్రాపకమును ఒకే బ్రహ్మ అని ఉద్ఘోషించుచున్నది. అట్లైన "సేతు" అని చెప్పుట ఎట్లు కుదురును. అనిన జగత్కారణమును, ప్రాప్యమూ, ప్రాపకమునూ తానే అయిన బ్రహ్మమునందు సేతుత్వము మొదలైన నిర్దేశములను చేసియున్ననూ బహు ప్రమాణములచే అవిరుద్ధముగా అర్థనిరూపణము చేయుటను అంగీకరించవలయును. పరమాత్మయే

ప్రాప్యుడునూ, ప్రాపకుడునూ అగునని సమస్త ఉపనిషత్తుల యందును ఉద్ఘోషించబడినది. అందువలన, "సేతు" మొదలైన శబ్దములకు ఉచితమైన అర్థమును నిశ్చయించ వలయును.
(అనగా చేతనా,చేతనములను రెండింటిని పరస్పరసాంకర్యము లేక, బంధించి యుంచి, వాటి ధారణ, రక్షణత్వాదులను నిర్వహించుట వలన పరమాత్మ "సేతు" శబ్దముచే పిలువబడుచున్నాడని తరువాత శ్లోకమున వివరించబడుచున్నది.)

## 313. సేతుత్వం సేతుతుల్యాత్ విధరణనియమాత్ బంధనాత్ వాత్రయుక్తమ్

**313. సేతుత్వం సేతుతుల్యాత్ విధరణనియమాత్ బంధనాత్ వాత్రయుక్తమ్**

**వ్యప్తేప్యస్మిన్ ఉపాధేః పరిమితవచనం సార్థకం సూత్రితం ప్రాక్|**
**చాతుష్పద్యం చ తత్తన్మతిసమనుగుణం కల్ప్యతేऽనంతభూమ్నః**
**స్వస్యేత్యేవామృతస్యేత్యభిహితమథవా ముక్తిరేవామృతం స్యాత్||**

సేతుతుల్యాత్ విధరణనియమాత్- సేతువు ఎట్లు ధారకమై యుండునో, అట్లే సమస్తమునకు భగవంతుడే ధారకమగుట చేత
బంధనాద్వా- ఒకదానికొకటి సాంకర్యము లేనట్లు సమస్త తత్త్వసమూహములనూ తన యందు బంధించుకొనుట వలననూ
అత్ర- జగత్కారణమైన బ్రహ్మ విషయమున
యుక్తమ్- "సేతు" అను శబ్దమును చెప్పుట సమంజసమే యగును
వ్యాప్తే అపి- సర్వవ్యాపకుడైనను
అస్మిన్- ఈ బ్రహ్మమును సంబంధించిన
పరిమితవచనమ్- అణీయస్త్వ చతుష్పాత్వషోడశకళాత్వాదుల సందర్భమున పరిమితత్వమును చెప్పుట
ఉపాధేః-
ప్రాక్సూత్రితమ్- హృదయము యొక్క అల్పాయతనత్వము మొదలైన ఉపాధుల కారణము చెప్పబడినది అనునది ఈ అధికరణమున సూత్రమున ప్రతిపాదించబడినది.(ఈ వివరణము వెనుకనీయబడినది)
అనంత భూమ్నః- అపరిచ్ఛిన్నమైన విభూతి
కల్గిన
చాతుష్పద్యంచ- "చతుష్పాత్ బ్రహ్మ" అను శ్రుతి యందు చెప్పబడుట
తత్తన్మృతి సమనుగుణం కల్ప్యతే- ఆ విధముగా ఉపాసన చేయువారి భావనలను అనుసరించి తత్సౌలభ్యమునకై అట్లు ప్రస్తావించబడినది.
స్వస్య- ఆ బ్రహ్మమును గూర్చిన
ఇత్యేవ- ఈ తాత్పర్యమునే మనస్సునందుంచుకొని
అమృతస్య ఇత్యభిహితమ్- అమృతత్వమునకు తానే స్వయముగా ప్రాపకమను తాత్పర్యము శ్రుతి యందు చెప్పబడినది. మఱియొక అమృతత్వమునకు బ్రహ్మము సేతువు అని చెప్పబడలేదు. అథవా
ముక్తిరేవ అమృతం స్యాత్- ముక్తియే అమృత శబ్దమునకు అర్థము కావచ్చును.
సేతువు ఎట్లు ధారకమై యుండునో, అట్లే సమస్తమునకు భగవంతుడే ధారకమగుట చేతను, చేతనాచేతనములు ఒకదానికొకటి సాంకర్యము లేనట్లు సమస్త తత్త్వసమూహములనూ తన యందు

బంధించుకొనుట వలననూ జగత్కారణమైన బ్రహ్మ విషయమున "సేతు" అను శబ్దమును చెప్పుట సమంజసమే యగును. సర్వవ్యాపకుడైన
ఈ బ్రహ్మమును సంబంధించిన అణీయస్త్వ, చతుష్పాత్వ,షోడశకళాత్వాదుల సందర్భమున పరిమితత్వమును చెప్పుట
హృదయము యొక్క అల్పాయతనత్వము మొదలైన ఉపాధుల కారణము చెప్పబడినది అనునది ఈ అధికరణమున "స్థానవిశేషాత్ప్రకాశవత్" అను సూత్రమున ప్రతిపాదించబడినది.(ఈ వివరణము వెనుకనీయబడినది.)
అపరిచ్ఛిన్నమైన విభూతి
కల్గిన పరమాత్మ "చతుష్పాత్ బ్రహ్మ" అని శ్రుతి యందు చెప్పబడుటకు కారణమేమనగా, ఆ విధముగా ఉపాసన చేయువారి భావనలను అనుసరించి తత్ఫలభ్యమునకై అట్లు ప్రస్తావించబడినది.
ఆ బ్రహ్మమును గూర్చిన
ఈ తాత్పర్యమునే మనస్సునందుంచుకొని అమృతత్వమునకు తానే స్వయముగా ప్రాపకమను తాత్పర్యము శ్రుతి యందు చెప్పబడినది. మఱియొక అమృతత్వమునకు బ్రహ్మము సేతువు అని చెప్పబడలేదు. అథవా ముక్తియే అమృత శబ్దమునకు అర్థము అని కూడ భావించవచ్చును.

## 314. అన్యస్యాధిక్యవాదే పరమవధితయా కారణం యత్ర దృష్టమ్

# 314. అన్యస్యాధిక్యవాదే పరమవధితయా కారణం యత్ర దృష్టమ్ తత్ర హ్యవ్యాకృతాదిః తదవధిరితరాపేక్షయాసౌపరశ్చ| యస్మాదన్యత్పరం నేత్యభిహిత విషయే తత్పరోక్తేరయుక్తేః ఏవన్త్వాదిత్యనూక్తిస్తత ఇతి యది వా వ్యాప్యముక్తం తదస్తు||

అన్యస్య- ప్రథమావిభక్తి యందు అంతమగు వస్తువు కన్న
ఆధిక్యవాదే- ఉత్కృష్టమని చెప్పుట యందు
కారణమ్- మహత్తు మొదలైన కార్య, కారణ వస్తువులు
పరమ్- "అక్షరము" అని చెప్పబడిన వస్తువు
యత్ర అవధితయా ఇష్టమ్- ఏ వాక్యము నందు ఉత్కర్షమునకు సంబంధించినదని చెప్పబడినదియో
తత్రహి- అట్టి స్థలముల యందు అనగా
"అక్షరాత్ పరతః పరః" మున్నగు వాక్యములందు
అవ్యాకృతాది- ప్రధానాదులు
తదవధిః- ప్రథమా విభక్తి యందు "పర" అని చెప్పబడిన వస్తువుల కన్న తక్కువ యగును.
అసౌ- అవ్యాకృతము మున్నగునవి
ఇతరాపేక్షయా- వాటి కార్యమైన వస్తువుల అపేక్ష వలన
పరశ్చ- ఉత్కర్షకు ఆశ్రయమైన "పర" యను శబ్దముచే చెప్పబడును. " యస్మాత్పరం నా పరమస్తి కించిత్ యస్మాన్నాణీయో న జ్యాయోస్తి కశ్చిత్| వృక్ష ఇవ స్తబ్ధో దివితిష్ఠతి ఏకః తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్| తతో యదుత్తరతరం తదరూపం అనామయం య ఏతద్విదుః అమృతాః తే భవంతి అథేతరే దుఃఖమేవాభియంతి|" అను శ్రుతి వాక్యమున "తదో యదుత్తర తరమ్" అను చోట జగత్కారణము కన్ననూ అధికమైనది, పరమైనది ఒకటి కానవచ్చును" అని సందేహించి ఆ శ్రుతి అర్థమును వివరించి ఈ విధముగా చెప్పుచున్నారు.

యస్మాదన్యత్పరం నేతి అభిహిత విషయే- "దేని కన్న అధికమైనది ఒక్కటియూ లేదు" అని మొదలైన వాక్యమున చెప్పబడిన దాని కన్న పరభూతమైన వస్తువొక్కటియూ లేదు అని చెప్పెడు విషయమున
తత్పరోక్తేః అయుక్తేః- తరువాత వాక్యమున "తతో యదుత్తరతరమ్" అని యున్న "తతః" అను పదముచే
ఏవంత్వాదితి అనోక్తిః- ఏది ఉత్తరతరమని చెప్పబడినదియో ఆ కారణమున అని చెప్పి పూర్వవాక్యమున చెప్పబడిన అర్థము తెలుపబడినది.
యది వా- అథవా
యత్ వ్యాప్తముక్తమ్- వెనుక వాక్యమున "తేనేదం పూర్ణమ్ పురుషేణ సర్వమ్" అను సూక్తి జగత్సర్వమును పరమపురుషుడు వ్యాపించి యుండుట వలన,
తత్- ఆ జగత్కారణమే
తత ఇతి ఉక్తమస్తు- "తతః" అను శబ్దముచే వెనుక వాక్యమున వ్యాప్యమని చెప్పబడిన అన్ని వస్తువుల కన్న
యత్ ఉత్తర తరమ్- పరభూతమైనది ఏ వస్తువున్నదో అది "అనామయము" అని చెప్పబడినది.
"వేదాహమేతం పురుషం మహాంతం ఆదిత్యవర్ణం తమసః పురస్తాత్
తమేవ విదిత్వా అతిమృత్యుమేతి
నాన్యః పంథా విద్యతే అయనాయ
యస్మాత్పరం నాపరమస్తి కించిత్
యస్మాత్ నాణీయః న జ్యాయోऽస్తి కశ్చిత్
వృక్ష ఇవస్తబ్ధో దివి తిష్ఠత్యేకఃతేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్
తతో యదుత్తరతరం తదరూపమనామయమ్
య ఏతద్విదురమృతాస్తే భవంతి అథేతరే దుఃఖమేవాపియంతి"(శ్వే. 8-10)
ప్రకృతి మండలము కన్న పైనున్న లోకమున దివి-జ్యోతిర్మయమైన మహాపురుషుడుండెను. జ్యోతిర్మయమైన శరీరము గల అతడినే ఉపాసించి మృత్యుశబ్దమున, చెప్పబడు సంసారమును(జీవుడు) దాటుచున్నాడు. అతడిని పొందుటకు వేరొక ఉపాయము లేదు అను అర్థమును నేను తెలిసికొంటిని. ఈ అర్థమునందు వివాదము లేదు"
"ఎవని కంటెను వేరు వస్తువు పరమైనది, ఉత్కృష్టమైనది లేదో, దేనికంటెను అతిశయముగా అంతఃప్రవేశయోగ్యమైన ఉత్కృష్టమైన వస్తువు లేదో, దేని కంటెను పెద్దది లేదో, ఏది అప్రాకృతలోకమున అవాప్తసమస్త కామమై బ్రహ్మరుద్రాదులను కూడ తృణప్రాయముగా భావించి వృక్షము వలె లొంగని స్వభావము కలదై యున్నదో ఆ పురుషశబ్దముచే చెప్పబడు భగవానుడైన వాసుదేవునిచే సర్వవ్యాప్తమైనదియో, ఏ కారణముచే పురుషుని కంటెను, ఉత్కృష్టమైనదియు, సమమైనదియు లేదో, అందువలన, అది అన్నిటి కన్న ఉత్కృష్చమైనది; అది కర్మకృతశరీరము లేనిది. దానిని ఉపాసించని వారు దుఃఖమునే పొందెదరు. " అని ఈ మంత్రములకర్థము.
వీటిలో మొదటి మంత్రముతో పరమపురుషుడైన మహాపురుషుని ఉపాసించుట అమృతత్వము కొఱకు అనగా మోక్షము కొఱకు సాధనమని ఉపదేశించి, "యస్మాత్ పరతరం నాపరమస్తి కించిత్" అను మంత్రముచే ఆ పురుషునికి పరత్వము తప్ప వేరొకరికి కుదరదు అని చెప్పి, "తతో యదుత్తరతరమ్" అను మంత్రముచే చెప్పబడిన అర్థమునకు హేతువు చెప్పబడి పూర్తిచేయబడుచున్నది.
"తతః ఉత్తరతరమ్ యత్ తత్ సర్వస్మాత్ పరమ్ తత్ అరూపమ్ అనామయమ్ యతః తతః అమృతాస్తే భవంతి అథేతరే దుఃఖమేవాపియంతి" అనగా "వెనుక చెప్పిన కారణమున సర్వోత్కృష్టముగా ఏ తత్త్వమున్నదో ఆ సర్వస్మాత్పరమైన పురుషతత్త్వము అది అరూపము, అనామయము, దేనివలనో దానిచేతనే ఇచ్చట ఉపాసించినవారు ముక్తులగు చున్నారు, ఇతరులు దుఃఖమును పొందుచున్నారు" అని మంత్రములకు అర్థము. పైశ్లోకమున తద్వివరణమీయబడుచున్నది.

పై మంత్రములలో, "తతః" అనునది పంచమీవిభక్తి అయినచో "దాని కన్ననూ" అను అర్థము వచ్చును. పూర్వపక్షి ఆ అర్థమును స్వీకరించి ఆక్షేపించును. ఆ శ్రుతి వాక్యసరణిని అనుసరించినట్లైన "తతః" అనునది పంచమీ విభక్తి ప్రయోగము కాదు. దానికి, "ఆ కారణము వలన" అనగా అది సమస్తమునూ వ్యాపించి యుండుట వలన ఏది ఉత్తరతరమని చెప్పబడినదియో అది ఆ రూపము, అనామయము అని అర్థమగుచున్నది. ఇది సిద్ధాంత భావము. ఈ విధముగా అర్థము చెప్పకున్న ఉపక్రమోపసంహారములకు విరోధమును, తరువాత వచ్చు మంత్రములతో విరోధమును సంభవించును.
అనగా, "అక్షరాత్పరతఃపరః" అను వాక్యమున,
"అక్షరము" అని చెప్పబడిన
ప్రధానాదులు
ప్రథమా విభక్తి యందు "పర" అని చెప్పబడిన వస్తువుల కన్న తక్కువ యగును.
అవ్యాకృతము మున్నగునవి
వాటి కార్యమైన వస్తువుల అపేక్ష వలన
ఉత్కర్షకు ఆశ్రయమైన "పర" యను శబ్దముచే చెప్పబడును. ఇదే " విధముగా యస్మాత్పరం నా పరమస్తి కించిత్ యస్మానాణీయో న జ్యాయోస్తి కశ్చిత్| వృక్ష ఇవ స్తబ్ధో దివితిష్ఠతి ఏకః తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్| తతో యదుత్తరతరం తదరూపం అనామయం య ఏతద్విదుః అమృతాః తే భవంతి అథేతరే దుఃఖమేవాభియంతి|" అను శ్రుతి వాక్యమున కూడ "తదో యదుత్తర తరమ్" అను చోట జగత్కారణము కన్ననూ అధికమైనది, పరమైనది ఒకటి కానవచ్చును" అని పూర్వపక్షిసందేహించి ఆ శ్రుతి అర్థమును వివరించి ఈ విధముగా చెప్పుచున్నారు.
ఇట్లు జగత్కారణము కన్న అధికమైనది వేరొకటి కలదు" అని అర్థము చెప్పుట అయుక్తము. "యస్మాత్ పరతరం నా పరమస్తి.." అనగా దేని కన్న అధికమైనది ఒక్కటియూ లేదు" అని మొదలైన వాక్యమున చెప్పబడిన దాని కన్న పరభూతమైన వస్తువొక్కటియూ లేదు" అని చెప్పెడు విషయమున
తరువాత వాక్యమున "తతో యదుత్తరతరమ్" అని యున్న "తతః" అను పదముచే
ఏది ఉత్తరతరమని చెప్పబడినదియో "ఆ కారణమున" అని చెప్పి పూర్వవాక్యమున చెప్పబడిన అర్థము తెలుపవలెను.
అథవా
వెనుక వాక్యమున "తేనేదం పూర్ణమ్ పురుషేణ సర్వమ్" అను సూక్తి జగత్సర్వమును పరమపురుషుడు వ్యాపించి యుండుట వలన,
ఆ జగత్కారణమే "తతః" అను శబ్దముచే వెనుక వాక్యమున వ్యాప్యమని చెప్పబడిన అన్ని వస్తువుల కన్న పరభూతమైనది ఏ వస్తువున్నదో అది "అనామయము" అని చెప్పవలెను.
పై వివరణము వలన, జగత్కారణవస్తువు కన్న ఉత్కృష్టమైన తత్త్వము వేరొకటి లేదని ఈ శ్లోకమునకు భావము.

ఇంతటితో "పరాధికరణము" ముగిసినది.

## ||ఫలాధికరణము||3-2-8||

## ||సూ.|| ఫలమత ఉపపత్తేః||3-2-37||

అతః- పరమాత్మ వలన
ఫలమ్- భోగాపవర్గాది ఫలము
(భవితుమర్హతి- కలుగదగియున్నది, ఏలనన)
ఉపపత్తేః- అట్లు ఉపపన్నమగుట వలన

ఈ పరమాత్మ నుండియే భోగ, మోక్ష ఫలములు లభించుచున్నవి. ఏలనన, పరమాత్మయే దానికి తగిన గొప్పతనము కల్గి యుండును.

## ||సూ.||శ్రుతత్వాచ్చ||3-2-38||

శ్రుతత్వాచ్చ- శ్రుతుల యందు (పరమాత్మయే ఫలము నిచ్చువాడుగా) వినబడుట వలన

శ్రుతులను బట్టియు పరమాత్మయే ఫలమునిచ్చువాడని తెలియుచున్నది.

## ||సూ.||ధర్మం జైమినిరత ఏవ||3-2-29||

అత ఏవ- శ్రుతులలో చెప్పబడిన కారణముల వలననే
ధర్మమ్- ధర్మమును
(ఫలదాయకమ్- ఫలమునిచ్చుదానినిగ)
జైమినిః- జైమిని
(మన్యతే- తలచుచున్నారు)

ఇది పూర్వ పక్షసూత్రము. శ్రుతులు ఆ విధముగా చెప్పిన కారణముల వలన, యాగదానాది రూపమగు ధర్మమే ఫలమునిచ్చునని శ్రీజైమిని మహర్షి తలచుచున్నారు.

## ||సూ.|| పూర్వం తు బాదరాయణో హేతువ్యపదేశాత్|| 3-2-40||

తు- పూర్వపక్షమయుక్తము.
పూర్వమ్- పూర్వము చెప్పినట్లు పరమాత్మను
(ఫలహేతుమ్- ఫలప్రదాతగా)
బాదరాయణః- బాదరాయణులు
(మన్యతే- తలచుచున్నారు)
ఏలనన
హేతువ్యపదేశాత్- శ్రుతులందు
హేతువును నిర్దేశించుట వలన

శ్రీజైమిని చెప్పినట్లు అపూర్వము ఫలము నీయదు. ఆయా శ్రుతులందు ఫలహేతువు కూడ నిర్దేశింపబడి యున్నందున వెనుక చెప్పబడినట్లు పరమాత్మను ఫలప్రదాతగా బాదరాయణులు తలచుచున్నారు.

వెనుక అధికరణములలో, పరమాత్మ సకలకళ్యాణ గుణాకరుడును, నిఖిలహేయప్రత్యనీకుడునూ అని తెల్పి, సర్వోత్కృష్టుడని నిష్కర్షించబడినది. ఆ పరమాత్మయే భోగ, మోక్షాది ఫల ప్రదాత అని ఈ అధికరణమున నిరూపించబడుచున్నది.

పూర్వపక్షము-

1. "స్వర్గకామో యజేత" మున్నగు శ్రుతి వాక్యముల వలన కర్మలచే కలుగు అపూర్వమే (కర్మల వలన అపూర్వము అను ఒక అచేతనపదార్థము ఉత్పన్నమై ఆ అపూర్వము ఫలము ఫలమునిచ్చునని పూర్వపక్షవాదము). తెలియుచున్నది.

2. శ్రీజైమిని మహర్షి కూడ, హోమ, యాగ, ఉపాసనాదులే భోగ, మోక్ష సాధనములని భావించి యున్నారు. కనుక, చేసిన కర్మ వలననే ఫలము సిద్ధించుచున్నది.

సిద్ధాంతము-

1. సర్వజ్ఞుడునూ, సర్వశక్తి మంతుడునూ, సత్యసంకల్పుడునూ అయిన పరమాత్మ వలననే ఈ భోగ, మోక్షములు సిద్ధించుచున్నవి. "స వా ఏష మహాన్ అజ ఆత్మాన్నాదో వసుదానః"(బృ. 6-4-24) అనగా "జన్మరహితుడైన పరమాత్మ అన్నమునూ, ధనమునూ ఇచ్చును", "ఏష హ్యేవ ఆనందయాతి" (తై. ఆ. 7-1) అనగా "ఈ పరమాత్మయే మోక్షానందమును పొందించును" మున్నగు శ్రుతి వాక్యముల వలన పరమాత్మయే భోగ, మోక్ష ఫలములనిచ్చునని తెలియుచున్నది.

2. "అహం హి సర్వయజ్ఞానామ్ భోక్తా చ ప్రభురేవ చ"(భ.గీ. 9-24) అని భగవానుడు తానే యజ్ఞభోక్తను, ఫలప్రదాతను అని చెప్పుకొని యున్నాడు. ఇతర దేవతాదులను ఉద్దేశించి యాగాదుల చేసినను, "యో వాయౌ తిష్ఠన్ యస్య వాయుః శరీరమ్(బృ. 5-7-7) ఇత్యాది వాక్యములలో చెప్పబడినట్లు అంతర్యామిగానున్న పరమాత్మ తానే ఆయా దేవతాదుల ద్వారా ఫలమునిచ్చును. ఈ విషయమే భగవద్గీత యందు కూడ "యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి....తామేవ విదధామ్యహమ్" అని చెప్పబడినది. కనుక ఫలప్రదాత పరమాత్మయే నను నది సుస్పష్టము.

## 315. ఆరాధ్యః కర్మకాండస్థితనయనివహస్థాపితానాం క్రియాణామ్

**315. ఆరాధ్యః కర్మకాండస్థితనయనివహస్థాపితానాం క్రియాణామ్
అధ్యక్షో దేవతానామనుపధి మహిమా మధ్యకాండోదితానామ్|
అత్రాప్యేతావతోక్తో భవభయ చకితప్రాప్యపాస్త్యైక లక్ష్యమ్
తత్తచ్చాస్త్రార్థయోగ్యం దిశతి ఫలమితి స్థాప్యతేఽథాత్యుదారః||**

కర్మకాండ స్థితనయ నివహ స్థాపితానామ్- "అథాతో ధర్మ జిజ్ఞాసా" మున్నగు 12 అధ్యాయములు గల కర్మకాండ యందున్న అధికరణముల సమూహమునందు స్థాపితమైన
క్రియాణామ్- అగ్నిహోత్రము మున్నగు వేదోక్తమైన కర్మలచే
ఆరాధ్యః- అగ్నీంద్రాది దేవతలందరకూ అంతర్యామి అయిన ఏ పరమాత్మ

అనుపధిమహిమా- స్వాభావికమైన అనగా ఏ ఉపాధుల వలన  కాకుండా మహిమ కల్గినవాడై యుండుట వలన
మధ్య కాండోదితానామ్- మధ్య కాండమైన దేవతాకాండమున విచారము చేయబడిన
దేవతానాం అధ్యక్షః- ఇంద్రాగ్న్యాది దేవతలందరకూ నిర్వాహకుడైన వాడే
అత్రాపి- ఈ బ్రహ్మకాండమున సహ
ఏతావతా- ఈ పది పాదములందును కాన్పడు శాస్త్రభాగము నుండి
భవ భయ చకిత- సంసారపు భయకారణమున భీతులైన వారికి
ప్రాప్యోపాస్త్యైకలక్ష్యమ్- లభించు ఫలమునకు ఉపాయములైన ఉపాసనకు ముఖ్య విషయమై ఆ పరమాత్మయే ప్రాప్యుడునూ, ప్రాపకుడునూ అయి యుండునని ప్రతిపాదించబడినది.
అథ- ఇక వచ్చు ఫలాదికరణముతో
తత్తత్ శాస్త్రార్థ యోగ్యమ్- ఆయా శాస్త్రములకు అర్థమైన నిత్య, నైమిత్తిక, కామ్యరూపమైన ప్రవృత్తి యందు నిష్ఠులైన వారికినీ అట్లే కర్మయోగ, జ్ఞానయోగ, భక్తియోగములను నివృత్తి మార్గమున నిష్ఠులైన భక్తులకూ అనుగుణమైన
ఫలం దిశతి ఇతి- ఫలములను అనుగ్రహించును. ఆ కారణమున
అత్యుదారః స్థాప్యతే- వాని ఫలప్రదాతృత్వము ఇచ్చుట స్థాపించబడుచున్నది.
"అథాతో ధర్మ జిజ్ఞాసా" తో  మొదలైన 12  అధ్యాయములు గల కర్మకాండ యందున్న అధికరణముల సమూహమునందు స్థాపితమైన అగ్ని హోత్రాది వేదోక్తమైన కర్మలచే
అగ్నీంద్రాది దేవతలందరకూ అంతర్యామి అయిన ఏ పరమాత్మ స్వాభావికమైన అనగా ఏ ఉపాధుల వలనను  కాకుండా స్వాభావికముగా మహిమను కల్గినవాడై యుండుట వలన,
మధ్య కాండమైన దేవతాకాండమున విచారము చేయబడిన
ఇంద్రాగ్న్యాది దేవతలందరకూ నిర్వాహకుడైన వాడే, ఈ బ్రహ్మకాండమున సహ, ఈ పది పాదములందును కాన్పడు శాస్త్రభాగముచే, సంసారులకు ఫలోపాయములైన ఉపాసనకు ముఖ్య విషయమై, ఆ పరమాత్మయే ప్రాప్యుడునూ, ప్రాపకుడునూ అయి యుండునని ప్రతిపాదించబడినది.
ఇక వచ్చు ఫలాదికరణముతో
ఆయా శాస్త్రములకు అర్థమైన నిత్య, నైమిత్తిక, కామ్యరూపమైన ప్రవృత్తి యందు నిష్ఠులైన వారికినీ, అట్లే కర్మయోగ, జ్ఞానయోగ, భక్తియోగములను, నివృత్తి మార్గమునను నిష్ఠులైన భక్తులకును అనుగుణమైన
ఫలములను ఆ పరమాత్మయే అనుగ్రహించునని
నిరూపించబడి వాని ఫలప్రదాతృత్వము ఇచ్చుట స్థాపించబడుచున్నది.

## 316. కృష్యాదేర్మర్దనాదేరపి భవతి ఫలం ద్వారతో వాన్యథా వా

# 316. కృష్యాదేర్మర్దనాదేరపి భవతి ఫలం ద్వారతో వాన్యథా వా ధర్మాణాం సాధనత్వం శ్రుతిభిరవగతం దోషబాధోజ్ఝితాభిః। తస్మాదీశప్రసాదాత్ ఫలమితి తు వచస్తత్ప్రశంసేతి చేన్న శ్రౌతారాధ్యప్రసాదత్యజనకదనతోऽపూర్వక్లృప్తేరయోగాత్॥

కృష్యాదేః మర్దనాదేరపి- వ్యవసాయము చేయుటయు, అట్లే మర్దనాది వ్యాపారములను చేయుటయు, ఇత్యాదులకు
ద్వారతోవా అన్యథా వా- ఏదియో ఒక అదృష్ట మూలకముగనో, అథవా నేరుగనో
ఫలం భవతి- ఫలము లభించును. ఇది లోకమున ప్రత్యక్షసిద్ధము.
దోష బాధోజ్ఝితాభిః- అపౌరుషేయమగుట చేత విప్రలంభము మున్నగు లేనిదియూ, స్వతఃప్రమాణమైనదియూ, ప్రమాణాంతరముల బాధ లేనిదియూ అయిన

శ్రుతిభిః- శ్రుతులచే
ధర్మాణాం సాధనత్వమ్- "జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత" మొదలైన మార్గములలో కర్మల వలన స్వర్గాది ఫలములు సాధించబడునని
అవగతమ్- తెలియవచ్చును.
తస్మాత్- ఆ శ్రుతి ప్రమాణ కారణమున
ఈశ ప్రసాదాత్ ఫలమ్- పరమాత్మ అనుగ్రహముచే ఐహిక-ఆముష్మిక ఫలములన్నియూ లభించును.
ఇతి తు వచః - అను ఈ విధమైన వాక్యములు
తత్ ప్రశంసా- పరమాత్మకు చేయు స్తుతులు తప్ప అతడు తత్త్వస్వరూపము కాదు,
ఇతి చేత్- అని ఇట్లు సందేహించిన
న- అది అయుక్తము.
శ్రౌతారాధ్య ప్రసాద త్యజన కదనతః- శ్రుతి యందు "వాయుమేవ స్వేన భాగధేయేన ఉపధావతి", "స ఏవ ఏన భూతిమ్ గమయతి" మున్నగు శ్రుతులందు కంఠోక్తముగా చెప్పబడినట్టి ఆరాధ్యుడైన దేవతాస్వరూపమును విడిచిపెట్టు దోషకారణమున
అపూర్వ క్లృప్తేః అయోగాత్- అపూర్వమను శబ్దముచే చెప్పబడు ఒక కర్మశక్తి మూలకముగా ఫలప్రాప్తి యని చెప్పుట అయుక్తమగుట వలన భగవత్ప్రసాదముననే ఫలప్రాప్తి యని నిశ్చయమగుచున్నది.
(కర్మరూపమైన ఆరాధనలచే ప్రీతుడైన దేవతావిశేషము వలననే ఫలప్రదానము కల్గును. కర్మము అధిక సమయముండని కారణమున, ఆ కర్మ వలన ఫలము కల్గునని చెప్పుట అసంభవము. ఏలనన ఇపుడు చేసిన యాగాది కర్మలు పూర్తి అయిన తరువాత ఎప్పుడో తత్ఫలము కలుగ వచ్చును. అట్లైన, ముగిసిపోయిన ఆ కర్మ వలన ఫలము తరువాత నెప్పుడో కాలాంతరమున ప్రాప్తి యగునని చెప్పుటకు, పూర్వపక్షులు ఆ కర్మ కన్న వేఱైన "అపూర్వము" అను దానిని కల్పించి చెప్పెదరు. ఇట్టిఅభూతకల్పనము అయుక్తము, శ్రుతివిరుద్ధము. కనుక, కర్మములచే ప్రీతుడైన పరమాత్మయే ఆయా కర్మముల ఫలమును యథోచితముగా యుక్తసమయమున ప్రసాదించుననునది మన సిద్ధాంతము)
వ్యవసాయాది వ్యాపారములను చేయుటయు, ఇత్యాదులకు ఏదియో ఒక అదృష్ట మూలకముగనో, అథవా నేరుగనో ఫలము లభించును. ఇది లోకమున ప్రత్యక్షసిద్ధము. అపౌరుషేయమగుట చేత విప్రలంభాది దోషములు లేనిదియూ, స్వతఃప్రమాణమైనదియూ, ప్రమాణాంతరముల బాధ లేనిదియూ అయిన
శ్రుతులచే "జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత" మొదలైన యాగాది కర్మల వలన స్వర్గాది ఫలములు సాధించబడునని తెలియవచ్చును.
ఆ శ్రుతి ప్రమాణమును అనుసరించి పరమాత్మ, అనుగ్రహముచేతనే ఆముష్మిక ఫలములన్నియూ లభించును" అను ఈ విధమైన వాక్యములు
పరమాత్మకు చేయు స్తుతులు తప్ప అతడు తత్త్వస్వరూపము కాదు",
అని ఇట్లు సందేహించిన
అది అయుక్తము.
శ్రుతి యందు "వాయుమేవ స్వేన భాగధేయేన ఉపధావతి", "స ఏవ ఏన భూతిమ్ గమయతి" మున్నగు వాక్యములందు కంఠోక్తముగా చెప్పబడినట్టి ఆరాధ్యుడైన దేవతాస్వరూపమును విడిచిపెట్టు దోషకారణమున, అపూర్వమను శబ్దముచే చెప్పబడు ఒక కర్మశక్తి మూలకముగా ఫలప్రాప్తి యని చెప్పుట అయుక్తమగుట వలన భగవత్ప్రసాదముననే ఫలప్రాప్తి యని నిశ్చయమగుచున్నది" అని ఈ శ్లోకమున శ్రీమాన్ దేశికులు నిష్కర్షించుచున్నారు.

## 317. యద్యప్యారాధ్యమూలం ఫలమపి ఫలితం దేవతాధిక్రియాయామ్

# 317. యద్యప్యారాధ్యమూలం ఫలమపి ఫలితం దేవతాధిక్రియాయామ్

# కర్మాపేక్షా తథోక్తా ఫల జననపరప్రేరణాదౌ తథాపి|
# సాక్షిత్వానాదరత్వ ప్రభృతి పరగుణాన్ ప్రేక్ష్య తత్ప్రీణనాదౌ
# శంకాతంకైః నిరుద్ధాం స్త్వరయితు మధునా తాదృశోదారతోక్తిః||

దేవతాధిక్రియాయామ్- "తదుపర్యపి బాదరాయణః" అని ఆరంభమగు దేవతాధికరణమున
ఫలమపి ఆరాధ్యమూలమ్ యద్యపి ఫలితమ్- ఆయా కర్మలకు ఫలము కూడ ఆరాధ్యమైన దేవతానుగ్రహపూర్వకమేనని తీర్మానించిననూ
తథా- అట్లే
ఫలజనన పరప్రేరణాదౌ- ఆయా ఫలములను అనుగ్రహించుట యందు పుణ్యపాపకర్మముల ప్రేరణ నొనర్చుట యందు పరమాత్మ జీవాత్మ కర్మమును అపేక్షించియే చేయునని "కృతప్రయత్నాపేక్షస్తు" మొదలైన సూత్రములందు చెప్పబడినది. అందువలన
కర్మఫలప్రాప్తి ఈశ్వరాధీనమేనని చెప్పబడినది.
తథాపి- అయినను
సాక్షిత్వ, అనాదరత్వ, ప్రభృతి పరగుణాన్ ప్రేక్ష్య- "సాక్షీచేతా కేవలో నిర్గుణశ్చ" అనియు, "అవాకీ అనాదరః" అని శ్రుతులందు చెప్పబడిన పరమాత్మ గుణములను ఆలోచించి తటస్థుడును, ఆదరము లేనివాడును అయిన పరమాత్మ మనము చేయు క్షుద్రవ్యాపారములకు ఫలమునెట్లీయగలడని యోచించి,
తత్ప్రీణనాదౌ- పరమాత్మ అనుగ్రహమును సంపాదించుట యందు
శంకాతంకైః నిరుద్ధాన్- వెనుక చెప్పబడిన గుణములచే జనించు సందేహములను పరిహరించి చేతనులను
త్వరయితుమ్- పరమాత్మ వ్యాజమాత్రముచే సమస్త ఫలములను ఇచ్చును కనుక, అందరునూ తమకిష్టమైన ఫలములను పొందుటకు తమ తమ అధికారమునకు అనుగుణముగా తమ తమ వ్యాపారములచే పరమాత్మను సంతోషపరచవలెనని ప్రతిపాదించుటకు, ఉపాసనల విషయమును ఆరంభించు సమయమున మరల సూత్రకారులు జ్ఞాపకము చేయుట
అధునా- ఆయా అధికరణములందు
తాదృశోదారతోక్తిః- అట్టి అవధి లేని ఔదార్యము కలవాడనియు అనగా అత్యంత సులభమైన నెపముతో అఖిలఫలములను ప్రసాదించునని ప్రతిపాదనము చేయబడుచున్నది.
(పరమాత్మ సాక్షిగా అనాదరమును పొంది యుండుట ఉపాసించు వారి విషయమయి, వేఱు అర్థమును ఘోషించుచున్నది.)
"తదుపర్యపి బాదరాయణః" అని ఆరంభమగు దేవతాధికరణమున ఆయా కర్మలకు ఫలము కూడ ఆరాధ్యమైన దేవతానుగ్రహపూర్వకమేనని తీర్మానించిననూ
అట్లే ఆయా ఫలములను అనుగ్రహించుట యందు పుణ్యపాపకర్మముల ప్రేరణ నొనర్చుట యందు పరమాత్మ జీవాత్మ కర్మమును అపేక్షించియే చేయునని "కృతప్రయత్నాపేక్షస్తు" మొదలైన సూత్రములందు చెప్పబడినది. అందువలన
కర్మఫలప్రాప్తి ఈశ్వరాధీనమేనని చెప్పబడినది. అయినను
"సాక్షీచేతా కేవలో నిర్గుణశ్చ" అనియు, "అవాకీ అనాదరః" అని శ్రుతులందు చెప్పబడిన పరమాత్మ గుణములను ఆలోచించి తటస్థుడును, ఆదరము లేనివాడును అయిన పరమాత్మ మనము చేయు క్షుద్రవ్యాపారములకు ఫలమునెట్లీయగలడని,
పరమాత్మ అనుగ్రహమును సంపాదించుట యందు

వెనుక చెప్పబడిన గుణములచే జనించు సందేహములను పరిహరించి చేతనులను పరమాత్మ వ్యాజమాత్రముచే సమస్త ఫలములను ఇచ్చును కనుక, అందరునూ తమకిష్టమైన ఫలములను పొందుటకు తమ తమ అధికారమునకు అనుగుణముగా తమ తమ వ్యాపారములచే పరమాత్మను సంతోషపరచవలెనని ప్రతిపాదించుటకు, ఉపాసనల విషయమును ఆరంభించు సమయమున మరల సూత్రకారులు జ్ఞాపకము చేయుట ఆయా అధికరణములందు అట్టి అనవధికమైన ఔదార్యము కలవాడనియు అనగా అత్యంత సులభమైన నెపముతో పరమాత్మ అఖిలఫలములను ప్రసాదించుననియు ప్రతిపాదనము చేయబడుచున్నది.

## 318. సమ్రాజస్సానుకంపాత్ పితురుచితవిదః సామ్యభాజోవదాన్యాత్

# 318. సమ్రాజస్సానుకంపాత్ పితురుచితవిదః సామ్యభాజోవదాన్యాత్
# స్థానే విందంతి పుత్రా నియతరుచిభిదా యంత్రితాస్తం తమర్థమ్।
# తత్ర ప్రాప్యం స్వతో యద్విహతిరిహ యతః తత్ప్రశాంతిశ్చ యస్మాత్
# దేయం యచ్చా విశేషాత్ దమనమపి యథాలోకమత్రాపి తత్ స్యాత్॥

సమ్రాజః- రాజసూయయాగము చేసిన మండలాధిపతి వలె నున్నవాడునూ
సానుకంపాత్- దయాళువైన వాడును
ఉచితవిదః- కర్తవ్యము మఱియు అకర్తవ్యముల ఉచితమైన అర్థమును తెలిసినవాడును
సామ్యభాజః- అందరు పుత్రుల యందును సమభావమున్నవాడును
వదాన్యాత్- మహోదారియూ అయిన
పితుః- తండ్రి వలన
పుత్రాః- పుత్రులు
నియతరుచిభిదా యంత్రితాః- వారి వారి మనస్సు యొక్క వ్యవస్థ, రుచిభేదముల కనుగుణముగా నియతమైనవారును
తం తం అర్థమ్- తమ తమ అపేక్షితమైన ప్రయోజనములను అనగా ధన, కనకాభరణాదులను
విందంతి- పొందెదరు.
స్థానే- ఇది యుక్తమే అగును. పరమపురుషుని
నుండి ఆతని ఉపాసకులు
తమకు అభీష్టమైనదానిని పొందెదదరు.
తత్ర- ఇచ్చట చూపిన దృష్టాంతమున
స్వతు ప్రాప్యం యత్- స్వతః స్వంత ప్రయత్నము చేత పొందు గృహ, క్షేత్రాది పిత్రార్జితమైన దాయభాగము వలె
యతః- తండ్రి మాటను ఉల్లంఘించు వారు మొదలైనవారికి చేయు ప్రతిబంధముల కారణము
ఇహ- వెనుక చెప్పబడిన ప్రాప్య విషయమున
విహతిః- విఘ్నము కల్గును. అట్లే,
తత్ప్రశాంతిశ్చ- దాయభాగప్రాప్తికి వచ్చు విఘ్ననివృత్తి యగును.
యస్మాత్- మరల వచ్చు పాదములకు నమస్కరించుట మొదలైన వాటి వలన
అవిశేషాత్ దేయం యచ్చ- సమానముగా అందరకూ దాయభాగము చెందునదియే యగును
దమనమపి- అపరాధమునకు క్షమను యాచించకున్న శిక్ష కూడ కల్గును.

తత్- అది అంతయూ
యథా లోకమ్- లోకమున ఎట్లో అట్లే
అత్రాపి స్యాత్- పరమాత్మ విషయముననుసంధేయమగును.
పరమాత్మోపాసనము వలన లోకులు తమ తమ అభీష్టములెట్లు పొందెదరో, అట్లు కాక, తద్వ్యతిరిక్తముగా ప్రవర్తించు వారు, శిక్షార్హులెట్లగుదురో ఒక దృష్టాంతము ద్వారా ఈ శ్లోకమున వివరించుచున్నారు.

రాజసూయయాగము చేసిన మండలాధిపతి వలె నున్నవాడునూ,
దయాళువైన వాడును,
కర్తవ్యము మఱియు అకర్తవ్యముల ఉచితమైన అర్థమును తెలిసినవాడును,
అందరు పుత్రుల యందును సమభావమున్నవాడును,
మహోదారియును అయిన
తండ్రి వలన
పుత్రులు వారి వారి మనస్సు యొక్క వ్యవస్థ, రుచిభేదముల కనుగుణముగా నియతమైన తమ తమ అపేక్షితమైన ప్రయోజనములను అనగా ధన, కనకాభరణాదులను
పొందెదరు.
అట్లే, పరమపురుషుని
నుండి ఆతని ఉపాసకులు తమకు అభీష్టమైనదానిని పొందెదదరు. ఇచ్చట చూపిన దృష్టాంతమున
స్వతః స్వంత ప్రయత్నము చేత పొందు గృహ, క్షేత్రాది పిత్రార్జితమైన దాయభాగము పొందుట వలె ఉపాసకులు పొందెదరని చెప్పుటకీయబడినది. తండ్రి మాటను ఉల్లంఘించు వారు మొదలైనవారికి ప్రాప్య విషయమున
విఘ్నము కల్గును. అట్లే, మరల ప్రార్థించుట వలన దాయభాగప్రాప్తికి వచ్చు విఘ్ననివృత్తియు నగును.
అపరాధమునకు క్షమను యాచించకున్న శిక్ష కూడ కల్గును. అది అంతయూ
లోకమున ఎట్లో అట్లే
పరమాత్మ విషయముననుసంధేయమగును. అనగా, పరమాత్మను ఉపాసించిన వారికి, ఆయన అనుగ్రహము ప్రాప్తించును. ఆయన ఆజ్ఞను ఉల్లంఘించిన వారు శిక్షార్హులగుదురు అని భావము.

## 319. శుద్ధానందే తదిత్థం శుభగుణ జలధౌ సత్యనిత్య స్వదేహే

# 319. శుద్ధానందే తదిత్థం శుభగుణ జలధౌ సత్యనిత్య స్వదేహే దేవీభూషాయుధాద్యైరతిశయిని కనదోృగ లీలావిభూతౌ| శేషిత్వాధారభావ ప్రభృతి బహువిధస్థాస్ను సంబంధదీప్తే దృష్టిః స్వర్గాపవర్గ ప్రసవితరి హరౌ నిర్నిమేషా శ్రుతిర్నః||

శుద్ధానందే- దుఃఖసంబంధమే లేని నిరతిశయానంద స్వరూపమును కల్గినదియూ
శుభగుణజలధౌ- సకల మంగళకరగుణసాగరస్వరూపమైనదియూ
సత్య నిత్యస్వదేహే- స్వరూపసిద్ధమైనదియూ, నిత్యమైనదియూ అయిన కల్యాణతమమైన దివ్యమంగళకరమైన శరీరము కలవాడును,

దేవీ భూషాయుధాద్యైః- శ్రీ, భూ, నీళాదేవి యను దివ్యమహిషీసహితుడును, కిరీట, మకుట, చూడావతంసాది భూషణముల వలననూ, శంఖ,చక్ర, గదా, నందక, శార్ఙాది అపరిమిత దివ్యాయుధముల వలననూ
అతిశయిని- తనకన్న వేఱైనసమస్త చేతనుల కన్న అతిశయము కల్గినవాడును,
కనద్భోగ లీలావిభూతౌ- ప్రకాశించుచున్న నిత్య లీలావిభూతులు కలవాడునూ
శేషిత్వ ఆధారభావ ప్రభుతి బహువిధ స్థాస్ను సంబంధ దీప్తే- చేతనాచేతనాత్మకమైన ఉభయవిభూతుల యందుండు వస్తుజాతముల కన్న ఉత్కర్షశాలియై, తన స్వరూపము చేతనూ, సంకల్పము చేతనూ తన కన్న వేఱైన సమస్తపదార్థములకూ ధారకమై పితృత్వ, మాతృత్వ, భ్రాతృత్వ, సుహృత్వాది బహు ప్రకారమైన స్థిరతరమైన సంబంధములచే ప్రకాశించువాడును
స్వర్గాపవర్గ ప్రసవితరి- ధర్మార్థకామములను త్రివర్గ ఫలమును, మోక్షఫలమును ఫలప్రదానము చేయువాడును అయిన
హరౌ- పరమాత్మ అయిన శ్రీమన్నారాయణుని విషయమున
శ్రుతిః- అనాదియునూ, అవిచ్ఛిన్నసంప్రదాయమును పొందినదియూ అయిన పరమప్రమాణమైన శ్రుతియే
నః- మనకు
నిర్నిమేషా- ఱెప్ప వేయని
దృష్టిః- దృష్టి యగును.
ఇట్లు అసంఖ్యేయమైన, కల్యాణగుణములను కల్గినవాడును, విభూతిద్వయ భూషితుడైనవాడును, పురుషోత్తముడైనవాడును అయిన పరమాత్మను మనము శ్రుతుల దృష్టితో చూచెదము. అన్యథా మాటలాడువారు అపహృతమైన దృష్టి కల్గినవారు. అనగా సత్యమైన దృష్టి లేనివారు అని భావము. ప్రాజ్ఞులు నిర్దుష్టమైన శ్రుతులనెడి కంటితో ఇట్టి పరమాత్మను కాంచెదరని భావము.
దుఃఖసంబంధమే లేని నిరతిశయానంద స్వరూపమును కల్గినదియూ
సకల మంగళకరగుణ సాగరస్వరూపమైనదియూ స్వరూపసిద్ధమైనదియూ, నిత్యమైనదియూ అయిన కల్యాణతమమైన దివ్యమంగళకరమైన శరీరము కలవాడును, శ్రీ, భూ, నీళాదేవి యను దివ్యమహిషీసహితుడును, కిరీట, మకుట, చూడావతంసాది భూషణముల వలననూ, శంఖ,చక్ర, గదా, నందక, శార్ఙాది అపరిమిత దివ్యాయుధముల వలననూ
తనకన్న వేఱైనసమస్త చేతనుల కన్న అతిశయము కల్గినవాడును,
ప్రకాశించుచున్న నిత్య లీలావిభూతులు కలవాడునూ చేతనాచేతనాత్మకమైన ఉభయవిభూతుల యందుండు వస్తుజాతముల కన్న ఉత్కర్షశాలియై, తన స్వరూపము చేతనూ, సంకల్పము చేతనూ తన కన్న వేఱైన సమస్తపదార్థములకూ ధారకమై పితృత్వ, మాతృత్వ, భ్రాతృత్వ, సుహృత్వాది బహు ప్రకారమైన స్థిరతరమైన సంబంధములచే ప్రకాశించువాడును ధర్మార్థకామములను త్రివర్గ ఫలమును, మోక్షఫలమును ఫలప్రదానము చేయువాడును అయిన పరమాత్మ అయిన శ్రీమన్నారాయణుని విషయమున
అనాదియునూ, అవిచ్ఛిన్నసంప్రదాయమును పొందినదియూ అయిన పరమప్రమాణమైన శ్రుతియే
మనకు నిరంతర దృష్టి యగును.
ఇట్లు అసంఖ్యేయమైన, కల్యాణగుణములను కల్గినవాడును, విభూతిద్వయ భూషితుడైనవాడును, పురుషోత్తముడైనవాడును అయిన పరమాత్మను మనము శ్రుతుల దృష్టితో చూచెదము. అన్యథా మాటలాడువారు అపహృతమైన దృష్టి కల్గినవారు. అనగా సత్యమైన దృష్టి లేనివారు అని భావము. ప్రాజ్ఞులు నిర్దుష్టమైన శ్రుతులనెడి కంటితో ఇట్టి పరమాత్మను కాంచెదరని భావము.

ఇంతటితో "ఫలాధికరణము" ముగిసినది.

## 320. పాదే స్వాప్నార్థహేతుః తదయమిహ సుషుప్త్యాధృతిః సుప్తగోప్తా

**320. పాదే స్వాప్నార్థహేతుః తదయమిహ సుషుప్త్యాధృతిః సుప్తగోప్తా**
**ముగ్ధోద్బోధాదికర్తా త్వనఘశుభగుణోచిద్భిరంశీ స్వదేహ్యైః|**
**పారమ్యస్యైకసీమా సకలఫలద ఇత్యుచ్యతే భక్తి భూమ్నే**
**సత్యేహ్యేవం గుణాదావథ పరభజనే రూపభేదాది చింత్యమ్||**

తత్- అందువలన
ఇహ పాదే- ఈ ఉభయలింగపాదమున
అయమ్- ఈ పరమాత్మ
స్వాప్నార్థ హేతుః- జీవునిచే స్వప్నమున అనుభవించబడు పదార్థములను సృజించువాడును,
సుషుప్త్యాధృతిః- సుషుప్తికి ఆధారభూతుడైనవాడును,
సుప్తగోప్తా- సుషుప్తి యందున్నవాడు వినాశము కాకుండా అతనిని రక్షించువాడును,
ముగ్ధోద్బోధాది కర్తా- మూర్ఛితుడైనవాడు కొన్నిసార్లు మూర్ఛ తెలిసి లేచునట్లును, మఱియొకసారి లేవనట్లును చేయువాడును,
అనఘ శుభగుణః- హేయప్రత్యనీకమైన కల్యాణగుణములను కల్గి ఉభయలింగములు కల్గిన వాడును,
స్వదేహ్యైః అచిద్భిః అంశీ- తనకు శరీరమైన అచిత్పదార్థములతో
విశిష్టముగా నుండువాడును,
పారమ్యస్య ఏకసీమా- తనకన్న తక్కినవారు ఒక్కరు లేనట్లు సర్వోత్తరమైనవాడును,
సకల ఫలదః- త్రివర్గ, అపవర్గ ఫలములనంటినీ కోరినవారికి అనుగ్రహించువాడునూ,
ఇతి- ఇట్టి అసాధారణగుణవిశిష్టుడైనవాడని
భక్తిభూమ్నే- ముందు చెప్పబడు ఉపాసనారూపమైన అనేక బ్రహ్మవిద్యల గొప్పదనమునకై
ఉచ్యతే- ఇచ్చట ప్రస్తావించబడినవి.
ఏవమ్ గుణాదౌ సత్యే హి- పైన చెప్పబడిన ఈ గుణాదులుండిననే కదా
అథ పరభజనే- తరువాత పాదమున వచ్చు ఉపాసనల గూర్చి
రూపభేదాది చింత్యమ్- రూపమేది, భేదమేది ఇత్యాదులను విచారించుటకు శక్యమగును. తరువాత చెప్పబడు లేదా ఇంతవరకూ చెప్పబడిన గుణములు సత్యము కాకున్న ఉపాసనలందు రూపభేదము మున్నగు వాటిని చెప్పుటకు శక్యము కాదు. అందువలన ఇచ్చట ప్రతిపాదించబడు భగవద్గుణములన్నియూ సత్యభూతమైనవి.
ఈ శ్లోకమున ఈ ఈ ఉభయలింగపాదమున అధికరణముల సారసంగ్రహము తెలియఁజేబడుచున్నది.

ఈ విధముగా,
ఈ ఉభయలింగపాదమున
ఈ పరమాత్మ
జీవునిచే స్వప్నమున అనుభవించబడు పదార్థములను సృజించువాడును(ఇది సంధ్యాధికరణవిషయము) సుషుప్తికి ఆధారభూతుడైనవాడును(ఇదితదభావాధికణవిషయము),
సుషుప్తి యందున్నవాడు వినాశము కాకుండా అతనిని రక్షించువాడును(ఇది కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణవిషయము), మూర్ఛితుడైనవాడు కొన్నిసార్లు మూర్ఛ తెలిసి లేచునట్లును, మఱికొన్నిసార్లు లేవనట్లును చేయువాడును(ఇది,
ముగ్ధాధికరణవిషయము), హేయప్రత్యనీకమైన కల్యాణగుణములను కల్గి ఉభయలింగములు కల్గిన వాడును(ఇది ఉభయలింగాధికరణవిషయము), తనకు శరీరమైన అచిత్పదార్థములతో

విశిష్టముగా నుండువాడును(ఇది అహికుండలాధికరణవిషయము), తనకన్న తక్కినవారు ఒక్కరునూ లేనట్లు సర్వోత్తరమైనవాడును(ఇది పరాధికరణవిషయము),
త్రివర్గ, అపవర్గ ఫలములనంటినీ కోరినవారికి అనుగ్రహించువాడునూ(ఇది ఫలాధికరణవిషయము) ఇట్టి అసాధారణగుణ విశిష్టుడైనవాడని ముందు చెప్పబడు ఉపాసనారూపమైన అనేక బ్రహ్మవిద్యల గొప్పదనమునకై
ఇచ్చట ప్రస్తావించబడినవి.
పైన చెప్పబడిన ఈ గుణాదులుండిననే కదా తరువాత పాదమున వచ్చు ఉపాసనల గూర్చి రూప, భేదాదులను విచారించుటకు శక్యమగును. తరువాత చెప్పబడు లేదా ఇంతవరకూ చెప్పబడిన గుణములు సత్యము కాకున్న ఉపాసనలందు రూపభేదము మున్నగు వాటిని చెప్పుటకు శక్యము కాదు. అందువలన ఇచ్చట ప్రతిపాదించబడు భగవద్గుణములన్నియూ సత్యభూతమైనవి అని నిష్కర్షించబడుచున్నది.
ఇట్లు, ఈ శ్లోకమున ఉభయలింగపాదమున వచ్చు అధికరణముల అర్థవిశేషములు సంగ్రహముగా ఉల్లేఖించబడినవి. సంధ్యాధికరణము, తదభావాధికరణము, కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణము, ముగ్ధాధికరణము, ఉభయలింగాధికరణము, అహికుండలాధికరణము, పరాధికరణము, ఫలాధికరణము అనునవి ఈ శ్లోకమున ప్రస్తావించబడి ఈ పాదము ముగించబడినది.

ఇంతటితో మూడవ అధ్యాయమున రెండవపాదము ముగిసినది.

======================= XXXXXXXXXXXXX =========================